సామెతలు

నిత్యం గుర్తుచేసుకునే అనుభవసారం

సేకరణ: పెద్ది సాంబశివరావు, 94410 65414

ప్రచురణ: గుళ్లపల్లి సుబ్బారావు సేవా సంస్థ, గుంటూరు.

'లోకానుభవం'

మనిషిని సరైన మార్గంలో నడిపించడానికి చెప్పే మంచి మాటలు సర్వే సర్వత్రా ఆచరణీయాలు. అవి ఏ భాషా సాహిత్యంలోవున్నా ఎవరు చెప్పినా తెలుసుకోదగినవే. ఈనాడు ఆంగ్ల భాష ప్రపంచంలోని అన్ని భాషల్లోకి అత్యున్నతమైన స్థితిలో వుందన్నది ఎవరూ కాదనలేని సత్యం. ఆణిముత్యాలనదగిన రచనలెన్నో ఆ భాషలో ఎందరో మహానుభావులు రచించారు. అవన్నీ విస్తృతిలో, వైవిధ్యంలో జనబాహుళ్యానికి ఎంతో ఉపయోగపడే రీతిలో ఉన్నాయి. **"వినదగు నెవ్వరు చెప్పిన"** అన్నట్లు, సార్వజనీనంగా వుండే సూక్తులు ఏ ఒక్క భాషకో పరిమితం కాకూడదు. సాధ్యమైనంత వరకు అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి చేస్తున్న వినూత్న ప్రయోగమే, బహుజనాదరణ పొందిన ఆకాశవాణి వారి '**సూక్తిసుధ**' ప్రచురణ.

ఆంగ్ల సాహిత్యంలోనే కాక, ప్రపంచంలోని అన్ని భాషా సాహిత్యాల్లోకి కూడా శిఖరాయమానమైన స్థితికి చేరి, గడచిన సహస్రాబ్దిలో ఎందరినో ప్రభావితం చేసిన మహోన్నత వ్యక్తి షేక్స్పియర్, ఆయన రచించిన నాటకాల్లో లోకజ్ఞత, లోకానుభవం వారి అనన్య సామాన్యమైన ప్రతిభకి తార్కాణం. వారి అన్ని నాటకాల్లోకి 'హేమ్లెట్' మణిపూస.

అందులో 'పాలోనియస్' అనే వ్యక్తి తన కొడుకు 'లియార్టిస్'ని ఫ్రాన్స్ దేశానికి పంపుతూ చెప్పిన నాలుగు మాటలు చిరస్మరణీయాలు. వాటి వెనుక ఎంతో విజ్ఞత, మానవ మనోవిశ్లేషణ కనబడుతుంది. అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీ ఇవి నిత్యసత్యాలే.

'అందరూ చెప్పేది సావధానంగా విను. కానీ తొందరపడి ఏదీ మాట్లాడకు, ప్రతి ఒక్కరి అభిశంసన విను. కానీ నీ నిర్ణయాన్ని మాత్రం బాగా ఆలోచించి తీసుకో. శుభ్రమైన, విలువైన దుస్తులు ధరించు. కానీ అవి వికారంగా లేకుండా ఉండేట్లు మాత్రం చూసుకో. ఎందువల్లనంటే, ఒక మనిషి ఎలాంటివాడో, వాడి దుస్తులని బట్టి, తెలుసుకోవచ్చు. "The apparel oft proclaims the man" అంటాడు. "ఎవరి దగ్గరా అప్పు తీసుకోవద్దు. ఎవరికీ అప్పు ఇవ్వకు. దానివల్ల డబ్బు పోవడమే కాకుండా, ఒక మంచి మిత్రుణ్ణి కూడా పోగొట్టుకుంటావు. "Neither a borrower nor a lender be, for loan oft loses both itself and friend" అంటాడు. అంతేకాకుండా అప్పు చేయడం వల్ల డబ్బుని ఎలా పొదుపుగా వాడుకోవాలో, డబ్బు విలువ ఏమిటో తెలుసుకోలేక పోతావు. "Borrowing dulls the edge of husbandry" అంటాడు. అప్పయితే, నాలుగు ఏనుగుల్ని యింట్లో కట్టెయ్యమని మన భాషలో వున్న నానుడికి, దీనికి ఎంత సారూప్యం వుందో గమనించతగ్గది. అందరితోటి కలుపుకోరుగా వుండు. కానీ నీ స్థాయి మాత్రం దిగిపోకు. వారితో స్నేహంగా వుండడానికి అందరినీ జాగ్రత్తగా పరిశీలించు. ఎవరు ఎలాంటివారోనని బాగా అర్థం చేసుకున్న తరువాత, మంచి మిత్రుడనుకున్న వాడిని నీ హృదయానికి దగ్గరగా తీసుకో. ప్రతి ఒక్కడితో మంచిగా వుండాలనే ప్రయత్నం చేయడంలో విచక్షణా రహితంగా వ్యవహరించకు. ఎవరితోటి అనవసరంగా పేచీకి దిగకు. తప్పనిసరైతే మాత్రం నిర్భయంగా నీ తడాఖా ఏమిటో చూపించు. "Beware of en- trance to a quarrel, but being in, bear it that the opposed may beware of thee" అంటాడు.

ఇలా జీవితానికి సంబంధించిన ఎన్నో సత్యాలు ఆ పాలోనియస్ మాటల్లో వున్నాయి. జీవితాన్ని మధించి, ఎన్నో ఒడుదుడుకులనుభవించి తెలుసుకున్న అక్షర సత్యాల ఉదాహరణకి, అప్పు తీసుకోవడంలోనూ, అప్పు యివ్వడంలోనూ వచ్చే సమస్యలు అందరికీ అనుభవంలో వున్నవే. అప్పు తీసుకున్నవాడు తీర్చలేకపోవటం వల్లనో, మరే యితర కారణాలవల్లనో, అప్పు యిచ్చిన వాడికి దూరమైపోతాడు. మొహం చాటెయ్యడం మొదలెడతాడు. నిష్టూరంగా అడిగితే వాడు దుర్మార్గుడిలా కనపడతాడు. చివరికి ఆ ఇద్దరి మధ్య శతృత్వం తప్పదు. వారెవ్వరినీ తప్పు పట్టలేం. వారిద్దరి మధ్య యీ అప్పు అనేటటువంటి డబ్బుని గురించిన సంబంధం లేకపోతే వారి మిత్రత్వానికి ఏ విధమైన యిబ్బందులు తలెత్తవు.. డబ్బు అవసరమున్నవాడు, అప్పుకోసం ఎంత చక్కటి మాటలు చెప్పి ముందుకు వస్తాడో, తన అవసరం తీరాక వాటినన్నిటినీ మరిచిపోయి, తిరిగి యివ్వవలసి వచ్చేసరికి, తనని కర్కోటకుడిలా ఎంతగానో వేధిస్తున్నట్లు బాధపడతాడు. ఇది మానవ సహజం. ఈ తప్పంతా డబ్బు యిచ్చి, పుచ్చుకోవడాల్లోనే వుంది.

నువ్వు ఏ పని చేసినా ఆత్మసాక్షిగా అది సరైనదేనా అని ఆలోచించుకో. అలా చేసినట్లయితే, యితరుల విషయంలో కూడా అటువంటి ఆలోచన నీలో వస్తుంది. "To thine own self be true. And it must follow, as the night the day, thou canst not then be false to any man" అంటాడు. పాలోనియస్ ద్వారా షేక్స్పియర్.

అ

అ – ఆ లు రావు గానీ అగ్రతాంబూలం కావాలట. § అంకెకు రాని ఆలిని ఆరుగురు బిడ్డల తల్లయినా విడవాలి.
అంకపొంకాలు లేనిది శివలింగం. § అంకెకు రాని ఆలి – కీలు విరిగిన కాలు. § అందరికీ నేను లోకువ నాకు నంబి లోకువ.
అంగట్లో అన్నీ వున్నాయి అల్లుని నోట్లో శని. § అంగట్లో అరువు – తల మీద బరువు. § అంగట్లో ఎక్కువైతే ముంగిట్లో కొస్తుంది.
అంగట్లో అష్ట భాగ్యం – అల్లుని నోట్లో అష్ట దరిద్రం. అందాలు నావి – సంబరాలు నీవి. § అందితే జుట్టు అందకపోతే కాళ్లు.
అంగడి అమ్మి గొంగళి కొన్నట్లు. § అంగడి బియ్యం – తంగేటి కట్టెలు. § అంత పెద్ద పుస్తకం చంకలో వుంది పంచాంగం చెప్పలేవా?
అంగరక్ష లెన్నివున్నా శ్రీరామరక్ష వుండాలి. § అంగిట బెల్లం – ఆత్మలో విషం. § అంగిట విషం – మున్నాలిక తియ్యదనం.
అంచు డాబే గానీ పంచడాబు లేదన్నట్లు. § అంటనప్పుడు ఆముదం రాసుకున్నా అంటదు.
అంటుకోను ఆముదం లేదు, మీసాలకు సంపెంగ నూనెట. § అంటే ఆరడి – అనకుంటే అలుసు. § అండ వున్నవానిదే అందలం.
అండలుంటే కొండలు దాటవచ్చు. § అండలేని వూళ్లో వుండటం దోషం – ఆశలేని పుట్టింట అడగటం దోషం.
అంత వురిమి యింతేనా కురిసేది! § అంతకు తగిన గంత, గంతకు తగిన బొంత.
అంతనాడు లేదు ఇంతనాడు లేదు సంతనాడు పెట్టింది ముంతంత కొప్పు. § అంతా నీతే వుంటే ఇంక సంతెందుకు?
అంతా తెలిసినవాడూ లేడు, ఏమీ తెలియనివాడూ లేడు. § అంతా మావాళ్ళేగానీ అన్నానికి రమ్మనే వాళ్లు లేరు.
అంతా బాపన వారే, మరి కోడిపెట్ట ఏమైనట్లు? అందని ద్రాక్షపండ్లు పుల్లన. § అందని మ్రానిపండ్లకు అర్రులు చాచినట్లు.
అంతా శ్రీవైష్ణవులే బుట్టెడు రొయ్యలు మాయమయ్యాయి. § అంత్య నిష్ఠూరం కన్న ఆది నిష్ఠూరం మేలు.
అందం చందం నావంతు – ముద్దూ మురిపెం నీవంతు. § అందం చందం లేని మొగుడు మంచం నిండా వున్నట్లు.
అందముంటే సరా! అదృష్టముండొద్దూ! § అందమైన జీవితం వెతికితే దొరకదు, ఎవరికి వారే నిర్మించుకోవాలి.

అందరి కంటె గొప్ప వ్యక్తి అమ్మ. § అందరి కాళ్లకు మొక్కినా అత్తగారింటికి పోకతప్పదు. § అందరికీ అన్నం పెట్టే వాడు రైతే.
అందరికీ శకునం చెప్పే బల్లి కుడితి తొట్లో పడ్డట్లు. § అందరినీ మెప్పించడం అలవి గాని పని.
అందరూ అందల మెక్కేవారే, మోసే వారెవరు? § అందరూ కలసి ముందుకు సాగుతుంటే విజయం అదే వస్తుంది.
అందరూ సత్య హరిశ్చంద్రులే అయితే అబద్ధాలు ఎవరూ చెప్పరు. § అందానికి పెట్టిన సొమ్ము ఆపదకు అడ్డం వస్తుంది.
అందితే తియ్యన అందకుంటే పుల్లన. § అందిన అవకాశాన్ని ఎట్టి పరిస్థితులలో జారవిడువ కూడదు.
అంధునికి అద్దం చూపినట్లు. § అంబట్లోకి ఉప్పే లేదు, పిండి వంటల మీదకు మనసు. § అక్కరకు వచ్చినవాడే మనవాడు.
అంబలి తాగేవాడికి మీసాలెత్తే వాడొకడా? § అంభంలో కుంభం ఆదివారంలో సోమవారం. § అక్కరకు రానిది అవనిలో లేదు.
అకట వికటపు రాజుకు అవివేక ప్రధాని, చాదస్తపు సేనాని. § అకలి ఆకాశమంత – నోరు సూది బెజ్జమంత.
అక్క ఆరాటమే గానీ బావ బ్రతకడన్నట్లు. § అక్క కాపురం అడగ వద్దు – చెల్లెలి కాపురం చెప్పవద్దు.
అక్క పగ, బావ మంచి. § అక్క మనదైతే బావ మన వాడవుతాడా? § అక్క మొగుడు కుక్క. § అక్కచెల్లెళ్లకు అన్నం పెట్టి లెక్క వ్రాసినట్లు.
అక్కర వున్నంతవరకూ ఆదినారాయణ – అక్కర తీరిన తర్వాత గూదనారాయణ. § అప్పిచ్చే నాకొడుకుంటే దొంగతనం ఎందుకు?
అక్కరకురాని చుట్ట మెందుకు? § అక్షయ పురుషుండు వృక్షమై వెలయగా ~ నిర్మలుండు కొమ్మ నియతి రెమ్మ ~
అగడ్తలో పడ్డ కప్పకు అదే వైకుంఠం. § అగ్గిమీద గుగ్గిలం లాగా. § అగ్గి చూపితే వెన్న అడక్కుండా కరుగుతుంది.
అగ్గువ అయితే అంగడికి వస్తుంది. § అగ్గువ కొననీయదు ప్రియం అమ్మనీయదు.
అగ్నికి వాయువు తోడైనట్లు. § అగ్నిచెంత వెన్న, ఆడవారి కోపము కాసేపే ఉంటాయి.
అగ్నిదేవుడు చలికాలంలో చిన్న,ఎండాకాలంలో పెద్ద. § అగ్నిలో ఆజ్యం పోసినట్లు. § అగ్నిలో మిడత పడ్డట్లు.
అగ్నిశేషం, రుణశేషం, శత్రుశేషం ఉంచరాదు. § అగ్రహారం పోతే పోయింది గానీ చట్టం మొత్తం తెలిసింది.
అచ్చట్లు – ముచ్చట్లు – ఎదనిండా వెన్నెల్లు అన్నట్టు. § అచ్చట్లు, ముచ్చట్లు దుప్పట్ల ముసుగులో అన్నదట. § అచ్చు పోసిన ఆబోతువలె.

అచ్చివచ్చిన భూమి అడుగైనా చాలు. § అచ్చివచ్చే కాలానికి నడిచివచ్చే కొడుకు. § అజ్ఞానం కాక మరొక చీకటి లేదు.
అజ్ఞానంతో పూజించే దైవాల కన్నా ఆత్మ చాలా గొప్పది. § అడుక్కుతినేవాడికి అరవై వూళ్లు. § అడక్కుంటే జోలె అడుక్కుపోతోంది
అడుక్కోవటానికి ఈ గడప కాకపోతే యింకో గడప. § అట్టైతే కందిపప్పు – యిట్టైతే పెసరపప్పు.
అట్టైతే వైద్యకట్నం – యిట్టైతే వైతరిణీ గోదానం. § అట్టే చూస్తే అయ్యవారు కోతిలా కనబడతారు.
అట్లు వండినమ్మకు ఆరుగురు అమర్చాలి. § అట్లు వండే అత్తకు అరవైఆరు ఎత్తులు పెట్టినట్లు. § అడకత్తెరలో పోకచెక్కవలె.
అడగనిదే అమ్మయినా పెట్టదు. § అడవి పత్రి – వాన నీరు. § అడవిలో తిని ఆకుతో తుడుచుకున్నట్లు.
అడవి ఉసిరికాయకు, సముద్రపు ఉప్పుకు జత కలసినట్లు. § అడవి గాచిన వెన్నెల – ముదిమిన చేసిన పెళ్లి ఒక్కటే.
అడిగింది రొట్టె – యిచ్చింది రాయి. § అడిగిందే పాపం – అనుగ్రహించటం తన స్వభావం § అడిగితే చిరాకు – అడగకపోతే పరాకు.
అడిగేటంత అన్యాయానికి లోబడతానా? § అడిగేవాడికి చెప్పేవాడు లోకువ. § అడుక్కుతినేవాడికి అరవై ఆరు కూరలు.
అడుగు తప్పితే పిడుగు తప్పుతుంది. § అడుగు దాటితే అక్కర దాటుతుంది. § అడుగు పెట్టగానే పిడుగు పడ్డట్లు.
అడుగున ఎరువుకొద్దీ పైన పంట బంగారం. § అడుసు తొక్కనేల – కాలుకడగనేల? § అడ్డం దిడ్డం తిరిగే తెడ్డుకు రుచేం తెలుసు?
అడ్డవేటు మీద గుడ్డివేటు. § అడ్డాలనాడు బిడ్డలు గానీ గడ్డాలనాడు బిడ్డలా? § అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న.
అడ్డెడు తినేవాడికి ఆలెందుకు? యిద్దుము మోసేవానికి ఎద్దెందుకు? § అడ్డెడు వడ్ల ఆశకు పోతే తూమెడు వడ్లు గొడ్డు తిన్నది.
అతడెంత ఘనుడైనా అడుగక తప్పదు. § అతి చేస్తే మతి చెడుతుంది. § అతి తెలివి అరవై రకాలు. § అతి విశ్రాంతి అన్నివిధాల అనర్థమే.
అతి సర్వత్ర వర్జయేత్. § అతి సుకుమారం – కటిక దరిద్రం. § అతికించిన కోరమీసం ఎంతసేపు నిలుస్తుంది?
అతితెలివికి ఆకలెక్కువ. § అతిథి కోసమే తిథులు వున్నట్లు. § అతిరహస్యం బట్టబయలు. § అతివినయం ధూర్త లక్షణం.
అతివృష్టయినా అనావృష్టయినా ఆకలిబాధ తప్పదు. § అతివృష్టి – అనావృష్టి. § అతుకుల కాపురం – చితుకుల మంట.
అతుకుల బొంత – గతుకుల బాట. § అత్త అడుక్కొని తింటుంటే అల్లునికి మనుగుడుపా?

అత్త అప్పుతీరే – అల్లునికి భ్రమతీరే. § అత్త కాలము కొన్నాళ్లు – కోడలి కాలము కొన్నాళ్లు.
అత్త కొడితే అడుగోటికుండ, కోడలు కొడితే కొత్తకుండ. § అత్త చేసిన పనికి ఆరళ్లు లేవు. § అదుగో అంటే ఆరునెలలు.
అత్త పేరు పెట్టి కూతుర్ని కొట్టినట్లు. § అత్త మంచీలేదు – వేప తీపీలేదు. § అత్త మీద కోపం దుత్త మీద చూపినట్లు.
అత్త మెత్తన, కత్తి మెత్తన ఉండవు. § అత్త రంకుకు పోతూ కోడలికి బుద్ధి చెప్పిందట. § అదుగో పులి అంటే యిదిగో తోక అన్నట్లు.
అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు. § అత్తకు అల్లుడాశ – అల్లుడికి అత్తాశ. § అత్తకు మంచి లేదు – చింతకు పచ్చి లేదు.
అత్తకు లేక చస్తుంటే అల్లుడు వచ్చి దీపావళి పండగన్నాడు. § అత్తను కొట్టి అటకెక్కింది – మొగుణ్ణి కొట్టి మొగసాల కెక్కింది.
అత్తపెట్టే ఆరళ్లు కనబడతాయి, కోడలి కొంటెపనులు కనబడవు. § అత్తలేని కోడలు ఉత్తమురాలు – కోడలు లేనత్త గుణవంతురాలు.
అత్తవల్ల దొంగతనం, మొగుడి వల్ల రంకుతనం నేర్చుకున్నట్లు. § అత్తవారింటి అల్లుణ్ణీ ఆముదాల చేలో ఆబోతునూ చూడాలి.
అత్తవారింటి ఐశ్వర్యంకన్న పుట్టింటి గంజి మేలు. § అత్తవారింటి లేమి అల్లుడెరుగు. § అత్తవారింటి సుఖం మోచేతి దెబ్బ వంటిది.
అత్తా ఒకింటి కోడలే – మామా ఒకింటి అల్లుడే. § అదును గాని పదును. § అదును చూచి పొదలో చల్లినా పండుతుంది.
అత్తింటి కాపురం కత్తి మీద సాములాంటిది. § అత్యాశ నిత్య దరిద్రం. § ఆత్రగాడు ఒళ్లో పెట్టనా, దళ్లో పెట్టనా అన్నాట్ట.
అదును లేని పైరు – ముదిమిలోని బిడ్డ ఒక్కటే. § అదునెరిగి సేద్యం, పదునెరిగి పైరు వేయాలి.
అదుపుకురాని ఆలిని, అందిరాని చెప్పును విడవాలి. § అదుపులేని గుఱ్ఱాలు అగడ్తలు దాటుతాయా?
అదుపులో ఉన్న మనసే ఆనందాన్ని కలిగిస్తుంది. § అదృష్టం చెప్పిరాదు – దురదృష్టం చెప్పిపోదు.
అదుపులో ఉన్న మనసే ఆనందాన్ని కలిగిస్తుంది. § మనసు నిర్మలం కానిదే ఆత్మసాక్షాత్కారం పొందలేరు.
అదృష్టం పండితే ఆరు నూరవుతాయి. § అదృష్టం వుంటే పోయిందికూడా చేతికి వస్తుంది.
అదృష్టవంతుడ్ని చెరిపేవారూ, దురదృష్టవంతుడ్ని బాగుచేసేవారూ లేరు. § అద్దం మీద అలిగి ముక్కు కోసుకున్నట్లు.
అద్దం మీద ఆవగింజ పడ్డట్టు. § అద్దంలోని మూట అందిరాదు. § అధమునికి భార్య అయ్యేదానికన్నా బలవంతునికి బానిసయ్యేది మేలు.

అద్దెకు వచ్చిన గుర్రాలు అగడ్తలు దాటుతాయా? అనగా అనగా రాగం – తినగా తినగా రోగం. § అని అనిపించుకోవలెనా అత్తగారూ!
అధికారం ఆరుపాళ్లు – అహంకారం అరవై పాళ్లు. § అధికారం బంగారు గొలుసుల పంజరం.
అధికారము అయిపోయాక చూడాలి ఆ అయ్య సౌభాగ్యం. § అధికారి మూరెడు – బంటు బారెడు.
అధికాశ లోక దరిద్రం. § అనంతయ్య చేతిమాత్ర వైకుంఠయాత్ర. § అనంత విశ్వ భాండాగారం నీ మనసులోనే వుంది.
అనుకునే అంచనాల వల్లే సంతృప్తి, అసంతృప్తి కలుగుతాయి. § అనువుగాని చోట పుండు – అల్లుడి వైద్యం.
అనుకున్న పని అంగవస్త్రంలో అయినట్లు. § అనుభవం ఒకరిది – ఆర్భాటం, ఆయాసం ఇంకొకరివి. అనుకున్నవాడే గెలుస్తాడు.
అనుకొన్న పనిని సాధించడంలో వైఫల్యం పొందినా అది నీ భవిష్యత్తును మలుచుకోవడానికి నిచ్చెనగా ఉపయోపడుతుంది.
అనుమానం ప్రాణ సంకటం/అనుమానం పెనుభూతం. § అనుమానం ముందుపుట్టి ఆమె తర్వాత పుట్టింది.
అనువు గాని చోట అధికుల మనరాదు. § అనూరాధ కార్తెలో అనాధ కర్రయినా ఈనుతుంది. § అప్పటి కోపం అన్యాయ మెరుగదు.
అనూరాధకు తడిస్తే మనోరోగాలు పోతాయి. § అనూరాధలో అడిగినంత పంట. § అనూరాధలో తడిస్తే ఆడది మగాడౌతుంది.
అన్న ద్వేషం, బ్రహ్మ ద్వేషం పనికిరావు. § అన్నం అరిగిపోతుంది – ఆదరణ శాశ్వతంగా వుంటుంది. § అన్నం కన్నా ఆదరణ ముఖ్యం.
అన్నం కోసం వచ్చి కంచం కోసం పోట్లాడుకున్నట్లు. § అన్నం తిన్నవాడూ, తన్నులు తిన్నవాడూ మరచిపోరు.
అన్నం పెట్టిన చెయ్యిని నరికినట్లు. § అన్నం వండని ఆడదీ, మంచం నేయని మగవాడూ వుండడు.
అన్నం వుడికిందో లేదో చూడాలంటే అంతా పట్టి చూడక్కరలేదు. § అన్నదమ్ముల పొత్తు చిన్నప్పుడు, అప్పచెల్లెళ్ల పొత్తు పెద్దప్పుడు.
అన్నదీక్షే కానీ అక్షర దీక్ష లేదు. § అన్నప్రాశన నాడే ఆవకాయా? § అన్నవారూ, పడినవారూ బాగున్నారు, మధ్యవారు పడిచచ్చారు.
అన్నానికి పదును తప్పినా – భూమికి అదును తప్పినా పనికిరావు. § అన్ని కష్టాలకు, బాధలకు కారణం ''మన అజ్ఞానం''.
అన్ని కార్తెలు తప్పినా హస్త కార్తె తప్పదు. § అన్ని గొప్ప పనులు, గొప్ప ఆలోచనల ఆరంభాలు హాస్యాస్పదంగానే ఉంటాయి.
అన్ని దానాలలో అన్నదానం మిన్న. § అన్ని పైర్లకూ ఆషాఢం. § అన్ని రోగాలకు వాతలు పెట్టే వైద్యుణ్ణి దూరంగావుంచాలి.

అన్ని పరిస్థితులా ఎప్పుడూ అనుకూలంగా ఉండవు. అలా ఉండే దాకా ఆగేవారు ఏ పనీ చేయలేరు. § అన్నీ అయిన తర్వాత అగ్ని వైద్యం.
అన్నీ అమర్చిన తర్వాత అత్తగారు వేలు పెట్టినట్లు. § అన్నీ ఉన్నా అయిదవతనం లేదు. § అన్నీ పండించిన రైతుకు అన్నమే కరువు.
అన్నీ వున్న విస్తరి అణిగి వుంటే ఏమీ లేని విస్తరి ఎగిరెగిరి పడిందిట. § అన్నీ సాగితే రోగమంత సుఖం లేదు.
అన్యాయపు సంపాదన ఆవిరై పోతుంది. § అపనింద అవతలకిపోతే, నింద వచ్చి తలమీద పడిదట. § అపుత్రుడికి గతి లేదు.
అపోహలు, అపనమ్మకాలు పిరికి వాళ్లకే ఉంటాయి. § అప్ప సంపాదించిన ఆస్థి మనుమడితో మట్టిపాలు.
అప్ప సిరి చూసుకుని చెల్లెలు మడమలు విరగ తొక్కుకుందట. § అప్పచెల్లెలు బ్రతక గోరితే తోడికోడలు చావు కోరుతుంది.
అప్పు అదనుకు, ఆకటికీ రాదు. § అప్పు ఆదా కాదు – వాపు బలుపూ కాదు. § అప్పులేని మనిషి – పిప్పిలేని పగడం ఉంటాయా?
అప్పు ఆరు తెన్నులు – ముప్పు మూడు తెన్నులు. § అప్పు ఇచ్చినవాడు బాగు కోరితే తీసుకున్నవాడు చెడు కోరతాడు.
అప్పు చేసి కొప్పు తీర్చినట్లు. § అప్పు చేసి పప్పుకూడు. § అప్పు యిచ్చి చూడు – పిల్ల నిచ్చి చూడు. § అప్పు లేని గంజి గరిటడే చాలు.
అప్పు లేనివాడే అధిక బలుడు / పుణ్యాత్ముడు. § అప్పుకి అంతేమిటి అవే వండుతాను మగడా అందట.
అప్పుడనే మాటను ఆర్నెల్లు ఆగి అనాలి. § అప్పులున్నవాడి వెంట, చెప్పులున్నవాడి వెంట వెళ్లరాదు. § అబద్ధం అంటే అతుకుల మూట.
అప్పులెందుకు మిగిలాయిరా అంటే ఎగ్గొట్టటం చేతకాక అన్నాడట. § అప్పులేనిదే ఒక సంపద / ఐశ్వర్యం.
అబద్ధం చెబితే అన్నం పుట్టదు – నిజం చెబితే నీళ్లు పుట్టవు. § అబద్ధమాడితే గోడ కట్టినట్లుండాలి.
అబద్ధానికి అంతు లేదు. § అబద్ధాల మనిషికి అరవై నాలుగు అసత్య ప్రమాణాలు. § అబ్బ నుయ్యి తవ్విస్తే అబ్బాయి పూడ్పించినట్లు.
అబద్ధాలాడితే ఆడపిల్లలు పుడతారట. § అబ్బలేని బిడ్డ – గట్టులేని చేను. § అబ్బాయి ఆర్భాటం, ఆయాసమే గానీ కడుపు పండేది లేదు.
అబ్బురాన బిడ్డ పుట్టింది – గడ్డపలుగు తేరా చెవులు కుడదాం. § అభాగ్యునికి ఆకలెక్కువ – నిర్భాగ్యునికి నిద్రెక్కువ.
అభిరుచులా మస్తు – అంగస్తంభన నాస్తి. § అభ్యాసం కూసు విద్య. § అమరితే ఆడది – అమరకుంటే గాడిద.
అమావాస్యకు అట్లు – పున్నానికి బూరెలు. § అమ్మ ఒక ప్రాణి, ప్రాణ ప్రదాత, ప్రేమదాత, సంరక్షణ, రక్షణ ప్రదాత.

అమ్మ కడుపు చూస్తుంది – భార్య జేబు చూస్తుంది. § అమ్మ కళ గుమ్మంలోనే తెలుస్తుంది. § అమ్మ మంచిదే – తెడ్డే మంచిది కాదు.
అమ్మ గూటికి – అయ్య కాటికి. § అమ్మ గృహ ప్రవేశం – అయ్య అగ్ని ప్రవేశం. § అమ్మ తాను పెట్టా పెట్టదు అడుక్కు తినానివ్వదన్నట్లు.
అమ్మ చాకిరి గొడ్డుచాకిరి. జీతభత్యాలు లేని ఉద్యోగం. § అమ్మ దీవెన ఆకాశమంత – దేవుడి దీవెన దీపమంత.
అమ్మ దగ్గర కింద పడుకున్నా – అయ్య దగ్గర నేల పడుకున్నా ఒక్కటే. § అమ్మ పెట్టేవి నాలుగూ పెడితే గానీ కుదరదు.
అమ్మ నా హృదయస్పందన, ఆమె లేని జీవితాన్ని నేను ఊహించుకోలేను. § అమ్మ పుట్టిల్లు – మేనమామ దగ్గరా?
అమ్మ పుట్టిల్లు మేనమామ కెరుక. § అమ్మ పెంచిన బిడ్డా? అయ్య పెంచిన బిడ్డా? § అమ్మవారి మొక్కు, ఆడబిడ్డ అప్పు తీరవు.
అమ్మకు నోటి వాడి – అయ్యకు చెయ్యి వాడి. § అమ్మన్న అమ్మకు మొగుడు – తిమ్మన్న తల్లికి మొగుడు.
అమ్మబోతే అడవి – కొనబోతే కొరివి. అయితే ఆడబిడ్డ లేకపోతే మగబిడ్డ. § అయిదవతనం లేని అందం అడుక్కు తిననా?
అమ్మా నాన్నా ఆర్భాటమే కానీ నాకు చదువొస్తుందా? § అమ్మా, ఆ ఒక్క మాటలో ఎంత ప్రేమ, అభిమానం నిండి ఉన్నాయమ్మా?
అమ్మాయి పరువాలు అబ్బాయికి పండుగ. § అమ్మాయి పుట్టిందంటే ఆయువు సగం కుంగిందన్నమాటే.
అయితంపూడి ఉద్యోగం అయితే గియితే,. § అయితే అమీరు లేకపోతే పకీరు. § అయితే అవతల ఒడ్డు లేకపోతే ఇవతల ఒడ్డు.
అయిదు శిఖలున్నా యిబ్బందిలేదు కానీ మూడుకొప్పులు చేరాయంటే ముదనష్టమే. § అయ్య వాత పెట్టనూ బ్రె బ్రతుకనూనా?
అయిన పెళ్లికి మేళాలా? § అయినకాడికి జమాబందీ. § అయినవాణ్ణి అడిగేకంటే కానివాడి కాళ్లు పట్టుకోవడం మంచిది.
అయినవారు లోపలకు తోస్తే కానివారు బయటకు తోస్తారు. § అయినవాళ్లకు ఆకుల్లో కానివాళ్లకి కంచాల్లో.
అయోమయం అడవి మొద్దు. § అయ్య దాసర్లకు పెడితే అమ్మ జంగాలకు పెట్టిందట.
అయ్య దేశ సంచారం – అమ్మ గ్రామ సంచారం. § అయ్యకు రెండు గుణాలే తక్కువ – తనకు తోచదు, చెబితే వినదు.
అయ్యకు వణుకు ప్రాయం – అమ్మకు కులుకు ప్రాయం. § అయ్యగారికి ఆరు ఎడ్లు, మూడు దొడ్లు.

అయ్యగారు వచ్చేదాకా అమావాస్య ఆగుతుందా? § అయ్యవా రంతంత – అయ్యవారి పెళ్ళాం ముంతంత.
అయ్యవారిని చేయబోతే కోతి అయినట్లు. § అయ్యవారు తప్పులు చేసి దిద్దుకుంటుంటే, అమ్మగారు పారపోయనూ ఎత్తనూనట.
అయ్యిందమ్మా పెళ్లి అణిగిందమ్మా రంధి. § అయ్యోపాపం అంటే ఆరు నెలల పాపం పైన పడ్తుంది.
అరకాసు పనికి ముప్పాతిక బాడుగ ఖర్చు. § అరగదీస్తే గంధపు చెక్కకు వాసన పోతుందా?
అరగని కూడు – జరగని మాట. § అరఘడియ భోగం – ఆరు నెలల రోగం. § అరవై వూళ్ల అమలుదారు ఆలికి దాసుడు.
అరచేత వెన్న పట్టుకొని నేతి కోసం ఏడ్చినట్లు. § అరచేతిలో బెల్లం పెట్టి మోచేతి వరకూ నాకించినట్లు.
అరచేతిలో వైకుంఠం చూపినట్లు. § అరచేవాడి పంచన చేరవచ్చు గానీ, నాలిముచ్చు గడప తొక్కరాదు.
అరటి కర్రు– దాయాది గుర్రు పోవు. § అరటికాయ ఆరు నెలల రోగం. § అరటిపండు ఒలిచి చేతిలో పెట్టినట్లు.
అరణం కంటే మరణమే మేలు మగాడికి. § అరనిమిషం తీరికలేదు – దమ్మిడీ ఆదా లేదు. § అరమనిషి సత్తువ – ఆరుగురి కోపం.
అరవ లేని దేశం – కాకి లేని వూరు లేదు. § అరవై ఆరు పిండివంటలూ ఆవు చంటిలోనే వున్నాయి.
అరవై వరహాలిచ్చినా అత్తవంటి బానిస దొరకదు. § అరవైఏళ్ల అన్నంభొట్లు అద్దాన్ని చూచి బిద్దం అంటే వాళ్లమ్మకు ఆశ్చర్యం వేసిందట.
అరవైఏళ్లు నిండినవాని ఆలోచన అడక్కు – ఇరవైఏళ్లు నిండనివానికి పెత్తనం ఈయకు. § అలలు నిల్చేదెప్పుడు? స్నానం చేసేదెప్పుడు?
అరిచే కుక్క కరవదు. § అరిశె ఆరు నెలల రోగం బయట పెడ్తుంది. § అరిశెల పాకం – అత్త పాకం తెలుసుకు మసలాలి.
అరుంధతీ, గిరుంధతీ కనపడ్డంలేదు గానీ ఆరువేల అప్పు మాత్రం కనబడుతోంది. § అరువు సొమ్ము బరువు చేటు.
అరువుగా యిస్తానంటే ఆరు ఏనుగులు పంపమన్నట్లు. § అర్జీలకు పనులూ కావు – ఆశీర్వచనాలకు బిడ్డలూ పుట్టరు.
అర్థరహితమైన మాటలకన్నా, అర్థవంతమైన నిశ్శబ్దం చాలా గొప్పది. § అర్థంకాని మాట – అల్లిబిల్లి మాట.
అర్థబలం కంటే – అంగబలం ముఖ్యం. § అర్ధరాత్రివేళ అంకమ్మ శివాలు. § అలంకారం కంటే అయిదవతనం మేలు.
అలక మీరితే అమృతమైనా విషమే. § అలకపాన్పు మీద అల్లుడలిగితే అత్తగారు కంగారు పడినట్లు.

అలకాపురం కొల్లగొట్టినా అదృష్టహీనునికి దక్కేదేమీ వుండదు. § అలికిన యింట ఒలికినా అందమే.
అలిగి అత్తవారింటికి – చెడి చెల్లెలింటికి పోరాదు. § అలుపుల మాటే లేదు గెలుపుల వూసేలేదు రసరాజ్య జాతరలో అన్నట్లు.
అలిగే బిడ్డతోనూ – పొడిచే గొడ్డుతోనూ కష్టం. § అల్లుడంటే చాలు – వంకర తాడి కూడా నిఠారుగా నుంచుంటుంది.
అల్ప విద్వాంసుడు ఆక్షేపణలకు పెద్ద. § అల్పవిద్యా మహాగర్వీ. § అల్పుడికి ఐశ్వర్యం వస్తే అర్ధరాత్రి గొడుగు పట్టమన్నాడట.
అల్పుని చేరదీస్తే అధిక ప్రసంగం – కుక్కను చేరదీస్తే మూతి నాకుడు. § అల్లుడని పేరుపెట్టి పుల్ల విరిచి వేస్తే ఎగిరి పడుతుంది.
అల్లుడు అలిగితే కూతుర్ని తీసుకుపోతాడు అంతేగా? § అల్లుడి కత్తికి రెండు వైపులా పదునే. § అవ్వకు ఆవలింతలు నేర్పినట్లు.
అల్లుడి గుణం అనుభవంలో గానీ తెలీదు. అల్లుడు దశమగ్రహం. § అల్లుని గుడ్డి తెల్లవారితే తెలుస్తుంది.
అల్లుడికి చేసినవంట అతిథికి కూడా వచ్చినట్టు. § అల్లుడికి నెయ్యి లేదు అల్లుని వెంట వచ్చిన వానికి నూనె లేదు.
అల్లుడికి పెట్టినట్లు కొడుక్కి పెడితే యిల్లు గుల్లవుతుంది. § అల్లుడికి బెట్టు – యిల్లాలికి గుట్టు వుండాలన్నట్లు.
అల్లుడితో గిల్లుడన్నట్లు. § అల్లుడితో భోజనం, కొడుకుతో చదువు. § అల్లుడు చుట్టమూ గాదు – ఆముదపు చెట్టు చెట్టూకాదు.
అల్లుడా ఎప్పుడొచ్చావంటే రాత్రి వండిన గారెల సంగతి చెప్పనా అన్నాడు. § అవ్వా కావాలి – బువ్వా కావాలి.
అవకాశం చేజారిందని నీ కళ్లను నీళ్లతో మసకబారనీయకు, అలా చేస్తే మరో అవకాశం కూడా చేజారవచ్చు.
అవకాశం దొరకగానే అందుకోవటానికి సిద్ధం ఉండటమే విజయ రహస్యం. § అసలు కంటే వడ్డీ ముద్దు.
అవకాశం ముందుగా రాదు, పోరాటం, కఠిన శ్రమ తరువాత వస్తుంది. § అసలు పిసలయ్యే, గొంగళి భారమయ్యె.
అవకాశాలు ఉన్నా సన్నద్ధం కాకపోవటం కంటే అవి లేకపోయినా సన్నద్ధం కావటం మేలు.
అవకాశాలు సాధారణంగా చాలా కష్టమైన పనుల రూపంలో ఉంటాయి. కనుక చాలామంది వాటిని గుర్తించలేరు.
అవతార పురుషుడు అమ్మల్లుడు – అంతకంటే చక్కని వాడు పిన్నల్లుడు. § అవివేకితో చెలిమికంటే – వివేకితో విరోధం మేలు.

అవరోధానికి నువ్వు అనుకున్నదానిలో సగం బలం కూడా లేదని గ్రహిస్తావు. § అసమర్థుల ఆత్మవిశ్వాసమే అహంకారం.
అవరోధాలు అడ్డు పడితే వెన్ను చూపకు, ఎదురించి నిలువు. చేతనైనంతగా పోరాడు. § అసత్యం చెప్పటం పిరికి లక్షణం.
అవలక్షణునికి అక్షింతలిస్తే అవతలికెల్లి నోట్లో పోసుకున్నాడట. § అహంకారం వల్ల రారాజులే సింహాసనాలు కోల్పోయారు.
అవసరమైన దానిని చేయటంతో ఆరంభించు, తరువాత సాధ్యమైన దానిని చేయి. అసాధ్యమనుకున్న దానిని చేయగలవు.
అవసరానికి పనికిరాని ఆస్తులు, ఆపదలో ఆదుకోని స్నేహితులు ఉన్నా లేనట్టే. § అవ్వను పట్టుకొని వసంతాలాడినట్లు.
అశుద్ధం మీద రాయి వేస్తే ముఖమంతా చిందుతుంది. § అశ్వత్థ ప్రదక్షిణం చేసి కడుపు తడిమి చూసుకున్నట్లు.
అశ్వని కురిస్తే అంతా నష్టం. § అశ్వని కురిస్తే ఆరు కార్తెలు విడుపు. § అశ్వమేధ యాగం చేయవచ్చుగానీ ఆడపిల్ల పెళ్లి చేయలేం.
అష్ట భాగ్యాలున్నా అత్తగారిల్లే – పురిటి కూర తిన్నా పుట్టిల్లే. § అసలే కోతి, దానికి తోడు కల్లు తాగింది ఆ పైన తేలు కుట్టింది.
అసత్యం సంపాదించిన పలుకుబడి సత్యం బయటపడే వరకే. § అసలు నీ దగ్గరే లేని దానిని మరొకరికి ఇస్తానని వాగ్దానం చేయవద్దు.
అసలు ప్రయత్నమే చేయకపోవటం కాదు, తెలిసి ప్రయత్నం చేయకపోవటం పెద్ద తప్పు. § అసలు మూడు పాళ్లు , వడ్డీ ఆరుపాళ్లు.
అసలే ప్రారంభించకుండా ఉండటం కన్నా ఆలస్యంగా ప్రారంభించటం ఎంతో ఉత్తమం. § అసలే అయోమయం అందులో అంధకారం.
అసాధ్యమైన మంచి పనులను చేసినవారిని సమాజం చిరకాలం గుర్తుంచుకొంటుంది. § అసలుకు గతిలేకుంటే కొసరడిగినట్లు.
అహంకారం ఉన్నవాళ్లు పుస్తకాలు, క్యాసెట్లను అరుదుగా కొంటారు.తామే విశ్వానికి కేంద్ర బిందువులం అనుకుంటారు.
ఆ అంటే ఆరు నెలలు. § ఆకతాయి కోరికల ఆకలి కేకలే సోయగాల విహారాలన్నట్లు. § ఆచేతి తుడుపుకూ, ఈచేతి తుడుపుకూ అడ్డుగోడ.
ఆ ఉరుముకు ఈ చినుకులేనా? § ఆ గొడ్డు మంచిదయితే ఆ వూళ్లోనే అమ్ముడయ్యేదిగా. § ఆ తండ్రికి కొడుకు కాడా!
ఆ తుష్టికీ, ఈ నష్టికీ సరి. § ఆ పడుగులోనిదే ఈ పీలికా. § ఆ భగవంతుడిలోనే మన జీవనం, మన గమనం, మన ఉనికి.
ఆ మాటకూ, ఈ మాటకూ పెద్దకోడలు § ఆ యింటికి తలుపూ లేదు, ఈ యింటికి ద్వారబంధమూ లేదు
ఆ మాటా ఈ మాటా యింటి పెద్దకు. § ఆ యింటికి ఈ ఇల్లెంత దూరమో ఈ యింటికాయిల్లూ అంతే దూరం.

ఆకలి అవుతోంది అత్తగారూ అంటే రోకలి మింగవే కోడలా అన్నదట. § ఆకలి తీరేందుకు అర్ధగంట పోరు చాలు అన్నదట.
ఆకలి రుచి ఎరుగదు – సుఖ మెరుగదు. § ఆకలిగొన్న కరణం పాత కవిలి బయటకు తీసాడట. § ఆకారం వుంటే శ్రీకారం ఉండొద్దూ!
ఆకలిగొన్నమ్మ ఎంగిలికి రోయదు. § ఆకలిచే బాధపడే వాడు ఎటువంటి పాపకృత్యం అయినా చేస్తాడు.
ఆకలితో ఉన్న వానికి అన్నమే దేవుడు. § ఆకలితో నకనకలాడుతున్న కడుపు ఉత్తమ రాజకీయ సలహాదారు కాలేడు.
ఆకలితో నీ యింటి ముందు నిలుచున్నవాడు దరిద్రుని రూపంలో వున్న భగవంతుడు. అతని ఆకలి తీర్చు.
ఆకలితో వున్న వాడికి ఉపన్యాసాలు కడుపు నింపవు § ఆకలిలేనివానికి అజీర్ణం సంగతి ఏమి తెలుస్తుంది?
ఆకలివేస్తే భుజించాలి కాని రుచుల కోసం కాదు. § ఆకార పుష్టి – నైవేద్యనష్టి. § ఆ అంటే అపరాధం – కో అంటే బూతుమాట.
ఆకారం చూసి ఆశ పడటమేగానీ, '**అందులో**' పసలేదు అయ్యకు అందట. § ఆకారం వికారంగా వున్నా బుద్ధి సూరేకారంగా వుంది.
ఆకాశంలోని నక్షత్రాలను, ఇసుక రేణువులను లెక్కించటం ఎంత కష్టమో. మహాత్ముల గుణాలను లెక్కించటం అంతే కష్టం.
ఆకాశమంత ఎత్తు ఎదిగినట్లు. § ఆకాశమంత గొప్ప అన్నట్లు. § ఆకాశానికి నిచ్చెనలు వేసినట్లు. § ఆగభోగాలు – అంకమ్మ శివాలు.
ఆకు యిస్తే అన్నం పెట్టినంత పుణ్యం. § ఆకుకు అందక – పోకకు పొందక. § ఆకుతోట సేద్యం అన్ని అవసరాలనూ తీరుస్తుంది.
ఆకులు ఎత్తరా అంటే విస్తళ్లు లెక్క పెట్టినట్లు. § ఆకులు నాకే వాళ్ళింటికి మూతులు నాకే వాళ్లు వచ్చినట్లు.
ఆకులో అంతా పెట్టి అంచున పెంట పెట్టినట్లు. § ఆకూ పోకా అందిస్తే అందాలన్నీ వడ్డిస్తా అందట.
ఆగక పడుతుంటే నీటిబిందువులే చెరువు అవుతాయి. § ఆగ్రహం కలిగినప్పుడు నిగ్రహం చూపినవాడే నిజమైన బలశాలి.
ఆగభోగాలు అంకమ్మవి, పొలికేకలు పోలేరమ్మవి. § ఆగ్రహం బలహీనతతో ప్రారంభమై పశ్చాతాపంతో ముగుస్తుంది.
ఆచరించడం కష్టమని మూల సూత్రాలను విడిచిపెట్టకూడదు. ఓర్పుతో వాటిని ఆచరించాలి. § ఆడంగులలో పెదబావ.
ఆచారం అన్నంభొట్లూ అంటే పెద్ద చెరువును కుక్క ముట్టుకుపోయిందన్నాడట. § ఆచారాలు నిలుస్తాయి – అర్థాలు పోతాయి.

ఆచారం ఆరుబారలు – గోచీపాత మూడుబారలు. § ఆచారం ముందు – అనాచారం వెనుక. § ఆడ బిడ్డ అర్ధమొగుడు.
ఆచారం సంప్రదాయాలు, మూఢవిశ్వాసాలు మతంపేర మనిషికి సంకెళ్లు తగిలిస్తాయి. § ఆడ పెత్తనం – తంబళ్ల దొరతనం.
ఆచారానికి అంతం – అనాచారానికి ఆది లేవు. § ఆజ్ఞాపించే ముందు నువ్వు ఆచరించు. § ఆడంబరానికి అంటకత్తెర వేసినట్లు.
ఆటా పాటా మా యింట – మాపటి భోజనం మీ యింట. § ఆడంబరజీవితం కంటే ప్రశాంతజీవితం ఆశించుట మంచిది.
ఆడంబరాల మోజులో పడితే ఇల్లూ వళ్ళూ కూడా గుల్లవుతాయి. § ఆడదై పుట్టేకంటే అడవిలో మానై పుట్టేది మేలు.
ఆడంబరాలకు పోవద్దు, ఉన్నవాటిని పోగొట్టుకొని లేనివాడిగా మారొద్దు. § ఆడదే అమృతమూ, హాలాహలమూ.
ఆడపడచు ఉసూరుమంటే ఆరు తరాలు అరిష్టం. § ఆడపడుచు పూజా ఫలంతో స్వర్ణమంజరి లక్ష్మీనివాసం పునర్జన్మ అవుతుంది.
ఆడపిల్ల పరువాలు సంబరాల జాతరలు. § ఆడపిల్ల పుట్టిందంటే, ఆయువు సగం క్రుంగిందన్నమాటే. § ఆడి తప్పితే అపకీర్తి.
ఆడపిల్ల పెళ్లి – అడుగు దొరకని బావి ఒకటే. § ఆడబిడ్డ కత్తికి ఇరువైపులా పదునే. § ఆడింది ఆట – పాడింది పాట.
ఆడబోయిన తీర్థం ఎదురైనట్లు. § ఆడమనిషి లేనిది అడవి – మగమనిషి లేనిది మఠం. § ఆడలేక మద్దెల ఓడన్నట్లు.
ఆడవారి బ్రతుకు – అరిటాకు బ్రతుకు ఒక్కటే. § ఆడశోకం – మగ రాగం ఒక్కటే. § ఆడి తప్పని సహవాసం మంచిది.
ఆడవారి బ్రతుకూ – అరిటాకు బ్రతుకూ ఒక్కటే. § ఆడది లేనిది అడవి – మగాడు లేనిది మఠం. § ఆత్మ నిగ్రహం విజయానికి తొలిమెట్టు.
ఆడితప్పని వారి సహవాసం మంచిది. § ఆత్మ శరీరంలో ఒకానొక నియతప్రదేశంలో ఉండదు. § ఆత్మ నిష్కళంకమైనది.
ఆడినమాటను తప్పిన వాడిని గాడిద కొడుకని తిట్టగా విని అయ్యో! వీడా నాకొడుకని గాడిద యేడ్చిందట.
ఆడే కాలూ – పాడే నోరూ వూరుకోవు. § ఆత్మ అనే నదీప్రవాహాన్ని శోధించు, నీ పరిణామక్రమం గురించి ఆలోచించు.
ఆత్మ త్యాగం ద్వారా ప్రత్యర్థిని ఒప్పించడమే సత్యాగ్రహం. § ఆత్మ విస్మృతియే అధర్మం; ఆత్మ సాక్షాత్కారమే ధర్మం.
ఆత్మ పునాది శాశ్వతమైనది గానో అశాశ్వతదమైనదిగానో ఉండజాలదు. దానికి ఉనికి లేదు.

ఆత్మ భౌతికవస్తువులతో, సంపదలతో కొనలేనిది, మనిషి పనికిరాని వాడైనా హృదయంలో భగవంతుని వెలుగు వుంటుంది.
ఆత్మ విశ్వాసం అనే మౌలికాంశం చుట్టూనే ప్రపంచం తిరుగుతుంది. § ఆత్మ విశ్వాసం ఉన్న కొందరి చరిత్రే ప్రపంచ చరిత్ర.
ఆత్మ విశ్వాసం ఉన్నవారు బలవంతులు. సందేహాలతో సతమతమయ్యేవారు బలహీనులు. § ఆత్మశక్తిని బహిర్గతం చేయండి.
ఆత్మ విశ్వాసం లేకపోవటం అపజయాలకు గల ముఖ్య కారణం. § ఆత్మ విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితులలోనూ వదలకు.
ఆత్మ విశ్వాసంతో కృషి సల్పితే మానవుడు ఎక్కలేని ఎత్తులు లేవు. అందుకోని శిఖరాలు లేవు. § ఆత్రగాడికి బుద్ధి తక్కువ.
ఆత్మ వున్నా నువ్వు దానిని చూడలేవు, కనుగొనలేవు. § ఆత్మ సమర్పణ కావించనిదే ఏ మంచి పనీ పూర్తికాదు.
ఆత్మకు ఆహారం ప్రార్థన. § ఆత్మకు జాతి, లింగ భేదాలు లేవు. § ఆత్మనిగ్రహం సాధించడం ద్వారా జగత్తును జయించవచ్చు.
ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడమే అహంకారమైతే దానిని వ్యతిరేకించేదంతా దురహంకారమౌతుంది.
ఆత్మతత్వము ఎరుక మిధ్యాజ్ఞానాన్ని పారదోలును. § ఆత్మవిశ్వాసం అనే మౌలికాంశం చుట్టూనే ఈ ప్రపంచం తిరుగుతుంది.
ఆత్మవిశ్వాసం అన్నింటికన్నా చాలా గొప్పది. § ఆత్మవిశ్వాసం, ధైర్యం, పట్టుదలతో అనేకమంది నాయకులయ్యారు.
ఆత్మవిశ్వాసాన్ని ఎట్టి పరిస్థితులలోనూ వదలకు. § ఆత్మవిశ్వాసం ఎప్పుడూ అబద్ధపు ప్రశంసలు చేయలేదు,
ఆత్మవిస్మృతియే అధర్మం; ఆత్మ సాక్షాత్కారమే ధర్మం. § ఆదర్శాలున్న వాడు తప్పులు చేసినా ఆదర్శాలు లేని వాడికన్నా గొప్పవాడే.
ఆత్మసమర్పణ కావించకపోతే ఏమంచి పనీ పూర్తికాదు. § ఆత్మసౌందర్యం కలవాడు బాహ్యాలంకరణకు ప్రాధాన్యత యివ్వడు.
ఆత్మానుభవం గలవాని వద్ద వాచాలత వుండదు. ఆత్మోన్నతికి తోడ్పడేది విద్య. § ఆనందం ఉందంటే అన్నీ బాగున్నాయని అర్థం కాదు.
ఆత్మానుభవం ద్వారా జీవితాన్ని ప్రకాశవంతం చేసుకోవాలి. § ఆత్మీయతతో కలిసే వారి మానవ సంబంధాలు మెరుగవుతాయి.
ఆత్మీయులతో పంచుకుంటే బాధ సగమవుతుంది. ఆనందం రెట్టింపవుతుంది. § ఆదర్శాన్ని ఎట్టి పరిస్థితుల్లో వదలకు.
ఆదర్శానికి అడ్డు వస్తే నిజాయితీపరులు ప్రతిఘటిస్తారు, ద్రోహులు బైటపడతారు,వీరులు పోరాడతారు. హీనులు దిగజారతారు.
ఆదర్శాలు శిఖరమెక్కితే, అవసరాలు అగాధంలోకి తోస్తాయి. § ఆదాయం కన్నా ఖర్చు ఎక్కువ పెట్టేవారు అప్పులపాలు అవక తప్పదు.

ఆదిలోనే హంసపాదన్నట్లు. § ఆధ్యాత్మిక చింతన ప్రాతిపదికగా మానవ విలువలను పెంపొందించుకోవాలి.
ఆధ్యాత్మిక సత్యం పవిత్రతే. § ఆధ్యాత్మికమైనది సాధించిన తర్వాత ప్రాపంచిక జీవితం గడిపినా మనశ్శాంతి కోల్పోము.
ఆనందం ఆచరణలో ప్రతి దశలోనూ ఉంటుంది, అంతిమ దశలో మాత్రమే కాదు. § ఆపదలో ఆదుకోవాలి, ఆస్థిని పంచుకోవాలి.
ఆనందం ప్రశ్నలు అడిగే వారితో, ప్రశ్నలను ప్రేమించేవారితో, ప్రశ్నలతో/ప్రశ్నలచేత జీవించేవారితో కలసి ఉంటుంది.
ఆనందము ఒక అంతర్గతస్థితి. దానికి బయటవున్న వాతావరణంతో సంబంధంలేదు. § ఆపదలో అడ్డుపడే వాడే చుట్టము.
ఆపజయాలు తప్పులు కావు. అవి భవిష్యత్ పాఠాలు § ఆపత్కాలంలో చేసిన ప్రతిజ్ఞలను ఆ తర్వాత మెల్లగా విస్మరిస్తారు.
ఆపద మొక్కులు – సంపద మరపులు. § ఆపదకు పాపం లేదు. § ఆపదలకు ప్రతిక్రియను ముందుగానే ఆలోచించుకోవాలి.
ఆపదలకు వెన్నిచ్చి పారిపోకూడదు, ఎదురొడ్డి నిలబడాలి. § ఆపదలు వచ్చినప్పుడు ధనాన్ని రక్షించుకోవాలి.
ఆపదలు వచ్చినా తన సిద్ధాంతాన్నే అంటిపెట్టుకొని ఉండే మనిషి గొప్పవాడు. § ఆపదలైనా, సంపదలైనా ఒంటరిగా రావు.
ఆపదలు, సమస్యలు నీ మనోబలాన్ని పరీక్షించే శక్తులు, వాటిపై పోరాడితేనే నువ్వు గెలవగలుగుతావు. § ఆయ మెరిగి వ్యయం చేయాలి.
ఆపదలే స్నేహానికి పరీక్షలు. § ఆపదలో భయం సంపదలో సంతోషం, యుద్ధంలో పిరికితనం లేని వాడే ధీరుడు.
ఆమడ నడిచినా ఆరిక కూడు తప్పలేదు. § ఆమని సోయగాలు అందాలు విందులు అన్నట్లు. § ఆమె నోటిలో నువ్వు గింజ నానదు.
ఆముదాల బేరం – కామెర్ల రోగం నమ్మరానివి. § ఆమె అబద్ధమాడితే గోడపెట్టినట్లు, ఆయన అబద్ధమాడితే తడికె పెట్టినట్లు.
ఆమె అమ్మ, నిన్ను కన్న తల్లి. § ఆయుధం లేనిదే పోరాటం జరుపలేము. § ఆయుర్దాయం గట్టిగా వుంటే అడవిలో వున్నా బ్రతకవచ్చు.
ఆయన రాసిన రాతను తానే మార్చలేడు దేవుడు. § ఆయుర్దాయం వున్న రోగి హస్తవాసి వున్నా వైద్యుడి దగ్గరికే పోతాడు.
ఆయువు గట్టిదయితే చాలు అన్ని రోగాలు పోతాయి. § ఆయుష్యం ఆరుపాళ్లు – యాతన ఏడు పాళ్లు. § ఆరాటమేగానీ పసలేదన్నట్లు.
ఆయుష్షు లేక చచ్చాడు గానీ వైద్యం లేక కాదు. § ఆయెనమ్మా పెండ్లి – అణిగెనమ్మా రంధి. § ఆరాటాల పెళ్ళాం – ఆయాసాల మొగుడు.
ఆరంభ శూరుడికి ఆర్భాటాలెక్కువ. § ఆరగించగా లేనిది అడిగితే వచ్చిందా! § ఆరణ్య రోదనం లాగ.

ఆరాధన ఎప్పుడు ప్రారంభిస్తావో అప్పుడే ప్రగతి సాధిస్తావు. § ఆరావుల పాడి చేస్తే గీస్తే పెరుగు. § ఆరు కార్తెలకు పోతు ఆరుద్ర కార్తె.
ఆరికకు చిత్త గండం – ఆడదానికి పిల్ల గండం. § ఆరిన దీపం తిరిగి వెలగదు. గడచిన జీవితం మరల రాదు.
ఆరిపోయే దీపానికి వెలుగెక్కువ. § ఆరు చెవుల ముగ్గురు వ్యక్తుల ద్వారా రహస్యం బయటికి తెలుస్తుంది. § ఆరుద్రతో అదను సరి.
ఆరు నెలలకు చచ్చేవాడికి అరుంధతి కనపడదు. § ఆరు నెలలు సాము చేసి మూలనున్న ముసలమ్మతో యుద్ధం చేసినట్లు.
ఆరు మౌలిక భయాలు. పేదరికం, విమర్శ, ఆరోగ్యం, తాను ప్రేమించే వ్యక్తిని పోగొట్టుకుంటానని, వృద్ధాప్యం, మరణం.
ఆరు రాజ్యాలను జయించవచ్చు కానీ అల్లుడిని జయించలేం. § ఆరుద్ర కార్తె విత్తనానికీ – అన్నం పెట్టిన యింటికీ చెరుపు లేదు.
ఆరుద్ర కురిస్తే ఆరు కార్తెలు కురుస్తాయి. § ఆరుద్ర కురిస్తే దారిద్ర్యం లేదు. § ఆరుద్ర చిందిస్తే అరవై దినాల వరుపు.
ఆరుద్ర మొదటి పాదాన ఎత్తితే ఆరంభాలు చెడతాయి. § ఆరుద్ర వాన అదను వాన. § ఆరుద్రకు ఆమ్లాలు కూడా పండుతాయి.
ఆరుద్రలో అడ్డెడు చల్లితే పునాసకు పుట్టెడు పండుతుంది. § ఆరునెలల సహవాసం చేస్తే వారు వీరవుతారు. § ఆరోగ్యమే మహాభాగ్యం.
ఆరోగ్యం కోసం, డబ్బుకోసం, స్వార్థాపేక్షల కోసం దేవుణ్ణి పూజించటం భక్తి కాదు. § ఆలి వంక వారు ఆత్మ బంధువులు.
ఆరోగ్యంగా వుండి జగంలో సుఖాలను అనుభవించడమే నిజమైన జీవితం. § ఆలి ఏడ్చిన ఇల్లు – ఎద్దు ఏడ్చిన సేద్యం కలసిరావు.
ఆరోగ్యవంతమైన శరీరంలోనే ఆరోగ్యమంతమైన ఆత్మ నివసిస్తుంది. § ఆర్చేవారే గానీ తీర్చేవారే లేరు. § ఆలి బెల్లం – తల్లి విషం.
ఆరోగ్యాలు కాపాడుకునే రహస్యం ఒకటే. గతాన్ని, భవిష్యత్తును గురించి విచారించకపోవడం, వర్తమానంలో జీవించాలి.
ఆలస్యం అవుతుందని పనులను ఆపవద్దు. ఎందుకంటే గొప్ప పనులు సమయాన్ని ఆశిస్తాయి. § ఆలికి అదుపు – ఇంటికి పొదుపు.
ఆలస్యం జరిగితే గోటితో పోయేది గొడ్డలి వరకు వెళుతుంది, దానికి కూడా వీలులేనిదవుతుంది.
ఆలి మాట వినని వాడూ – అడవిలో పడ్డవాడూ ఒక్కడే. § ఆలుమగల కలహం అద్దం మీద ఆవగింజ వేసినంతసేపే.
ఆలి శుచి ఇల్లు చెబుతుంది. § ఆలి అలుక అరవైఏండ్లు, మగని అలుక ముప్పై ఏండ్లు, బాలప్రాయం పదేళ్లు.
ఆలిని విడిస్తే హరిదాసు – సంసారం విడిస్తే సన్యాసి. § ఆలికి అన్నం పెట్టడం ఊరికి ఉపకారమా?

ఆలుమగల కలహం అన్నం తినేదాకానే. § ఆలూ లేదు చూలూ లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లు.

ఆలోచన మానవ మేధస్సు నుంచి కలుగుతుంది. పరిణామక్రమంలో అభివృద్ధిచెందిన అత్యున్నత రూపమే మేధ.
ఆలోచన లేకుండా అధ్యయనం చెయ్యడం పరమ దండగ, అధ్యయనం చెయ్యకుండా వూరకే ఆలోచించడం శుద్ధ దండగ.
ఆలోచన సులభం, ఆచరణ కష్టం. ఆలోచనలను ఆచరణలుగా మార్చటమే ప్రపంచంలో అతి కష్టమైన అంశం.
ఆలోచనగానే మిగిలిపోయిన ఆలోచన కంటే ఆచరణలో పెట్టినది మేలైనది. § ఆలోచనలు బలహీనంగా ఉంటే ఓటమి తప్పదు.
ఆలోచనల పరిణామమే మనిషి. అతను ఎలా ఆలోచిస్తే అలా తయారవుతాడు. § ఆవు తొలి చూలు – గేదె మలిచూలు మంచిది.
ఆలోచనలకు బందీలు, ఆలోచనలను మార్చుకోనిదే దేన్నీ మార్చలేరు. § ఆలోచనలు క్రమంగా ఒక పుష్పంలాగా వికసించాలి.
ఆలోచనావిధానం గంగాప్రవాహంలాగా నిర్మలంగా, పవిత్రంగా వుండాలి. § ఇప్పుడే ప్రారంభించాలి. రేపటికి వాయిదా వేయకూడదు.
ఆలోచించడమే కాదు, ఆచరణ ముఖ్యం. § ఆలోచించి ఎన్నిక చేసుకున్న తరువాతనే ఏ పనినైనా అమలు పరచాలి.
ఆలోచించని వాడికి కనిపించేది అంధకారమే. § ఆవగింజంత సందు వుంటే అరవై గారెలు తిననా? అన్నాడట.
ఆవాహనా లేదు, విసర్జనా లేదు. § ఆలోచిస్తూ ఎన్నేళ్లు కూర్చున్నా ఒక్క పనీ కాదు. ఆచణలోకి దిగినప్పుడే ఏదైనా సాధించగలం.
ఆలోచించి మాట్లాడితే ప్రత్యేకతతో జీవిస్తారు. § ఆలోచించిందే చెబుతూ, చెప్పిందే చేస్తూ జీవించేందుకు కృషి చేయాలి.
ఆలోచించే శక్తి ప్రశ్నించే స్తోమతను కలుగజేస్తుంది. § ఆవు లేని యింట అన్నమే తినరాదు. § ఆవునిచ్చి పలుపు దాచుకున్నట్లు.
ఆవు చేలో మేస్తే దూడ గట్టుమీద మేస్తుందా? § ఆవును చంపి చెప్పులు దానం చేసినట్లు. § ఆవులను మళ్ళించినవాడే అర్జునుడు.
ఆవు పాడి ఎన్నాళ్లు ? ఐశ్వర్య మెన్నాళ్లు ? § ఆవులలో ఆబోతై తినాలి – అత్తవారింట అల్లుడై తినాలి. § ఆవులిస్తే ప్రేగులు లెక్కబెట్టినట్లు.
ఆవులూ ఆవులూ పోట్లాడుకుంటూ లేగల కాళ్లు విరగతొక్కినట్లు. § ఆవేశం ఆకాశమంత – ఆలోచన ఆవగింజంత.
ఆశ గలమ్మ దోష మెరుగదు – పూటకూళ్లమ్మ పుణ్య మెరుగదు. § ఆశ, ద్వేషము, కోపం విడనాడి దైవచింతన కల్గి వుండు.

ఆశ దుఃఖానికి కారణం, దాని నుంచి మనం దూరమైతే దుఃఖం మన దరిచేరదు. § ఆశ లేని వానికి అడవైనా, ఇల్లయినా ఒక్కటే.
ఆశ బోధిస్తున్నది – అవమానం బాధిస్తున్నది. § ఆశకు అంతం లేదు – నిరాశకు చింత లేదు. § ఆశ సిగ్గెరుగదు – నిద్ర సుఖ మెరుగదు.
ఆశకు అంతు లేదు – గోచీకి దరిద్రం లేదు. § ఆశకు పోతే గోచీ వూడిందట. § ఆశకు మించిన దూరం – వడ్డీకి మించిన వేగం లేవు.
ఆశకు ముదిమి – అర్థికి సౌఖ్యం లేవు. § ఆశని ఎప్పుడూ కోల్పోవద్దు. మనం ఊహించే నేటి ఆశయాలే రేపటి వాస్తవాలు.
ఆశలకు, శక్తిసామర్థ్యాలకు ఉన్న తేడాను అర్థం చేసుకొన్న వ్యక్తి జాగ్రత్త పడతాడు. § ఆశలు తగ్గించుకుంటే అశాంతికి తావులేదు.
ఆశలన్నింటిని వదలి లయమైన మనసు వేదం. § ఆశించడం వల్ల కాక అర్హత సాధించటం వల్లనే దేన్నయినా పొందగలం.
ఆశావాది, నిరాశావాది జీవితంలో ఒకచోటికే చేరవచ్చు. కాని ఆశావాది ఆనందిస్తూ జీవిత ప్రయాణం చేసి వస్తాడు.
ఆశాస్త్రీయ నమ్మకమే దయ్యం. § ఆశ్లేష కురిస్తే ఆరోగ్యమంటారు. § ఆశ్లేష ముసలి కార్తె – ఆగి ఆగి తుంపర తుంపరగా కురుస్తుంది.
ఆశ్చర్య పడటం తత్త్వవేత్తల లక్షణం. తత్త్వశాస్త్రం ఆశ్చర్యంతోనే ప్రారంభమవుతుంది. § ఆశ్లేషలో పూస్తే అంతులేని పంట.
ఆశ్లేష వర్షం అందరికీ లాభం. § ఆశ్లేషలో అడుగుకొక చినుకు పడినా అడిగినన్ని వడ్లు. § ఆశ్లేషలో అడ్డెడు చల్లటం మేలు.
ఆశ్లేషలో ఊడ్చినట్లయితే అడిగినంత పంట. § ఆషాఢానికి ఆకుపోతలు. § ఆసక్తి అద్భుతాలను సృష్టిస్తుంది.
ఆశ్లేషలో ముసలి ఎద్దు కూడా రంకె వేస్తుంది. § ఆషాఢమాసంలో అరిశెలు వండను ప్రొద్దు వుండదు.
ఆసులో పుల్లలా తిరిగినట్లు. § ఆస్తికుడిగా నటించడం కంటే, నాస్తికుడు గానే వుండు. § ఆస్థికొక కొడుకు – ప్రేమకొక కూతురు.

ఆహారం పట్ల వ్యవహారం పట్ల మొగమాటం పనికిరాదు. § ఆహారం వల్లనే మనకు శక్తులు కలుగుతాయి.

ఆహారం రుచిగా లేదని ఫిర్యాదు చేసే ముందు తినటానికి ఏమీలేని పేదల గురించి ఆలోచించు. § ఆసక్తి మారకం – అనాసక్తి తారకం.
ఆహారం సంపాదించుకోవడానికి అవసరమైన పని చేయడానికి మనిషిని దేవుడు సృష్టించాడు. § ఇంట గెల్చి – రచ్చ గెలువు.
ఆహారానికి ఉప్పు, కారం ఎంత అవసరమో సమాజానికి ఉపకారగుణం అంత అవసరం. § ఇంట ఆచారం – బయట అనాచారం.
ఆహారాన్నిబట్టే మనసు. § ఇంకెందుకాలస్యం ఇచ్చేయ్ సొగసుల తాంబూలం అన్నాడట. § ఇంటి గుట్టు పెరుమాళ్ల కెరుక.

ఇంకొకరితో పోరాడి జయించిన విజయం కంటే, ఆత్మ విజయం పొందటమే అత్యుత్తమం. § ఇంగువ కట్టిన గుడ్డ లాగా.
ఇంటి ఎద్దుకు బాడుగ ఏమిటి? § ఇంటి కళ ఇల్లాలే చెబుతుంది. § ఇంటి కుక్కకు యింటి కుక్క పనికి రాదు.
ఇంటి కూటికీ, బంతి కూటికీ రెంటికీ చెడినట్లు. § ఇంటి పరిస్థితులు సామరస్యంగా ఉంటే దేశం సవ్యంగా సాగుతుంది.
ఇంటి గుట్టు లంకకు చేటు. § ఇంటి దీపమని ముద్దు పెట్టుకుంటే మీసాలన్నీ తెగ కాలినాయట/మూతంతా కాలింది.
ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడు. § ఇంటింటా ఒక పొయ్యి – మా యింట మరో పొయ్యి. § ఇంటికన్న గుడి పదిలం.
ఇంటి పేరు కస్తూరి వారు. ఇంట్లో గబ్బిలాల కంపు. § ఇంటి పేరు పుణ్యాల వారు – చేసేవేమో పాపపు పనులు.
ఇంటి మొగుడు చెమటకంపు – పొరుగింటి మొగుడు పూలవాసన. § ఇంటి లక్ష్మిని వాకిలే చెబుతుంది.
ఇంటికి అవ్వ – కొలతకు తవ్వ కావాలి. § ఇంటికి ఇనుప కత్తి – పొరుగుకు బంగారు కత్తి. § ఇంట్లో పిల్లి – బయట పులి.
ఇంటికి ఏబ్రాసి – పొరుగింటికి శ్రీమహాలక్ష్మి. § ఇంటివాడివలె చేసేవాడూ లేడు – బయటివాడివలె తినేవాడూ లేడు.
ఇంటికి గుట్టు – మడికి గట్టు. § ఇంటికి జ్యేష్ఠాదేవి – పొరుగింటికి శ్రీమహాలక్ష్మి. § ఇంటికి ఒక పువ్వు – ఈశ్వరుడికి ఒక మాల.
ఇంటికి పెద్ద కొడుకు, పెద్ద అల్లుడే లెక్కపడేది. § ఇంటికి పెద్దకొడుకై పుట్టటం కంటే చాకలివాని గాడిదగా పుట్టటం మేలు.
ఇంటికి ముసలి – మడుగుకు మొసలి కీడు. § ఇంటిలోని తగాదాలు బయట వినపడనీయకూడదు.
ఇంటివాడు ఈకతో కొడితే పొరుగువాడు పోకతో కొడతాడు. § ఇంటివాడు ఒసే అంటే, బయటివారూ ఒసే అంటారు.
ఇంటివారు వేలు చూపితే బయటివారు కాలు చూపుతారు. § ఇంట్లో ఇగురు కూర కంటే పొరుగింటి పుల్లకూర రుచి.
ఇంట్లో ఇల్లాలి పోరు – బయట బాకీల హోరు. § ఇంట్లో ఈగల మోత – బయట పల్లకీల మోత.
ఇంట్లోని తగాదాలు బయట వినపడనీయకూడదు. § ఇక పుట్టేనా – ఇక పెరిగేనా – నలభై ఏళ్ల కొడకా యింట్లో కూర్చో.
ఇంత చక్కని పెళ్లికి బాగా వాయించరా సన్నాయి మేళం. § ఇంత బ్రతుకూ బ్రతికి ఇంటి వెనకాల చచ్చినట్లు.

ఇంద్రియ నిగ్రహం లేకుండా ఎన్ని తీర్థయాత్రలు చేసినా ఎన్ని గ్రంథాలు చదివినా ఆత్మసాక్షాత్కారం పొందలేరు.
ఇంద్రియ నిగ్రహము సాధించిన వాడు సాధనలు చేయనక్కలేదు. అప్పటి వరకూ సాధనలు చేయాలి. § ఇచ్చే గొడ్డునే పితికేది.
ఇంద్రియ సుఖాలే లక్ష్యంగా బ్రతికే వారు జంతువులతో సమానం. § ఇచ్చితినమ్మా వాయనం అంటే పుచ్చుకుంటినమ్మా వాయనం.
ఇంద్రియాల మనఃప్రవృత్తులను అదుపులో ఉంచుకోలేని వారు చేసే ఏ పనైనా గజస్నానంలా వ్యర్థమే.
ఇంద్రియాలకు, మనసుకు ఆనందం కలిగించటమే ఐశ్వర్యమున్నందుకు ప్రయోజనం. § ఇచ్చింది యిచ్చి పుచ్చిన దాన్ని కొన్నట్లు.
ఇక్కడ మునిగి అక్కడ తేలినట్లు. § ఇచిత్రాల పెళ్లికొడుక్కి అక్షింతలు పెడితే నొసలు గులగుల అని నోట్లో వేసుకున్నాట్ట.
ఇచ్చి తీసుకుంటుంటే నేస్తం. § ఇచ్చింది మరచిపోవడం, పుచ్చుకున్నది జ్ఞాపకముంచుకోవడమే స్నేహం.
ఇచ్చిన నిష్ఠూరం కన్నా యివ్వని నిష్ఠూరమే మంచిది. § ఇచ్చినమ్మ ఈగ – పుచ్చుకున్నమ్మ పులి.
ఇచ్చినవాడు దాత – ఇవ్వనివాడు రోత. § ఇచ్చినవాడే నచ్చినవాడు–చచ్చినవాడే అబ్బినవాడు. § ఇటు రమ్మంటే ఇల్లంతా నాది అన్నట్లు.
ఇచ్చేవాడు తీసుకునేవాడికి లోకువ. § ఇచ్చేవాడ్ని చూస్తే చచ్చేవాడైనా లేస్తాడు. § ఇచ్చేవి అందాలు పుచ్చుకునేవి తీర్థాలు.

ఇతర దేశాల వారు తయారుచేసిన సరుకులకు మన దేశం అంగడిగా మారిపోకూడదు.

ఇతరుల ఉన్నతిని చూచి ఈర్ష్యపడటం కంటె మనం కూడా వారివలె ఉండటానికి ప్రయత్నించాలి.
ఇతరుల కంటే నేనెక్కువ అనేవాడు పతనాన్ని పొందుతాడు. నేనందరికంటే తక్కువ అనుకునేవాడు ఉన్నతిని పొందగలడు.
ఇతరుల కోసం గోతులు తవ్వేముందు వాటిలో మనమే పడవచ్చని మరచిపోకూడదు.
ఇతరుల జీవితాలతో పోల్చుకొనని మనుషులు హాయిగా జీవిస్తారు. §ఇతరుల సహాయం లేకుండానే''వెలుగు''దానంతటదే వ్యాపిస్తుంది.
ఇతరుల తప్పులను యెన్నువారు తండోపతండబులు కాని వారు తమ తప్పులెరుగరు. § ఇల్లు కాలుతుంటే బావి తవ్వినట్లు.
ఇతరుల తప్పులు కొండంతగా కనుపించును గాని తన తప్పు లేశమైనా కనిపించదు. § ఇల్లు కట్టి చూడు పెళ్లిచేసి చూడు.

ఇతరుల తప్పులు మన కళ్ల ముందు కనబడుతుంటాయి. మన తప్పులు మనవెనుకే వుంటాయి.
ఇతరుల దోషాలను ఎంచుతూ వారిని విమర్శించడం మంచిది కాదు. § ఇతరుల మీద ఆధారపడి నడవటం ఎప్పుడూ ప్రమాదకరమైనదే.
ఇతరుల మీద నమ్మకం లేకుంటే తన మీద తనకు నమ్మకం ఉండదు. § ఇల్లాలి శుచి యింటిని చూడగానే తెలుస్తుంది.
ఇతరుల మీద బురద చల్లేవారు ఎప్పుడో ఒకప్పుడు తామే బురదలో పడతారు. § ఇదిగో పసుపు – అదుగో ముసుగు.
ఇతరుల వ్యాపారాలను ఎప్పుడూ పట్టించుకునే అలవాటు నీకుంటే నీ స్వంత వ్యాపారం దివాలా తీస్తుంది.
ఇతరుల సంతోషం కోసం మనం చేసే ప్రతి ప్రయత్నమూ ఎంతో ఉన్నతులను చేస్తుంది. § ఇది కలియుగం కాదు, కలహయుగం.
ఇతరుల సేవ కోసం జీవించే వారే బ్రతికిన వారు. మిగిలిన వారు మరణించిన వారితో సమానం. § ఇల్లు ఎక్కి కోక విప్పిందట.
ఇతరులకు అపకారం చేసేముందు నేటి నుంచి మనం సుఖంగా నిద్రపోగలమో లేదో ఆలోచించుకోవాలి.
ఇతరులకు ఎల్లప్పుడూ మేలు చేసేవాడే సన్యాసి. § ఇతరులకు ఏమి చెపుతావో అది నువ్వు ఆచరించగలిగితేనే మరొకరికి చెప్పు.
ఇతరులకు చెప్పేముందు నువ్వు ఆచరించి చూపించాలి. అది చాలా చక్కని ఫలితాల నిస్తుంది. § ఇతరులను చూసి అసూయ పడకు
ఇతరులకు చేసేది సేవ, సహాయం గాదు. § ఇతరులకు తన రహస్యాలు చెప్పడం తనను తాను అమ్ముకున్నట్లే.
ఇతరులకు నల్లరంగు పూస్తే నీకు ఉన్న నల్లరంగు పోయి తెల్లరంగు రాదు. § ఇతరుల ముక్తికి పాటుపడిన వానికే ముక్తి లభిస్తుంది.
ఇతరులకు నీతి బోధించటానికి ముందు నువ్వు ఆచరణలో ఆదర్శంగా వుండాలి. § ఇతరులను చేయిచాచి యాచించకండి.
ఇతరులకు బోధించడం అంటే నీకు నువ్వు బోధించుకోవడమే. § ఇతరులను అంచానావేసే ముందు నీ గురించి నీకు అంచనా వుండాలి.
ఇతరులతో నిన్ను నువ్వు పోల్చుకోవటం ఆపినపుడు నీవు నీ అసలైన జీవితపు ఆనందాన్ని పొందుతావు.
ఇతరులతో పోటీ పడడం, కొత్త పద్ధతులు పారిశ్రామిక అభివృద్ధికి రెండు మూలస్తంభాలు. § ఇతరులను దుర్మార్గులని నిందించకు.
ఇతరులను అణగదొక్కడానికి ప్రయత్నించ వద్దు. అందరిని ఉద్ధరిద్దాం. § ఇతరులపై ఆధారపడి జీవించేవారు వ్యర్థులు.
ఇతరులను గ్రహించగలినవాడు విజ్ఞాని, తనను తాను తెలుసుకొనే వాడు వివేకి. § ఇతరులను పరిహాసము చేయవద్దు.

ఇతరులను చెరపాలనుకుంటే తానే చెడిపోతాడు. చెరపకురా చెడేవు. § ఇతరులను పాపిగా తలచువాడే నిజమైన పాపి.
ఇతరులను ద్వేషించడమే అజ్ఞానం. § ఇతరులను బానిస చేయువాడు తాను కూడా బానిసే అవుతాడు. § ఇల్లు చూచి ఇల్లాలిని చూడు.
ఇతరులను సంతోషంగా వుంచడమే మన ఆనందానికి ఏకైక మార్గం. § ఇదిగో పులి అంటే అదుగో తోక అన్నట్లు.
ఇతరులపై ఆధారపడుట మానుకొని అంతరాత్మ ప్రబోధం ప్రకారం ప్రవర్తించాలి. § ఇనుముతో కూడిన అగ్నికే సమ్మెట పోట్లు.
ఇతరులపై ఆప్యాయతతో వ్యవహరిస్తే ఇతరుల మనసుపై ప్రభావం చూపుతుంది. § ఇరుగు ఇంగలం – పొరుగు మంగలం.
ఇతరులపై విజయం సాధించేవారు బలవంతులు, తమని తాము గెలిచేవారు ఉన్నతులు. § ఇరుకులో యిబ్బందులు అన్నట్లు.
ఇతరులలో మంచి చూడక పోవడం మనలో మంచితనం లేకపోవడాన్ని సూచిస్తుంది. § ఇల్లు పీకి పందిరి వేసినట్లు.
ఇతరులలో మంచితనం చూడలేనివాడు, అతనిలో వున్న మంచినీ చూడలేడు. § ఇనుప గుగ్గిళ్లుకానీ మినప గుగ్గిళ్లు కావు అన్నట్లు.
ఇతరులు చేసే మంచి పనులను పెద్దజేసి, చెడ్డ పనులను తగ్గించి చెప్పాలి. § ఇదిగో పాము అంటే అదుగో పడగ అన్నట్లు.
ఇతరులు తమమీద విసిరిన ఇటుక ముక్కలతోనే తన జీవితానికి గట్టి పునాది వేసుకోగలవాడే విజేత.
ఇతరులు నిన్ను నిందించినప్పుడు తిరిగి విమర్శచేయడం కంటే మౌనంగా ఉండడం మంచిది. § ఇల్లు జానెడు – కర్ర మూరెడు.
ఇతరులు పంచుకుంటే తలమీద భారం కాస్త తగ్గుతుంది. కాని ఆకలి బాధనూ, అజ్ఞానబాధనూ ఎవరికి వారే తగ్గించుకోవాలి.
ఇతరుల్ని అవమానిస్తూ వారి నుండి మంచి ఫలాలను ఎలా పొందగలం? § ఇనుము కరిగే చోట ఈగలకేమి పని?
ఇత్తడి పుత్తడీ కాదు – తొత్తు దొరసానీ కాదు. § ఇది ఆత్మ, ఇది అనాత్మ అన్న వివేకం లేకపోవడం బంధానికి హేతువు.
ఇది నాదని యనుటే బంధము, బంధములు నశించిన వాడు, కామము నశింప చేసికొనినవాడు శాంతిని పొందును.
ఇద్దరు కలహించుకొన్నప్పుడు మూడోమనిషికి లాభం కలుగుతుంది. § ఇద్దరు దెబ్బలాడితే మూడోవాడికి లాభం.
ఇద్దరు వ్యక్తులు కటకటాల నుంచి బయటకు చూశారు. ఒకడికి బురద కనిపించింది. మరొకడికి నక్షత్రాలు కనిపించాయి.
ఇనుము విరిగితే అతకవచ్చు మనసు విరిగితే అతకలేము. § ఇల్లరికపుటల్లుడు ఇంటికి చేటు – కొమ్ముల బర్రె కొట్టానికి చేటు.

ఇప్పటికే చేయగలిగిన దాని కన్నా కాస్త కష్టమైన దానిని చేయటానికి ప్రయత్నిస్తేనే నువ్వు ఎదగగలుగుతావు.
ఇరుగును చూచి పొరుగు వాత పెట్టుకొన్నట్లు. § ఇలను నమ్మి చెడినవాడు కలికానికి కూడా కన్పించడు. § ఇవ్వాళ చస్తే రేపటికి రెండు.
ఇల్లరికం కన్నా పేదరికం మేలు. § ఇల్లాలు గుడ్డిదయితే ఇంటి కుండలకు చేటు. § ఇల్లాలు లేని యిల్లు భూతాలకు నిలయం.
ఇల్లు అలికి ముగ్గులు పెడితే ఈగల బాధ. § ఇల్లలుకగానే పండుగా? § ఇల్లు కాలుతుంటే జల్లెడతో నీళ్లు పోసినట్లు.
ఇల్లు ఇరకటం – ఆలి మరకటం. § ఇల్లు తగులబడుతున్నప్పుడు బావి తవ్వటానికి ప్రయత్నించడం తెలివితక్కువ పని.
ఇల్లు తీరు వాకిలి – తల్లి తీరు పిల్ల. § ఇల్లు దాటిన వనిత లోకానికి లోకువ. § ఇష్టమైన వస్తువు ఇంగువతో సమానం.
ఇల్లు మింగే అత్తకు యుగం మింగే కోడలు. § ఇల్లు యిచ్చినవానికీ, మజ్జిగ పోసిన వానికీ మంచి జరుగుతుంది.
ఇల్లు లేనమ్మ హీనం చూడు – మగడు లేనమ్మ మానం చూడు. § ఇల్లు విడిచిన ఇంతి – చెట్టు విడిచిన కోతి ఒకటే.
ఇల్లు విడిచిన తర్వాత ఇల్లాలవుతుందా? § ఇల్లుకాలి ఏడుస్తుంటే చుట్టకు నిప్పడిగినట్లు. § ఇల్లుచూచి ఇల్లాలిని చూడు.
ఇల్లెక్కి కొరివి తిప్పినట్లు. § ఇల్లే కైలాసం – వాకిలే వైకుంఠం. § ఇల్లే తీర్థం – వాకిలే వారణాసి – కడుపే కైలాసం.
ఇవాళ నీకు నష్టంగా అనిపించే సంఘటనే నీ జీవితంలో అద్భుతమైన దానిని సాధించటానికి కారణం కావచ్చు.
ఇవిగో పూలంటే అందుకో అందాలు అందట. § ఇవ్వడం లోనే ఆనందం, సుఖం, సంతోషం ఉన్నాయి.
ఇవ్వడమన్నది ఈ యింట లేదు, తే అన్నది తరతరాలుగా వస్తున్నదన్నట్లు. § ఇవ్వని మొండికి విడువని చండి.
ఇవ్వాళ అందలం ఎక్కడమెందుకు? రేపు జోలె పట్టడమెందుకు? § ఇష్టమైన పనిని తెలివి తక్కువ వాడైనా చేయగలడు.
ఇష్టంగా ఉండటం సుఖం, అయిష్టంగా ఉండటం దుఃఖం. § ఇష్టంలేని పెళ్లాన్ని ఒసే అన్నా తప్పే – అమ్మా అన్నా తప్పే.
ఇష్టపద్ధతిని అనుసరించే స్వేచ్ఛనివ్వడమే మన మత సారం § ఇష్టములేని పనిని కూడా తన అభీష్టంగా మార్చుకోవటం ప్రజ్ఞ.
ఇష్టమైన పనిని మూర్ఖుడు కూడా చేస్తాడు. బుద్ధిమంతుడు మాత్రం చేస్తున్న ప్రతి పనినీ ఇష్టంగా మార్చుకుంటాడు.
ఇష్టానుసారం ప్రవర్తించే వ్యక్తుల వలన సమాజమునకు మేలు కంటే కీడు ఎక్కువ జరుగుతుంది.

ఇసంట రమ్మంటే ఇల్లంతా నాది అన్నట్లు. § ఇసుక తక్కెడ – పేడ తక్కెడ. § ఇస్తే చేసేది లేదు – చస్తే వచ్చేది లేదు.
ఇస్తే పెండ్లి–ఇవ్వకపోతే పెటాకులు. § ఇహలోకంలో, పరలోకంలో లభించే ఫలితం కోసం ధనాన్ని ఖర్చుచేయటాన్నే త్యాగం అంటారు.
ఇహం పరం లేని మొగుడు ఉంటేనేమి? పోతేనేమి? § ఇహ లోకంలో ఎక్కడా శాంతి అనేది ఉండదు.

ఈ ఇంట ఆచారమా మా గ్రహచారమా? § ఈ ఊళ్లో పెద్దలెవరంటే తాళ్లు – దాతలెవరంటే చాకళ్లు. § ప్రేమ ద్వారానే పరిమార్చగలం.

ఈ కాలంలో మంచి విశ్వవిద్యాలయాలు పుస్తకాల పోగులు. § ఈ దేశ ప్రజలకు ముందు సమకూర్చవలసినవి అన్నవస్త్రాలు.
ఈ క్షణంలో నీకు ఉన్న దాని విలువను గుర్తించటం తెలియక పోతే భవిష్యత్తులో రానున్నదాని విలువ నీకు ఎలా తెలుస్తుంది?
ఈ చీరెట్లా వుందంటే, చీరే లేకుంటే నువ్వు మరీ బాగుంటావన్నాడట. § ఈ చేత చేస్తారు – ఆ చేత అనుభవిస్తారు.
ఈ జీవిత మొక్కటే సత్యమనుకోవడం మహా ప్రమాదం సుమా § ఈ దెబ్బెలా వుందని అడిగితే నిన్నటి దెబ్బే బాగుందన్నదట.
ఈ దేశ యువశక్తిలో భాగంగా నేను ప్రాణం పెట్టి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాను. § ఈ భౌతిక ప్రపంచంలో నాకు వారసులు లేరు.
ఈ దేశంలో హిందూవులు మాత్రమే మహమ్మదీయుల కోసం మసీదులను, క్రైస్తవుల కోసం చర్చిలను నిర్మించి ఇచ్చారు
ఈ దేశానికి అవసరమైన మార్గనిర్దేశం చేయడం రాష్ట్రపతి బాధ్యత, హక్కు. § ఈ నొక్కుళ్లకన్నా ఆ దెబ్బలే బాగున్నాయందట.
ఈ పని చేయటం అసాధ్యం అనేవాళ్లు ఎందరో ఉంటారు. 'ప్రయత్నిస్తే చేయవచ్చు' అనే వాళ్లచే ప్రగతి సంభవం అంటుంది చరిత్ర.
ఈ ప్రపంచం ఆలోనాపరులకు సుఖదాయకం, అనుభూతి పరులకు దుఃఖదాయకం. § ఈగ వ్రణం కోరు – నక్క పీనుగ కోరు.
ఈ ప్రపంచంలో దేవతలను మొదటగా సృష్టించింది భయమే. § ఈ ప్రపంచంలో ద్వేషాన్ని ద్వేషము ద్వారా నిర్మూలించలేము.
ఈ ప్రపంచంలో పవిత్రమైన వస్తువు ఒక్కటే, అదే భగవంతుడు. § భూమిమీద అత్యంత శక్తివంతమైన వనరు రగిలే గుండెలు.
ఈ భౌతిక జీవితంలో కన్నీళ్లు అవసరమౌతాయి. అయితే ఈ రోదన ఆ సర్వాంతర్యామి సన్నిధిలోనే జరగాలి.
ఈ యావత్ ప్రపంచంలో దివ్యశక్తి ఒకటి నిండివుంది. అదే అన్నిటినీ తిప్పుతోంది. అది సర్వశక్తివంతమైనది.

ఈ రోజు చేయవలసింది రేపు చేద్దామనుకోవడం పెద్ద పొరపాటు. § ఈరోజు నవ్వుతూ తప్పు చేస్తే రేపు ఏడుస్తూ అనుభవించాలి.
ఈ రోజు నువ్వు అబద్దం ఆడితే, అది నిన్ను రేపు కూడా అబద్ధం ఆడవల్సిన దుస్థితికి తెస్తుంది. § ఈత గింజ ఇచ్చి తాటిగింజ లాగినట్లు.
ఈ రోజు మనదైన వస్తువు రేపు మరొకరిది అవుతుంది. ఈ ప్రపంచంలో ఏదీ శాశ్వతం కాదు. § ఈతకు మించిన లోతు లేదు.
ఈ లోకంలో డబ్బుతో సాధించలేనిది ఏదీ లేదు. అందువల్ల బుద్ధిమంతుడు డబ్బును తప్పక సంపాదించాలి.
ఈ లోకంలో నాకు ఆకలి తీర్చకుండా, పరలోకంలో పరమాన్నం పెట్టే భగవంతుడు నాకొద్దు. § ఈత నేర్చిన వాడికే నీటి చావు.
ఈ శక్తి ప్రతి ప్రాణిలోనూ, ప్రతి మనిషిలోనూ వుంది. అదే శక్తి పరమాణువులోనూ వుంది. § ఈత వచ్చినపుడు లోతనిపిస్తుందా?
ఈ శరీరం పరులకు ఉపకారం చేయడానికి వున్నది కాని స్వార్ధం కొరకు కాదు. § ఈగ అన్నిటిపై వాలుతుంది. కాని అగ్నిపై వాలదు.
ఈ శరీరం మలమూత్రమాంస నెత్తురు, చీముతో దుర్గంధభూయిష్టమై అశాశ్వతమైనదని గుర్తించు.
ఈ శరీరము ఎంత ధృఢముగా ఉన్ననూ, ఎంత అందముగా నున్ననూ చివరకు మిగిలేది మూడు చేటల బూడిదయే.
ఈ సంబడానికేనా ఇంత ఆర్భాటం? § ఈ సంసారంలోకి భగవంతుడి కోసం సాధన చేసే నిమిత్తం నీకు మానవ జన్మ లభించింది.
ఈగను కప్ప మింగితే – కప్పను పాము మింగుతుంది. § ఈటె పోటు మానుతుంది గానీ మాట పోటు మానదు.
ఈడు చూసి పిల్లని యివ్వాలి – పిడి చూసి కొడవలి కొనాలి. § ఈడుగానిది యింటికిరాదు. § ఈనాడు ఇంటిలో – రేపు వీధిలో.
ఈడ్పు కాళ్లు , ఈడ్పు చేతుల ఇతడేనమ్మా యిల్లరికపుటల్లుడు. § ఈత చెట్టు కింద పాలు తాగినా కల్లే అంటారు.
ఈతచెట్టు ఇల్లు కాదు – తాడిచెట్టు తల్లి కాదు. § ఈదబోతే తాగ నీళ్లు లేవు. § ఈనగాచి నక్కల పాలు చేసినట్లు.
ఈసారి ఫలితం మరోలా ఉంటుందనే ఆశతో చేసిన తప్పునే మళ్ళీ మళ్ళీ చేస్తుండటం అవివేకం. § ఉట్టికి నాలుగు చేరులు తెగినట్లు.
ఉంగరాల చేతితో మొట్టేవాడు చెబితే వింటారు. § ఉంటే అమీరు – లేకుంటే పకీరు. § ఉంటే ఉగాది – లేకుంటే శివరాత్రి.
ఉంటే ఊరు – పోతే పాడు. § ఉంటే లిక్కి – పోతే కొడవలి. § ఉండ ఇల్లు లేదు–పండ మంచం లేదు.
ఉండమనలేక వూదర, పొమ్మనలేక పొగ పెట్టినట్లు. § ఉండమ్మా బొట్టు పెడతా అని అమ్మాయి దగ్గరకు వచ్చిన వాడే బుద్ధిమంతుడు.

ఉండవే పెద్దమ్మా అంటే కుండ పుచ్చుకు నీళ్లు తెస్తానందట. § ఉండి చూడు వూరి అందం, నానాటికీ చూడు నా అందం.
ఉండేది ఒక పిల్ల – వూరంతా మేనరికాలు. § ఉండ్రాళ్ల మీద భక్తా? విఘ్నేశ్వరుడి మీద భక్తా? § ఉచ్చగుంటలో చేపలు పట్టినట్లు.
ఉండ్రాళ్ళూ ఒక పిండి వంటేనా? మేనత్త కొడుకూ ఒక మొగుడేనా? § ఉగ్రవాదం, అసహ్యాల కంటే కన్నీళ్లు, నవ్వులే శక్తిమంతాలు.
ఉగ్గుతో నేర్చిన గుణం నుగ్గులతోగానీ పోదన్నట్లు. § ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగురుతానందట. § ఉడిగి ఉత్తరదిక్కు చేరినట్లు.
ఉట్టిమీద కూడు – వూరిమీద నిద్ర. § ఉడకవే ఉడకవే ఉగాదిదాకా అంటే నాకేం పనిలేదు యేరువాక దాకా అందట.
ఉడకవే ఉడకవే ఓ ఉల్లిగడ్డా! నీవెంత వుడికినా నీ కంపు పోదే! § ఉత్తమ విద్యావకాశాలు పల్లెప్రజలకూ అందుబాటులోకి రావాలి.
ఉడుత ఊపులకు చింతకాయలు రాలుతాయా? § ఉడుతా భక్తిగా. § ఉడుము క్రొవ్వి పోలేరమ్మను పట్టుకొన్నట్లు.
ఉత్త కుండకు వూపు లెక్కువ. ఉత్తగొడ్డుకు అరుపు లెక్కువ. § ఉత్తచేతులతో మూర వేసినట్లు. § ఉత్తపుణ్యానికి మొత్తుకు చచ్చినట్లు.
ఉత్తమ వ్యక్తి ఆలోచనలు ఎప్పుడూ వృధాకావు. § ఉత్తమ విద్య దేశశక్తిని వృద్ధి చేస్తుంది. § ఉదర పోషణార్ధం బహుకృత వేషం.
ఉత్తమలక్ష్యాలు లేనివారు అపజయాలకే ఆనందపడతారు. § ఉత్తరలో పూడ్చేకంటే గట్లమీద కూర్చుని ఏడ్వటం మేలు.
ఉత్తముడు మాటలలో పరిమితంగా, చేతలలో సమర్ధుడుగా ఉంటాడు. § ఉత్తములు ఎదుటి వారిలో మంచితనాన్నే చూస్తారు.
ఉత్తర ఉరిమి కురిసినా, తాచు తరిమి కరిచినా తిరుగులేదు. § ఉత్తర జూచి ఎత్తర గంప. § ఉద్దర(ఉచితం) అయితే నా కిద్దరన్నట్లు.
ఉత్తర పదును – ఉలవకు అదును. § ఉత్తరపు వాకిలి యిల్లు వూరికే యిచ్చినా తీసుకోరాదు. § ఉన్న వూరూ, కన్నతల్లీ ఒక్కటే.
ఉత్తరలో చల్లిన పైరు కత్తెరలో నరికిన కొయ్య. § ఉత్సాహము లేకుండా ఇంతవరకూ ఎవరూ గొప్ప కార్యాలు సాధించలేదు.
ఉత్తరాన మబ్బు పట్టితే వూరికే పోదు. § ఉత్తరాయణం వచ్చింది ఉరి పెట్టుకో మన్నాడుట. § ఉన్న మాటంటే వున్నవూరు అచ్చిరాదుట.
ఉత్తేజం ఆగేది కాదు, అనంతమైనది § ఉత్పత్తి చేయలేని పండితుడు వాన కురవని మేఘం లాంటి వాడే.
ఉద్దర అయితే వూళ్లు కొంటారు, నగదు అయితే నశ్యం కూడా కొనరు. § ఉద్దేశ్యం నాణ్యత చేసే పనికి ప్రతిబింబంగా ఉంటుంది.
ఉద్యోగం పురుష లక్షణం గదా! గొడ్డలి తేరా నిట్రాడు నరుకుదాం అన్నాడట. § ఉద్యోగం పురుష లక్షణం.

ఉద్యోగానికి దూరభూమి లేదు. § ఉద్యోగికి ఒక వూరనీ లేదు – ముష్టివానికి ఒక యిల్లనీ లేదు. § ఉన్నమాట అంటే వూరికే చేటు.
ఉన్న అపారవనరుల్ని సక్రమంగా వినియోగించుకోవాలి. § ఉన్న వూరివాడికి కాటి భయం – పొరుగూరు వాడికి నీళ్ల భయం.
ఉన్న అవకాశాన్ని వినియోగించుకోలేని వారికి ఎన్ని అవకాశాలు వచ్చినా నిష్ప్రయోజనము. § ఉన్న ఊరిలో ముష్టి అయినా పుట్టదు.
ఉన్న వూరూ – మన్న ప్రజా. § ఉన్నంతలో జరుపుకోవాలి గాని విస్తరించి పదార్థ సంగ్రహము చేయాలని పేరాశ పడరాదు.
ఉన్నత ఆదర్శాలు ముఖ్యం గాని ఉన్నత వంశంలో పుట్టటం ముఖ్యం కాదు. § ఉన్నదే మనిషికి పుష్టి – తిన్నదే గొడ్డుకి పుష్టి.
ఉన్నత జీవన ప్రమాణం కాదు, ఉన్నత సంస్కారం సౌఖ్యాన్ని యిస్తుంది. § ఉన్నత స్థితికి చేర్చేవి శీలం, ఆత్మనిగ్రహం, నైతికజీవనం.
ఉన్నత ధ్యేయాల సాధన పట్ల తీవ్రంగా కృషిచేసినవారే మహనీయులౌతారు. § ఉపకారం అంటే వూళ్ళోంచి లేచిపోయినట్లు.
ఉన్నత మనస్తత్వం గల వారికి మతం స్నేహితుల్ని పెంచుతుంది. తక్కువ బుద్ధిగల వారికి ఆ మతమే శత్రువుల్ని పెంచుతుంది.
ఉన్నతధ్యేయాల సాధన పట్ల తీవ్రంగా కృషిచేసినవారే మహనీయులౌతారు. § ఉన్ననాడు ఉట్ల పండుగ – లేనినాడు లొట్లపండుగ.
ఉన్నతస్థితికి ఎదగడానికి ఉన్న అవకాశాలన్నీ ఉపయోగించుకోవడమే వివేకవంతుల లక్షణం. § ఉపదేశం లావు – ఆచరణ సన్నం.
ఉన్నతికి మూలమంత్రం ఆత్మ సమర్పణ, ఉన్నతికి అర్థం ఆత్మజ్ఞానం. § ఉన్నవాడు వూరికి పెద్ద – చచ్చినవాడు కాటికి పెద్ద.
ఉన్నతుడు తాను ఇతరుల నుండి పొందిన ఉపకారాలను మనసులోనే ఉంచుకొని కృతజ్ఞుడై ఉంటాడు.
ఉన్నది ఉన్నట్లంటే వూరొచ్చి మీద పడింది. § ఉన్నది ఒక కూతురు – వూరంతా అల్లుళ్లు. § ఉన్నది పోదు –లేనిది రాదు.
ఉన్నది ఒకే కులం. అదే మానవకులం. ఉన్నది ఒకే మతం అదే ప్రేమ మతం. అందరికీ ఉన్నది ఒకే దేవుడు.
ఉన్నమాటంటే వులుకెక్కు వన్నట్లు. § ఉన్నమ్మ ఉన్నమ్మకే పెట్టే, లేనమ్మా ఉన్నమ్మకే పెట్టే. § ఉపకారానికి పోతే అపకారం జరిగినట్లు.
ఉపనిషత్తుల ఆధారంగా బౌద్ధమతం ఏర్పడినదని చెప్పవచ్చు. § ఉపనిషత్తుల నుండి వెలువడే ఒకే ఒక మాట నిర్భయత్వం.
ఉపనిషత్తులో కనిపించే మతం ప్రేమమయం, భక్తిమయం, జ్ఞానమయం. § ఉపాధ్యాయుడే విద్యార్థికి విలువైన పాఠ్యగ్రంథం.
ఉపవాసాలు ఉత్తుత్తి మాటలు. అవన్నీ ఆరోగ్య సూత్రాలే తప్ప ఆధ్యాత్మిక సూత్రాలు కావు. § ఉప్పుతో తొమ్మిది, పప్పుతో పది.

ఉపాధ్యాయులూ, తల్లిదండ్రులూ తగినంత అంకిత భావంతో కృషి చేస్తే కొత్త భారతదేశం ఏర్పడుతుంది. § ఉప్పు ఊరగాయ కాదు.
ఉపాయం లేనివాడు ఉపవాసంతో చచ్చాడన్నట్లు. § ఉపాయం లేనివాడ్ని ఊళ్ళోంచి వెళ్లగొట్ట మన్నారు.
ఉపాయవంతుడు ఊరికి నేస్తం. § ఉపాయశాలి చిన్నవాడైనా వీరులచే అవమానింప /ఓడింప బడలేదు.
ఉపాయాలున్నవాడు ఊరిమీద బ్రతుకుతాడు. § ఉప్పు మూటలు నీట ముంచినట్లు. § ఉప్పు లేని కూర – పప్పు లేని పెండ్లి.
ఉపేక్ష అంటే ఉదాసీనంగా ఉండడం కాదు, సమచిత్తంతో ఉంటూ లక్ష్యసాధనను కొనసాగించడం. § ఉలవకాని పొలం వూసరక్షేత్రం.
ఉప్పు తిన్నవాడు ఉపకారం చేస్తాడు. § ఉభయ భ్రష్టత్వం – ఊరిలో సన్యాసం. § ఉమ్మడి పనికి బడుగు – సొంత పనికి పిడుగు.
ఉమ్మడి బఱ్ఱె పుచ్చి చచ్చిందన్నట్లు. § ఉమ్మడి బేరం, ఉమ్మడి సేద్యం యిద్దరికీ చేటు. § ఉరిమిన మబ్బు కురవక మానదు.
ఉయ్యాలలో బిడ్డను పెట్టి వూరంతా వెదకినట్లు. § ఉలిపి కట్టె కేలరా వూళ్లో పెత్తనాలు? § ఉల్లి ఉల్లే – మల్లి మల్లే.
ఉరిమిన మబ్బు, తరిమిన పాము వూరికే పోవు. § ఉలవ చేను పెట్టే మగడు వూరకుండక ప్రత్తి చేను పెట్టి ప్రాణం మీదకు తెచ్చాడు.
ఉల్లి ఊరినా మల్లి పూసినా మంచి నేలలోనే. § ఉల్లి ఎంత ఉడికినా కంపు పోదు. § ఉప్పువేసి పొత్తు కలిపినట్లు.
ఉల్లి గడ్డంత కోడలు వస్తే స్మశానంలో వున్న అత్తగారు వులిక్కిపడిందట. § ఉల్లి చేసిన మేలు తల్లి కూడా చేయదు.
ఉల్లి తిన్న వాడు నోరు మూసుకున్నట్లు. § ఉల్లి పది తల్లుల పెట్టు. § ఉల్లి మల్లెవుతుందా? § ఉసిరికాయంత వుంటే వూరంతా ఏలవచ్చు.
ఉల్లి ముట్టనిదే వాసన రాదన్నట్లు. § ఉల్లి వుంటే మల్లి కూడా వంటలక్కే. § ఉల్లినీ తల్లినీ నమ్మి చెడినవారు లేరు.
ఉల్లిపాయపెట్టని వ్యాపారి వూరంతా ధారపోసినట్లు. § ఊరంతా ఉత్తరం వైపు చూస్తే అక్కుపక్షి దక్షిణం వైపు చూస్తుందిట.
ఊకదంపుడు మాటలు. § ఊకని దంపితే బియ్యం వస్తాయా? ఊపిరి పట్టితే బొజ్జ నిండుతుందా?
ఊపిరి వుంటే ఉప్పుగల్లు అమ్ముకొని బ్రతకవచ్చు. § ఊరంతా వడ్లెండ బెట్టుకుంటుంటే, నక్క తోక ఎండ బెట్టుకున్నదట.
ఊరంతా ఒక తోవ – వులిపికట్టెది ఇంకొక తోవ. § ఊరంతా చుట్టాలే వుట్టి కట్టుకోను చోటు లేదు. § ఊరకరారు మహాత్ములు.

ఊరంతా తిరిగి యింటి ముందుకు వచ్చి పెళ్ళాంబిడ్డలను తలచుకుని కాళ్లు విరగబడ్డాడట. § ఊరి దగ్గరి చేనుకు అందరూ దొంగలే.
ఊరంతా నాన్నకు లోకువ – నాన్న అమ్మకు లోకువ. § ఊరపిచ్చుక మీద బ్రహ్మాస్త్రం వేసినట్లు. § ఊరి గబ్బు చాకలికి తెలుసు.
ఊరక లభించిన క్షీరాన్నం కంటే కష్టార్జితమైన బిక్షాన్నం మేలు. § ఊరికే కూర్చునేవాడికి వురిమినా వుత్తేజం రాదు.
ఊరి మీద వూరు పడ్డా కరణం మీద కాసు పడదు. § ఊరి ముందర చేను – ఊళ్లో వియ్యము అందిరావు.
ఊరి ముందరి చేను వూరపిచ్చుకల పాలన్నట్లు. § ఊరి వారి పసుపు – ఊరి వారికుంకుమ. § ఊరు మారినా పేరు మారదన్నట్లు.
ఊరి వారి వత్తి, వూరి వారి చమురు, వూగు దేముడా వూగు. § ఊరించి వూరించి బెల్లం పెట్టినట్లు. § ఊరికి వచ్చినమ్మ నీళ్లకు రాదా?
ఊరికళ వూరి గోడలే చెపుతాయి. § ఊరికి వస్తే మావాడింకొక దున్నాడన్నట్లు. § § ఊరినిండా అప్పులు – తలనిండా బొప్పెలు.
ఊరికే పెట్టే అమ్మను నీ మొగుడితో పాటు పెట్టమన్నట్లు. § ఊహ వూళ్ళేలుతుంటే – రాత రాళ్లు మోస్తున్నదిట.
ఊరిలో కుంటి – అడవిలో లేడి. § ఊరు ఉసిరికాయంత – తగవు తాటికాయంత. § ఊరు పొమ్మంటోంది, కాడు రమ్మంటోంది.
ఊరుంటే మాదిగవాడ, మాలవాడ వుండవా? § ఊరుకు చేసిన వుపకారం – పీనుగుకు చేసిన శృంగారం ఒకటే.
ఊళ్లో యిల్లు లేదు – పొలంలో చేను లేదు. § ఊళ్లో లేని మొగుడుకన్న – ఉపాదానమెత్తే మొగుడు మేలు. § ఊళ్లో ముద్ద – గుళ్లో నిద్ర.
ఊళ్లో వియ్యం – ఇంట్లో కయ్యం. § ఊళ్లో వియ్యం కలతల నిలయం. § రుషిమూలం, నదిమూలం, స్త్రీమూలం అడగరాదు.
ఊళ్ళేలని వాడు రాజ్య మేలుతాడా? § ఊళ్లో పెళ్లయితే కుక్కలకు హడావిడి. § ఊసరవెల్లిలాగా రంగులు మార్చినట్లు.
ఊహాలు సృజనాత్మకతను వృద్ధి చేసినట్లుగానే ఉన్మాదాన్ని కూడా కలిగించవచ్చు. § ఎంగిలికి ఎగ్గు లేదు – తాగుబోతుకు సిగ్గు లేదు.
ఎ ఎంగిలాకులు ఎత్తమంటే లెక్క పెట్టినట్లు. § ఎంచపోతే మంచమంతా కంతలే. § ఎంచిన ఎరువేదంటే యజమాని పాదమే అన్నట్లు.
ఎండా వాన కలిసివస్తే కుక్కా నక్కల పెళ్ళంట. § ఎండు నేలమీద ఎండ్రకాయ కనబడితే వాన పడుతుంది.
ఎంత అందమైన వస్తు వందైనా అధికమైన ఆసక్తి లేకపోవడమూ చెడు పనులను చేయక పోవటాన్నే ఇంద్రియ జయం అంటారు.

ఎంత అరగదీసినా గంధపు చెక్క పరిమళాన్ని కోల్పోదు. ఎన్ని కష్టాలు ఎదురైనా ధీరుడు ఆత్మ విశ్వాసం కోల్పోడు.
ఎంత ఉప్పు తింటే అంత దాహం. § ఎంత కొట్టుకున్నా తిట్టుకున్నా తిరిగి ఏకమై పయనాన్ని సాగించే బంధమే స్నేహ బంధం.
ఎంత కోల్పోయినప్పటికి భవిష్యత్తు మిగిలే ఉంటుంది. కావున జీవితంలో నిరాశ చెందకు. § ఎంత సంపదో అంత ఆపద.
ఎంత చిన్నవాళ్లు గానీ, కొద్దిపాటి అవకాశాలున్నవారు గానీ, ఎంత పేదవారైనా గానీ నిరాశ చెందవలసిన అవసరం లేదు.
ఎంత చెట్టుకు అంత గాలి. § ఎంత తక్కువ మాట్లాడితే అంత పవిత్రత పెరుగుతుంది. § ఎంత పెరిగినా గొర్రెకు బెత్తెడే తోక.
ఎంత తిన్నా పరగడుపే. § ఎంత తొండమున్నా దోమ ఏనుగు కాదు. § ఎంత వుంటేనేం తినేది అన్నమే, బంగారం కాదు.
ఎంత నేర్చినా, ఎంత జూచినా,ఎంత వారలైనా కాంతా దాసులే. § ఎంత ప్రొద్దుండగా లేచినా సందు చివరే తెల్లవారినట్లు.
ఎంత ప్రాప్తమో అంతే ఫలం. § ఎంత భక్తుడవైనప్పటికి స్త్రీలతో పరిచయం పెంచుకొనుట మంచిది కాదు
ఎంత మంది బంధువులున్నా, అన్ని భావాలను పంచుకోగలిగేది ఒక్క స్నేహితుడితో మాత్రమే. § ఎంత వెలుగుకు అంత చీకటి.
ఎంత సంపాదించావు అనే దానికంటే ఎంత మిగిల్చావు అనేది లెక్క. § ఎంత సంపాదించినా కూటికే – ఎంత బ్రతికినా కాటికే.
ఎంతకాలం జీవించామన్నది కాదు లెక్క, ఎంత గౌరవంగా ఎంత సంతోషంగా జీవించామన్నది లెక్క.
ఎంతగా ప్రచారం చేసినా అధర్మం ధర్మం కాదు. § ఎంతటి ఉన్నత విద్య అభ్యసించినా, సంస్కారం లేని విద్య నిరర్థకం.
ఎంతటి కష్టమైనా చిరునవ్వుతో ఎదుర్కొనాలి. § ఎంత శత్రువునైనా ప్రేమతో చూడాలి. § ఎంతవాడయినా ఆవిడకు లోకువే.
ఎంతమంచి గొల్లవానికైనా వేపకాయంత వెర్రి వుండకపోదు. § ఎంతయినా పరాయి సొమ్ము పరమాన్నమన్నట్లు.
ఎంతో ఆకలితో ఉన్నా సింహం గడ్డిని మేయదు. అలాగే కష్టాల పరంపర చుట్టుముట్టినా ఉత్తముడు నీతి తప్పడు.
ఎందరో మహానుభావులు, అందరికీ వందనాలు. § ఎందుకు ఏడుస్తున్నావంటే, మొగుడు కొట్టబోయే దెబ్బలకందట.
ఎందుకు జన్మించారో తెలుసుకోకుండానే చాలామంది ఈ ప్రపంచం నుండి వెళ్లిపోతూ వుంటారు.
ఎక్కడ ఉత్తమ క్రమశిక్షణ, వినమ్రత వుంటాయో అక్కడ స్వాతంత్ర్యం విలసిల్లుతుంది.

ఎక్కడ కాయకష్టం హీనంగా చూడబడుతుందో, అక్కడ ఫలితం — స్తబ్ధత, క్షీణత, మృత్యువు. § ఎక్కడైనా నీరు పల్లానికే పయనం.
ఎక్కడ చెడ్డవాడికి ఆదరణ, మంచివాడికి అవమానం కల్గుతుందో అక్కడ కరువు — మరణం — భయం సంభవిస్తాయి.
ఎక్కడ వున్నావే గొంగలీ అంటే వేసిన చోటే వున్నానన్నది. § ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వున్నట్లుండడం పశు స్వభావం.
ఎక్కడ సత్యం ఉంటుందో అక్కడే అసలైన విజ్ఞానం, ఆనందం వుంటాయి. § ఎక్కడయినా బావే గానీ వంగ తోట దగ్గర కాదు.
ఎక్కడికి పోయినా ఏలినాటి శని తప్పదన్నట్లు. § ఎక్కడికి పోయినా చేసుకున్న ఖర్మ ఎదురు వస్తుంది.
ఎక్కడికి పోవాలో తెలియనప్పుడు ఏ దారిన పోయినా ఒక్కటే. ఎక్కువ తెలివి ఏడ్పులకు– తక్కువ తెలివి తన్నులకు కారణం.
ఎక్కడిదిరా ఈ పెత్తనమంటే – మూలనుంటే నెత్తినేసుకున్నానన్నాడట. § ఎక్కి కాయను చూసి, దిగివచ్చి రాయి రువ్వినట్లు.
ఎక్కమంటే ఎద్దుకు కోపం – దిగమంటే కుంటికి కోపం. § ఎట్లాంటి కోమటికైనా నిమ్మకాయంత బంగారం వుంటుంది.
ఎక్కినవానికి ఏనుగు లొజ్జు. § ఎక్కువస్థితి గల వానితో పోల్చుకోకుండా, తక్కువ స్థితి వానితో పోల్చుకుని ఆనందించు.
ఎక్కువ వెల పెట్టి గుడ్డను, తక్కువ వెల పెట్టి గొడ్డును కొనరాదు. § ఎక్కువగా తిన్న పొట్ట – ఏకులు పెట్టిన బుట్ట చినగవు.
ఎక్కువగా నమ్మటం, ఎక్కువగా ప్రేమించటం, ఎక్కువగా ఆశించటం ఫలితంగా వచ్చే బాధ కుడా ఎక్కువగానే ఉంటుంది.
ఎక్కువగా వేచి చూడకు, సమయం మనకు పూర్తిగా అనుకూలంగా ఎప్పుడూ ఉండదు. § ఎడపిల్ల ఏరాలితో సమానం.
ఎగదీస్తే బ్రహ్మ హత్య – దిగదీస్తే గో హత్య. § ఎగిరిపడే గొడ్డే మరి మానెడు మోస్తుంది. § ఎట్లా వచ్చిందో అట్లాగే పోతుంది.
ఎగరటం నేర్చుకోవాలనుకునే వ్యక్తి ముందుగా నిల్చోవడం, నడవటం, పరుగెత్తడం నేర్చుకోవాలి. § ఎడ్డెమంటే తెడ్డెమన్నట్లు.
ఎగిరెగిరి దంచినా అంతే కూలి, ఎగరక దంచినా అంతే కూలి. § ఎడమచేత్తో తెలియక చేసేది కుడిచేత్తో తెలిసి అనుభవించాలి.
ఎత్తివచ్చిన కాపురానికి ఏ కాలూనినా ఒక్కటే. § ఎత్తుకు చేరుకో, నక్షత్రాలు నీ ఆత్మలో దాగి ఉంటాయి. § ఎత్తుకు పైఎత్తు.
ఎత్తుకున్న బిడ్డ మొత్తుకున్నా దిగదు. § ఎత్తుబారం మొత్తుకోళ్లు. § ఎత్తువారి బిడ్డ. § ఎత్తేవాడుంటే ఏకులబుట్టా బరువే.
ఎత్తెత్తి అడుగులేస్తే పుల్లాకుల మీద పడ్డాయట. § ఎదుటి వానిని విరోధిగా భావించి మనఃస్పర్ధ, కక్ష పెంచుకోవద్దు.

ఎద పొంగుతోంది – నా వన్నెలు చిన్నెలు చూడమన్నదట. § ఎదుట ఉన్నవాడు పెళ్లికొడుకు. § ఎద్దును అడిగా గంట కట్టేది?
ఎదుట లేకుంటే ఎదలో వుండదు. § ఎదుటి వానికి ఏం యిచ్చామన్నది కాదు. ఎంత ప్రేమతో యిచ్చామన్నదే ముఖ్యం.
ఎదుటి వారిని చూసి ప్రేమతో నవ్వగలిగితే అదే మనం వారికిచ్చే అందమైన బహుమతి. § ఎద్దులా ఉన్నావు పని చేయలేవా?
ఎదుటివానిలో మంచితనం చూడలేనివాడు, తనలోని మంచినీ చూడలేడు. § ఎద్దు మంచిదయితే సంత కెందుకు వెళుతుంది!
ఎదుటివారు చేసే మంచి పనులను పెద్దజేసి చెప్పు, చెడ్డపనులను తగ్గించి చెప్పు. § ఎద్దువలె కుక్కను పెంచి తానే మొరిగినట్లు.
ఎదురింట్లో పొయ్యి మండితే తన పొయ్యిలో నీళ్లు పోసుకున్నట్లు. § ఎదురు అన్నది మాట, ఎదాన పెట్టింది వాత.
ఎదురు తిరిగిన కుక్క, ఏదుపంది ఒక్కటే. § ఎదురు దెబ్బల నుంచి గుణపాఠం నేర్చుకునే వ్యక్తి త్వరగా అభివృద్ధి పొందుతాడు.
ఎదురు పడిన వాడే నా మొగుడు అన్నట్లు. § ఎదురుగుండా అద్దముంటే వెక్కిరించుకో బుద్ధి. § ఎద్దు బీదదయితే చేను బీద.
ఎద్దు ఎండకు లాగు, దున్న నీడకు లాగు. § ఎద్దు కొద్దీ సేద్యం, చద్ది కొద్దీ పయనం. § ఎద్దు కొవ్వి ఆబోతుపై రంకె వేసినట్లు.
ఎద్దు లేని సేద్యం చద్ది లేని పయనం. § ఎద్దుకు, ఎనుబోతుకు లంకె వేసినట్లు. § ఎద్దుకేమి తెలుసు అటుకుల రుచి?
ఎద్దుగా కలకాలం బ్రతికేకంటే ఆబోతుగా ఆరు నెలలు బ్రతికితే చాలు. § ఎద్దున్నవాడి సేద్యం చూడు – మంది వున్నవాడి బలం చూడు.
ఎద్దుపుండు కాకికి ముద్దా? § ఎద్దులా తిని మొద్దులా నిద్ర పోయినట్లు. § ఎన్ని విద్యలయినా కుల విద్యకు సాటిరావు.
ఎన్నడూ దొరకనమ్మకు ఏగానీ దొరికితే ముడిమీద ముడి ఏడు ముళ్లు వేసిందట. § ఎన్నాళ్లు న్నా అత్తారింటికి పోకతప్పదు.
ఎన్ని ఆవులున్నా దూడ తన తల్లిని గుర్తిస్తుంది, అలా పూర్వ జన్మకర్మ తనని వెంటాడుతుంది. § ఎప్పుడూ ఆశను వదలవద్దు.
ఎన్ని పుటాలు పెట్టినా పుట్టుకతో వచ్చిన బుద్ధి పోదు. § ఎన్నో వ్రణాలు కోసానుగానీ, నా వ్రణమంత బాధలేదు అన్నాడట.
ఎప్పటికప్పుడు మన వైఖరి సరిచేసుకుంటే జీవితాన్ని మెరుగు పరచుకోవచ్చు. § ఎప్పుడైనా చిన్నపని అయినా చేయడానికి సిద్ధపడు.
ఎప్పుడూ ఏ తప్పూ లేకపోవటంలోనే విజయం లేదు, ఒకే తప్పును రెండోసారి చేయకపోవటంలోనే విజయం ఉంటుంది.

ఎప్పుడూ చిరునవ్వుతో ఉండాలని నిర్ణయం తీసుకోండి. § ఎప్పుడూ సత్యాన్ని కోరుకో. § ఎరగని ఊళ్లో మొరగని కుక్క.
ఎప్పుడైతే భగవదర్శము అయినదో జ్ఞాన జ్యోతి నీలో సదా వెలుగుతూనే ఉంటుంది. § ఎరువు లేని చేను – వేగంలేని ఏరూ ఒకటే.
ఎముక లేని నాలుక ఏమయినా పలుకుతుంది/ఎట్లా త్రిప్పినా తిరుగుతుంది. § ఎరక్కపోయి వచ్చాము, ఇరుక్క పోయాము.
ఎముకలు విరిగేటట్లు పనిచేస్తే దంతాలు అరిగేటట్లు తినవచ్చు. § ఎరువు పెట్టిన చేను – ఏలుబడి అయిన కోడలు.
ఎరుక పిడికెడు ధనము. § ఎర్రభూమి పంట ఒకనాటి మాట. § ఎవడు ధర్మాన్ని రక్షిస్తాడో వాణ్ణి ధర్మం రక్షిస్తుంది.
ఎరువు లేని పైరు – పరువు లేని వూరూ ఒక్కటే. § ఎరువు వుంటే వెర్రివాడూ సేద్యగాడే. § ఎవడి కంపు వాడికింపు.
ఎరువుసొమ్ములు బరువుచేటు – తియ్యా పెట్టా తీపులచేటు – అందులో ఒకటి పోతే అప్పుల చేటు. § ఎరను వేసి చేపను పట్టినట్లు.
ఎలా అనే ఆట ఆడతాం. నష్టం వస్తే ఎలా, హాని జరిగితే ఎలా, ఆగిపోతే ఎలా? § ఎవరి పాపాన వాళ్ళే పోతారన్నట్లు.
ఎలాంటి ఒత్తిడులు, ఎలాంటి సందేహాలు లేకుండా చేసే కృషి నుండి అద్భుత విజయాలు ఉద్భవిస్తాయి.
ఎలుకతోలు తెచ్చి ఎంత ఉతికినా నలుపు పోదు, అటులనే మూర్ఖుని మనసు మార్చలేము. § ఎవరి ఏడుపు వాళ్లకే తగులుతుంది.
ఎలుకమీద కోపంతో ఇంటికి నిప్పంటించుకొన్నట్లు. § ఎల్లయ్యకు ఎడ్లు లేవు, మల్లయ్యకు బండ్లు లేవు తెల్లవార్లూ బాడుగ తోలాడట.
ఎవడి నోటికంపు వాడికి తెలియదు. § ఎవడు జీవించడంతో అనేకులు జీవిస్తారో వాడే ఉత్తముడు.
ఎవడు తవ్వుకున్న గోతిలో వాడే పడతాడు. § ఎవడు ధర్మపీఠంపై కూర్చుని సత్యం పలకడో అటువంటి వాడిని వదిలి వేయాలి.
ఎవడూ తరమకుండగనే దుష్టుడు పారిపోతాడు, నీతిమంతుడు సింహమువలె ధైర్యంగా ఉంటాడు. § ఎవరికి వారే యమునాతీరే.
ఎవరి కర్మ ఫలితాన్ని వారే అనుభవించాలి, ఇతరులు అనుభవించరు. § ఎవరి పిచ్చి వారికి ఆనందం. § ఎవరి ప్రాణం వారికి తీపి.
ఎవరి బిడ్డ వారికి ముద్దు. ఎవరి భావాలకు తగిన ఫలితం వారికి లభిస్తుంది. § ఎవరికి ఏమి ఇవ్వాలో భగవంతుడు నిర్ణయిస్తాడు
ఎవరి ముడ్డి కిందకి నీళ్లు వస్తే వాళ్ళే లేస్తారు. § ఎవరికి పెట్టావే దండమంటే మీలో బుద్ధిహీనుడికి అన్నదట.
ఎవరికి నచ్చిన దానిని వారు ఎన్నుకొనే అవకాశమివ్వడమే హిందూమత సిద్ధాంత హృదయం.

ఎవరికి పుట్టిన బిడ్డరా వెక్కి వెక్కి ఏడ్వటానికి? § ఎవరికీ నీడనివ్వలేని తాటిచెట్టు ఎంత పొడవుగా వుంటే ఏం ప్రయోజనం?
ఎవరికి వారు ప్రత్యేకంగా నిలుచుట ప్రమాదకరమైన విషయం. ఇది వ్యక్తులకే కాదు జాతులకూ అపాయకరమే.
ఎవరికి వారే పూర్ణత్వం సంపాదించుకోవాలి. ఇతరులపై ఆధారపడకండి. § ఎవరూ లేకపోతే అక్క మొగుడే దిక్కు.
ఎవరికి సహాయం చేసినా నేను నిమిత్తమాత్రుడిని, ఈ మంచిపని భగవంతుడు నాచేత చేయిస్తున్నాడనే తలంపుతో చేయి.
ఎవరికీ ప్రత్యేక అధికారాలుండరాదు. § ఎవరికీ సహాయం చేయకపోయినా ఫరవాలేదు, కాని అపకారం చేయకు.
ఎవరికైతే ఆరోగ్యం బాగుంటుందో వారికి ఆశ వుంటుంది. ఆశ, ఆశయం వున్న వారికి అన్నీ వున్నట్టే.
ఎవరికైనా మంచి నడవడిక ముఖ్యం. § ఎవరిని గురించైనా వారి ముఖం ఎదుటనే చెప్పలేని సంగతులను ఇతరుల ఎదుట చెప్పవద్దు.
ఎవరినీ నిందించకండి. ఎవరిపైనా నిందవేయకండి. దేనికైనా మీరే కారకులు. § ఏ ఆచారాన్నీ నిరసించవద్దు.
ఎవరినీ పాపి అనకండి. అందరినీ భగవంతునిగా భావించండి. § ఎవరిమీదైనా కోపం వచ్చినా, దిగమింగి శాంతంగా ఉండు.
ఎవరినీ మోసగించకు, ఎవరికీ బాధ కలిగించకు. ఎవ్వరితోనూ చెడుగా ప్రవర్తించకు. § ఎసట్లో గింజలన్నీ పట్టి చూడాలా?
ఎవరినుండీ ఏమీ ఆశించవద్దు. స్వశక్తిపై నిలబడండి. స్వతంత్రులు కండి. § ఎవరు చేసిన కర్మను వారు అనుభవించక తప్పదు.
ఎవరిపని వారు చేయకపోవడం వల్లనే ఏ దేశమైనా వెనుకబడుతుంది. § ఏ ఆకు రాలినా ఈతాకు రాలదు.
ఎవరు ఎంత చిన్న వాళ్లు , కొద్దిపాటి అవకాశాలున్నవారు, పేదవారైనా నిరాశచెంద వలసిన అవసరం లేదు.
ఎవరు గౌరవంతో, లోభంతో, క్రోధంతో, భయంతో న్యాయనిర్ణయం చేస్తారో అట్టివారికి నరకం తప్పదు.
ఎవరు మంచి చేస్తారో, ఎవరు చెడు చేస్తారో గ్రహించి దాని కనుగుణంగా మసలుకోవడమే జీవితం.
ఎవ్వరినీ చులకనగా మాట్లాడి, ఇతరుల తప్పులను పెద్దగా చూపించి, ఉపయోగంలేని మాట్లాడి బాధపెట్టను.
ఏ ఎండకా గొడుగు పట్టినట్లు. § ఏ ఒక్కరూ ప్రతి ఒక్కరికీ సహాయం చెయ్యలేరు. కానీ ప్రతి ఒక్కరు మరొకరికి సహాయం చెయ్యగలరు.

ఏ కర్రకు నిప్పంటుకుంటే ఆ కర్రే కాలుతుంది. § ఏ కాలు జారినా పిర్రకే మోసం. § ఏ దారి అంటే గోదారి అన్నట్లు.
ఏ గాలి కా చాప యెత్తినట్లు. § ఏ గుంటనీరు ఆ గుంటలో ఇంకినట్లు. § ఏ గూటి చిలక ఆ గూటి పలుకు పలుకుతుంది.
ఏ గూటి పక్షి ఆ గూటికే. § ఏ గ్రహం పట్టినా ఆగ్రహం పట్టరాదు. § ఏ చెట్టూ లేనిచోట ఆముదపుచెట్టు మహావృక్షం.
ఏ దేవుడిలోనైనా విశ్వాసం ఉన్నవారు ఎటువంటి దిగులు, విచారం, చింత పడటానికైనా సిగ్గు పడి తీరాలి.
ఏ దేశ భవిష్యత్తు అయినా, ఆ దేశ ప్రజల గుణగణాలను బట్టే ప్రధానంగా ఆధారపడి ఉంటుంది. § ఏ పూజ తప్పినా పొట్టపూజ తప్పదు.
ఏ పని చేసినా పొయ్యిలో ఏకులు దాచుకున్నట్లే. § ఏ పని మీకు అప్రియంగా తోచునో దానిని ఇతరులకు చేయవద్దు.
ఏ పనినీ నీచంగా చూడకు. ఏ ప్రాణినీ ద్వేషించకు. § ఏ పాటు తప్పినా సాపాటు తప్పదు. § ఏ పుట్టలో ఏ పాముందో?
ఏ పరిస్థితులలో ఉన్నా నీ కర్తవ్యం నీకు గుర్తుంటే... జరగవలసిన పనులు అవే జరిగిపోతాయి. § ఏ మతం పట్ల నాకు వ్యతిరేకత లేదు.
ఏ పొరపాట్లు చేయలేదంటే, కొత్తగా ఏదీ ప్రయత్నించడం లేదన్నమాట. § ఏ ప్రాణినీ ఏ విధంగానూ హింసించకు.
ఏ ప్రాణినీ ద్వేషించకు § ఏ మంచి పని చేసినా దైవభావంతో చేయండి. § ఏ మందలో పట్టినా, మన మందలో ఈనితే సరి.
ఏ మనిషీ తన గతాన్ని తిరిగి కొనుక్కోగలిగినంత భాగ్యవంతుడు కాదు. § ఏ రేవుకు వెళ్లినా ముళ్లపరిగ దొరికిందన్నట్లు.
ఏ మాట అయినా ఆలోచించి మాట్లాడటమే మంచిది. నోటికి వచ్చినది మాట్లాడటం చాలా చెడ్డ అలవాటు.
ఏ యింటిలో కారణం లేకుండా నిత్యం గొడవ జరుగుతుందో అది నరకంతో సమానం. § ఏ వేషం వేస్తేనేం? గ్రాస మొస్తుంది గదా!
ఏ రంగంలోనైనా ఆ వ్యక్తి నాణ్యతకు నిబద్ధుడై ఉన్నంతమేరకు అతని జీవిత నాణ్యత ఉంటుంది. § ఏ వేషం వచ్చినా దివిటీ వానికే చేటు.
ఏ రంగంలో వున్నా ప్రజలకు సేవచేయడమే పరమార్థంగా భావిద్దాం. § ఏ రాయి అయితేనేమి పండ్లూడ గొట్టుకోవటానికి!
ఏ విభాగం లోనయినా ప్రావీణ్యాన్ని జీవితకాలపు శ్రమ ద్వారా సాధించవచ్చు. దానిని అంతకన్నా తక్కువ వెలకు కొనలేము.
ఏ విషయాన్నైనా నిస్సంకోచంగా, నిర్భయంగా పంచుకోగలిగేది స్నేహితుడి దగ్గర మాత్రమే.
ఏ వృత్తిలో వున్న వారికైనా సరే ఎదురు దెబ్బలు, ఆశాభంగాలు తప్పకుండా ఎదురౌతాయి. § ఏటి ఈతకు లంక మేతకు సరి.

ఏ వృత్తిలోనైనా అత్యున్నత స్థాయికి చేరాలంటే ముఖ్య అర్హతలు: ఏకాగ్రత, అంకితభావం. § ఏటి వొడ్డు చేనుకు మాటిమాటికీ భయం.
ఏ హోదాలో వున్నా, ఎంతటి బలవంతుడైనా, అవినీతి మనిషిని బలహీనునిగా మారుస్తుంది. § ఏటి వొడ్డు చేను ఏరు వస్తే ఉంటుందా?
ఏం చేసినా పెరిగే వయస్సు ఆగదు. § స్వార్థం లేనంతవరకూ మనసుకు ముసలితనం రాదు. § ఏకులాగ వచ్చి మేకులాగా అయినట్లు.
ఏకాంతంలో కాంతా కలాపాలే ముద్దన్నట్లు. § ఏకాంతమున భగవన్నామజపం, ధ్యానం చేయటం మంచిది.
ఏకాదశి ఇంటికి శివరాత్రి వెళ్లినట్లు. § ఏకుతో తాకితే మోకుతో కొడతారు. § ఏటవతల యిచ్చేకన్నా యేట్లో పారేయటం ఉత్తమం.
ఏటికి ఎదురీదినట్లు. § ఏటికి లాగితే కోటికీ – కోటికి లాగితే ఏటికీ. § ఏటిగట్టు వాని మాట యెన్నడూ నమ్మరాదు.
ఏటిముందరర – కూటిముందర తడవు సెయ్యకు. § ఏటివంక లెవరు తీరుస్తారు? § ఏటివరద – నోటిదురద రెండూ ఒక్కటే.
ఏటుకు ఏటు – మాటకు మాట. § ఏట్లో పారే నీరు యెవరు తాగితేనేం? § ఏట్లో వేసినా యెంచి వేయాలి. § ఏడుపులో ఏడుపు.
ఏడవ గలిగితే ఏడ్చేకొద్దీ వ్యవసాయం. § ఏడవ నేరిస్తేనే వ్యవసాయం. § ఏడు తాళాలు వేసి మూసిపెట్టినా వాస్తవమనేది దాగి వుండదు.
ఏడవనివాడు బలశాలి కాదు, ఏడ్చినా తిరిగి లేచి సమస్యలను ఎదుర్కొనేవాడు బలమైన వాడు. § ఏడు కురచలు చూచి యెద్దు కొనాలి.
ఏడాది పాటు నెలకు పది నిమిషాలు ఒకే చోట జాగింగ్ చేస్తాను. నేను మార్పు కోసం చూస్తాను. § ఏడ్చేవాడిని చూచి నవ్వినట్లు.
ఏడు మాటలు మాట్లాడినా ఏడడుగులు నడిచినా గుణం తెలుస్తుంది. § ఏడు మెతుకులు గతికితే ఏనుగంత బలం.
ఏడుపులో ఎడమ చేయి అన్నట్లు. § ఏడుస్తూ ఏరువాక సాగిస్తే కాడీ, మోకూ దొంగలు యెత్తుకుపోయారట.
ఏడ్చి ముఖం కడుక్కున్నట్లు. § ఏడ్చేదాని ఎడమచేతి కిందా, కుట్టేదాని కుడిచేతి కిందా కూర్చోరాదన్నట్లు.
ఏడ్చేదాని మొగుడు వస్తే నా మొగుడూ వస్తాడు అన్నట్లు. § ఏడ్పులో ఏడ్పు ఎడమకాలూ చూడమన్నాడట తోడిపెండ్లికొడుకు.
ఏతాము పాటకు ఎదురుపాట లేదు. § ఏది జరిగినా అంతా మనమంచికే అని భావించు. § శొంఠిలేని కషాయం ఉంటుందా?
ఏది మనదో అది మాత్రమే మన వద్ద వుంటుంది. ఏది మనది కాదో అది మన వద్ద వుండదు.
ఏదీ తెలియని వాడికి ప్రతివిషయం స్పష్టంగా తెలుసు. § ఏదీ శాశ్వతంగా ఉండకపోవడం సృష్టి ధర్మం.

ఏదుం తిన్నా ఏకాదశే పందుం తిన్నా పరగడుపే. § ఏదో ఒకటి మాట్లాడేకన్నా మౌనంగా వుండటం మంచిది.
ఏదైనా ఒక పని నువ్వు ఒక్కడవే చేయలేనంత పెద్దదని అనిపిస్తే , ఇతరుల సహాయంతో దానిని చేయవచ్చు.
ఏదో ఒకటి నేర్చుకోవడానికి నోచుకొనక పోవడం కంటె అసలు పుట్టకుండా వుండటమే మేలు. § ఏనుగు దాహానికి చూరునీళ్లా?
ఏదో ఒకటిలే అని ఏదో దారిన పోవద్దు. ఏ దారీ లేనిచోట నడువు. నీ అడుగుజాడలు వదలి వెళ్లు.
ఏనుగంత తండ్రి ఉండే కంటే ఎలుకంత తల్లి మేలు. § ఏనుగు బ్రతికినా వెయ్యే చచ్చినా వెయ్యే. § ఏనుగును చూచి కుక్కలు మొరిగినట్లు.
ఏనుగు నిచ్చి అంకుశం దాచుకున్నట్లు. § ఏనుగు మీద ఈగ వాలినట్లు. § ఏనుగులు తినేవాడికి పీనుగులు పిండాకూడా!
ఏనుగుకు వెలక్కాయలు లొటలొట. § ఏనుగులే గాలికి కొట్టుకు పోతుంటే, పులి విస్తరి నా సంగతేమిటి అన్నదట.
ఏబ్రాసికి పనెక్కువ – లోభికి ఖర్చెక్కువ. § ఏమి చెపుతావో అది నువ్వు ఆచరించగలిగితేనే మరొకరికి చెప్పు.
ఏమి చెప్పాలో ఎంచుకో. దాన్ని స్పష్టంగా, సూటిగా చెప్పు అదే శైలి. § ఏమీ ఇవ్వకుండా ఇతరులను వశం చేసుకోవడమే సౌభాగ్యం.
ఏమి చేసుకుని బ్రతకనమ్మా అంటే నోరు చేసుకుని బ్రతకమన్నట్లు. § ఏమి చేస్తున్నావురా అంటే పారబోసి యెత్తుతున్నా అన్నాట్ట.
ఏమీ ఎరుగని వాడు చీరముడి, పోకముడి విప్పి ఆశ్చర్యంగా చూసాడట. § ఏమీ లేకపోతే మూట విప్పి మళ్ళీ కట్టమన్నట్లు.
ఏమీ తోచనమ్మ తోడికోడలు పుట్టింటికి పోయిందట. § ఏరా బడాయి బావా అంటే ఏమే గుడ్డికంటి మరదలా అన్నాడట.
ఏమీ లేనమ్మకు యేడ్పులే శరణ్యం. § ఏమీ లేనివానికి చేతులు లావు – స్వాములవారికి జడలు లావు. § ఏరు దాటాక తెప్ప తగలెయ్యకు.
ఏరు ఏడామడలదూరం వుండగానే చీరవిప్పి చంకలో పెట్టుకున్నదట. § ఏరు పోయిందే పోక – యేలిక చెప్పిందే తీర్పు.
ఏరు ముందా? ఏకాదశి ముందా? § ఏరు మూరెడు తీస్తే – కొలను బారెడు తీస్తుంది. § ఏవాడ చిలుక ఆ వాడ పలుకు పలుకుతుంది.
ఏరు యెంతపారినా కుక్కకు గతుకునీళ్ళే. § ఏరు యెన్ని వంకలు పోయినా కలిసేది సముద్రంలోనే. § ఏళ్లు యెగసన – బుద్ధి దిగసన.
ఏలటానికి వూళ్లు లేకపోవచ్చుకానీ బిచ్చమెత్తుకు తినటానికి వూళ్ళే లేవా? § ఏలేవాడి యెద్దు పోతేనేం – కాచేవాడి కన్ను పోతేనేం?

ఐకమత్యం సాధించితేనే భారతీయులకు భవిష్యత్తు § ఐకమత్యమే మహాబలం. ఐదు నిముషాల సుఖానికి మరుజన్మ నెత్తాలి అందిట.
ఐశ్వర్యానికి అంతం లేదు – దారిద్ర్యానికి మొదలూలేదు. § ఒంటరి వాని పాటు యింటికి రాదు. § ఐశ్వర్య దేవత హాలంలోనే వుంది.
ఒంటరిగా నిలబడి సంఘాన్ని తన వైపుకు ఆకర్షించుకొనేవాడు ''జ్ఞాని'' § ఒంటి కంటే జంట మేలు.
ఒంటి చేతి దాహంతో తనివి తీరదు. § ఒంటి మీద బట్టలు తొలగకుండా శృంగారం సాగిద్దాం రారా అందట.
ఒంటికి ఓర్వలేనమ్మ రెంటికి ఓరుస్తుందా? § ఒంటెద్దు సేద్యం – ఒరిగాలు నొప్పి. § ఒంటేలుకు పోతే రెండు వేళ్లకు వచ్చిందట.
ఒక అబద్ధం వంద అబద్ధాలకు కారణం అవుతుంది. § ఒక ఆనందం వంద దుఃఖాలను చెల్లాచెదరు చేస్తుంది.
ఒక ఉన్నత ఆశయం కోసం జీవించు § ఒక ఊరి కరణం యింకొక వూరికి వెట్టి. § ఒక కంట సున్నం – మరో కంట వెన్న.
ఒక కన్ను కన్నూ కాదు – ఒక కొడుకు కొడుకూ కాదు – ఒక చెట్టు తోపూ కాదు. § ఒక కంట పాలు – ఒక కంట నీరు.
ఒక కొప్పులో రెండు జడలిమడవు. § ఒక గంట జీవితాన్ని వ్యర్థం చేసే వ్యక్తి జీవిత విలువను అర్థం చేసుకొన్నవాడు కాదు.
ఒక గంటను ఉపయోగం లేని పనులతో వృధా చేస్తే వెయ్యి రెట్లు నష్టం. § ఒక ఒరలో రెండు కత్తు లిముడునా?
ఒక గంటను సరైన పనులకు ఖర్చు చేస్తే నీకు వెయ్యింతలు లాభం. § ఒక పుట్టలో పెడితే వెయ్యి పుట్టల్లోంచి పైకి వచ్చినట్లు.
ఒక గొప్ప జాతిగా మారాలనుకున్న దేశప్రజలకు సామూహిక క్రమశిక్షణ అత్యావశ్యక నిబంధన. § ఒక చేతివేళ్లు ఒకటిగా ఉండవు.
ఒక చిన్న గడ్డిపోచ గ్రామాన్నంతా తగుల బెడుతుంది. ఒక దేశద్రోహి కోట్ల ప్రజలను బానిసలుగా చేయగలడు.
ఒక చెట్టు కాయలే ఒకటిగా వుండవు. § ఒక చెయ్యి తట్టితే చప్పుడవుతుందా? § ఒక పాపి నావనంతటిని ముంచివేస్తాడు.
ఒక జాతి అభివృద్ధి చెందటానికి ఆర్థికాభివృద్ధితో పాటు, బలహీన రక్షణ కూడా అవసరం.
ఒక జాతి సంపద ఆ జాతి ప్రజల స్వేదం, కఠోర పరిశ్రమను బట్టి తెలుస్తుంది. § ఒక మనిషి యొక్క వ్యక్తిత్వమే అతని సంపద
ఒక జాతి సృష్టించిన విజ్ఞాన సక్రమ వినియోగాన్ని బట్టి ఆ జాతి భవిష్యత్ వుంటుంది.

ఒక దారి ఆరంభాన్ని ఎంచుకున్న వాళ్లు అది చేరే గమ్యాన్ని, గమ్యాన్ని చేరే మార్గాన్ని ఎంచుకున్నట్లే.
ఒక దేశఔన్నత్యం, అది జంతువుల పట్ల వ్యవహరించే తీరుపై ఆధారపడి ఉంటుంది. § ఒక వూరికి వేయి దారులు.
ఒక పని సరయినది అనుకుంటే దానిని చెయ్యి. జీవితాన్ని నిజాయితీగా జీవించటానికి ఇదే మాంత్రిక తాళపు చెవి.
ఒక పనిని నిజంగా చేయదలచుకున్న వాడికి ఏదో మార్గం ఉంటుంది, చేయటం ఇష్టం లేని వాడికి ఏదో సంజాయిషీ దొరుకుతుంది.
ఒక పనిని పూర్తి చెయ్యడం కన్నా చేస్తూ వుండటం లోనే ఎక్కువ రుచి, ఉల్లాసమూ, ఉద్రేకమూ ఉంటాయి.
ఒక పుస్తె తెగితే వేయి పుస్తెలల్లాడతాయి. § ఒక పూట తిన్నమ్మ ఓర్చుకుంటే ముప్పొద్దులా మెక్కినమ్మ మూర్ఛపోయిందట.
ఒక పౌను తెలివితేటలకన్నా ఒక ఔన్సు విధేయత విలువ యెక్కువ. § ఒక మంచి ఉపాధ్యాయుడు అనేకమంది పూజారుల కన్న మిన్న.
ఒక బీదవానికి సహాయం చేస్తే భగవంతుడు నీకు రుణపడి వుంటాడు. § ఒక యుగం ఆచారాలు మరొక యుగానికి సరిపడవు.
ఒక మంచి పుస్తకం, మంచి స్నేహితుడి ద్వారా నీలో దాగివున్న శక్తులు మేల్కొంటాయి. § ఒకడు తిమి – ఇంకొకడు తిమింగలము.
ఒక మంచి వ్యక్తి ఎదురైనప్పుడు ఆయనను ఆదర్శంగా తీసుకో, ఒక చెడ్డ వ్యక్తి తారసిల్లినప్పుడు నీ హృదయాన్ని పరీక్షించుకో.
ఒక మనిషి అంటే అతని చర్యలు, అతను చేసినవి, చేయగల్గినవి. అంతే, మరేవీ కాదు. § ఒక విధంగా అనుభవాల పొందికే సామెతలు
ఒక మనిషి ఎంత చెడ్డవాడయినా అతనిలో ఏదో ఒక సుగుణం ఉంటుంది. § నువ్వు చదివే దానిని బట్టి నీ వ్యక్తిత్వం రూపొందుతుంది.
ఒక మనిషిని మనం ప్రేమిస్తే అతను ఎన్ని తప్పులు చేసినా మనకు కనబడవు. § ఒకరిని ద్వేషిస్తే వాళ్లలో ఉన్న మంచితనం కనబడదు.
ఒక లక్ష్యానికి కట్టుబడి వుండని వ్యక్తీ, శిక్షణకు లోబడి వుండని వ్యక్తి ఏదో ఒక రోజున అగాధంలో పడిపోతాడు.
ఒక విజ్ఞాన సమాజాన్ని సృష్టించడానికి కావలసిన ముఖ్య అంశం జ్వలించే హృదయాలు. § ఒకనాటి పెళ్లికి ముఖమంతా కాటుకన్నట్లు.
ఒక వ్యక్తి సామర్థ్యం పరీక్షించి చూడాలంటే అతను బాధ్యతలు నిర్వహించేటప్పుడు చూడాలి. § ఒకనాడు ధారణ – ఒకనాడు పారణ.
ఒక వ్యక్తికి తెలిసింది ఏమిటో ప్రపంచం పట్టించుకోదు, ఆ వ్యక్తి సాధించిన దానినే ప్రపంచం చూస్తుంది.
ఒక వ్యక్తిని అవమానించడం దైవసృష్టి మొత్తాన్ని అవమానించడమే. § ఒకనాటి భాగోతానికి మూతి మీసాలు గొరిగించుకున్నట్లు.

ఒక శాస్త్రవేత్త తన ప్రాజెక్టు విఫలమైనప్పుడు పొందే వ్యధ బయట ప్రపంచానికి అంత సులభంగా అవగాహన కాదు.
ఒక సిద్ధాంతాన్ని పూర్తిగా నేర్చుకున్న తరువాత మరొక దానికి సిద్ధం కావాలి. ‘చేశాను’, ‘చేస్తున్నాను’ అనేవి నీ కీలక పదాలు కావాలి.
ఒక స్థాయిలో మనసు ఆలోచించడం మొదలు పెట్టాక ఇక పాత పద్దతిలో ఆలోచించడం అసాధ్యం.
ఒకడి పాటు – పదిమంది సాపాటు. § ఒకడికున్నదని ఏడిస్తే ఒక కన్ను పోయింది – తనకు లేదని ఏడిస్తే రెండో కన్ను పోయింది.
ఒకడిని చూస్తే పెట్టబుద్ధి – ఇంకొకడిని చూస్తే మొట్టబుద్ధి. § ఒకరి వత్తిడికి లోబడి చేసిన పనిలో మన్నిక వుండదు.
ఒకదానితో మరొకదానిని పోల్చి చూపినపుడు దారిద్ర్యం, ధనం రెండూ అరిష్టాలే. § ఒకనాటి సుఖం – ఆరు నెలల కష్టం.
ఒకరి ఆలోచన కంటె ఇద్దరి ఆలోచన ఎప్పుడూ శ్రేయస్కరం. § ఒకరి కలిమి వేరొకరికి యేడ్పు. § ఒకే దెబ్బకు రెండు పిట్టలు.
ఒకరి కష్టాన్ని మరొకరు ఉచితంగా ఉంచుకొనరాదు. § ఒకరికి పుట్టి – కొందరికి పుట్టి – అర్ధరాత్రి అందరికీ ఆలోచన పుట్టినట్లు.
ఒకరి నొకరు అర్థం చేసుకున్నప్పుడు చేతిలో చేయి వేసుకోవటం కాదు. అపార్థంలోనూ చేయి విడువక పోవడం.
ఒకరికి బాధ కలిగించే విషయం/అంశం వేరొకనికి సుఖం కలిగించవచ్చు. § ఒకరికైతే ఓపినంత – తనదైతే తగరమంత.
ఒకరికొకరు పంచుకోవడంలోనే గొప్ప ఆనందం ఉంది. § ఒకరిద్దరిని చంపితే గాని వైద్యుడు కాలేడు. § ఒకే తొడిమ – రెండు కాయలు.
ఒకరిని ద్వేషించి, హింసించి అనుభవించే ఆనందం రాక్షసానందం. § ఒక్కొక్క ఉద్యోగానికి కొన్ని నైపుణ్యాల అవసరం అధికం.
ఒకరిని బాధ కలిగించే విషయం అంశం వేరొకనికి సుఖం కలిగించవచ్చు. § ఒకే జోడు అందరికీ సరిపోతుందా?
ఒకరు ఒకేసారి అనేక పనులు చేయలేరు. నీళ్లలో కాయలలాగా ఒకదాన్ని పట్టుకుంటుంటే మరొకటి చేజారి పోతుంది.
ఒకరు యేటికి తీస్తే మరొకరు కాటికి తీసినట్లు. § ఒకరేం పెట్ట – మనమేం తిన – వండుకునేదాకా వుండవే ఓ మనసా!
ఒకే అభిప్రాయాన్ని, ప్రవర్తనను బలాత్కారంగా కోరే స్నేహం అంత ఉపయోగకరమైనది కాదు. § ఒక్కొక్క చినుకే వాన అవుతుంది.
ఒక్క అడుగు ప్రారంభిస్తే వేయి మైళ్ల ప్రయాణమైనా పూర్తి అవుతుంది. § ఒక్కొక్క రాయి తీస్తుంటే కొండ అయినా తరుగుతుంది.

ఒక్క క్షణం సహనం కొండంత ప్రమాదాన్ని దూరం చేస్తే, ఒక్క క్షణం అసహనం మొత్తం జీవితాన్ని నాశనం చేస్తుంది.
ఒక్క గెలుపుతో సంతృప్తి చెందకుండా, కొత్త విజయాల కోసం శ్రమిస్తుండాలి. § ఒడిలో పెడుదునా? దడిలో పెడుదునా?.
ఒక్క మంత్రినే వినియోగించకూడదు, అలా చేస్తై మంత్రి తనకిష్టమొచ్చి నట్టు చేస్తూ, పొరపాటు పడవచ్చు.
ఒక్కరూ లేక ఇద్దరు బిడ్డలతో తృప్తిపడు, దేశానికి సహాయపడు. § ఒట్టు పోయి గట్టెక్కె – తాను పోయి చెట్టెక్కె.
ఒక్కొక్క కోరికను జయిస్తూ విజయాన్ని చేరటం వెయ్యి కోరికలు తీర్చుకున్నా లభించదు. § ఒల్లని మగనికి తలంబ్రాలు పోసినట్లు.
ఒక్కో చెడు అలవాటు మానుకుంటూపోతే కొద్ది రోజుల్లో చెడు అలవాట్లన్నీ దూరమవుతాయి. § ఒదిగేవారేగానీ, తీర్చేవారుండరు.
ఒత్తిడి, నూనె శరీరానికి మలినం. § ఒత్తిడికి స్పందించే దాన్ని బట్టి ఫలితం ఉంటుంది. § ఒరుపు కోరుస్తారుగానీ తడుపు కోర్వరు.
ఒయ్యారం ఊః అంటే సింగారం ఎరుపెక్కిందిట. § ఓంకారపు విస్తృతరూపమే అమ్మ. అంబ అంటేనే అమ్మ.
ఒళ్లు వంగనమ్మ కాలిమెట్టెలకు కందిపోయిందట. § ఒళ్లు వంగనివాడు దొంగలలో కలిసినాడట. § ఓపలేని అత్తకు వంకలేని కోడలు
ఓంకారంలేని మంత్రం – అధికారంలేని హోదా ఒకటే. § ఓర్చలేనమ్మ ఓడిన నిప్పులు కట్టుకుంటే ఒడీ, దడీ కాలినవట.
ఓటమి ఎరుగని దృఢ సంకల్పం, ధీర హృదయతా నీకు కావాలి. § ఓటమి భయంతో ఆదర్శాలను వదలివేయకు.
ఓటమిని అంగీకరించడంలో ఏ మాత్రం తప్పులేదు. దానిని గెలుపుతో సమానంగా భావించాలి. § ఓర్చితే ఓరుగల్లు పట్టణమవుతుంది.
ఓడ ఎక్కేదాకా ఓడమల్లయ్య – ఓడ దిగిన తర్వాత బోడి మల్లయ్య. § ఓడలు బండ్లు – బండ్లు ఓడలు అవుతాయి.
ఓడు ఓడంటే మొత్తమంతా ఓడన్నట్లు. § ఓటి కుండలో నీళ్లు. § ఓదార్చేకొద్దీ యేడ్చే బిడ్డవంటివి కష్టాలు.
ఓనమాలు రానివాడు లెక్కలు వేసినట్లు. § ఓనమాలే రుక్కులు, ఒక్కటీ రెండే లెక్కలు. § ఓ పని వారికి వద్దన్నవారే తల్లిదండ్రులు.
ఓపని వాడు కోరనిదీ, ఒంటరివాడు ఆడనిదీ లేదు. § ఓర్పు, పట్టుదల ఉంటే మహాపర్వతాలనయినా అధిగమించవచ్చు.
ఓరిమికి అపారమైన శక్తి వుంది. దండించే అధికారం ఉన్నా దండించకపోవడం నిజమైన ఓర్మి.
ఓర్పు ఉంటే విఫలమయ్యే పని కూడా ఫలిస్తుంది. అది లేకుంటే ఏ పనీ ఫలించదు. § ఓర్పు మహాపురుషుల ప్రధాన లక్షణం.

ఓర్పుకు మించిన గొప్ప ప్రార్థన మరొకటి లేదు § ఓలి తక్కువని చూపు లోపపు పిల్లను చేసుకుంటే, కుండలన్నీ పగలగొట్టిందట.
ఓలీ! ఓలీ! నీవు వడ్లు దంచు, నేను పక్కలెగరేస్తాను. § ఔను – కాదు అనే మాటలెంత చిన్నవో వాటిని అనటం అంత కష్టం.
ఔననటానికీ, కాదనటానికీ అత్తకు అధికారం ఉంటుంది గాని కోడలికేం వుంటుంది? § ఔషధానికీ అపథ్యానికీ చెల్లు – రోగం పైపెచ్చు.
కంగారులో హడావుడి అన్నట్లు. § కంచం పొత్తేగానీ, మంచం పొత్తు లేదు. § కంచే చేనుమేస్తే కాపేమి చేయగలడు?
కంచం, చెంబు బయటపారేసి రాయి రప్ప లోపల వేసుకున్నట్లు. § కంచానికి ఒక్కడు – మంచానికి యిద్దరు.
కంచు మోగునట్లు కనకంబు మోగునా? § కంచె మంచిది కాకపోతే చేను కొల్లబోతుంది. § కంటికి స్పష్టంగా కన్పించే ఆస్తి విజ్ఞానం.
కంచె వేసినదే కమతమన్నట్లు. § కంచెమీద పడ్డ గుడ్డను మెల్లగా తీయాలి. § కంచెలేని చేను, తల్లిలేని బిడ్డ ఒక్కటే.
కంటికి కన్ను అని హింసకు ప్రతిహింస చేసుకుంటూ పోతే యావత్ ప్రపంచం అంధకారంలో మునిగిపోతుంది.
కంటికి తగిలే పుల్లను – కాలికి తగిలే పుల్లను కనిపెట్టి తిరగాలి. § కంటికి రెప్ప – కాలికి చెప్పు. § కంటికి రెప్ప దూరమా?
కంటికింపైతే నోటికీ యింపే. § కంటివంటి ప్రకాశం లేదు – మంటివంటి ఆధారం లేదు. § కంసాలి దొంగతనం కంసాలికే తెలుస్తుంది.
కండబలంతో గాకుండా ఆత్మబలంతోనే భారతదేశాన్ని ఉద్ధరించడం సాధ్యం § కండలేనివానికే గండం. § కంపలో పడ్డ గొడ్డువలె.
కందం చెప్పినవాడు కవి – పందిని పొడిచినవాడు బంటు. § కందకు లేదు, చేమకు లేదు, తోటకూర కెందుకు దురద?
కంది పండితే కరువు తీరుతుంది. § కంప తొడుగు ఈడ్చినట్లు. § కంబళిలో అన్నం తింటూ వెంట్రుకలు లెక్క పెట్టినట్లు.
కంసాలి బర్రెనమ్ముతున్నాడు, లోపల లక్కవుందేమో చూడరా. § కక్కుర్తి పడ్డా కడుపు నిండాలి. § కటికవానికి కత్తి అందించినట్లు.
కంసాలింటికెడితే బంగారమంటదుగానీ, కుమ్మరింటి కెడితేమాత్రం మట్టి అంటుకుంటుంది. § కక్కిన కూటికి ఆశించినట్లు.
కక్కినకుక్క వద్దకు, కన్నకుక్క వద్దకు కాని పగవాణ్ణయినా పంపరాదు. § కచ్చితమైన లక్ష్యానికి కఠినశ్రమతోడైతే ఉన్నత స్థానం సాధ్యమే.
కక్కుర్తి మొగుడు పెళ్ళాం కడుపునొప్పి బాధ ఎరుగడు. § కక్కొచ్చినా కల్యాణమొచ్చినా ఆగవు. § కట్టెవంకర పొయ్యే తీరుస్తుంది.

కట్టని నోరూ, కట్టలేని నదీ ప్రమాదకరం. § కట్టిన యింటికి వంకలు చెప్పేవారు మెండు. § కట్టిన యిల్లు – పెట్టిన పొయ్యి.
కట్టిన వారు ఒకరైతే కాపురం చేసేవారు ఇంకొకరు. § కడగా పోయే శనీశ్వరుడా మా యింటిదాకా వచ్చి పొమ్మన్నట్లు.
కట్టినవాని కొక యిల్లయితే అద్దెకున్న వానికి అన్నీ యిళ్ళే. § కట్టు లేని ఊరు – గట్టు లేని చెరువు. § కడుపా – చెరువా?
కట్టుకథలు చెప్పి పొట్ట నింపుకునే వాడికన్నా, పనిచేసి కడుపు నింపుకునే వాడు మిన్న. § కఠిన శ్రమ చేయకుండా ఏమీ సాధించలేము.
కట్టుకొన్న పెండ్లామే చేయాలి – కన్నతల్లే చేయాలి. § కట్టుకొన్న మగడు – పెట్టెనున్న నగలు. § కడచిన దానికి వగచుట యేల?
కట్టేవి కాషాయాలు – చేసేవి దొమ్మరి పనులు. § కడుపు కక్కుర్తికి గౌరవాన్ని అమ్ముకోవటం కంటే మరణించడమే మంచిది.
కడవంత గుమ్మడికాయ అయినా కత్తిపీటకు లోకువే. § కడివెడు పాలలో ఒక్క ఉప్పుకల్లు. § కడుపా కళ్ళేపల్లి చెరువా?
కడుపు కూటికేడిస్తే – కొప్పు పూలకేడ్చిందట. § కడుపు చించుకుంటే కాళ్ల మీద పడుతుంది. § కడుపు నిండితే గారెలు వగరు.
కడుపు చించుకున్నా గారడీ విద్యే. § కడుపులో చల్ల కదలకుండా. § కడుపులో లేని ప్రేమ కౌగిలించుకుంటే వస్తుందా?
కడుపు నిండిన బేరాలు – కడుపు నిండిన మాటలు. § కడుపు నొప్పికి కంట్లో కలికం పెట్టినట్లు. § కడుపు మంట.
కడుపు వస్తే కనే తీరాలి. § కడుపుకు పెట్టిందే కన్నతల్లి. § కడుపుతో ఉన్నమ్మ కనక మానదు – వండుకున్నమ్మ తినక మానదు.
కడుపున పుట్టిన బిడ్డ – కొంగున కట్టిన రూక ఆదుకుంటాయి. § కడుపులో ఎట్లా వుంటే కాపురమట్లా వుంటుంది.
కడుపులో లేని శాంతి కౌగిలింతలో దొరుకుతుందా? § కడుపులోని మంట కానరాని మంట. § కథ కంచికీ – మన మింటికీ.
కడుపే కైలాసం – యిల్లే వైకుంఠం. § కతికితే అతకదు. § కత్తి గాయంకన్నా తీవ్రమైనది మాటల గాయం. § కథ అడ్డం తిరిగింది.
కత్తి తలగడకాదు – కల నిజం కాదు. § కత్తితో కాకుండా తెలివితో పనిని చక్కబెట్టగలవాడే మంత్రి పదవికి అర్హుడు.
కత్తితో సంపాదించిన లాభం కంటే ప్రేమతో సంపాదించిన లాభమే చిరకాలం వుంటుంది. § కత్తెరలో వాన కనకపు పంట.
కత్తిపోటు తప్పినా కలం పోటు తప్పదు. § కత్తిమీద సాము. § కత్తులు కలిస్తే పొత్తు నిలుస్తుంది. § కని గుడ్డి, విని చెవుడు.

కథకు కాళ్లు లేవు, ముంతకు చెవులు లేవు. § నిలబడి ఎంతసేపు చూసినా గమ్యం చేరువ కాదు. ఆ దిశగా అడుగులు వేయాలి.
కదిపితే కందిరీగల తుట్టె. § కదిలిస్తే కంపు. § కదిలిస్తే గచ్చపొద. § కనుమునాడు మినుము కొరకాలి. § కమ్మనీ, తుమ్మనీ నమ్మరాదు.
కనిపించిన ఏ రాయినీ తిప్పి చూడకుండా వదలకు అనేది గొప్ప సామెత. § కన్ను గుడ్డిదయితే కడుపు గుడ్డిదా?
కనిపెంచిననాడు కొడుకులుగానీ, కోడళ్లు వచ్చాక కొడుకులా? § కనీసం ఒక్క మంచి పనైనా చేయి. అదే నీ కూడా వచ్చేది.
కనుము నాడు కాకి అయినా కదలదు. § కన్నతల్లికి కడుపుకు పెడితే, పినతల్లికి పిర్రకాలిందట. § కన్నతల్లికైనా మరుగుండాలి.
కన్నమ్మకే పొగరు – ఉన్నమ్మకే పొగరు. § కన్నామేగానీ, కడుపులో పెట్టుకుంటామా? § కన్ను ఎరుగకున్న కడుపు ఎరుగుతుంది.
కన్ను ఎర్రబడ్డా, మిన్నెర్రబడ్డా కారక మానవు. § కప్పలు కూస్తే వర్షం పడుతుంది. § కయ్యానికైనా, వియ్యానికైనా సమవుజ్జీ కావాలి.
కన్ను చూచి కాటుక – పిర్ర చూచి పీట. § కన్ను చూచిన దానిని నమ్ము – చెవి విన్నదానిని నమ్ము. § కప్పకాటు – బాపనపోటు లేవు.
కన్ను పోయేంత కాటుక ఎందుకు? § కన్నులు పోయినా వాడంధుడు కాడు, తప్పును కప్పిపెట్టుకున్నవాడే అంధుడు.
కన్నూ మనదే – వేలూ మనదే అని పొడుచుకుంటామా? § కన్నె నిచ్చినవాణ్నీ, కన్ను యిచ్చినవాణ్నీ కడవరకూ మరువరాదు.
కన్నె మనసులు నిండు మనసులు.ఆదర్శ కుటుంబం, మంచి కుటుంబం, కంచుకోటగా మార్చాలంటే భామా విజయం ముఖ్యం.
కన్నొకటి లేదు గానీ కాంతుడు కాడా? § కపటము బయట దేవుడు – ఇంట్లో దయ్యము. § కమ్మరి వీధిలో సూదులమ్మినట్లు.
కప్పి పెట్టుకుంటే కంపు కొట్టదా? § కమ్మ అండ గాదు – తుమ్మ నీడ కాదు. § కమ్మకు వరస లేదు – కప్పకు తోక లేదు.
కమ్మగుట్టు గడప దాటదు. § కమ్మని రోగాలూ, తియ్యని మందులూ వుంటాయా. § కరణం సాధువూ కాదు – కాకి తెలుపూ కాదు.
కమ్మని ఆలోచనలకు కమనీయ రూపం ఇవ్వడానికి ఉత్తమ మార్గం కలం, కాగితంతో వివరించడమే. § కరక్కాయ – కన్నతల్లి.
కమ్మని సమాచారాన్ని ఇవ్వడానికి లేదా తీసుకోవడానికి నేర్పు కావాలి. § కరణానికి తిట్టు దోషం – చాకలికి ముట్టు దోషం లేదు.
కరణం, కాపూ నా ప్రక్కనుంటే కొట్టరా మొగుడా ఎట్లా కొడతావో చూస్తా అందట. § కరణంతో కంటు కాటికి పోయినా తప్పదు.
కరణానికీ కాపుకీ జత – ఉలికీ గూటానికీ జత. § కరణాన్ని, కంసాలిని కాటికి పోయినా నమ్మరాదు. § కరివేపాకు కోసేవాడే వాడినట్లు.

కరణాలూ కాపులూ ఏకమయితే కాకులు కూడా ఎగురలేవు. § కరవమంటే కప్పకు కోపం – విడవమంటే పాముకు కోపం.
కరిచిన పామే తన విషాన్ని తిరిగి పీల్చుకోవాలి. § కరువులో అధికమాసం అన్నట్లు. § కరువులో అరువు అన్నట్లు.
కరుణ అంటే సాటి మానవుల పట్ల చూపించే ప్రేమ పూరితమైన దయ. § కరువు మాన్ప పంట – మిడతల మాన్ప మంట.
కరువుకాలంలో ఒల్లనివాడు పంటకాలంలో పంపమని వచ్చాడట. § కరువుకు గ్రహణాలు మెండు. § కరువులో కవల పిల్లలు.
కరువుకు దాసరులైతే పదాలెక్కడ వస్తాయి? § కరువునాటి కష్టాలుండవు గానీ కష్టాలనాటి మాటలుంటాయి.
కర్కాటకం కురిస్తే కాడిమోకు తడవదు. § కర్కాటకం చిందిస్తే కాటకముండదు. § కర్ణునితో భారతం సరి – కార్తీకంతో వానలు సరి.
కర్తవ్యం లేనివారికి హక్కులు ఉండవు. హక్కులన్నీ కర్తవ్య నిర్వహణ నుండే ఆవిర్భవిస్తాయి. § కర్మకి అంతం లేదు.
కర్తవ్యమే హక్కులకు నిజమైన ఆధారం. హక్కుని వాడుకోవడం, నీ ధర్మాన్ని నువ్వు నిర్వహించడంలోనే ఉంటుంది.
కర్తవ్యాలు నిర్వహించడానికి వ్యక్తిగత కారణాలు అడ్డుపెట్టకూడదు. § కర్మ ఛండాలుని కంటే – జాతి ఛండాలుడు మేలు.
కర్మ సిద్ధాంతం మనిషిని ఆజన్మాంతం బానిసత్వంలో వుంచుతుంది. § కర్మఫలితాలు ఎవరైనా అనుభవించక తప్పదు.
కర్మసిద్ధాంతం ప్రకారం మానవుడు తానేమీ చేయలేని స్థితిలో ఉంటాడు. § కలవారింటి ఆడపడుచుకు కాకరకాయ కానరాదు.
కర్ర చేత లేని వాణ్ణి గొర్రె కూడా కరుస్తుంది. § కర్ర విరగకుండా – పాము చావకుండా. § కర్రు అరిగితేనే కాపు బ్రతుకు.
కల నిజం కావటం ఇంద్రజాలం లాగా జరగదు, దానికి స్వేదం, దృఢ నిశ్చయం, కఠిన శ్రమ కావాలి.
కలకండను ఎలాతిన్నా తియ్యగానే ఉంటుంది. దైవాన్ని సాకారంగా నైనా, నిరాకారంగా నైనా ఆరాధించి పొందవచ్చు.
కలకాలం ఆపదలు కాపురముంటాయా? § కలకాలపు దొంగ ఒకరోజు దొరుకుతాడు. § కలల అలజడి కవ్వింతల రాజ్యం.
కలలను నమ్మటం,నమ్మకం గురించి కలలు గనటం ఎప్పుడూ ఆపకు. అవి ఆశలను అందిస్తూ సజీవంగా ఉంచుతాయి.
కలలను సఫలం చేయగల దూరదృష్టి , అంకితభావం కలవాడు నాయకుడు. దానిని నెరవేర్చటానికి ప్రేరణను, శక్తిని అందిస్తాడు.
కలలు ఆలోచనలుగా మారతాయి. ఆలోచనలు పనులుగా రూపుదిద్దుకుంటాయి. అందుకే ఉన్నతమైన కలలు కనడం మానకు.

కలలు కంటూ కూర్చుంటే పని అణువంతైనా ముందుకు సాగదు, కష్టపడితేనే పూర్తవుతుంది. § కలిగిన వారికి అందరూ చుట్టాలే.
కలలు కనండి! కలలు ఆలోచనలకు దారులు వేస్తాయి. ఆలోచనలు చర్యలకు బాటలు వేస్తాయి. § కల్ల పసిడికి కాంతి మెండు.
కలలు కనే వాళ్లకు కావలసినదల్లా భవిష్యత్తులోకి చూడగలమన్న నమ్మకం మాత్రమే. § కలుపు తీయనివారికి కసువే మిగుల్తుంది.
కలలో జరిగింది ఇలలో జరగదు. § కలలో భోగం కలతోటే సరి. § కలియుగంలో తపస్సు చేయడమంటే సత్యం పలకడమే.
కలసి ప్రార్థించే కుటుంబం కలసిమెలసి వుండటానికి ప్రతిబింబం. కలిగినదంతా కడుపు కోసమే,ఎంత పెంచినా కాటి కోసమే.
కలహించుకున్నందువల్ల ఏ విషయమూ పరిష్కారం కాదు. పరస్పరం కలిసి చర్చించినప్పుడే విషయం పరిష్కారమవుతుంది
కలాలు చాలా ప్రమాదకరమైన సాధనాలు. కత్తుల కంటే ఎన్నో రెట్లు పదునైనవి. కొరడా దెబ్బల కంటే కఠినమైనవి.
కలిగినమ్మ గాదె తీసేటప్పటికి లేనమ్మ ప్రాణం పోయిందట. § కలిగినమ్మ రంకు – కాషాయ బొంకు ఒక్కటే.
కలిపి కొట్టరా కావేటి రంగా! § కలిమి ఉన్నంత సేపే బలగము. § కలిమి గలవాడే కులము గలవాడు.
కలిమి లేములు కావడి కుండలు. § కలిమికి పొంగరాదు – లేమికి క్రుంగరాదు. § కలిమిగల లోభికన్నా పేద మేలు.
కలిసొచ్చే కాలానికి కుందేలు వంటింట్లోకి వస్తుంది. § కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే పిల్లలు. § కళ్లు పెద్దవి – కడుపు చిన్నది.
కలుపు తీయని మడి – దేవుడు లేని గుడి. § కలుపు మొక్కలు పైరుకు నష్టం కలిగించినట్లుగా డంభం మానవాళికి కీడు చేస్తుంది.
కల్పవృక్షాన్ని కాఫీపొడి అడిగినట్లు. § కల్యాణానికి ఒకరు వొస్తే కన్నం వేయటానికి ఇంకొకరొస్తారు. § కష్టపడి సుఖపడమన్నారు.
కల్లు, సారా, బ్రాందీ, గంజాయి మాదక పదార్థాలు. అవి అనర్థదాయకాలు. § కళ్లు కావాలంటాయి – కడుపు వద్దంటుంది.
కల్లోల కొలనులో నిశ్చల ప్రతిబింబం కనపడదు. నిలకడలేని మనసు లో శాంతి నిలబడదు. § కళ్లు రెండున్నా కనిపించే చూపు ఒక్కటే.
కళ ఒక సాధనం, జనచైతన్యానికి అదొక ఆయుధం. § కళ, విజ్ఞానశాస్త్రం సర్వమానవాళి సంపదలు. § కళ్లు నెత్తి కొచ్చినట్లు.
కళ్లు ఆర్పే అమ్మ ఇళ్లు ఆర్పుతుంది. § కళ్లు ఉంటేనే కాటుక. § కళ్లు కళ్లు సై అంటే కౌగిళ్ళే మల్లెపందిరి అన్నట్లు.
కళ్లు తమని తాము నమ్ముతాయి. చెవులు ఇతరులను నమ్ముతాయి. § కళ్లలో నీటిని తుడవగలంగానీ కడుపులో బాధ తుడవలేం.

కళ్లుపోయిన తర్వాత సూర్యనమస్కారాలు చేసినట్లు. కవికీ – కంసాలికీ సీసం తేలిక. § కవితకు మెప్పు – కాంతకు కొప్పు అందం.
కళ్లులేని వాడు కాదు అంధుడు, తన తప్పులు కప్పిపుచ్చుకునే వాడు అంధుడు. § కళ్ళెం – పళ్ళెం పెద్దవిగా ఉండాలి.
కళ్ళుండి ఇతరులు రెచ్చగొడితే రెచ్చిపోయే మనిషి కంటే కళ్లు లేని వాడు మెరుగు § కష్ట సంపాదన – ఇష్ట భోజనం.
కష్టంగా భావించే దాన్ని సాధించటం నేర్పు. అసాధ్యంగా భావించే దాన్ని సాధించటం ప్రతిభ. § కష్టాలకు వెరచువాడు పిరికివాడు.
కష్టంతో కలసి వుండని సుఖం, చెడుతో కలసివుండని మంచిని పొందటం అసాధ్యం. § కష్టపడి సంపాదించుకో, అనుభవించు.
కష్టకాలంలో నిన్ను విడవకుండా నిన్ను అంటిపెట్టుకొని ఉండేవాడే నిజమైన మిత్రుడు. § కవ్వింతల అల్లరికి కౌగిలింతల ఖైదు.
కష్టకాలంలో బాతులాగా ఉండు. పైకి ప్రశాంతంగా , తొణకకుండా ఉండు, లోపల మాత్రం కాళ్లు వేగంగా కదుపుతూ ఉండు.
కష్టకాలంలోనే నిజాలు బోధపడుతుంటాయి. § కష్టమేమిటో ఎరుగని వాడికి సుఖం విలువ తెలియదు.
కష్టతర మానవ జన్మ ఎత్తి ఈ జన్మలోనే భగవంతుని పొందటానికి కృషిచేయని జీవితం వృథా.
కష్టపడకుండా ఫలితాన్ని ఆశించడం ఎడారిలో నీటి కోసం చూడటం లాంటిది భగవద్గీత. § కష్టపడి ఇల్లు కట్టి, కల్లుతాగి తగలబెట్టినట్లు.
కష్టములలో నున్న వారికి తోడ్పడు. § కష్టసుఖాలకు కారణం మనం చేసిన కర్మఫలితాలే. § కష్టాలు కలకాలం కాపురం ఉండవు.
కష్టమైన స్థితిని ఆనందంతో , చిరునవ్వుతో స్వీకరించగలిగిన వాడే గొప్పవాడు. § కష్టాలలో ఉన్న వారికి తోడ్పడం ఉత్తముల లక్షణం.
కష్టసుఖాలకు చలించకుండా, ఫలితాలకు దుఃఖపడకుండా, సంతోషపడకుండా ఉండగలగడం నిర్లిప్తత. § కష్టే ఫలి.
కష్టానికి కన్నీరు పెట్టకూడదు. సుఖానికి పొంగిపోకూడదు. § కష్టాలు ఎదురైనప్పుడే మనిషికి విజయం విలువ తెలుస్తుంది.
కష్టాలను ఎదుర్కొనటానికి రెండు మార్గాలున్నాయి. కష్టాలను మార్చటం, లేదా నువ్వు మారటం. § కసిపోనమ్మ మసి పూసుకున్నదట.
కష్టాలను తప్పించుకునే వారికంటే వాటిని అధిగమించే వాళ్ళే విజయం సాధించగలరు. § కాకి అరిస్తే చుట్టాలు వస్తారు.
కష్టాలు చుట్టుముట్టినా. వాటికి తలవంచకుండా ముందుకు సాగటమే బలం. § కష్టాలు మనిషికి కాక మానులకు వస్తాయా ?
కష్టాలు తరచుగా సామర్థ్యాలను గ్రహించే అవకాశం కలిగిస్తాయి. § కష్టాలు శత్రువులు కాదు. బలాన్నీ, బలహీనతల్ని తెలిపే మిత్రులు.

కష్టాలు పెరిగే కొలది వాటిని జయించిన ఆనందం పెరుగుతుంది. నావికులు మహా తుఫానుల ద్వారానే అనుభవాలు పొందుతారు.
కష్టాలు, బాధలు నివారణ కావడానికి ఒక్కటే మార్గం ధ్యానం. § కాకి అరిస్తే భయపడి పక్కింటాయన్ని కౌగలించుకున్నదట
కష్టాలు, సమస్యల రూపంలో మనం ఎదగటానికి భగవంతుడు అవకాశమిస్తాడు. § కాకున్నది కాక మానదు.
కష్టించి పని చేయటం సరళరేఖ, అదృష్టం వక్రరేఖ. నువ్వు సరళరేఖను అనుసరించు, వక్రరేఖ నిన్ను అనుకరిస్తుంది.
కష్టించి పనిచేసినప్పుడే విశ్రాంతిలో ఆనందం తెలుస్తుంది. § కసురుతూ మాట్లాడకూడదు. విసుగుతో పని చేయకూడదు.
కస్తూరి సువాసనను దూరం నుంచి తెలుసుకోగలిగినట్లే మంచి పనులను కూడా దూరం నుంచి గుర్తించవచ్చు.

కాంతా కనకాలే కయ్యాలకి మూలాలు. § కాకి గూటిలో కోయిల పిల్లలాగా. § కాకి ముక్కుకు దొండపండు. § కాకిపిల్ల కాకికి ముద్దు.
కాకుల మధ్య కోయిల లాగా. § కాకులను కొట్టి, గద్దలకు వేసినట్లు. § కాకై కలకాలం మన్నేకంటే – హంసగా ఆర్నెల్లు చాలు.
కాగల కార్యం గంధర్వులే తీర్చారన్నట్లు. § కాచిన చెట్టుకే రాళ్ల దెబ్బలు. § కాటికి కాళ్లు చాచినా కుటిలత్వం పోలేదు.
కాటికి పోయినా కరణాన్ని నమ్మరాదు. § కాటికి పోయినా కాసు తప్పదు. § కాటిదగ్గర మాటలు కూటి దగ్గర వుండవు.
కాటుక కళ్ల వాడూ – కళ్లార్పు వాడూ కొంపలు ముంచుతారు. § కాడికిందకు వచ్చిన గొడ్డు – చేతికంది వచ్చిన బిడ్డ.
కాడిని మోసేవాడికి తెలుస్తుంది బరువు. § కాపురం చేసే కళ కాలు తొక్కేవేళే తెలుస్తుంది. § కాపుల కష్టం – భూపుల సంపద.
కాదు , లేదు, వద్దు అని చెప్పటానికి , వాస్తవాన్ని ఎదుర్కొనటానికి ధైర్యం కావాలి. § కాని కాలానికి కర్రే పామై కరుస్తుంది.
కాని కూడు తిన్నా కడుపు నిండాలి. § కాని పనికి కష్టం మెండు. § కాపురం గుట్టు – రోగం రట్టు. § కాపు బీదైతే కళ్ళం బీద.
కానీకి కొబ్బరికాయ యిస్తారని కాశీదాకా పోయినట్లు. § కాపు – కరణం ఏకమయితే నీళ్లు కూడా దొరకవు. . § కామాన్ని విసర్జించు
కాపలా వానికి విశ్వాసం లేదు, కందికి చమురు లేదు. § కామి గాక మోక్షగామి కాలేడు. § కాముని పట్నంలో కౌగిలి కట్నాలన్నట్లు
కాపుల జాతకాలు కరణాల కెరుక. § కామ, క్రోధ, లోభ, మోహ, మద మాత్సర్యాలను అరిషడ్వర్గ గుణాలను త్యజించిన వాడే జ్ఞాని.
కామము, క్రోధము, లోభము అనే నరక ద్వారాలు తనను నాశనం చేస్తాయి. కనుక ఈ మూడింటినీ వదలివేయాలి.

కామానికి కండ్లు లేవు. § కామానికి సిగ్గూ లజ్జా లేవు. § కామెర్ల రోగికి లోకం అంతా పచ్చగానే కనిపిస్తుంది.
కాయని కడుపూ – కాయని చెట్టూ. § కాయలో పత్తి కాయలో ఉండగానే సోమన్నకు ఆరుమూరలు నాకు పదిమూరలు.
కారణం లేకుండా కార్యం పుట్టదు. § కారాని కాలానికి రారాని పాట్లు. § కారుచిచ్చుకు గాలి తోడైనట్లు.
కార్తీక మాసాన కడవలు కడిగే పొద్దుండదు. § కార్తె ముందు ఉరిమినా, కార్యం ముందు వదరినా చెడుతాయి.
కార్పణ్యం కార్పణ్యం ద్వారా తీరేది కాదు. ప్రేమ ద్వారానే అది మానుతుంది. ఇదొక సనాతన, శాశ్వత సూత్రం.
కార్యం అయ్యేదాకా తలవంచుకుంటే, కలకాలం తలెత్తుకు తిరగవచ్చు. § కార్యశూరులు కన్నీళ్లు కారుస్తూ కాలాన్ని వృధా చేయరు.
కార్యక్రమమే మనకు కాళ్లు, ఆ కాళ్లమీద నిలబడటమే మనకు సురక్షితమార్గం. § కాలం కానప్పుడు పైపంచయే పాముగా కరుస్తుంది.
కార్యరూపం దాల్చని సత్ సంకల్పాలు స్వప్న సౌధాలు. నిష్టలేని సంకల్పాలు ఆకాశ సౌధాలు. § కాలికి దూరమయితే కన్నుకు దూరమా?
కార్యశీలమైన యుగంలో గుడ్డి ఆరాధన ఎంత మాత్రం విలువలేనిది. అది తరచు ఇబ్బందికరంగా, బాధాకరంగా ఉంటుంది.
కార్యాన్ని సాధించలేని జ్ఞానం నిష్ప్రయోజనం, జ్ఞానరహితమైన కార్యం పని మూర్ఖమైనది. § కాలికి చుట్టుకున్న పాము కరవక మానదు.
కాలం కలిసే వ్యక్తులను, హృదయం నువ్వు కోరే వ్యక్తులను నిర్ణయిస్తుంది, నీ ప్రవర్తన నీతో ఉండే వారిని నిర్ణయిస్తుంది.
కాలం వచ్చి చిక్కింది గానీ లేడికి కాళ్లు లేక కాదు. § కాలం విలువ తెలియని వాడు జీవితం విలువ అర్థం చేసుకోలేడు.
కాలం విలువ తెలిసిన వాడు మంచి పనులను వాయిదా వేయడు. § కాలం గడిచి పోతుంది – మాట నిలిచిపోతుంది.
కాలం విలువైనది. రేపు అనేదానికి రూపులేదు. మంచి పనులు వాయిదా వేయకు. § కాలికి వేస్తే మెడకు – మెడకు వేస్తే కాలికి.
కాలం వేగంగా పరుగులు తీస్తుంది, జీవితంలోకి మనుషులు వస్తుంటారు, పోతుంటారు. వాళ్లంటే నీకు ఎంత ఇష్టమో చెప్పాలి.
కాలమొక్కరీతిగా గడిపిన వాడే గడిచి బ్రతికిన వాడు. § కాలాన్ని వృధా చేయడం నిన్ను నువ్వు దోపిడీ చేసుకోవడం.
కాలికి బలపం కట్టుకు తిరిగినట్లు. § కాలికి రాని చెప్పును కడగా వుంచమన్నారు. § కాలిది తీసి నెత్తికి రాసుకున్నట్లు.
కాలిలో ముల్లు గుచ్చుకున్నదని చింతించవద్దు. కంటిలో గుచ్చుకోలేదని సంతోషించు. § కాలు కాలిన పిల్లి వలె.

కాలు జారితే తీసుకోగలం – నోరు జారితే తీసుకోలేం. § కాళ్లు తడవకుండా సముద్రాన్ని, కళ్లు తడవకుండా జీవితాన్ని దాటలేం.
కాలు తడవకుండా సముద్రం దాటొచ్చుగానీ కన్ను తడవకుండా జీవితం దాటలేం. § కాలు నొచ్చినా, కన్ను నొచ్చినా చేసేవాళ్లు కావాలి.
కాలూ, చెయ్యి ఉన్నంతకాలం కాలం గడుస్తుంది. § కాలే గుడిసెకు పీకే వాసమే లాభం. § కాళిదాసు కవిత్వం కొంత, నా పైత్యం కొంత.
కాళీమాత జ్ఞానము, విచక్షణ, ప్రేమ, వైరాగ్యము వంటి అమృత ఫలాలు భక్తుల కిచ్చును. § కాలు తొక్కిన వేళ – కంకణం కట్టినవేళ.
కాళ్లతో తంతే పెరిగేది పుచ్చకాయ – కుళ్ళేది గుమ్మడి కాయ. § కాళ్ల దగ్గరకు వచ్చిన బేరం కాశీకి వెళ్లినా దొరకదు.
కావలసింది సమతూకం కాదు, కేంద్రీకరణ. § కావలసినవన్నీ తాకట్టు పెడతా స్వంతం చేసుకుంటావా అంది.
కావాలని బుర్ర ఖాళీగా పెట్టుకునే వాడు మృగం కంటే హీనుడు. § కాశీకి పోయి కొంగ ఈక తెచ్చినట్లు. § కాశీకి పోయినా కర్మ తప్పదు.
కాశీకి పోయినవాడూ – కాటికి పోయినవాడూ ఒక్కటే. § కాసులుగలమ్మ కట్టా విప్పా – వేషంకలమ్మ విడవా మడవా.
కాషాయంపైన, కషాయంలోపల వుంటే ప్రయోజనం లేదు. § కాసుకు కాలెత్తేదానికి కాశీ ఎందుకు? § కాస్త ఓడంటే అంతా ఓడయినట్లు.
కాసుకు గతి లేదు గానీ కోటికి కొంగు పట్టాడట. § కాసులు గలవాడే రాజు. § కిందపడ్డా పైచేయి నాదే అన్నట్లు.

కింద పెట్టిన పంటలుండవు – పైన పెట్టిన వానలుండవు. § కీర్తి పతాకం ఎప్పుడు అన్నిటికంటె ఉన్నతంగా ఎగురుతూ ఉంటుంది.
కిందపడ్డా మీసాలకు మన్ను కాలేదన్నట్లు. § కిష్కింధాపుర అగ్రహారీకులు లాగా. § కీడెంచి మేలెంచవలె. § కీలెరిగి వాత పెట్టాలి.
కీర్తి కండూతిని, ఇతరులపై అధికారం చెలాయించాలనే కోరికను వదిలి మనపని మనం చేద్దాం. § కుంటికులాసం ఇంటికి మోసం.
కీర్తి పిపాసతో గానీ, మరే చెడు ఉద్దేశ్యంతోనూ శిష్యుడికి గురువు బోధించరాదు. § కుండ ఎప్పుడు వేరో కుదురూ అప్పుడే వేరు.
కీర్తి లక్ష్యాన్ని చేరటంలో ఉండదు, ప్రయత్నించటం లేనే ఉంటుంది. § కుంటి వాడయినా ఇంటి వాడే మేలు.
కీలక అంశాన్ని చూడలేకపోవటమే ఓటమి. తక్షణమే పనిలోకి దూకటానికి సన్నద్ధం కావటమే గెలుపు.

కుంచమంత కూతురుంటే మంచంలోనే కూడు. § కుంటి గాడిదకు జారిందే సాకు. § కుంటి సాకులు – కొంటె మాటలు.

కుంటివాడి తిప్పలు కుంటివాడివి – గూనివాడి తిప్పలు గూనివాడివి. § కుండ వేరయితే కులం వేరా?
కుండలు మూయను మూకుళ్లు న్నాయి కానీ – నోళ్లను మూయ మూకుళ్లు లేవు. § కుండల దుమ్ము రోకళ్లతో దులిపినట్లు.
కుండలు, చాటలు లేవని వండుకు తినటం మానుతామా? § కుండలో కూడు కుండలో వుండాలి,బిడ్డలు గుండ్రాళ్లలా వుండాలి.
కుండల్లో గుర్రాలు తోలినట్లు. § కుందేటి కొమ్ము సాధించినట్లు. § కుక్క కాటుకు చెప్పుదెబ్బ. § కుక్క తెచ్చేవన్నీ గొడ్డెలే.
కుక్క తోక చక్కనౌతుందా? § కుక్క తోక పట్టుకుని గోదావరి ఈదినట్లు. § కుక్క బుద్ధి దాలిగుంటలో వున్నంతసేపే.
కుక్క బ్రతుకు – నక్క చావు. § కుక్క మనిషిని కరిస్తే వార్త కాదు. మనిషి కుక్కను కరిస్తే వార్త. § కులం కన్నా గుణం ప్రధానం.
కుక్క ముట్టిన కుండ. § కుక్క వస్తే రాయి దొరకదు – రాయి దొరికితే కుక్క రాదు. § కుడిచేత్తో యిచ్చి, ఎడమచేత్తో తీసుకున్నట్లు.
కుక్కకు ఏ వేషం వేసినా మొరగక మానదు. § కుక్కను తెచ్చి అందలంలో కూర్చోపెడితే కుచ్చులన్నీ తెగ కొరికిందట.
కుక్కను ముద్దు చేస్తే మూతంతా నాకుతుంది. § కుక్కలు కుక్కలు కాట్లాడుకుని కూటిలో దుమ్ము పోసుకుంటాయి.
కుక్కలు చింపిన విస్తరిలాగా. § కుక్కలు చెప్పులు వెదుకునట్లు, దుష్టులు ఎదుటివారిలోని తప్పులు వెతుకుతుంటారు.
కుచేల సంతానంలాగా. § కుటుంబయజమానిగా కుటుంబ మర్యాదను కాపాడాలి. § కుమ్మరాములో ఇత్తడి ముంతలు ఏరినట్లు.
కుట్టని రవిక చేతిలో వున్నా ఒకటే – ఏలని మొగుడు ఊరిలో వున్నా ఒకటే. § కుడిచేత్తో చేసే దానం ఎడమచేయికి తెలియరాదు.
కుట్టితే తేలు – కుట్టకుంటే కుమ్మరి పురుగు. § కుట్టేవాడి కుడిచేతి కింద – చీదేవాడి ఎడమచేతి కింద ఉండరాదు.
కుట్ర చేయకు § కుడవబోతూ రుచు లడిగినట్లు. § కుడికాలు పెడితే కుల క్షయం – ఎడమకాలు పెడితే వంశ క్షయం.
కుడితిలో పడ్డ ఎలుకలాగా. § కుదువ సొమ్ముకు కొంత హాని. § కుపుత్రులు నూర్గురు కంటే సుపుత్రుడు ఒక్కడు చాలు.
కుప్ప తగుల బెట్టి పేలాలు వేయించుకున్నట్లు. § కుమ్మరి వీధిలో కుండలమ్మినట్లు. § కురూపులకు విద్య అందాన్ని కూరుస్తుంది.
కుమ్మరి పురుగుకు మన్ను అంటుతుందా? § కుమ్మరి వారి కోడలు ఆము దగ్గరైనా కన్పించదా? § కులమింటి కోతి అయినా మేలు.
కుర్రవాడి గూర్చి అడగండిగానీ చెవుల కమ్మల విషయం మాత్రం అడగొద్దు. § కుల మెరిగి కోడలిని, జాతినెరిగి గొడ్డును తెచ్చుకోవాలి.

కుల వ్యవస్థ భావనలో, ఆచరణ లో రాచరిక లక్షణాలను కలిగివుంది. అది ప్రజాస్వామ్య విధానానికి వ్యతిరేకమైనది.
కుల వ్యవస్థ వల్ల భారతదేశం అంధకార యుగంలో వుంది. § కుల వ్యవస్థ హిందూమతమునకు ఒక పెద్ద కళంకం.
కులం అంగవైకల్యం కలిగించే జబ్బు. వైద్యుడి కర్తవ్యం ఆ జబ్బు రాకుండా చూడటం వస్తే నిర్మూలించటం.
కులం కోసం ఒకరిని, గ్రామం కోసం కులాన్ని , దేశం కోసం గ్రామాన్ని, తనకోసం భూమినంతా త్యజించవచ్చును.
కులం చెడ్డా గుణం దక్కవలె. § కులంకన్నా గుణమే విలువైనది. కులాన్ని త్యాగం చెయ్యాలి, గుణాన్ని గ్రహించాలి.
కులబేధాలు పాటించరాదు. భక్తిమార్గాన అన్ని వర్ణాల వారు మోక్షం పొందవచ్చును. § కులనిర్మూలనను సాధించగలదు.
కులమత బేధం చూడనిది, పేద, ధనిక బేధం లేనిది, బంధుత్వం కన్నా గొప్పది స్నేహం ఒక్కటే. § కులవిద్యకు సాటిలేదు గువ్వల చెన్నా.
కులమతాల నడుమ కట్టుపడను, విశ్వనరుడను నేను. § కులాన్ని కూకటి వేళ్లతో పెకిలిద్దాం. మత మౌఢ్యాన్ని మర్చిపోదాం.
కులమనే పెనుభూతాన్ని తుదముట్టించకపోతే, దేశంలో రాజకీయ, ఆర్థిక సంస్కరణలు సాధ్యం కావు. వర్ణాంతర వివాహమే
కులము చెరిచేవారే గానీ కూడు పెట్టే వారుండరు. కులములోన నొకడు గుణహీనుడున్నచో కులం చెడును వాని గుణము వలన.
కులవ్యవస్థ భావనలో, ఆచరణలో రాచరిక లక్షణాలను కలిగివుంది. అది ప్రజాస్వామ్య విధానానికి వ్యతిరేకమైనది.
కులవ్యవస్థ వల్ల భారతదేశం అంధకారయుగంలో వున్నది. §కుళ్ళే వాళ్ల ముందే భగవంతుడు కులుకుతాడు. § కూటికుంటే కోటికున్నట్లే.
కులవ్యవస్థ సార్వజనీనభావనను, అందరి మేలుకై చేసే కృషిని చంపివేస్తుంది. ప్రజాభిప్రాయాన్ని సంకుచిత పరుస్తుంది.
కులాభిమానం చూపకు, అందరికీ దూరం అవకు. § కులాభిమానాలు, కులద్వేషాలు వద్దు. § కుళ్ళే వాళ్ల ముందే కులకాలి.
కూచమ్మ కూడబెడితే మాచమ్మ మాయం చేసిందట. § కూటి కోసం కోటి విద్యలు. § కూటి పేద తోడు పోగొట్టుకుంటాడు.
కూటికి గతి లేదు గానీ మీసాలకు సంపంగి నూనె. § కూటికి తక్కువైతే కులానికి తక్కువా? § కూడబెట్టిన వాడు కుడవ నేర్చునా?
కూటికి పేదయినా చేతకు బీద కాదు. § కూడు, గుడ్డ, నీడ కల్పించిన పిమ్మటే పేదలకు దేవుడి గురించి చెప్పు.
కూటికి బీదకావచ్చు, గుణానికి కాదు. § బీదలకు నువ్వు చేసిన దానధర్మాల గురించి ప్రగల్భాలు చెప్పకు.

కూడుతిని కుల మెంచినట్లు. § కూడూ, గుడ్డా అడక్కపోతే బిడ్డను సాకినట్లు సాకుతా నన్నాడట. § కూరకు తాలింపు – చీరకు ఝాడింపు.
కూతురని కుంచెడిస్తే, తల్లని కుంచెడు యిచ్చిందట. § కూతురి పురుడు యింట్లో – కోడలి పురుడు అడవిలో.
కూతురు కనకపోతే అల్లుడిమీద పడి ఏడ్చినట్లు. § కూతురు చెడితే తప్పు తల్లిది. § కూరిమి చెడితే అన్నీ దోషాలే.
కూన అని పెంచితే గండ్రై కరవ వచ్చిందట. § కూనలమ్మ సంగీతం వింటూంటే కూడు దొరికినట్లే! § కృత్తికలో విత్తితే కుత్తుకలు నిండవు.
కూపస్థ మండూకం లాగా. § కూర లేని తిండి కుక్క తిండి. § కూర్చుని తింటుంటే కొండలయినా కరిగిపోతాయి.
కూరిమిగల దినములలో నేరం లెన్ని అయినా కనిపించవు. మరి ఆ కూరిమి విరసంబైన అతను చేయు పనులు నేరంగా కనిపించును.
కూరిమిగల దినములలో నేరము లెన్నడును తోచవు. § కూర్చుంటే కుక్క కరవదు. § కూర్చుంటే లేవలేడు గానీ, ఎగిరెగిరి తంతాడట.
కూర్చుని తింటుంటే గుళ్ళూ, గోపురాలూ ఆగవు. § కూర్చున్నవానికి కుప్పలు – తిరిగేవానికి తిప్పలు. § కృత్తికలో కుతికె పిసుకుడు.
కూలికి వచ్చి పాలికి మాట్లాడినట్లు. § కూలికి వచ్చి మానం దోచినట్లు. § కూలివాడి ప్రొద్దా! కుంకవే ప్రొద్దా!
కూసే గాడిద వచ్చి మేసే గాడిదను చెరచినట్లు. § కృత్తిక, పునర్వసులు సత్తువ పంట. § కృషీవలుడే భారతమాత ప్రాణాలు
కృషి /ప్రయత్నం లేని దూరదృష్టి కేవలం కల మాత్రమే. దూరదృష్టి లేని కృషి గొడ్డుచాకిరి. కృషితో కలసిన దూరదృష్టి నెరవేరిన కల.
కృషి చేస్తే ఫలితాలు మంచిగానే వస్తాయి. అనుకరణ వద్దు. § కొంటే రానిదే కొసరితే వస్తుందా? § కొండ అద్దంలో కొంచెమే.
కేవలం ఉన్నదానిని నమోదు చేయడమే ఫోటోగ్రఫీ అనుకోకండి. అదొక అంతర్జాతీయ ఉద్యమం, నిజమైన కళారూపం.
కేవలం ఊహలతోనే కాలాన్ని గడిపితే ప్రయోజనం ఉండదు. నారుపోసినంత మాత్రాన పంట పండదు కదా.
కేవలం చిరునవ్వు నవ్వితే చాలు, జీవితం ఇంకా బ్రతకటానికి యోగ్యమైనదే. § కొంగు తడిస్తే చలిగానీ కోకంతా తడిస్తే చలేమిటి?
కేవలం డబ్బు సంపాదించటంలోనే ఆనందం లేదు, సాధించిన దానిని అనుభవించటంలో, సృజనాత్మక కృషి అనే థ్రిల్ ఉంటుంది.
కేవలం తెలుసుకోవటమే చాలదు, ఆచరణ తప్పక అవసరం. § కొండ మీద గోలేమిటంటే ఎవరివో రహస్యాలన్నట్లు.

కేవలం బోధనల వల్ల, నినాదాల వల్లనే ప్రగతిని సాధిస్తే ఈ లోకం ఏనాడో స్వర్గసీమగా మారివుండేది. § కొండను తలతో ఢీకొన్నట్లు.
కేవలం విజయాల నుంచే కాదు, అపజయాల నుంచీ ఎదగడం నేర్చుకోవాలి. § కొండంత తెలివికంటే గోరంత కలిమి మేలు.
కేవలం శరణాగతి వలననే ఆచార్య కటాక్షము భగవదనుగ్రహము కలుగగలదు. § కొంగ జపము చేపల కోసమే.
కొంగు తాకితే కోటి వరహాలు. § కొంగున నిప్పు మూట కట్టుకొన్నట్లు. § కొంగులాగితే రానిది కన్ను గీటితే వస్తుందా?
కొండ ఎక్కటం కష్టమే, కాని అక్కడి నుంచి చూస్తే కనిపించి దృశ్యాలతో శ్రమ మరచిపోతాం. § కొండంత చీకటి – గోరంత దీపం.
కొండ నాలుకకి మందువేస్తే ఉన్న నాలుక ఊడిపోయిందట. § కొండంత దూదికి కొండంత నిప్పెందుకు?
కొండంత దేవుడికి గోరంత బెల్లం. § కొండంత దేవుణ్ణి కొండంత పత్రితో పూజించగలమా. § కొండంత నిరాశ – గోరంత ఆశ.
కొండంత మొగుడే పోగా లేంది ఇవన్నీ యెందుకు అన్నదట. § కొండంత రాగంతీసి గోరంత పదం చెప్పినట్లు.
కొండకు వెంట్రుక ముడివేసి లాగితే, వస్తే కొండ వస్తుంది, పోతే వెంట్రుక పోతుంది. § కొండి మీటుడు – గోడ కెక్కుడు.
కొండగాలికిపైట జారితే, అందగాడి చూపుకి చీర జారిందట.§ కొంతమంది డబ్బుకు యజమానులు, మరి కొంతమంది దానికి దాసులు.
కొండచివరకు చేరటానికి వందల మార్గాలు. అన్నీ అదే చోటుకు చేర్చేవే. నువ్వు ఏ దారి తీసుకుంటున్నావో ముఖ్యం కాదు.
కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు. §కొండముచ్చు పెళ్లికి కోతులు పేరంటాళ్లు. § కొండమంగలి పనిలాగా. § కొండవీటి చేంతాడులాగా.
కొండలు పిండి కొట్టినట్లు. § కొండలు మింగేవాడికి గుడులొక లెక్కా. § కొంపకాలి ఏడుస్తుంటే నీళ్లు కాచుకోనా? అని అడిగినట్లు.
కొంతమంది ఎక్కువగా అవసరమైన పనులనే చేస్తుంటారు, కొందరు మాత్రం అవసరం లేని పనులనే ఎక్కువగా చేస్తుంటారు.
కొంతమంది మతబోధకుల వద్దకు వెళతారు, మరికొందరు కవితలు వినటానికి వెళతారు, నేను మాత్రం నా మిత్రులదగ్గరకు వెళతాను.
కొంతమంది మాటలు మృదుమధురంగా ఉంటాయి. కానీ హృదయమంతా విషంతో ఉంటుంది. § కొత్త ఆవకాయ – కొత్త పెళ్ళాం
కొందరు ఆలోచిస్తారు, కొందరు చేస్తారు కాని ఆలోచించరు. నేను రెండూ చేస్తాను. § కొడితే కొట్టాడు కానీ క్రొత్తకోక పెట్టాడు.
కొక్కిరాయీ కొక్కిరాయీ ఎందుకు పుట్టావంటే చక్కని వాళ్లను వెక్కిరించటానికి అన్నదట. § కొడుకు ముద్దు – కోడలు మొద్దు.

కొడుకు బాగుండాలి – కోడలు ముండమొయ్యాలన్నట్లు. § కొడుకు మనవాడైతే కోడలు మనదౌతుందా? § కొన్నవాడు తినక మానడు.
కొడుకుని తండ్రి, తండ్రిని కొడుకు పోషించటం స్వార్థంతోనే. వృద్ధాప్యంలో చూస్తాడని తండ్రి,భవిష్యత్తులో ఉపయోగమని కొడుకు.
కొత్త అప్పుకు పోతే పాత అప్పు పైన బడ్డదట. § కొత్త ఆలోచనలకోసం వెతుకు. నేర్చుకున్నదానిని అమలులో పెట్టు.
కొత్త కాపురం, కొత్త కత్తిపీట కొత్తలో కంటే కొంచెం పదును పడ్డాకే బాగుంటాయి. § కొత్త వైద్యుని కంటే పాత రోగి మేలు.
కొత్త కుండలో నీళ్లు , కొత్త పెళ్ళాం బహు తీపి. § కొత్త నీరు వచ్చి పాతనీరు కొట్టుకుపోయినట్లు. § కొత్త ఒక వింత – పాత ఒక రోత.
కొత్త బిచ్చగాడు పొద్దెరుగడు. § కొత్త సేద్యగాడు పొద్దెరుగడు. § కొత్తంత పండుగా లేదు – తల్లంత దయా లేదు.
కొత్త విషయాలు తెలుసుకున్నప్పుడు అదనపు శక్తి వచ్చిన అనుభూతి కలుగుతుంది. § కొన్నాళ్లు చీకటి – కొన్నాళ్లు వెన్నెల.
కొత్తది నేర్వలేదు – పాతది మరువలేదు. § కొత్తపనిలో కొంత అపాయం ఉన్నప్పటికీ విజయకాంక్షతో ప్రయత్నిస్తే విజయం నీదే.
కొద్దిపాటి నిర్లక్ష్యం కూడా కొన్నిసార్లు కొండంత సమస్యను తెచ్చిపెడుతుంది. § కొని తింటూంటే కోమటి నేస్తం.
కొన్న దగ్గర కొసరుగానీ, కోరిన దగ్గర కొసరా? § కొన్నంగడిలోనే మారు బేరమా? § కొన్నది వంకాయ, కొసరింది గుమ్మడికాయ.
కొన్ని భాషలు కొన్ని సంవత్సరాలలో నేర్చుకోవచ్చు, కాని ఒక భాషలో పాండిత్యం సంపాదించాలంటే జీవిత కాలం పడుతుంది.
కొన్ని విషయాలు భార్య దగ్గర, కొన్ని బంధువుల దగ్గర, కొన్ని మిత్రుల దగ్గర దాచదగినవి. § కొమ్ములు చూచి బేరమాడినట్లు.
కొన్ని సద్గుణాలను ఒక వ్యక్తి జీవన విధానంగా చేసుకోగలిగితే అతడి శీలం, వ్యక్తిగతం ఇనుమడించి పరిమళిస్తుంది.
కొన్ని సార్లు ఆర్థిక రాజకీయ నిస్సహాయతలో, మనం తయారు చేసుకున్న వ్యక్తులే ఉగ్రవాదులు. § కొన్నిసార్లు తీర్చిదిద్దింది
కొప్పున్నామె ఎటు తిప్పినా అందమే. § కొయ్యరా కోతలు పోలిగా అంటే టంగుటూరి మిరియాలు తాటికాయలంత అన్నాడట.
కొరగాని కొడుకు పుట్టిన తండ్రి కీర్తిని చెడగొట్టును. § కొరివి పెట్టేవాడే కొడుకు. § కొరివితో తల గోక్కున్నట్లు.
కొఱ్ఱ గింజంత కోడల్ని చూస్తే కొండంత అత్తకు చలిజ్వరం వచ్చిందట. § కొల్లేటి పంట కూటికే చాలదు.
కొల్లేటి వ్యవసాయానికి కోత కూలి దండుగ. § కొసరి భోజనం పెట్టావ్ –మరి ఆ ముచ్చట కూడా తీర్చమన్నాడట.

కొసరితేగానీ రుచి రాదు. § కో అంటే కోటిమంది. § కోక కేకేస్తే రవిక రంకేసిందిట. § కోక ముడి విప్పుతూ వరసలడిగినట్లు.
కోకా, రైకా కలవని చోట చూపి ఊరించినట్లు. § కోటలో పాగా వేసినట్లు. § కోట్లాది ప్రజల జీవితమే రాజకీయం.
కోటానుకోట్ల ప్రజలు పడే నికృష్టమయిన బాధలను, శాంతిని ఉపేక్షించే మతం మృతప్రాయమైనది. § కోతలకు ఉత్తర కుమారుడు.
కోటి కోట్లకు వారసుడిని కూడా, ఊపిరి పోగానే ఊరి బయట పారవేస్తారని తెలుసుకో. § కోటి విద్యలు కూటి కొరకే.
కోటును ఎవరైనా తీసుకొంటే దానితోపాటు చొక్కా కూడా ఇచ్చి వేయాలి. § కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకినట్లు.
కోట్లకొలది సోదర ప్రజానీకానికి సేవ చేయడం మంచిది. § కోడలి కన్నీళ్లు కనబడతాయిగానీ, అత్త పెట్టే పెట్టు కనబడదు.
కోట్లాది ప్రజల కందరాని కలిమిని, సుఖమును అనుభవించకు. పట్టుదలతో నిరాకరించుటే ధర్మం. § కోడిగుడ్డుకు ఈకలు పీకినట్టు.
కోడలా! కోడలా! నీ భోగమెంతసేపే అంటే మా అత్త మాలపల్లినుంచి తిరిగి వచ్చిందాకా అందిట. § కోడీ, కుంపటీ లేకపోతే తెల్లారదా?
కోడలు గృహ ప్రవేశం – అత్త అగ్ని ప్రవేశం. § కోడలు నలుపైతే కులమంతా నలుపే. § కోడలు వచ్చిన వేళ – గొడ్డు వచ్చిన వేళ.
కోడి రెక్కారవేస్తే గొప్పవాన. § కోడిపెట్టకు కులాసా లేదు – పుంజుకు విశ్వాసం లేదు. § కోతి పంచాయితీ కొంప తీస్తుంది.
కోతి చస్తే గోడవతల పారేసినట్లు. § కోతి పుండు బ్రహ్మారాక్షసి. § కోతి రూపుకు గీత చక్కన – పాత గోడకు పూత చక్కన.
కోతికి అద్దం చూపినట్లు. § కోతికి కొబ్బరికాయ దొరికినట్లు. § కోతికి తేలు కుట్టినట్లు. § కోమలాంగి సోకు కోనసీమ కొబ్బరి లాంటిదట.
కోతికి పుండయితే గోకా, నాకా. § కోతికి బెల్లం, కోమటికి ధనం చూపరాదు. § కోపం కుక్క లక్షణం, చంచలం కోతి లక్షణం.
కోపం గొప్పకు ముప్పు – హంగు అల్లరికి ముప్పు. § కోపం మూర్ఖత్వంతో మొదలై పశ్చాతాపంతో ముగుస్తుంది.
కోపంతో మాట్లాడితే గుణాన్ని కోల్పోతారు. § కోపానికి పోయిన ముక్కు శాంతానికి రాదు. § కోమలి తనువే కాముని ధనువు.
కోపాన్ని దరి చేరనీయకు, ఆవేశంతో ఆలోచించకు. § కోపాన్ని విడిచినవాడు సుఖంగా జీవిస్తాడు.
కోరలు లేని పాము, మదంలేని ఏనుగు, పదవిలేని మనిషి కేవలం నామమాత్రులే. § కోరి అడిగితే కొమ్మెక్కుతారు.
కోరి నెత్తికెత్తుకున్న దేవర దయ్యమై పట్టుకున్నట్టు. § కోరి పిల్లనిస్తామంటే కులం తక్కువ అన్నట్లు.

కోరిక లున్నంత కాలము మరలా మరలా జన్మించవలెను § కోరిక సఫలం కాకపోతే హృదయం నొచ్చుకుంటుంది.
కోరిక హృదయం నుండి ఉప్పొంగితే పరిశుద్ధం, తీవ్రమైతే ఒక గంభీర విద్యుదయస్కాంత శక్తి. § కోరికలు లేనివారికి పునర్జన్మ ఉండదు
కోరికలను కోరి, బిచ్చమెత్తుతూ, బేరాలాడుతూ, దేవతలనూ, పరమాత్మనూ పూజిస్తే అది పూజాకాదు, భక్తీకాదు
కోరికలను జయించి అన్యులకు హితం మాత్రమే చేస్తుండటం వల్ల అహంకారాన్ని జయించుట సాధ్యం.
కోరికలు ఉన్నంతకాలం మరలా మరలా జన్మించాలి. § కోర్కెలు అదుపుచేసుకున్నవాడు నియమబద్ధ జీవితం గడపగలడు.
కోరిన జీవితలక్ష్యాన్ని చేరడానికి దోహదం చేసే జీవన విధానమే ప్రవర్తనా సరళి, ధర్మము. § కోర్కెలు తీర్చమని భగవంతుని ప్రార్థించాలి.
కోరుకున్న కోడలు వస్తే, నెత్తిమీద నిప్పులు పోస్తుంది. § కోర్కెలను త్యజించు. ఆత్మ జ్ఞానం పొందు. § క్షేమం కోరితే క్షామం లేదు.
కోర్కెలు వుండటం చెడ్డ కాదు. కోర్కెల లక్ష్యము మంచిదై ఉండాలి. ఇతరులకు అపకారం జరిగేదిగా ఉండకూడదు.
కోర్కెలు వుండటం చెడ్డ విషయం కాదు. కోర్కెల లక్ష్యము మంచిదై, ఇతరులకు ఉపకారం చేసేదిగా ఉండాలి.
కోర్టు కెక్కినవాడూ, గాడిద నెక్కినవాడూ ఒక్కటే. § కోర్టులో గెలిచినవాడు యింట్లో ఏడిస్తే, ఓడినవాడు కోర్టులోనే ఏడుస్తాడు.
కౌగిట్లో పరువాలు పడతియిచ్చే నజరానాలు. § కౌగిలించి చేసుకునేవే ప్రేమ వందనాలు. § క్రోధాన్ని జయించడమే మానవత్వం.
క్రమమైన ఆలోచనలు ఒక పుష్పం వలె వికసించాలి. § క్షణం చిత్తం – క్షణం మాయ. § క్షణం తీరిక లేదు – దమ్మిడీ ఆదా లేదు.
క్రిమికీటకాలతో సహా దృశ్యమాన చరాచరమంతా దైవరూపమే. § క్రైస్తవమతం హిందూమతాన్ని అనుకరించే అతుకల బొంత.
క్రోధాన్ని శాంతంతో జయించాలి. దుర్మార్గాన్ని మంచితనంతో, లోభాన్ని దానంతో, అసత్యాన్ని సత్యంతో జయించాలి.
క్షణక్షణానికి ఆలోచనలు మారిపోయేవాడు ఏమీ సాధించలేడు. § క్షణిక తృప్తి కోసం గోరంతలు కొండంతలుగా చేస్తారు.
క్షమాగుణం బలవంతుల లక్షణం. § క్షమించ దలచుకోలేదంటే — బాధపడుతూ ఉండేందుకు నిశ్చయించుకోవడమే.
క్షవర కళ్యాణంలాగా. § క్షామానికి జొన్న – వర్షానికి వరి పండుతాయి. § క్షేమంగా పోయి లాభంగా రా!
క్షీణదశ రాకుండా చేయాలంటే నీలో క్రమశిక్షణ అవసరం. § క్షేత్రమెరిగి విత్తనం వేయాలి. § క్షేమ సమాచారాలడిగినట్లు.

ఖగోళమానంలో కొలిస్తే, మానవజాతి జీవితం మూన్నాళ్ల ముచ్చటే. § గడచిపోయినది తిరిగి రాదు. రాబోయేది నీదని నమ్మకం లేదు.
ఖడ్గబలంలో గాక, ప్రేమ బలంతో శాంతిని నెలకొల్పాలి. ప్రేమను పంచి హృదయాలను జోడించే శక్తి ప్రపంచంలో మరేదీ లేదు.
ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకునే వాడే వివేకవంతుడు. § ఖౌజ్జా మొగుడు పక్కలో వున్నా ఒక్కటే వీధిలో వున్నా ఒక్కటే.
గంగగోవు పాలు గంటెడైనను చాలు, కడివెడైన నేమి ఖరము పాలు! § గండం గడిచి పిండం బయటపడ్డట్లు.
గంగలో మునిగినా కాకి హంస కాదు. § గంగిగోవుపాలు గరిటెడైనా చాలు. § గంజాయి తోటలో తులసి మొక్క.
గంజి తాగేవాడికి మీసాలెత్తే వాడొకడు. § గంజిలోకి ఉప్పేలేకుంటే పాలలోకి పంచదారట. § గంతకు తగిన బొంత.
గంటల తరబడి ధ్యానంలో నిమగ్నం కావటం కంటె మనసును కొంచెం సేపు స్థిరంగా వుంచుట మంచిది.
గంధం కన్నా, జవ్వాది కన్నా, తామర, మల్లెపూల పరిమళాల కన్నా సుగుణాల పరిమళం ఉన్నతమైనది. § గంపలాభం చిల్లు తీసినట్లు.
గగనం వైపు చూడండి. మనం ఒంటరి వాళ్ళం కాదు, కలలుకంటూ వాటికి అనుగుణంగా పనిచేసుకు పోయే వారే ఉత్తములు.
గజమూ మిధ్య – పలాయనమూ మిధ్య. § గజ్జి ఉన్నవాడికి లజ్జ వుండదు. § గడిచి బ్రతికినామని గంతులు వేయరాదు.
గట్టి వృక్షం మొక్కల మధ్య సున్నితంగా పెరిగింది కాదు, ఎండా వానలు, తుఫానులను తట్టుకున్న ఒంటరి వృక్షమే.
గట్టిగా ఆయుష్యముంటే గరిక నూరిపోసినా బ్రతుకుతాడు. § గట్టిగా గుప్పిటతో నలిపి మరీ చంపుతుంది.
గట్టిగా తిడితే గాలిలో కలిసిపోతుంది – తనలో తిట్టుకుంటే తనకు తగుల్తుంది. § గట్టుమీద వానికి గప్పాలెక్కువ.
గడ ఎక్కు తిమ్మన్నా – గంతులు వేయి తిమ్మన్నా. § గడచిన ప్రతిక్షణం తిరిగిరాదని తెలిసి, ఎంతో సమయం వెచ్చిస్తాం.
గడించేది ఒకడు – అనుభవించేది మరొకడు. § గణనీయమైన ఏపని సాధించాలన్నా బలమైన వాంఛ కావాలి.
గడియ తీరిక లేదు – గవ్వ ఆదాయం లేదు. § గడ్డ గడ్డకు గుక్కెడు నీళ్లు తాగినా రెడ్డే వ్యవసాయం చేయాలి.
గడ్డ పలుగులు గాలికి కొట్టుకుపోతూంటే పుల్లాకు నా గతేంటి అన్నదట. § గడ్డంకాలి ఏడుస్తుంటే చుట్టకు నిప్పడిగినట్లు.

గడ్డిపోచ గడ్డిపోచ కలిస్తే ఏనుగును బంధిస్తుంది. ఆ శక్తి ఐక్యతవల్ల వస్తుంది. § గడ్డివామిలో సూది వెదికినట్లు.
గడ్డివామిని తగలబెడితే వేడెక్కదు. § ఎవరో విమర్శించారనో, హేళన చేశారనో ఉన్నతుల మనసు కలత చెందదు.
గణాంక వివరాలు ఏమి తెలియజేయటం లేదో పరిశీలించేదాకా అవి చెప్పిన వాటిని నమ్మవద్దు. § గడ్డివాము దగ్గర కుక్కలాగా.
గతం గతించి పోయింది, భవిష్యత్తు ఇంకా నీది కాదు. వర్తమానమే నీ స్వంతం. దాన్ని సద్వినియోగ పరచుకో.
గతం నుంచి పాఠాలు నేర్చుకోనివారు తిరిగి గతంలోకి వెళ్లాల్సి వస్తుంది. § గరిక మేసిన గాడిద చస్తుందిగానీ, గరిక చావదు.
గతం నుంచి ప్రేరణ పొంది వర్ధమానంలో భవిష్యత్తు గురించి ఆలోచించాలి. § గయ్యాళి, గచ్చపొద ఒకటే.
గతంలో జరిగిన పొరపాటును ఆలోచిస్తూ కాలం వృధా చేయకు. § తరువాత చేయవలసిన దానిని గురించి ఆలోచించు.
గతజల సేతు బంధనం. § గతనిర్ణయాలకు హేతుబద్ధత ఏమైనా వుందేమో శోధించి భవిష్యత్తుకు అన్వయించుకోవాలి.
గతాన్ని ఆధారంగా చేసుకొని భవిష్యత్తును నిర్మించుకోవాలి. § గర్భాదానం నాటి ముచ్చట్లు లంఖణాలలో తలచుకొన్నట్లు.
గతాన్ని తలచటం మానుకో, భవిష్యత్తు గురించి కలలు కనకు, ప్రస్తుతంపై మనసు లగ్నం చెయ్యి. § గతిలేనమ్మకు గంజే పానకం.
గతాన్నే పట్టుకు వేలాడుతూ వుంటే, వర్తమానం బాధాకరంగా, భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుంది.
గతి చెడినా మతి చెడరాదు. § గతిమాలిన వాడికి కుతిక లావు. § గబ్బిలంలాగా అటు పక్షీ కాదు – ఇటు జంతువూ కాదు.
గద్దించే అత్త – మర్దించే మామ. § గరుడాయ లెస్సా అంటే శేషాయ లెస్సా. § గరుత్మంతుణ్ణి చూచిన పాములాగా.
గబ్బిలాయి ముఖంలాగా. § గమ్యం చేరుకోవడానికి మనసు వుంటేనే మార్గం దొరుకుతుంది. § గాడిద గుడ్డు.
గమ్యాలను చేరటానికి నువ్వు అధిగమించిన అవరోధాలను పరిమాణాన్ని బట్టి నీ విజయాన్ని కొలుస్తావు.
గర్భాదానానికి రమ్మని జాబువ్రాస్తే నాకు తీరికలేదు నేనున్నట్లుగానే జరిపించండని జాబు వ్రాసాట్ట.
గర్వం ప్రవేశించిన వ్యక్తి పతనం కాక తప్పదు § గాజుల చెయ్యి గలగల్లాడితే యిల్లు కళకళలాడుతుంది.
గాటిలో కుక్క గడ్డి తినదు, తిననీయదు. § గాడి తప్పిన బండివలె. § గాడిదతో సేద్యం కాలి తాపులకే.

గాడిద పుండుకు బూడిద మందు. § గాడిద సంగీతానికి ఒంటె ఆశ్చర్యపోతే – ఒంటె అందానికి గాడిద ఆశ్చర్యపోయిందట.
గాడిదకు గడ్డివేసి, ఆవును పాలిమ్మన్నట్లు. § గాడిదకు భోగినీళ్లు పోస్తే బూడిదలో పొర్లాడిందట. § గాలి కబుర్లు.
గాడిదకు మంచి గంధపు చెక్కల బరువు తెలుస్తుంది గానీ దాని విలువ తెలియదు. § గాలి ఉన్నప్పుడే తూర్పార పట్టాలి.
గాడిదకేమి తెలుసు గంధపు వాసన? § గాడిద గుడ్డు, గుర్రపు లడ్డు. § గాయం కలిగిన చోటే ఎక్కువగా దెబ్బలు తగులుతుంటాయి.
గాడిదలతో సేద్యం చేస్తూ కాలి తన్నులకు జడిస్తే ఎట్లా? § గాదె కింద ఎలుక గాదె క్రిందే బ్రతకాలి.
గాదె కింద పందికొక్కులాగా. § గానుగవాని ఎద్దుగా – చాకలివాని గాడిదగా పుట్టరాదు. § గాలిలో మేడలు కట్టినట్లు.
గాయం చేసే వేదన, గాయపడిన వారికే తెలుస్తుంది– చెప్పినా ఇతరులకు తెలియదు. § గుండ్రాయి దాస్తే పెళ్లి ఆగుతుందా?
గాయపడిన మనసుని సరిచేసేందుకు, స్నేహానికి మించిన ఔషధం ఇంకొకటి లేదు. § గిరాకీ కొననివ్వదు – మందం అమ్మనివ్వదు.
గారాబం గజ్జెల కేడిస్తే వీపు దెబ్బల కేడ్చిందట. § గారెలు చేయవే పెండ్లామా అంటే వేలు చూపిందట.
గాలి మేడలు కట్టటం ఆపి గృహలక్ష్మిపై అభిమానంతో శాంతి నివాసంలా పదండి ముందుకు.
గాలికి పుట్టి ధూళికి పెరిగినట్లు. § గాలికి పోయిన కంపను కాలికి తగిలించుకొన్నట్లు. § గుగ్గిళ్లకు కొన్న గుర్రాలు అగడ్తలు దాటుతాయా?
గాలికి పోయిన పేలపిండి కృష్ణార్పణం. § గాలిని మూట కట్టగలం గయ్యాళి నోరు మూయలేం.
గాలిలాగ స్వేచ్ఛగా, మొక్కలాగా వినయంగా, కుక్కలాగ విశ్వాసంగా జీవించు. § గుడగుడ ఆలోచన గుడిసెకు చేటు.
గాలిలో దీపం పెట్టి దేవుడా నీవే దిక్కు అంటే ఆరిపోకుండా వుంటుందా? § గుడి దగ్గరయితే గురుత్వం దూరం.
గుండమ్మ కథలు విని నేనే మొనగాణ్ణి, జమీందార్ అవుతాను అనగూడదు. ప్రేమించి చూడు § గుడారం గూని బ్రతుకు.
గుడికి ఎందుకు రాలేదని ఏ దేవుడూ ప్రశ్నించడు, పరులకు ఎందుకు మేలు చేయలేదని మాత్రం తప్పక ప్రశ్నిస్తాడు.
గుడికి తరచూ పోయి గొణిగే వాడు చెడ్డ పాపం ఏదో చేసి ఉంటాడు. § గుడ్డి కంటికి మట్టి అద్దం.
గుడిని మింగే వాడికి తలుపులు అప్పడాలు. § గుడిని మింగే వాడికి లింగం అడ్డమా? § గుడిసేటి పనులు.

గుడ్డలు లేని వాడికి గుడ్డలిచ్చి అవమానించడం ఎందుకు? పని చూపండి.తన గుడ్డలు తానే సంపాదించుకుంటాడు.

గుడ్డి ఎద్దు చేలో పడ్డట్లు. § గుడ్డి కంటికి పగలైతేనే? రాత్రయితేనేం? § గుడ్డు వచ్చి పిల్లను వెక్కిరించినట్లు.

గుడ్డి కన్ను మూసినా ఒకటే తెరిచినా ఒక్కటే. § గుడ్డి గుర్రానికి దాణా చేటు. § గుడ్డి మొగుడికి రేచీకటి పెళ్ళాం.

గుడ్డికన్నా మెల్ల మేలు. § గుడ్డిగా దేనినీ నమ్మకండి. నువ్వు చూడనిదానిని దేనినీ నమ్మకు. § గురి కుదిరితే గుణం కుదురుతుంది.

గుడ్డివాడి ఉపాయం గుడ్డివాడిది, గూనివాడి ఉపాయం గూనివాడిది. § గుడ్డివాడి చేతిలో రాయి. § గురువులేని విద్య గుడ్డి విద్య.

గుడ్డివాడు ఎటు రువ్వినా గురే. § గుడ్డివాని ఉపాయం గుడ్డివానిది, గూనివాని ఉపాయం గూనివానిది.

గుడ్డివాళ్లు ఏనుగులను తడిమి చూచి వర్ణించినట్లు. § గుమ్మడికాయల దొంగ ఎవర్రా అంటే భుజాలు తడుముకున్నట్లు.

గుడ్డుకు బయటినుంచి దెబ్బ తగిలితే జీవితం ముగిసిపోతుంది, దెబ్బ లోపలి నుంచి తగిలితే జీవితం ఆరంభం అవుతుంది.

గుణమెరిగి మెదలరా గువ్వలచెన్నా. § గుణవంతులు తమ ఉత్తమ గుణాలతోనే ప్రకాశిస్తారు. కాని జన్మతో కాదు.

గుణాలను పూజించే మనిషి ఉన్నతి పొందుతాడు. § గుణాలలో ఉత్తమైనది వినమ్రత, అది లేక ఎన్ని గుణాలున్నా నిరుపయోగమే.

గురి తప్పినా పులినే కొట్టాలి – గుంటనక్కను కాదు. § గురిగింజ తన కింద నలుపు ఎరగదు.

గురివిందగింజ తన ముడ్డికింద నలుపెరగదు. § గురుడాయ లెస్సా అంటే శేషాయ లెస్సా. § గురువును మించిన శిష్యుడు.

గురువు నుంచుని తాగితే, శిష్యుడు పరిగెడుతూ తాగుతాడు. § గురువుకు తిరుమంత్రం చెప్పినట్లు.

గురువుకు పంగనామాలు పెట్టినట్లు. § గురువుల్లో మూడు రకాలు ఉంటారు–ఉత్తములు, మధ్యములు, అధములు

గుర్రం, ఆయుధం, శాస్త్రం, వాక్కు, వీణ, పురుషుడు, స్త్రీ — ఈ ఏడు ఉపయోగించే వ్యక్తిని బట్టే ఉపయోగపడతాయి.

గుర్రము కడుపున గాడిదపిల్ల పుడుతుందా? § గుర్రము గుడ్డిదయినా దాణాకు తక్కువ లేదు.

గుర్రానికి ముడ్డిలో కాలితే వరిగడ్డి తింటుంది. § గుర్రానికి సకిలింత – సంగీతానికి ఇకిలింత వుండాలి.

గుఱ్రాన్ని యేటివరకూ తీసికెళ్లగలమే గానీ నీళ్లు తాగించగలమా? § గుళ్లో పిత్తక పోతే గుగ్గిలం వేసినంత పుణ్యం.
గులేబకావళి కథలో దేవత ప్రత్యక్షమై, లవకుశవంటి పిల్లలను ప్రసాదిస్తే దేవుడే సాక్షి. § గూబ ఎక్కిన గృహము చెడును.
గుళ్లో దేవుడికి నైవేద్యమే లేకుంటే పూజారి పులిహోర కోరాడట. § గూనివాని ఒడుపు పడుకున్నపుడు చూడాలి.
గువ్వ గూడెక్కె – రాజు మేడెక్కె. § గూట్లో దీపం – నోట్లో ముద్ద. § గూఢచారికి దొరికితే అగ్గి వీరుడు దొంగ అవుతాడు.
గృహస్తు పాటించవలసిన ధర్మాలు — సత్యం, ధర్మం,మంచితనం, ధీరత్వం, త్యాగం. § గొంతుకలో వెలక్కాయ పడినట్లు.
గృహస్తులకు బాహ్య సన్యాసము అవసరము లేదు. మానసిక సన్యాసము వారికి స్వాభావికముగానే కలుగును.
గెలవటం ఎలాగో గెలుపు నేర్పుతుంది. § గెలవాలనుకునే సంకల్పం ఉంటే సగం గెలిచినట్లే. అది లేకపోతే సగం ఓడినట్లే.
గెలిచిన వ్యక్తికీ ఓడిన వ్యక్తికీ తేడా బలం ఉండటం, లేకపోవటం కాదు, విజ్ఞానం లేకపోవటం కాదు, సంకల్ప బలం లేక పోవటమే.
గెలుపు ఎప్పుడో ఒకసారి జరిగే సంఘటన కాదు. గొంగట్లో అన్నం తింటూ వెంట్రుకలు ఏరినట్లు. § గొంగడున్నంతే చాచుకోవాలి.
గెలుపు ఒక అలవాటు. దురదృష్ట వశాత్తు ఓటమి కూడా అలాంటిదే. § గొడ్రాలికేమి తెలుసు ప్రసవ నొప్పులు.
గెలుపును పొందిన తరువాత దానితో ఏమి చేయాలో వ్యక్తికి నేర్పకపోతే అది తప్పక విసుగు కలిగిస్తుంది.
గెలువని రాజుకు గొప్పలు మెండు. § గేదె, దూడ వుండగా గుంజకు వచ్చెరా గురక వాయువు. § గొడ్రాలికి గొంతు పెద్ద.
గొంతెమ్మ కోరికలు. § గొడుగుమీద గొడుగుంటే పిడుగుమీద పిడుగు పడినట్లే. § గొడ్డు రైతుకు ఒక బిడ్డ.
గొడ్డు వచ్చిన వేళ – బిడ్డ వచ్చిన వేళ. § గొడ్డుకి తిన్నది పుష్టి – మనిషికి ఉన్నది పుష్టి. § గొడ్రాలి తిట్టూ, గొడ్డలిపెట్టూ ఒక్కటే.
గొడ్డుకు ఒక దెబ్బ – మనిషికి ఒక మాట. § గొడ్డువాడు గొడ్డుపోయి ఏడుస్తుంటే మాదిగ తోలు పోయిందని ఏడ్చాడట.
గొప్ప కార్యాలు చేసేవారు దీక్షాపరులు కాని బలవంతులు కారు. § గొప్ప కులంలో జన్మించాను అనే గర్వము పూర్తిగా వదిలేయి.
గొప్ప పనులు చేయలేనివారు చిన్న పనులు గొప్పగా చేయటం ద్వారా ఆనందాన్ని పొందవచ్చు.
గొప్ప మనిషి అనిపించుకొనే బదులు మంచి మనిషిగా పలువురిచే గుర్తించబడటం మేలు. § గొప్పగా తెలిసినవారే గోతిలో పడతారు.

గొప్ప వారంతా అసాధ్యమనుకున్న అంశాలను లక్ష్యాలుగా చేసుకొని సాధించినవారే. § గొర్రెలు గుంపు కూడితే గొప్ప వర్షం.
గొప్పను పొందిన వానికంటే మంచిని పొందినవాడే పూజనీయుడు. § గొప్పపనులన్నీ తాపీగానే జరుగుతాయని గుర్తుంచుకో.
గొప్పలు చెప్పుకోవడం కాదు, ఆచరణలో గొప్పతనం చూపించాలి. § గొప్పవారు అనిపించుకోవడానికి పనులు చేయవద్దు.
గొప్పవారు మరణాన్ని సుఖంగా భావిస్తారు. మిగతా ప్రపంచమంతా మరణాన్ని దుఃఖంగా భావిస్తుంది.
గొప్పవాళ్లు కీర్తి శిఖరాలను అమాంతం ఎగిరి చేరలేదు. తోటివారంతా నిద్ర పోతుంటే తాము మేల్కొని రాత్రంతా శ్రమించారు.
గొప్పవాళ్లు తమను తాము ప్రముఖులుగా చూపుకోరు, వాళ్లు ఇతరులను ప్రముఖులుగా చూపుతారు. § గొర్రెవాటు వేలం వెర్రి.
గొర్రె ఎంత పెరిగినా తోక బెత్తెడే. § గొర్రె కసాయివాడినే నమ్ముతుంది. § గొర్రు గుచ్చిన నేలకు కొరత వుండదు.
గొర్రె బలిస్తే గొల్లకే లాభం. § గొర్రెల మందలో తోడేలు పడ్డట్లు. § గోరంత ఆలస్యం – కొండంత నష్టం.
గొల్లల గోత్రాలు గొర్రెలకు తెలిస్తే – గొర్రెల గోత్రాలు గొల్లల కెరుక. § గొళ్ళెం లేని తలుపు – కళ్ళెం లేని గుర్రం.
గో, బ్రాహ్మణ, స్త్రీ, సన్యాస, శిశువులను ఎట్టి పరిస్థితులలోను చంపరాదు. § గోచీకి ఎక్కువ తుండుకు తక్కువ.
గోచీకి మించిన దరిద్రం లేదు. § గోచీపాతల రాయుడులాగా. § గోటితో పోయేదానికి గొడ్డలి ఎందుకు?
గోడకు కొట్టిన సున్నం తిరిగిరాదు. § గోడమీద పిల్లివాటము. § గోడలకు చెవులుంటాయి – నీడలకు కళ్ళుంటాయి.
గోడుకు గోకుడే మందు. § గోతికాడ నక్కలాగా. § గోతిని తీసినవాడే అందులో పడేది. § గోముఖ వ్యాఘ్రం. §
గోరంత దీపం – కొండంత వెలుగు. § గోరంత వుంటే కొండంత చేసినట్లు. § గోరంతలు కొండంతలుగా చేస్తారు
గోరు చుట్టుపై రోకటి పోటు. § గోరుచుట్టుపై రోకలి పోటు. § గోవు లేని వూళ్లో గొడ్డే శ్రీమహాలక్ష్మి.
గోవుల గోపన్న మహాకవి కాళిదాసు,మహామంత్రి తిమ్మరుసు కావచ్చు. వసంతసేన కూడా బాగున్నది.
గోవే తల్లి – ఎద్దే తండ్రి. § గౌరవం, లోభం, క్రోధం, భయంతో న్యాయనిర్ణయం చేసే వారికి నరకం తప్పదు.
గ్రంథాలను, గురువులను, గౌరవించు, కానీ వాటికి బానిసవు మాత్రం కావొద్దు § గ్రంథాలయాలు గతవైభవ సంస్కృతి చిహ్నాలు.

గ్రహచారం చాలకపోతే తాడే పామై కరుస్తుంది. § గ్రహాలు గతులు తప్పినా, ఆడినమాట తప్పరాదు.
గ్రామాలు సజీవంగానే కాక, బలిష్టంగా, సమృద్ధిగా ఉండాలంటే గ్రామీణ దృష్టి దేశానికి అవసరం.
గ్రామాల్ని అభివృద్ధి చేయడం ద్వారా పట్టణాలకు పల్లె ప్రజల వలసపోవడాన్ని నిరోధించవచ్చు.
గ్రాసంలేని కొలువు – మీసంలేని బ్రతుకు – రసం లేని కావ్యం ఒక్కటే. § గుడ్డిగా దేనినీ నమ్మకండి. నీవు చూడని దానిని నమ్మకు.
ఘడియ వెసులుబాటు లేదు దమ్మిడీ రాబడి లేదు. § ఘోటక బ్రహ్మచారి లాగా.
ఘనవిజయం ఎప్పుడూ ఘనమైన అంచనా అనే చట్రం నుంచే వస్తుంది.
చంక బిడ్డకు దండం అన్నట్లు. § చంకన పిల్ల – కడుపులో పిల్ల. చంకలో పిల్లను వుంచుకుని సంతంతా వెతికినట్లు.
చంకెక్కిన పిల్ల చచ్చినా దిగదు. § చందాలిచ్చాం తన్నుకు చావండి. § చంద్రుని చూచి కుక్కలు మొరిగినట్లు. § చంద్రునికో నూలుపోగు.
చక్కదనానికి లొట్టిపిట్ట – సంగీతానికి గాడిద. § చక్కనమ్మ చిక్కినా అందమే – సన్న చీర మాసినా అందమే.
చక్కని రాజమార్గం వుండగా గోడలు దూకట మెందుకు? § చక్కని సంభాషణ ప్రార్ధన గర్వం అంతా మాయమైనపుడు మాత్రమే సాధ్యం.
చక్కని హాస్యం ఆత్మకు ఆనందం కలిగిస్తుంది. విషాదం బాధను కలిగిస్తుంది. § చక్కనైన చుక్క కోసం లెక్కలేని యిక్కట్లన్నట్లు.
చక్రవర్తి చేస్తే శృంగారం – చాకలి చేస్తే వ్యభిచారం. § చచ్చిన తరువాత తెలుస్తుంది మనిషి బండారం.
చచ్చిన పామును కొట్టటానికి అందరూ మొగాళ్ళే. § చచ్చిన పామును కొట్టినట్లు. § చచ్చిన బిడ్డకు బారెడేసి కండ్లు.
చచ్చినదాని పిల్లలు వచ్చినదాని కాళ్ల కింద. § చచ్చినవాడి పెండ్లికి వచ్చిందే కట్నం. § చచ్చేదాకా వైద్యుడు వదలడు.
చచ్చినా పంచాంగం బ్రాహ్మణుడు వదలడు. § చచ్చే కాలానికి సత్యభామ వేషం వేసినట్లు. § చచ్చే రోగికి మందు పట్టదు.
చచ్చేదాకా బ్రతికితే పెళ్లి చేస్తామన్నట్లు. § చదవేస్తే ఉన్న మతి పోయిందట. § చదివింది, చదవనిది ఒకటిగా ఉండటమే పండిత లక్షణం.

చతురార్య సత్యాలు — లోకంలో దుఃఖం ఉంది, దుఃఖానికి కారణం ఉంది, దుఃఖాన్ని నిరోధించవచ్చు.దుఃఖనిరోధానికి మార్గం ఉంది.

చదివిన దానిని మననం చేయాలి, జీర్ణించుకోవాలి, అనంతరం ఆచరణలో పెట్టి జీవితంలో భాగంగా తయారు చేసుకోవాలి.

చదివిన పుస్తకాల నుండి జ్ఞానాన్ని పొంది, పాఠాలను నేర్చుకోవడమే విద్య ఉద్దేశ్యం. § చదువా లేదు – మరువా లేదు.

చదివిన వాడికన్నా చాకలాడు మేలు – చాకలాడికన్నా మేకలాడు మేలు. § చదువరి మతికన్నా చాకలి మతి మేలు.

చదువక ముందు కాకర కాయ – చదివిన తర్వాత కీకరకాయ. § చదువు చారెడు – బలపాలు దోసెడు.

చదువు మా యింటా వంటా లేదు. § చదువు సన్నమయ్యె – అయ్య లావయ్యె. § చదువుకున్న అమ్మాయిలు సిరి సంపదలు.

చదువు యెంత ఉన్నప్పటికీ రసజ్ఞత లేనిది నిరర్ధకం. § చదువు చన్ను విడిచి చన్ను పట్టుకునే లోపలే రావాలి.

చదువుకోలేని పరిస్థితులున్న పేదవాడి వద్దకే విద్య వెళ్లాలి § చదువురాని మొద్దు – కదలలేని ఎద్దు.

చదువులెన్ని చదివినా సంస్కారంలేని చదువు నిరర్ధకం. § చదువూ లేదు – సంధ్యా లేదు. § చద్దికంటే ఊరగాయ నయం.

చద్దికూడు తిన్నమ్మ మగడి ఆకలి ఎరుగదు. § చద్దిమూటలో సారం చాకలెరుగును. § చప్పిడి చేస్తే జబ్బు కుదురుతుంది.

చనిపోయిన వారిని చూచికూడా తాము మరణించమని మనుష్యులు భావిస్తుంటారు. § చనువిస్తే చంక కెక్కినట్లు.

చన్ను కుడిచి రొమ్ము గుద్దినట్లు. § చమురు దండుగ భాగవతం. § చలిరాత్రి విరహాలకు కౌగిళ్ళే దుప్పట్లు.

చరిత్ర చదువుట మంచిదే, చరిత్రను నిర్మించుటకు తోడ్పడుట అంతకన్న మనోజ్ఞమైనది, సంతోషకరమైనది.

చర్చల ద్వారా, ఆత్మపరిశీలన ద్వారా మనలోపాలను సరిదిద్దుకోవడానికి నిరంతరం కృషి చేయాలి.

చలి, వేడిమి, భయం, కామం, సంపద, దారిద్ర్యాలు కర్తవ్యానికి ఆటంకం కలిగించజాలని వాడే పండితుడు.

చలికి జడిసి కుంపటి ఎత్తుకున్నట్లు. § చల్ల కుండకు, చంటి బిడ్డకు చాటుండాలి. § చస్తే గానీ బ్రెపాడి బయటపడదు.

చల్లకు వచ్చి ముంత దాచినట్లు. § చల్లని విషం లాగా దురాచారం అన్ని గుణాలను చెడగొడుతుంది.

చవీ సారంలేని కూడు చట్టినిండా – మొగతనం లేని మొగుడు మంచంనిండా. § చవుక కొన నీయదు – ప్రియం అమ్మనీయదు.
చాకలి ఏ రేవున వుతికితేనేం? § చాలా చిన్న పనైనా సవ్యంగా చేస్తే మంచి ఫలితం లభిస్తుంది.
చాడీలు చెప్పటం వంటి నీచమైన పని మరొకటి ఉండదు. § చాదస్తపు మొగుడు చెపితే వినడు – చెప్పకపోతే కరుస్తాడు.
చాలని బట్ట కొంటే చినిగేవరకూ దుఃఖం – చాలని మగడిని చేసుకుంటే చచ్చేవరకూ దుఃఖం.
చాలామంది అదృష్టంమీద ఆధారపడి తమకు చాలా అపకారం చేసుకొంటున్నారు. § చావు తప్పి కన్ను లొట్టపోయిన చందం.
చాలామంది అవకాశం కోసం గాక భద్రతకోసం చూస్తుంటారు, వాళ్లకు మరణం కంటే జీవితమంటేనే భయం.
చాలామంది వాళ్ల చేతుల్లో ఉన్న అద్భుతాలు గూడా మరొకరు వచ్చి ఎగరవేసుకు పోయే దాకా తెలుసుకోలేరు.
చాలామందికి ఏమి చేయాలో తెలుసు, కాని చాలా కొద్దిమంది తమకు తెలిసిన దానిని ఆచరణలో పెడతారు.
చాలుపై చాలు దున్నితే చచ్చుచేనైనా పండుతుంది. § చావటానికి ధైర్యం కలిగివుండటం అన్నిటికంటే గొప్ప వీరత్వం.
చావడంలో కూడా ఒక అదర్శం వుండాలి. § చావన్నది మిథ్య, ఆ విషయం తెలుసుకుంటే మనిషికి మృత్యు భయం వుండదు
చావా చావడు ప్రాణాలు తీస్తున్నాడన్నట్లు. § చావు కబురు చల్లగా చెప్పమన్నారు. § చావు కాలానికి సమర్త కట్నాలు.
చావు నన్నెప్పుడూ భయపెట్టలేదు. ఎవరైనా ఒక రోజుకు చనిపోవలసిందే. § చావుకంటే గండం లేదు. § చావుకు చావుందా?
చావుకు పెడితే గానీ లంఖణాలకు దిగడు. § చావుకు ముదురు, లేతా వుంటాయా? § చింతలేనమ్మ సంతలో నిద్ర పోయిందట.
చింత చచ్చినా పులుపు చావలేదన్నట్లు. § చింతచెట్టు పూచిందంటే పూచేకాలమొస్తే పూయదా అన్నదట.
చింతకాయలమ్మేదానికి సిరిమానమొస్తే, చింతకాయను చూసి టుంకిరి బింకిరికాయ ఇదేమి కాయ అన్నదట.
చింతకాయలు బేరం చేస్తూ వంకాయల్ని ఏరినట్లు. § చిక్కినవాడు సిగ్గెరుగడు – బలిసిన వాడు వావి ఎరుగడు.
చింతవల్ల రూపం, బలం, జ్ఞానం నాశనమవుతాయి. § చింతాకంత బంగారంతో మెడచుట్టూ గొలుసు కావాలన్నట్లు.
చికిత్స లేకపోతే ఏ వ్యాధి అయినా గట్టిగా పాతుకుపోతుంది. దానిని నయం చేయడం కష్టం. § చిక్కితే దొంగ – చిక్కకుంటే దొర.

చిక్కినవానికి సిగ్గేమిటి? § చిచ్చు అంటుకొంటే చేతులతో ఆర్పగలమా? § చిచ్చుగలవారి కోడలు చిత్రాంగి.
చిచ్చును ఒడినికట్టి తెచ్చినట్లు. § చిటికెలతో పందిరి వేసినట్లు. § చితి చచ్చినవాణ్నీ, చింత బ్రతికిన వాణ్నీ కాలుస్తుంది.
చితి లేకుండానే శరీరాన్ని దహించేవి చింతలు. § చిత్త ఎండకు పిట్టల తలలు పగుల్తాయి. § చిత్త కురిస్తే చింతలు కాస్తాయి.
చిత్త చిత్తగించి, స్వాతి చల్లచేసి, విశాఖ విసరకుంటే అనూరాధలో అడిగినంత పంటిస్తాను అంటుంది వరి.
చిత్త చినుకు తన యిష్టమున్న చోట పడుతుంది. § చిత్త జల్లు – చిత్త ఉబ్బ. § చిత్త జల్లు – స్వాతి వాన.
చిత్త స్వాతులు చిత్తగించి విశాఖ విసురుతే మొదలు తంతే ఏడు గింజలు రాలుతాయి. § చిత్త, స్వాతీ సంధించినట్లు.
చిత్తం చెప్పుల మీద – భక్తి శివుడి మీద. § చిత్తం మంచిదయితే వూరూ మంచిదవుతుంది. § చిన్న పనులైనా, పెద్ద మనసుతో చేయి.
చిత్తం వనితల మీద – ధ్యానం దేవుడి మీద. § చిత్తకార్తె కుక్కలాగా. § చిత్తకు చిరుపొట్ట వరికి. § చిన్ననోటికి పెద్దమాట.
చిత్తరువుకు జీవం వచ్చినట్లు. § చిత్తలో చల్లితే చిట్టెడు కాపు. § చిత్తలో పుట్టి స్వాతిలో చచ్చినట్లు.
చిత్తవృత్తులను నిరోధించుట యోగం. § చిత్తశుద్ధి లేని శివపూజలు నిరర్ధకం. § విశ్వమానవ ప్రేమ అలవరచుకోండి.
చిదంబర రహస్యం. § చినిగిన గుడ్డకు తగిన సమయంలో మాసిక వేసినట్లు శరీరానికి విశ్రాంతి ఇవ్వాలి.
చినిగిన గుడ్డకు తగిన సమయంలో మాసిక వేయటం విశ్రాంతి. § చినుకులకు చెరువు నిండుతుందా?
చిన్న అక్షరాలను శ్రద్ధగా చదవటమే చదువు. దానిని చదవకుండా పొందేది అనుభవం. § చిన్న యిల్లు – పెద్దకాపురం.
చిన్న కీటకం నుండి మహాపురుషుల వరకు అందరం ఆ దైవం యొక్క వ్యక్త రూపులమే
చిన్న చిన్న పధకాలు వేయకు, ప్రణాళికలు రచించకు. వాటిలో ఇంద్రజాలం ఉండదు, అవి మానవుల రక్తాన్ని కదిలించలేవు.
చిన్న చిన్న పనులను బాగా చేస్తే పెద్దపెద్దవి వాటంతటఅవే బాగా అవుతాయి. § చిన్న పామైనా పెద్ద కర్రతో కొట్టాలి.
చిన్న పిల్లవాడి నుండి వృద్ధుడి వరకూ ప్రధానంగా అలవరచుకోవలసినది దయాగుణం.

చిన్న పొరపాటే కదా అని నిర్లక్ష్యం వద్దు, పెద్ద ఓడను ముంచడానికి చిన్న రంధ్రం చాలు. § చిన్ని నా పొట్టకు శ్రీరామరక్ష.
స్నేహం చిన్న విషయం కాదు, ఎంతటి సమస్యనైనా చిన్నదిగా మార్చే అద్భుత ఉపకరణం. చిలుం వదిలితేగానీ ఫలం దక్కదు.
చిన్నపనులను సరిగా చేయగల నేర్పు గలవారే పెద్దపనులను నిక్కచ్చిగా చేయగల నైపుణ్యం పెంచుకుంటారు.
చిన్నపనులు అనుకునే వాటిని నీ చేతనైనంత బాగా చేయటానికి భయపడకు. § చిలుకపోతే పంజరం ఎందుకు?
చిన్నమ్మ సింహద్వారాన వస్తే – పెద్దమ్మ పెరటిద్వారాన పోతుంది. § చిలుం వదిలిస్తే గానీ చిద్రం వదలదు.
చిన్నరాతిని పూజిస్తేనే దేవుని చూడగలిగితే తిరగలిని పూజిస్తే ప్రపంచం పిండి విసురుకొని రొట్టె చేసుకోవచ్చు.
చిన్నవాళ్లు తింటే చిరుతిండి – పెద్దవాళ్లు తింటే ఫలహారం. § చిమడకే చిమడకే ఓ చింతకాయా! నీవెంత చిమిడినా నీ పులుపు పోదే!.
చిరునవ్వు అందాన్నిస్తుంది, చిరాకు అందాన్ని చెడగొడుతుంది. § చిలిపి వూహల వయ్యారికి చిలిపిదనాల శృంగారం అన్నట్లు.
చిరునవ్వు జీవితం పట్ల సంతృప్తిని, రేపటిపట్ల ఆశను, ఆత్మ విశ్వాసాన్ని తెలియజేస్తుంది. § చిలుం పట్టేవాడికి చిత్తం కుదరదు.
చిరునవ్వు మహా యుద్ధాలను ఆపగలదు. చిరుమాట స్నేహాన్ని చిగురింపజేస్తుంది. ఒక్క స్నేహితుడు చాలు జీవితం మారటానికి.
చిరునవ్వు సుందరతీరాలకు చేరి జీవితాన్ని సార్థకం చేస్తుంది, కారు చౌకగా దొరికి, అధిక ఫలితాలను అందిస్తుంది.
చిరునవ్వును మించిన అందం, వినయాన్ని మించిన ఆభరణం మరొకటి లేదు. § చిలకకు చెప్పినట్లు.
చిల్లర దేవుళ్లలాగా. § చిల్లర శ్రీమహాలక్ష్మి. § చిల్లి బాగాలేదని బెజ్జం వేసినట్లు. § చీకటి కొన్నాళ్లు వెలుతురు కొన్నాళ్లు.
చివరికంతా తరచి చూస్తే యుద్ధ భావాంకురాలు ప్రజల మనసులోనే ఉన్నాయి. § చివరికి ప్రతిదీ హాస్యసన్నివేశమే.
చివికి చివికి గాలివాన అయినట్లు. § చీటికి ప్రాణం వ్రాలు. § చీడ అంటుతుందిగానీ, సిరి అంటదు. § చీకితే లేనిది నాకితే వస్తుందా?
చీకటి తరువాత వచ్చే వెలుతురు ఆనందాన్ని ఇచ్చినట్లు కష్టాల తరువాత సుఖాలు ఎంతో సంతోషాన్ని ఇస్తాయి.
చీకటింట్లో చిందులు వేసినట్లు. § చీకటిని నిందించటం కంటే చిరుదివ్వెను వెలిగించటం నయం.
చీకటిలో గడ్డిమంటతో వస్తు స్వరూపం తెలుస్తుంది. శీలంతో,వ్యక్తి ప్రవర్తనతో ధర్మం తెలుస్తుంది. § చీడ సిగ్గెరుగదు.

చీదితే ఊడే ముక్కు తుమ్మితే నిలుస్తుందా? § చీద్రానికి చీరపేలు – దారిద్ర్యానికి తలపేలు. § చీమలు చెట్టెక్కితే భూములు పండుతాయి.
చీమ ఒళ్లు చీమకు బరువు – ఏనుగు ఒళ్లు ఏనుగుకు బరువు. § చుట్టమై చూడవస్తే దయ్యమై పట్టుకున్నట్లు.
చీమలు పెట్టిన పుట్టలు పాముల పాలు. § చీర కట్టినమ్మ శృంగారం చూడు – గుడ్డ కట్టినమ్మ కులుకు చూడు.
చీర సింగారించేటప్పటికి ఊరు మాటు మణిగింది. § చీరకు సిగ్గులు – రవికకు ముద్దులు నేర్పినట్లు.
చీరకు, రవికకు చిక్కని సిగ్గే ఫలహారం అందట. § చీరెట్లా వుందంటే, చీరే లేకుంటే నువ్వు మరీ బాగుంటావన్నాడట.
చీరే శృంగారం స్త్రీకి. § చుట్టం ఆకలి దేవుడెరుగు. § చుట్టం వచ్చాడు అంటే, చెప్పులెక్కడ వదిలాడో చూడు అన్నట్లు.
చుట్టరికం, పేదరికం కలిసివచ్చినట్లు. § చుట్టాలకు పెట్టినిల్లు చూరబోయింది – వేల్పులకు పెట్టినిల్లు హెచ్చిపోయింది.
చుట్టు అయినా సులువు దారే మంచిది. § చుట్టతాగి చూరులో పెడితే ఇల్లు కాలిందట. § చూపుల పసే గానీ చేతల పసలేదన్నట్లు.
చుట్టుముట్టే సమస్యలు మనిషిని కుంగదీయలేవు. వాటిని మనసులోకి తీసుకుంటేనే ప్రమాదం. § చూపుల గుర్రం.
చుట్టూ ఉండే నీరు ఓడను ముంచివేయలేదు. ఆ నీరు లోపలికి చేరితేనే ప్రమాదం. § చూడబోతే చుట్టాలు – రమ్మంటే కోపాలు.
చుట్టూ చూరు మంగళం – నడుమ జయమంగళం. § చుట్టూ శ్రీవైష్ణవులే – కల్లుకుండ కనబడటం లేదు.
చూచేవారుంటే సొమ్ములు పెట్టాలి – చేసేవారుంటే పిల్లల్ని కనాలి. § చూడ చుట్టము లేదు – మ్రొక్క దైవము లేదు.
చూడరానివారు లేరు. తనలో, తక్కిన మానవుల్లో వున్న ఆత్మ ఒక్కటే. § చూపులకే ఆబోతు రూపం – పనిలో నీరసాలరాజు.
చూడవమ్మ సుతారం – ఇంటావిడ అవతారం. § చూపితే మానం పోయె – చూపకపోతే ప్రాణం పోయె.
చూపుడాబేగానీ చేతడాబు లేదు. § చూపులకు సుందరి – మాటలకు మంధర. § చూపే శృంగారం – ఊపే వయ్యారం.
చూపులో చుక్కలు –కోకలో సోకులు. § చూరుకత్తి తెగుతుంది కానీ చూపుకత్తి తెగుతుందా? § చూసి తొక్కు – తెలిసి మొక్కు. §
చూసి మురుసుకో – చెప్పి ఏడ్చుకో. § చూసి రమ్మంటే కాల్చి వచ్చినట్లు. § చూస్తూ వూరుకుంటే మేస్తూ పోయిందట.
చూస్తే చుక్క – లేస్తే కుక్క. § చూస్తే నీది – లేకుంటే నాది. § చూస్తే పొరపాటు – చూడకుంటే గ్రహపాటు.

చెంబు అమ్మి తపేలా – తపేలా అమ్మి చెంబు. § చెక్కకపోతే దిమ్మ , చెక్కితే బొమ్మ , గుళ్లో వుంటే అమ్మ.
చెక్కు చెదరని నీతి, నిజాయితీలు కలిగి వుండటం నాయకత్వానికి ముఖ్యమైన అర్హత. § చెట్టు ఎక్కనిచ్చి నిచ్చెన తీసినట్లు.
చెట్టు ఎక్కేవాడికి ఎంతదాకా ఎక్కుదు మెట్లు పెట్టగలం? § చెట్టు చచ్చినా చేవ చావదు. § చెట్టులేని చేను – చుట్టాలు లేని ఊరు.
చెట్టు చెడే కాలానికి కుక్క మూతి పిందెలు. § చెట్టు నాటేదొకడు – ఫలం అనుభవించే దొకడు. § చెడు పుస్తకానికి మించిన దొంగ లేడు.
చెట్టు నీడకు పోతే కొమ్మ విరిగి మీద పడ్డట్లు. § చెట్టు పేరు చెప్పుకొని కాయలమ్ముకొన్నట్లు. § చెడిన సొమ్ము చెరిసగం.
చెట్టుంటే చెద వుంటుంది. § చెట్టునుబట్టే కాయ. § చెట్టెక్కి చేతులు విడిచినట్లు. § చెట్ల కింద గడిపిన సమయం వృధా అయినట్లు కాదు.
చెట్లను నరుకుతూ ఆనందించకు. చెట్ల పెంపకంలో అలసిపోకు. § చెట్లను బిడ్డల్లా పెంచితే, అవి తల్లుల్లా ఆదరణ యిస్తాయి.
చెట్లు గాలిని పరిశుభ్రపరుస్తాయి, మనసును నిర్మలం చేస్తాయి. నీ ప్రపంచాన్ని కాపాడుకోవాలంటే చెట్లను తప్పక రక్షించుకోవాలి.
చెడదున్ని శనగలు చల్లమన్నారు. § చెడి బ్రతికినమ్మ చేతలు చూడు – బ్రతికి చెడ్డమ్మ చేతులు చూడు.
చెడి స్నేహితుని ఇంటికి పోవచ్చు. § చెడిన కాపురానికి ముప్పేమిటి? చంద్రకాంతలు వండవే పెళ్లామా అంటే.
చెడిన చేనుకు ముప్పేమిటి? మొండికాలికి చెప్పేమిటి? § చెడిన శ్రాద్ధం చెడనే చెడింది – పిత్తరా పీట పగుల అన్నట్లు.
చెడినా శెట్టి శెట్టే – చినిగినా పట్టు పట్టే. § చెడినా, పడినా చేసుకున్న మొగుడు తప్పదు.
చెడిపోయిన అన్నంవలె ఈనాటి కులవ్యవస్థ పాడైపోయింది. § చెడుచెడు అనే వారేగానీ చేతిలో పెట్టేవారు లేరు.
చెడు ఆ చెవినుంచి ఆ చెవికి త్వరగా వ్యాపిస్తుంది. మంచి ఆ నోటి నుంచి ఆ నోటికి అతి నెమ్మదిగా వ్యాపిస్తుంది.
చెడు చేయడానికి ఒక క్షణం చాలు, మంచి చేయడానికి జీవిత కాలం చాలదు. § చెడ్డ వాళ్లకు లోకమంతా చెడే
చెడు తిరుగుళ్లు తిరగకు. కుటుంబానికి అన్యాయం చేసి నీ బతుకు బండలు చేసుకోకు.
చెడుకాలానికి చెడు బుద్ధులు. § చెడుకు దూరంగా పోవడం మంచిది. కార్యరంగం నుంచి దూరంగా పోవడం చాలా చెడ్డది.

చెడుగుణాలను వదలి వేయడానికి, మంచి గుణాలను అభ్యసించు. § చెడును త్యజించాలి. మంచిని స్వీకరించాలి.
చెడుదారికి మళ్లకుండా వుండేందుకు పరమహంస కూడా స్త్రీలకు దూరంగా ఉండాలి. § చెప్పటం తేలిక – చేయటం కష్టం.
చెడును దూరం చేసి మంచిని స్వీకరించడమే సంస్కారం. § చెడుపట్ల సహాయ నిరాకరణోద్యమం పవిత్రమైనది.
చెడుపని చేయకుండా తప్పించుకోవాలంటే మంచి పని చేయాలి. § చెన్నంపల్లి పంచాయతీ చెరిసగం. § చెప్పటం కంటే చేయడం మేలు.
చెడ్డ వ్యక్తి అంటరాని వాని కంటే హీనుడు. § చెడ్డవారి మాటలు మధురం, మంచి వారి మాటలు కఠినం.
చెదురుమదురుగా చేస్తే గొప్ప పనులు సాధించబడవు. అనేక చిన్న పనులను క్రమంగా చేస్తే బాగా జరుగుతాయి.
చెప్పి చెప్పి చెప్పుతో తన్నించుకో – మళ్ళీ వచ్చి మాతో తన్నించుకో. § చెప్పి నేర్పినమాట మంచిమాట.
చెప్పిందంతా చేస్తే అన్ని దారులూ ఒకే చోటకు చేరతాయి. ఏ దారి అని కాదు, ఎలా వచ్చావనేది ముఖ్యం.
చెప్పింది చేయకు – చేసేది చెప్పకు. § చెప్పితే సిగ్గు – దాస్తే రోగం. § చెప్పుకింద తేలులాగా.
చెప్పుడు మాటలకన్నా తప్పుడు మాటలు నయం. § చెప్పుడు మాటలు చేటు. § చెప్పులు కుట్టేవాడి దృష్టి నడుస్తున్న వాళ్ల కాళ్లమీదే.
చెప్పుడు మాటలు విని చెడిపోకండి. మందర మాట విని కైక తన భర్తను పోగొట్టుకుంది. § చెప్పును పట్టుగుడ్డలో చుట్టి కొట్టినట్లు.
చెప్పులున్న వాడితో, అప్పులున్న వాడితో పోరాదు. § చెప్పులోని రాయి – చెవులోని జోరీగ /ఇంటిలోని పోరు ఒక్కటే.
చెప్పేముందు నువ్వు ఆచరించి చూపించాలి. అది చాలా చక్కని ఫలితాలనిస్తుంది. § చెప్పేవాడికి చేసేవాడు లోకువ.
చెప్పేవాడికి చాదస్తమయితే వినేవాడికి వివేకం ఉండొద్దా? § చెరువు ఎండితే చేపలు బయటపడ్డట్లు.
చెప్పేవి నీతులు – తీసేవి గోతులు. § చెమట బిందువులను విత్తితే ఆనంద ఫలాలను కోసుకోగలుగుతావు.
చెయ్యంగా లేంది చెపితే తీపరమా? § చెయ్యి చూసి అవలక్షణ మనిపించుకున్నట్లు. § చెరకు తోటలో ఏనుగు పడినట్లు.
చెయ్యి పుచ్చుకు లాగితే రాలేదుగానీ రమ్మని చీటీ వ్రాశాట్ట. § చెయ్యిని దాచుకుంటాం గానీ కులం దాచుకుంటామా?
చెరకు పిప్పికి ఈగలు మూగినట్లు. చెరకు వంకరపోతే తీపి చెడుతుందా? § చెరపకురా చెడేవు – ఉరకకురా పడేవు.

చెరపటానికి చేతులు వస్తాయి గానీ నిలపడానికి చేతులు రావు. § చెవిటి చెన్నప్పా అంటే సెనగల మల్లప్పా అన్నట్లు.
చెరువు ఓడు – ఊరు పాడు. § చెరువు నిండితే కప్పలు – సంపదలోనే చుట్టాలు. § చేతి చమురు వదిలినట్లు.
చెరువు మీద అలిగి ముడ్డి కడుక్కోవటం మానినట్లు. § చెరువు ముందు చలివేంద్రం పెట్టినట్లు.
చెరువుకు గండిపడి నీళ్లు పోతుంటే, పీత బొక్కలు పూడ్చినట్లు. § చెరువుకు చేరువ – చుట్టాలకు దూరం ఉండాలి.
చెరువులో వున్న గేదెను కొమ్ములు చూసి బేరమాడినట్లు. § చెలి మాట తేనెల వూట. § చెల్లని కాసుకు కాంతులు మెండు.
చెల్లని కాసూ – ఒల్లని మొగుడూ ఒక్కటే. § చెవి తెగిన మేకవలె. § చెవి దగ్గర కందిరీగలాగ. § చేతికి పట్టిన జిడ్డు లెక్కకు రాదు.
చెవిటివాని ముందు శంఖమూదితే దాన్ని కొరకను నీ తాతలు దిగి రావాలన్నాడట. § చెవిటివానిముందు శంఖ మూదినట్లు.
చేటలో వెలగకాయల్లాగా. § చేటు కాలానికి చేటు బుద్ధులు. § చేటు మూడినట్లు. § చేతలు శూన్యం – మాటలు బహుళం.
చేటూ పాటూ లేనమ్మ ఇల్లెక్కి పిండి కొట్టిందట. § చేతకానమ్మకు రోష మెక్కువ. చేతకానివాడికి చేష్టలు ఎక్కువ.
చేతి వ్రేళ్లు అయిదూ ఒక రీతిగా ఉన్నాయా? § చేతికర్ర చేదోడు వాదోడు. § చేతికి గడియారం – ఇంట్లో పొడివారం.
చేతిలో విషమున్నా తినందే చావరు. § చేతిలో వుంటేనే అర్థం – పక్కలో వుంటేనే పెళ్ళాం. § చేపపిల్లకు ఈత నేర్పాలా?
చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు. § చేను పండాలి – ఇల్లు నిండాలి. § చేనుకు గట్టు ఊరికి కట్టు ఉండాలి.
చేను పండినా చేట అప్పే – మొగుడున్నా మొండి మెడే. § **చేయగలను** నుంచి గెలుపు, **చేయలేను** నుంచి ఓటమి లభిస్తాయి.
చేయని చేతులు – కుడవని నోరు. § చేయని శృంగారం – మాయని మడత. § చేసిన చేతికి చేవ – చేయనిచేతికి చీకు.
చేయలేనమ్మకు కులుకులు మెండు – వండలేనమ్మకు వగపులు మెండు. § చేయలేనమ్మకు చేతినిండా పని.
చేలో పుట్టిన బీడు ఎక్కడికి పోను? § చేలో పొత్తు కళ్ళంతో సరి. § చేలో లేనిది చేతిలో కెలా వస్తుంది?
చేవ చచ్చినా షోకులు పోనట్లు. § చేసింది గొప్ప పని అయితే చెప్పు. తప్పు అయితే తప్పక సరిదిద్దుకోవాలి.

చేసిన ధర్మాలు గుప్తంగా వుంచాలి. పలువురికి చెప్పకూడదు. § చేసిన పాపం చెపితే పోతుందా? చేసింది పోదు – చేయంది రాదు.
చేసిన చేతికే వెన్న ముద్దలు. § చేసిన చేష్టలు ఎవరూ చూడరు, కోసిన ముక్కు అందరూ చూస్తారు.
చేసిన తప్పు మళ్ళీ చేయకు § చేసిన తప్పును హృదయపూర్వకంగా అంగీకరిస్తే మనిషి మంచివాడు కాగలడు.
చేసిన పాపాలకు పెట్టిన దీపాలకు సరి. § చేసిన పొరపాట్లకు చెంపలేసుకొని తరగా మరచిపోగలిగిన వాడే బుద్ధిమంతుడు.
చేసిన మేలు మరచిపోవటమే కృతఘ్నత. గుర్తుంచుకోవటం కృతజ్ఞత. § చేసిన మేలు వృధా కాదు – చేసిన కీడు వృధా పోదు.
చేసిన మేలు మరువక పోవటం, గుర్తుపెట్టుకోవటం కృతజ్ఞత. నేర్చుకోవలసిన వాటిలో ముఖ్యమైనది,జీవితాలను మార్చేది అదే.
చేసిన వారికి చేసినంత మహదేవ! § చేసినదంతా అనుభవించాలి. § చేసిపోయిన కాపురం చూసిపోను వచ్చినట్లు.
చేసుకున్న తర్వాత వండిపెట్టక తప్పుతుందా? § చేసుకున్న వానికి చేసుకున్నంత మహదేవ. § చేసే పని ఇష్టంగా చేస్తే శ్రమ అనిపించదు.
చేసే పని చేయమంటే – నేసేవానివెంట పోతానన్నట్లు. § చేసే ప్రతి పొరపాటూ ఒక కొత్త మార్పుకు, పెరుగుదలకు దారి తీస్తుంది.
చేసే ప్రతీ పనినీ పదిమంది ప్రశంసించాలని ఆరాటపడితే మన బలహీనత బయటపడుతుంది.
చేసేది శివ పూజ – దూరేది కల్లు పాక. § చేసేదేమో బీదకాపురం – వచ్చేవేమో రాజరోగాలు. § చేసేవి లోపాలు – చెపితే కోపాలు.
చేసేవాడు, చేయించేవాడు, ప్రేరేపించేవాడు, ఆమోదించే నలుగురూ పుణ్యపాపకర్మలన్నింటిలో సమభాగులే.
చేసేవి నాయకాలు, అడిగేవి తిరుపాలు, పెట్టకుంటే కోపాలు. ఛీ! కుక్కా అంటే, ఏమక్కా! అని అన్నదట.
చేసేవి శివపూజలు – చెప్పేవి అబద్ధాలు. § చేస్తున్న పని ఆపితే అశాంతి, కొనసాగిస్తే ప్రశాంతి.
చేస్తే మంచిపని చేయాలి – బ్రతికితే మంచిగా బ్రతకాలి. § చోటే లేదంటే మూల కూర్చోనా అన్నట్లు.
ఛాయాచిత్రం ఒక ఆలోచనా విధానం, సౌందర్య ఆరాధన, ఒక ప్రత్యేక శైలి. § జంగాలో! దాసర్లో! ముందూరును బట్టి.
జగడమెట్లా వస్తుంది లింగయ్యా, అంటే బిచ్చం పెట్టవే బొచ్చు ముండా! అన్నాడట. § జగత్ గురువు లందరూ నిస్వార్థపరులే

జగమెరిగిన బ్రాహ్మణునికి జంధ్య మెందుకు? § జడప్రాయంగా వున్న అమితజ్ఞానం కన్నా చైతన్యరూపంలో వున్న పరిమిత జ్ఞానం మిన్న.
జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి. § జనవాక్యం కర్తవ్యం. § జనవాక్యం గీటురాయి. § జమ్మి ఆకుతో విస్తరి కుట్టినట్లు.
జనాభా ఎక్కువైనా, అసలు లేకపోయినా ఇబ్బందే § జనాభా పెంచవద్దు. దేశాభివృద్ధిని అడ్డగించవద్దు.
జన్మ కులం కన్నా గుణమే విలువైనది. కులాన్ని త్యాగం చెయ్యాలి. గుణాన్ని గ్రహించాలి. § జబ్బొకటి – మందొకటి.
జన్మకొక శివరాత్రి. § జన్మకో శివరాత్రి, అలాగే జన్మానికో సంపూర్ణ సూర్యగ్రహణం. § జరిగితే జ్వరమంత సుఖం లేదు.
జన్మదాత, ఉపనయనకర్త, విద్యాదాత, అన్నదాత, అభయదాత — వీరు ఐదుగురు తండ్రులు అనబడతారు.
జప,తపాలు చేయకపోయినా ఫర్వాలేదు. కాని సత్ప్రవర్తన, ధర్మబుద్ధి, త్రికరణ శుద్ధితో భగవన్నామ స్మరణ చేస్తే చాలు.
జపతపాదులచే నిత్యజీవితం నిండినప్పుడే ఆనందానుభూతి కలుగుతుంది. § జరిగితే జల్లెడతో మోయవచ్చు.
జయం పొందడంలో కలిగే ఉద్రేకం, భవిష్యత్తులో తప్పనిసరిగా విజయం సాధిస్తామనే దృష్టి వుంటే ఏదైనా సాధించవచ్చు.
జయాపజయాలు ఒకరి సొమ్ముగావు. § జలగ పట్టినట్లు. § జలదాన మహిమ అనంతం. § జరుగుబాటు తక్కువ – అదిరిపాటెక్కువ.
జరిగిన దాన్ని గురించి ఎప్పుడూ చింతించకు. § జరిగే మంచి మనకు ఆనందాన్ని ఇస్తే జరిగిన చెడు అనుభవాన్ని ఇస్తుంది.
జరిగిపోయిన దాన్ని వెనక్కి వెళ్లి మార్చలేకపోవచ్చు కానీ జరగబోయేదాన్ని కచ్చితంగా మార్చవచ్చు.
జరిగిపోయిన నిన్న, జరగవలసిన రేపు కన్నా, ఈ రోజు ఎంతో విలువయిందని గ్రహించు. § జాతి కొద్దీ బుద్ధి – కులం కొద్దీ ఆచారం.
జరిగేదేదో జరగక మానదు. అనవసరంగా ఆందోళన పడకు. § జాతస్య మరణం ధ్రువం. — పుట్టిన శరీరం గిట్టక తప్పదు.
జలధి నుండి వేరుపడిన జలకణం ఇంకిపోతుంది. అది జలధిలో భాగమైతే రొమ్ము మీద భారమైన ఓడలను మోస్తుంది.
జాతి నాగులను చంపుతూ ప్రతిమ నాగులకు పాలు పోసినట్లు. § జాతి నాశనానికి తొలిమెట్టు శీలం కోల్పోవడం
జాతి బలమూ, ప్రగతీ ఆ జాతి యువతకుగల తెలివితేటలు, సౌశీల్యం మీద ఆధారపడి వుంటాయి.
జాతికి భవిష్యత్తుపై దృష్టి వుండాలి. § జాతిని నిర్మించుకోవడానికి ప్రజలే నడుం బిగించాలి. § జానెడు పిట్టకు మూరెడు తోక.

జాతీయ ఆదర్శం లేకపోతే మనుషులు దుర్బలులై పోతారు. § జారితేనూ, సాగితేనూ పడమన్నారు. § జింకకు కొమ్ములు బరువా?
జిజ్ఞాస తెలుసుకోవాలనే కోరిక లేని మానవుడు పశువుతో సమానం. § జిల్లేడు పువ్వుకు తుమ్మెద లాశించినట్లు.
జివ తక్కువ – జీత మెక్కువ. § జిహ్వకొక రుచి – పుర్రెకొక బుద్ధి. § జీతం బత్తెం లేకుండా తోడేలు గొర్రెలు కాస్తానందట.
జీతం లేని నౌకరు, కోపం లేని దొర లేరు. § జీలకర్ర – శింగినాదం. § జీలకర్రలో కర్రాలేదు – నేతిబీరలో నెయ్యీ లేదు.
జీవన ప్రమాణాల్లో వ్యత్యాసాల వల్ల గ్రామీణులు చాలా మంది పట్టణాలకు వలసపోతున్నారు. § జీవితం జ్ఞాన సంపదల పరంపర.
జీవనపథంలో నీ రక్తం ఒక్కొక్క చుక్క ఇతరులను కాపాడటానికి ప్రవహించనివ్వు.
జీవహింస లేక జీవించిన వానిని కాలయముడు కూడ కనికరిస్తాడు. § జీవితం నిరాడంబరంగా, ఆశయాలు ఉత్తమంగా ఉండాలి.
జీవించినంత కాలం ఇతరులకు మనవల్ల కష్టం కలుగకుండా వుండటానికి ప్రయత్నించాలి.
జీవితం అంటే ఒక సమస్య నుంచి మరో సమస్యకు ప్రయాణం చేయడమే. అది లేని జీవితం ఉండదు.
జీవితం అంటే నిన్ను నువ్వు చూసుకోవటం కాదు, నిన్ను నువ్వు రూపు దిద్దుకోవటం.
జీవితం ఆనందంగా ఉండాలంటే నేర్చుకోవటం, తప్పులు ఒప్పుకోవటం, సవరించుకోవటం అవసరం.
జీవితం ఎప్పుడైనా కష్టాలమయమో, సుఖాలమయమో కావచ్చు. అది జీవితంతో సర్దుబాటు చేసుకోవటంపై ఆధారపడి ఉంటుంది.
జీవితం ఏమీ రాయని సాదాకాగితం వంటిది. దానిమీద మనకు ఇష్టమైనదాన్ని రాసుకొనే స్వతంత్రం వుంది.
జీవితం కఠిన పరీక్ష. చాలామంది వైఫల్యానికి కారణం, ప్రతి ఒక్కరి ప్రశ్నాపత్రం వేరని గ్రహించకపోవటం.
జీవితం క్లిష్టమైన ఆట. ఒక వ్యక్తిగా ఆవిష్కృతమయ్యేందుకు నీ జన్మహక్కును నిల్పుకున్నప్పుడే ఆ ఆటలో గెలవగలవు.
జీవితం తెలిసిన జ్ఞానం నుండి తెలియని జ్ఞానాన్ని తెలుసుకోడానికి కృషి చేస్తుంది.
జీవితం నిరంతరం మారుతుండే మహాప్రవాహం. § జీవితం నీకు ఏమి ఇచ్చిందో సరిగ్గా గమనించగలిగితే జీవితం నీకు చాలా ఇస్తుంది.
జీవితం మనకు ఇచ్చే గొప్ప బహుమతి స్నేహం, ఆ స్నేహాన్ని నేను అందుకున్నాను.

జీవితం మనకు చాలా అనుకూలంగా మారుతుంది. దానికి కావలసింది కేవలం మన అంగీకారమే.
జీవితం మార్గదర్శకత్వం చూపుతుంది, కష్టాలనుంచి కాపాడుతుంది.
జీవితం శాశ్వతం కాదు. అలాంటప్పుడు ఇవాళ చేయవలసిన పనిని రేపటికి వాయిదా వేయటం ఎందుకు?
జీవితంతో ముడిపడ్డ పరిస్థితులు — లాభం–నష్టం, గౌరవం–అగౌరవం, ప్రశంస– నింద, సుఖం– దుఃఖం.
జీవితంలో ఎప్పుడూ కొన్ని అవకాశాలు వస్తుంటాయి. వాటిని గుర్తించగలిగితే అభివృద్ధిని పొందగలుగుతాము.
జీవితంలో ఒక అంశంపై మన శక్తియుక్తులను కేంద్రీకరిస్తే లభించే మహాశక్తి గురించి తెలుసుకోవాలి.
జీవితంలో కష్టమైన ప్రశ్నలకు జవాబులు గూగుల్ లో దొరకవు.
జీవితంలో దురదృష్టం నీ లక్ష్యాన్ని చేరకపోవటం కాదు, నీకు అసలు ఒక లక్ష్యమే లేకపోవటం.
జీవితంలో నిమ్న స్థానాలను ఓటములుగా చూడకు. ప్రగతికి అవకాశాలుగా పరిగణించు.
జీవితంలో పోరాటాలు బలవంతులకు, వేగవంతులకు మాత్రమే ఎదురుపడవు. కాని ఇప్పుడో, కాస్త తరువాతనో గెలవగలను
జీవితంలో ప్రతి నిమిషం భగవత్ దత్తం. మానవసేవ కొరకు అది ఇవ్వబడింది.
జీవితంలో ప్రతి విషయంలోనూ మార్పును ఆహ్వానించు, కాని ప్రేమ విషయంలో మాత్రం ఆ పని చేయవద్దు.
జీవితంలో లక్షలు సంపాదించినా లభించని సంతోషం, మంచి మిత్రుడు దొరికితే లభిస్తుంది.
జీవితంలో విజయం తరచుగా వ్యక్తి సామర్థ్యాలను మరుగు పరుస్తుంది. § జీవితమంటే గడచిన ఏళ్లు కాదు, సాధించిన సత్కార్యాలు.
జీవితంలో విజయాన్ని సాధించాలంటే, మెట్లవైపు చూస్తూ ఉండకుండా, ఆ మెట్లు ఎక్కుతూ పోవాలి.
జీవితంలో సవాళ్లు నిన్ను నిస్తేజితునిగా చేయటానికి కాదు. అవి నువ్వు ఎవరో తెలుసుకోవటానికి దోహదపడేవి.
జీవితంలో సవాళ్లు మూడు. సులభమైనవి, కష్టమైనవి, అసాధ్యమైనవి. § జీవితంలోనే మరణముంది.
జీవితంలోని కొన్ని క్షణాలు జ్ఞాపకాలుగా మారినపుడు పడే బాధ చాలా కష్టమైనది, మనతో ఉన్నప్పుడే వాటి విలువను గుర్తించాలి.

జీవితమనే మాల ఎప్పుడైనా తెగిపోవచ్చు. కనుక సాధ్యమైనంత వరకు మంచి పుష్పాలనే ఎన్నుకొని మాల కట్టుకో.
జీవితమే ఒక గొప్పవిద్యాలయం, అందులో నేర్వగలిగినంత నేర్చుకోవచ్చు. § జీవితానికి గమ్యం భగవంతుని పొందుటయే.
జీవితమొక్కటే సత్యమనుకోవడం మహా ప్రమాదం సుమా. § జీవితాంతం వివాహం చేసుకొనని వాడు నైష్ఠిక బ్రహ్మచారి.
జీవితానికి అత్యంత అమూల్యమైనవి కాలం, కనకం. జూదం ఆడితే ఈ రెండూ కోల్పోతాం.
జీవితానికి కొలమానం డబ్బు కాదు, సంతృప్తి, సంతోషం. § జీవితానికి సంతృప్తిలేకపోతే శాంతిలేదు. అసంతృప్తి ఉంటే వృద్ధి లేదు.
జీవితానికి సుఖం కావాలి, అయితే సుఖమొక్కటే జీవితానికి సరిపోదు. § జుట్టున్నమ్మ ఏకొప్పు అయినా పెడుతుంది.
జీవితాన్ని ఆస్వాదించడానికి ముఖ్యంగా కావలసింది ఆ జీవితాన్ని ఆనందంగా మలుచుకోవటమే.
జీవితాన్ని ప్రయోజనకరంగా తీర్చి దిద్దుకునే శక్తి మానవునికే వుంది. తృప్తికి మించిన సంపద లేదు.
జీవితాలను మార్చగల శక్తి ప్రశ్నలకు ఉంది. అవి సృజనాత్మక ఆలోచనలను క్షణాల్లో రగిలిస్తాయి. నీ దృక్పధాన్ని మారుస్తాయి.
జీవితాశయం జీవితాన్ని గడిపేయడం కాకూడదు. దానిని వృద్ధి చేయటం కావాలి. § జుట్టుంటే ఎన్ని కొప్పులైనా పెట్టొచ్చు.
జీవుడు కర్మ చేయడంలో స్వతంత్రుడు, ఆ ఫలాన్ని అనుభవించడంలో అస్వతంత్రుడు. § జెముడు కంచెకు శ్రేష్ఠం – రేగడి చేనుకు శ్రేష్ఠం.
జీవులన్నంటిలో శ్రేష్టుడు ‘‘మానవుడు’’ § జీవులు నాలుగు రకాలు – బద్ధ జీవులు, ముముక్షువులు, ముక్తజీవులు, నిత్యజీవులు.
జేబులో చేతులు పెట్టుకొని జరిగేది చూడటమే దురదృష్టం. చేతులు పైకి మడచి సరిచేయటమే అదృష్టం.
జోగీ జోగీ రాసుకుంటే బూడిద రాలినట్లు. § జోడు లేని బ్రతుకు తాడు లేని బొంగరం. § జ్ఞాన దానము కన్నా గొప్పది భక్తిదానము.
జోరీగల గొడ్డుకు గోరోజనం మెండు. § జ్ఞాతి గుర్రు – అరటి కర్రు వదలవు. § జ్ఞాన బోధకు మాత్రము సిద్ధపురుషుడే కావాలి.
జ్ఞానం అన్నిటినీ మించిన శక్తి. § జ్ఞానం ఎవరివద్దనున్నా వారిని సేవించి, వారి ద్వారా జ్ఞానం గ్రహించాలి.
జ్ఞానం కంటే గొప్పదైన సుఖం లేదు. § జ్ఞానం లేకపోవడం కన్నా శ్రద్ధ లేకపోవడం ఎక్కువ హానికరం.

జ్ఞానం వున్నచోట శక్తి వుంటుంది. తెలివి వున్నచోట వెలుగు వుంటుంది. § జ్ఞానం సర్వోత్తమ వరప్రసాదం.
జ్ఞానంలేని భక్తి మూర్ఖమైనది, ఫలితం లేనిది. § జ్ఞానమును బోధించు వాడే గురువు. § జ్ఞానం వలె సుఖకరమైనది వేరేలేదు.
జ్ఞానవిలువలు, అజ్ఞానదోషాలు ఎరిగి కళ్లు తెరచి వుండమన్నది బౌద్ధం. అది మనోవికాసానికి మార్గం. § జ్ఞానాన్ని బోధించువాడే గురువు
జ్ఞానసంపద వున్నవాడు స్నేహితుల మధ్య భూషణంగా ప్రకాశిస్తాడు. § జ్ఞానానికి చరమ లక్ష్యం ఉత్తమ శీల నిర్మాణం
జ్ఞానానికి పరిమితి లేదు. సర్వజ్ఞత ఏ ఒక్కరి సొత్తూ కాదు. § జ్ఞానానికి రెండే గుర్తులు – శాంత స్వభావం, అహంకార రాహిత్యం.
జ్ఞానాన్ని విడువకుండా ఉంటే అది నిన్ను కాపాడుతుంది. దాన్ని ప్రేమిస్తే అది నిన్ను రక్షిస్తుంది.
జ్ఞానాన్ని సంపాదించుకోవటమే ముఖ్యాంశం. నీ సంపాదన అంతా వెచ్చించి బుద్ధి సంపాదించుకో.
జ్ఞాని ముందు ప్రేమించేది తోటి మానవునిలోని మానవత్వాన్ని, తరవాతనే సౌందర్యాన్ని. § జ్వర జిహ్వకు పంచదార చేదు.
జ్ఞానుల పెదవులు వారిని కాపాడతాయి. § జ్ఞాపకం, ఆలోచన జ్ఞానాన్ని పెంచుతాయి. జ్ఞానం క్రియలకు మూలాధారం.
జ్యేష్ఠ చెడకురియును – మూల మురుగ కురియును. § జ్యోతిని వెలిగించడం ద్వారా చీకటిని పారదోలుదాం.
జ్యోతిష్యము అబద్ధమని నాకు తెలుసు. అయినా జీవితం కోసం పనిచేయక తప్పలేదు.
జ్యోతిష్యము, మంత్రాలు, ఇంద్రజాలంతో ప్రపంచ సమస్యలు పరిష్కారం కావు. ఆ భావన ఓటమికి చిహ్నం.
డంబం(బడాయి) అసత్యానికి పై తోడు. § డబ్బిచ్చి చెప్పుతో కొట్టించుకొన్నట్లు. § డబ్బు పాపిష్టిది.
డబ్బివ్వని వాడు ముందు పడవెక్కుతాడు. § డబ్బు అంటే ఏమిటో నీకు తెలియకపోతే ఆ డబ్బు నీ దగ్గర అట్టే కాలం నిలువదు.
డబ్బు ఉంటే కొండమీది కోతి కూడా దిగి వస్తుంది. § ప్రయాణ నియమాలు పాటించు. అందరికీ సహకరించు.
డబ్బు కన్నా ప్రేమ మిన్న. పెద్ద బహుమతి కంటే జాలిగొలిపే చిన్న మాట ఎక్కువ ఊరటను ఇస్తుంది.

డబ్బు చాలా విలువైన వస్తువులను కొనగలుగుతుంది, కాని ప్రేమ,శాంతి, ఆనందం చాలా విలువైన నిధులు.
డబ్బు దాచిన వాడికీ, లెక్క వ్రాసిన వాడికీ తెలుసు. § డబ్బు సభ కడుతుంది – ముద్ద నోరు కడుతుంది. § డొంక తిరుగుడు మాటలు.
డబ్బు పోతే నష్టం తక్కువ. ఆరోగ్యం పోతే కొంత నష్టం.మంచి గుణాలు పోతే అన్ని నష్టాలే. § డబ్బు ముడ్డిలో దేవుడున్నాడు.
డబ్బు మనసును పాడుచేస్తుంది. § డబ్బు మాట్లాడుతూంటే సత్యం మూగ పోతుంది. § డబ్బుకోసం గడ్డి తినే రకంలాగా.
డబ్బు సమస్య వచ్చినప్పుడు ప్రతివాడు ఒకే మతానికి చెందుతాడు. § డబ్బుకుండే విలువ మానానికైనా లేదు.
డబ్బు, అధికారం, దేంట్లో దొరకని ఆనందం ఇతరులకు సేవ చేయడంలో ఉంది. § డబ్బుకూ, ప్రాణానికీ లంకె.
డబ్బుకు బానిసలు కాకూడదు అయితే అది అనేక చీకాకులు తెస్తుంది. § డూ డూ బసవన్నా అంటే తలూపినట్లు.
డబ్బుకోసం పనిచేయటం, డబ్బుతో పని చేయించుకోవటం. నగదు ప్రవాహం. § డబ్బులేనివాడు డుబ్బుకు కొరగాడు.
డబ్బుతో నువ్వు చాలా వస్తువులను కొనగలవు. కాని ప్రపంచంలోని డబ్బు అంతా పెట్టినా తృప్తిని కొనలేవు.
డబ్బుపై యజమానివి కావాలి, దానికి బానిసవు కాకూడదు.అవే ఆర్థికతెలివి తేటలు. § డబ్బురాని విద్య కూడు చేటు.
డబ్బురాని విద్య దరిద్రానికే. § డాబుసరి బావా! అంటే డబ్బులేదే మరదలా! అన్నాడట. ఢిల్లీ రాజైనా తల్లికి కొడుకే.
డబ్బే ప్రధానంగా భావించేవారు డబ్బుకోసం ఏ పనైనా చేయడానికి వెనుకాడరు. § ఢిల్లీ రాజు కూతురైనా పెళ్లి కొడుకుకు లోకువే.
తంగేడు పూచినట్లు. § తండ్రి ఓర్వని బిడ్డను తల్లి ఓరుస్తుంది. § తక్కువగా మాట్లాడడం గొప్ప వారి స్వభావం.
తండ్రి చస్తే పెత్తనం తెలుస్తుంది – తల్లి చస్తే కాపురం తెలుస్తుంది. § తండ్రి వంకవారు దాయాదివారు.
తంతే బూరెల గంపలో పడ్డట్లు. § తక్కువ నోములు నోచి ఎక్కువ ఫలం రమ్మంటే వస్తుందా? § తగిలిన కాలుకే తగులుతుంది.
తక్కువ పెట్టుబడితో సాధ్యమైనంతవరకు ఎక్కువ కాలం నిలిచే పని చేయాలి § తక్కువ వానికి నిక్కులు ఎక్కువ.
తక్కువ సంపాదించే వారికన్నా తక్కువ పొదుపు చేసేవారికి ఆర్థిక సమస్యలు వస్తాయి. § తక్కువగా భుజించు, ఎక్కువ కాలం జీవించు.

తక్షణమే వదిలించుకోవలసిన వినాశకర భావోద్వేగాలు ఏడు.. భయం, అసూయ, అసహ్యం, పగ, పేరాశ, అంధవిశ్వాసం, కోపం.
తగవు తీర్చరా సింగన్నా అంటే దూడ, బఱ్ఱె నావే అన్నాట్ట. § తగినట్టు కూర్చాదురా తాకట్లమారి బ్రహ్మ.
తగవుల మారి తంపి – పుల్లింగాల పిల్లి. § తట్టలో కాపురం బుట్టలోకి వచ్చినట్లు. § తడిసిన వానికి చలేమిటి?
తగిలించుకొనటం తేలిక – వదిలించుకోవటం కష్టం. § తట్టెడు అన్నంతో కడుపు నింపడం సోమరితనానికి మూలం
తడబడుతూ పడే తొలి అడుగులో, పయనిస్తూ సాగే ప్రతిఅడుగులో, అనుబంధం పెంచే బంధం పేరే అమ్మ.
తడి గుడ్డతో గొంతు కోసినట్లు. § తడిక కుక్కకు అడ్డంగానీ, మనిషికి అడ్డమా? § తడిక తోసిన వాడిది తప్పు అన్నట్లు.
తత్త్వజ్ఞాన శోభితుడు సద్గురువు. అతడే బోధ గురువు. § తద్దినానికి తక్కువ – మాసికానికి ఎక్కువ. § తన కంపు తన కింపు.
తద్దినం పెట్టేవానికి తమ్ముడేగా! § తద్దినపు భోజనానికి పిలిస్తే, రోజూ మీ ఇంట ఇట్లాగే జరగాలని దీవించాడట.
తన ఆరోగ్యాన్ని గురించి పట్టించుకునే తీరిక లేనివాడు పరికరాలు సరిగా వుంచుకోలేని కార్మికునితో సమానం.
తన ఆశయాలకు పనిచేయక సన్నగిల్లిన వ్యక్తి ముసలివాడితో సమానం. § తడిసి ముప్పందుము మోసినట్లు.
తన ఆశలకు, శక్తిసామర్థ్యాలకు ఉన్న తేడాను అర్థం చేసుకొన్న వ్యక్తి జాగ్రత్త పడతాడు. § తడిసి గానీ గుడిసె కప్పదు.
తన కంట్లో దూలాలు పెట్టుకుని, పరుల కంట్లో నలుసులు ఎంచినట్లు. § తన కాళ్లకు తానే మొక్కుకున్నట్లు
తన కడుపు పండితే పక్కింటాయన తలనీలాలు సమర్పిస్తానని మొక్కుకుందిట. § తన చావు జగత్ప్రళయం అనుకున్నట్లు.
తన కన్న గొప్పయింటి పిల్లను పెళ్లి చేసుకోవడం తన స్వతంత్రాన్ని అమ్ముకోవడమే. § తన నీడని తానే తొక్కుకున్నట్లు.
తన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వర్తించే వ్యక్తి హక్కులు వాటంతట అవే సంక్రమిస్తాయి.
తన కలిమి ఇంద్రభోగం, తన లేమి లోకదారిద్ర్యం అనుకున్నట్లు. § తనకు కానిది ఎట్లా పోతేనేం?

తనకున్నది ఇతరులకు ఇవ్వడం ద్వారా జాతి సజీవంగా నిలబడుతుంది. § తన తప్పు తప్పు కాదు – తన బిడ్డ దుడుకూ కాదు.
తన కోపమె తన శత్రువు, తన శాంతమె తనకు రక్ష, దయ చుట్టము. §తన ముడ్డి కాకుంటే కాశీదాకా దేకమన్నట్లు.
తన గుణం మంచిదయితే, ఏ వాడలోనైనా కాపురం చేయవచ్చు. § తన పనులు వదలి ఇతరులవి చేసేవాడు మూఢుడు.
తన గురించి తాను తెలుసుకోగలిగిన మనిషి, ప్రపంచంలో మరెవ్వరికీ తెలియజేయటానికి ప్రయత్నం తలపెట్టడు.
తన చుట్టూ జరిగే విషయాలపై అవగాహన వున్నప్పుడే నాయకుడు తన అనుచరులను నడిపించగలడు.
తన నొసటి చెమటతో తిండి సంపాదించుకోవాలని భగవంతుని ఆదేశం. § మానవుడు దురాశ, పేరాశలకు అతీతుడవ్వాలి.
తన పని కానంత వరకు ప్రతివాడు ప్రతివాడితోనూ మంచిగా మాటలాడుతూ అనుకూలంగా ఉంటాడు.
తన బలహీనతలను, అనర్హతలను అంగీకరించడమే ప్రార్థన § తన బాధ్యత నుంచి తప్పించుకొని పారిపోయే వ్యక్తి అల్పుడు.
తన భౌతిక మానసిక బంధాల నుండి బయటపడినప్పుడు మాత్రమే మానవుడు స్వేచ్ఛ, ఆనందం, మానసిక శాంతి పొందుతాడు.
తన మనసును ఎంతెంతగా మంచి విషయాలపై లగ్నం చేసిన మానవునికి అన్ని ప్రయోజనాలు సిద్ధింపగలవు. ఏమీ సందేహం లేదు.
తన యింటితలుపు ఎదురింటికిపెట్టి, తెల్లవార్లూ తనింట్లో కుక్కలు తోలుతూ కూర్చున్నట్లు.
తన విద్యని, నైపుణ్యాన్ని పెంచుకోవడం ద్వారా ఒక మనిషి వ్యక్తిగత స్వేచ్ఛని బలపరచు కోవచ్చు.
తన వృత్తిని పవిత్రంగా, గౌరవంగా భావించే వ్యక్తి ఒక్క క్షణం కూడా సోమరిగా ఉండలేడు.
తన సొమ్ము అల్లం,పరుల సొమ్ము బెల్లం. § స్నేహితులకై తన ప్రాణం పెట్టువానిని మించిన ప్రేమ గల వాడు లేడు.
తన స్వశక్తిపై నమ్మకం లేనివాడు నాస్తికుడు. § తన స్వస్థానంలో ఉండేవాడు ఒక్కడైనా వందమందిని ఎదిరింప గలుగుతాడు.
తన హృదయాన్ని అదుపులో ఉంచుకొన్న వాడే రుషి. § తనకు కాని రాజ్యం పండితేనేం? పండక పోతేనేం?
తనకు అప్రియమైనది ఇతరులకు చేయకపోవటమే ధర్మం, ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించటమే అధర్మం.

తనకు చెడును కలిగించే త్యాగం మంచిది కాదు. § తనకు తాను తృప్తిపడు మానవుడు ఎదగడు. అట్లని దురాశ పనికిరాదు.
తనకు మాలినధర్మము – మొదలు చెడ్డ బేరము లేవు. § తనకు రొట్టె – యితరులకు ముక్క. § తనదాకా వస్తేగానీ తెలియదు.
తనకు లేదని ఏడిస్తే ఒకకన్ను పోయింది — ఎదుటివానికి ఉన్నదని ఏడిస్తే యింకోకన్ను పోయింది. § తనయుల పుట్టుక తల్లి కెరుక.
తనకున్న ధనాన్ని అంతటిని వినియోగించి అయినా భార్యను రక్షించుకోవాలి. § తనది తాటాకు – యితరులది ఈతాకు.
తనకున్నది ఇతరులకు ఇవ్వడం ద్వారానే ఒక జాతి సజీవంగా నిలబడుతుంది. § తనువుల దాహాలు పెదవులకే తెలుసునన్నట్లు.
తనకేమీ తెలియదని గ్రహించలేనివాడు మూర్ఖ శిరోమణి. § తనువు వెళ్లినా దినము వెళ్లదు. § తనువుకు తనువే అర్పణం.
తనను తాను వశపర్చుకోగలిగిన మనిషిని దేవతలు సైతం ప్రభావితం చెయ్యలేరు. § తను రాసిన రాతను తానే మార్చలేడు దేవుడు.
తనను నలిపేసిన పాదానికి పువ్వు అందించే పరిమళమే క్షమ. § తనవారి కెంత వున్నా తన భాగ్యమే తనది.
తనువుల తహతహ తీరేది కాదన్నట్లు. § తనువులు దగ్గరైతే పరువాల పోరు తగ్గుతుందన్నట్లు. § తన్నే కాలికి రోలు అడ్డమా?
తపాలా బిళ్లను చూడు. గమ్యాన్ని చేరే వరకు అది అతుక్కునే ఉంటుంది, § తపోవనాలకు సజ్జనులే ధనం, ఊరు బలగం.
తప్పక గెలుపు కావాలనుకుంటే తీవ్రమైన తపన ఉండాలి. § తప్పు చేయడం పాపమే కాని, దానిని మరుగుపరచడం మహా పాపం.
తప్పు చేశారని ప్రతి ఒక్కరిని ద్వేషిస్తూపోతే ప్రేమించడానికి ఎవరూ మిగలరు. § తనువుల యుద్ధం తనివి తీరదు.
తప్పు చేసినవానికీ, అప్పుచేసిన వానికీ ముఖం చెల్లదు. § తప్పు చేస్తే ఎక్కువ మందలించింది అమ్మయే.
తప్పు లెన్ను వారు తండోపతండాలు. § తప్పు, ఒప్పు దైవ మెరుగును. § తప్పును ద్వేషించు, కాని తప్పు చేసిన వారిని కాదు.
తప్పుడు ఆలోచనలు ఏనాటికైనా తప్పుడు ఫలితాలనే యిస్తాయి. § తప్పులు క్షమించుట వలన ఘనత పెరుగును.
తప్పుడు మార్గాలను అవలంబించే వాళ్లు నాయకులుగా ఉన్నంత కాలం ప్రపంచానికి అపాయం తప్పదు.
తప్పులను ఒప్పుకోవడం — చెత్తని చెదారాన్ని తుడిచి శుభ్రం చేసే చీపురులాంటిది. § తప్పులెన్ను వారు తమ తప్పులెరుగరు.

తప్పులను ఒప్పుకోవడం, సరిదిద్దుకోవడం అందుకు దారితీసిన పరిస్థితిని వివరించడం మంచి లక్షణం.
తప్పులు ఎవరికైనా జరుగుతాయి. వాటిని సరిచేసుకోగలవారే విజ్ఞులు. § తప్పులు చేయనివారు అవనిలో లేరు.
తప్పులైతే అందరు చేస్తారు కాని త్యాగాలు మాత్రం కొందరే చేస్తారు. § తమ కలల సౌందర్యాన్ని నమ్మేవాళ్లదే భవిష్యత్తు.
తమ తప్పులను కప్పి పుచ్చుకొనేవారు ఇతరుల బలహీనతలను వెతుకుతుంటారు. § తల కోసి మొలేసినట్లు.
తమ తప్పులను తాము సూటిగా ఒప్పుకుంటే చాలా సమస్యలు సులువుగా పరిష్కారమౌతాయి.
తమ తమ నెలవులు తప్పిన తమ మిత్రులే శత్రువులగుదురు. § పనిచేయకుండానే పూటపూట భోజనం పొందేవారు దొంగలు.
తమ శరీరాలు వేరు తాము వేరు అని తెలుసుకున్న వారు జ్ఞానులు. § తమ్ముడు తనవాడైనా ధర్మం సరిగా చెప్పాలి.
తమ సోమా జ్యోతిర్గమయ. అజ్ఞానము నుండి నన్ను జ్ఞానమునకు చేర్చుము. § తరతరాల ఆస్తే నిలిచివున్న ప్రశస్తి.
తమకు తాము సహాయం చేసుకోవటం ప్రజలకు నేర్పాలి. § తమలపాకుతో తానిట్లంటే, తలుపుచెక్కతో నేనిట్లంటి.
తమలపాకులో సున్నమంతటివాడు – తక్కువయినా ఒకటే ఎక్కువయినా ఒకటే. § తలగడ కింద తాచుపాములె
తమలోని ఈశ్వర చైతన్యాన్ని మేల్కొల్పటానికి తపన పొందే ప్రతివారూ ప్రార్థనపై ఆధారపడక తప్పదు.
తరగతిలో నేర్చుకొన్న సూత్రాన్ని వాస్తవంలో అమలులో పెట్టి తెలుసుకోవడం ఒక వింత ఉద్వేగాన్ని కలుగజేస్తుంది.
తరగని సిరిసంపదలు వున్నా వంచనతో జీవించేవాడు నీచుడే. § తరువాతి నిమిషం కంటే ఈ నిమిషం మేలైనది.
తల కింద కొరివిలాగా. § తల గురువు స్థానం వహిస్తుంది. అందుకే తలను పాదంతో ఎప్పుడూ తన్నకండి.
తల గొరిగించుకొన్నాక తిథి, వార,నక్షత్రాలు చూచినట్లు. § తల చుట్టం, తోక పగ. § తలచినప్పుడే తాత పెళ్లి.
తల ప్రాణం తోకకు వచ్చినట్లు. § తలంబ్రాలకూ, తద్దినాలకూ ఒకే మంత్రమా? § తలచుకొన్నప్పుడే తలంబ్రాలంటే ఎలా?
తలనెరిసినంత మాత్రాన అతని కెంతో ప్రాపంచిక జ్ఞానం వున్నదని భావించడం ఎంత అవివేకం.

తలపై భారం ఇతరులు పంచుకుంటే తగ్గుతుంది. ఆకలిబాధ, అజ్ఞానబాధ ఎవరికి వారే తగ్గించుకోవాలి. § తలరాత తప్పించుకోలేనిది.
తలమాసిన వాడెవడంటే ఆలి చచ్చినవాడే అన్నట్లు. § తలలో నాలుకలాగా.

తల్లి కడుపు చూస్తే పెళ్ళాం జేబు చూస్తుంది. § తల్లి గర్భము నుండి ధనం తేడెవ్వడు, వెళ్లిపోయెడినాడు వెంటరాదు.
తల్లి గుణం కూతురే బయట పెడుతుంది. § తల్లి గొప్పతనాన్ని చెప్పడానికి ఏ భాషలోని పదాలూ సరిపోవు.
తల్లి చచ్చినా మేనమాముంటే చాలు. § తల్లి చనిపోతే తండ్రి పినతండ్రితో సమానం. § తల్లి లేని పిల్ల – ఉల్లిలేని కూర
తల్లి చస్తే నాలుక చచ్చినట్లు – తండ్రి చస్తే కళ్లు పోయినట్లు. § తల్లి చాటు పిల్ల. § తల్లి చేలో మేస్తుంటే దూడ గట్టున మేస్తుందా?
తల్లి దండ్రులను ఆదరించు, ధర్మాన్ని ఆచరించు. § తల్లి దైవము – తండ్రి ధనం. § తల్లి పారబోసి పిల్ల మీద పెట్టినట్లు.
తల్లి పుట్టిల్లు మేనమామ దగ్గర పొగడినట్లు. § తల్లి పెంచాలి – ధరణి పెంచాలి – అంతేగానీ బయటివారు పెంచుతారా?
తల్లి మాటలు – పినతల్లి పెట్టు. § తల్లి ముక్కు కోసిన వానికి మేనత్త ముక్కు బెండపువ్వు. § తల్లి విషం – పెళ్ళాం బెల్లం.
తల్లి ముఖం చూడని బిడ్డ – వాన ముఖం చూడని పైరు. § తల్లి లేని పిల్ల దయ్యాల పాలు. § తల్లి వంకవారు తగినవారు.
తల్లికి కూడు పెట్టడుగానీ, పిలిచి పినతల్లికి చీరపెడ్తాడట. § తల్లికి కూడు పెట్టని వాడు తగవు చెప్పేవాడా?
తల్లికి తగిన బిడ్డ. § తల్లిగలప్పుడే పుట్టిల్లు – పాలుగలప్పుడే పాయసం. § తల్లిదే వలపక్షం – ధరణిదే వలపక్షం.
తల్లితండ్రులు తిట్టుకుంటూ లేస్తే – పిల్లలు కొట్టుకుంటూ లేస్తారు. § తల్లినన్నా చూపెట్టు – తద్దినమన్నా పెట్టు.
తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా తీసుకోవాల్సింది ఆస్తిపాస్తులు కాదు, మంచి గుణగణాలు.
తల్లిదండ్రులను గౌరవించలేని వాడు దైవారాధనకు అనర్హుడు. § తల్లిని నమ్మినవాడూ, ధరణిని నమ్మిన వాడూ చెడడు.
తల్లిదండ్రులను గౌరవించాలి, సేవ చేయాలి, సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలి. § తాగిన రొమ్మే గుద్దినట్లు.
తల్లిదండ్రులను తల్లడిల్లజేసే పండితుడికన్నా, అండగా వుండి ఉపచారం చేసే పామరుడే మిన్న.
తల్లిని చూచి పిల్లను, దూడను చూచి బర్రెను ఎంచుకోవాలి. § తల్లిని ద్వేషించే మగవాడిని ఏ మహిళ పెళ్లి చేసుకోగూడదు.

తల్లిని మించిన దైవం లేదు. తండ్రి మాటను మించిన మంత్రం లేదు. మాతా, పితా, గురు దైవం. § తాత తిన్న బొచ్చె తరతరాలు.
తల్లీబిడ్డల అనుబంధమే సృష్టిలో గాఢమైనది, నిర్మలమైనది. జీవితంలో దానిని మించినది లేదు. § తాతకు దగ్గులు నేర్పినట్లు.
తల్లులను పిల్లలు అందరికంటే అధికంగా ఆరాధిస్తారు, అసహ్యించుకుంటారు, నిందిస్తారు, ప్రశంసిస్తారు.
తవ్వగా తవ్వగా నిజం తేలుతుంది. § తవ్వి మీద పోసుకున్నట్లు. § తవ్వినా దొరకనిది మొత్తుకుంటే దొరుకుతుందా?
తాకబోతే తగులు కున్నట్లు. § తాగడానికి, జూదాలకు బానిసలైన వారికి ధర్మము, దయ అంటే తెలియదు.
తాగను గంజి లేదు – తలకు సంపంగి నూనెట. § తాగనేరని పిల్లి ఒలక పోసుకున్నదట. § తాడూ లేదు – బొంగరం లేదు.
తాగపోతే నీరు లేదుగానీ ఈద పోయినట్లు. § తాగిన వాడిదే పాట – సాగిన వాడిదే ఆట. § తాడు తెగిన గాలిపటంలా.
తాగినవాడి తప్పుకు తగవు లేదు. § తాగుబోతు తనం అతనికి ఆనందం, భార్యాబిడ్డలకు విషాదం.
తాగుబోతులు, జూదరులకు బానిసలైన వారికి ధర్మము, దయ అంటే తెలియదు. § తాగేవాడే తాళ్ల పన్ను కడతాడు.
తాచుపాము తామసం – జెర్రిగొడ్డు పిరికితనం. § తాటాకు చప్పుళ్లకు కుందేళ్లు బెదురుతాయా?
తాటి చెట్టుకి తేనె పట్టుపడితే ఈతచెట్టుకు ఈగలు ముసిరాయట. § తాటి చెట్టుకింద పాలు తాగినా కల్లే అంటారు.
తాడి తన్నే వాడుంటే తల తన్నే వాడుంటాడు. § తాతలనాడు నేతులు తాగాం, మా మూతులు వాసన చూడండి.
తాను అనుభవనించక మరొకరికి దానం చేయక ఉండే ధనం పరుల పాలవుతుంది. § తాను జెడ్డ కోతి వనమెల్లా చెరచిందిట.
తాను ఎక్కడి నుండి వచ్చాడు, ఎక్కడికి పోతున్నాడు అను విషయం తెలుసుకోవాలి. § తా వలచింది రంభ – తా మునిగింది గంగ.
తాను తవ్విన గోతిలో తానే పడతాడు. § తాను దూర సందులేదు – మెడకో డోలు. § తాను తుమ్మి తానే శతాయుష్షు అనుకున్నట్లు.
తాను తిన తవుడు లేదు – తమ్ముడికి వడియాలు. తానెక్కిన కొమ్మను తానే నరుక్కున్నట్లు. § తానొకటి తలిస్తే దైవమొకటి తలచినట్లు.
తాను నడిచే దారిపైన దృష్టి నిలిపే వాడు తెలివైన వాడు. § తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నట్లు.
తాను మింగేదాన్నీ – తనను మింగేదాన్నీ చూచుకోవాలి. § తాను మునిగింది గంగ. తాను మెచ్చింది రంభ.

తాను మెచ్చ తినాలి – పరుల మెచ్చ నడవాలి. § తాను సర్వజ్ఞుడనని విర్రవీగుతూ తిరిగేవాడు అందరి కన్నా మూర్ఖుడు
తాను సుఖపడక, తన వారిని సుఖపెట్టక డబ్బును దాచే వాడు లోభి. § తాపుల గొడ్డుకు రోలడ్డమా? § తామరాకుపై నీటి బొట్టు లాగా.
తాపసులకు తపస్సు, బ్రహ్మవేత్తలకు వేదము, దుర్మార్గులకు హింస బలాలు. గుణవంతులకు తమ సహనమే బలం.
తామసిక భక్తుడి లక్షణాలు — ప్రగాఢ విశ్వాసం ఉంటుంది, భగవంతుడి నుండి వరాలు పొందటం కోసమే దైవాన్ని ప్రార్థిస్తాడు.
తామసిక భక్తులు, భగవంతుణ్ణి జీవితాంతం కోరికలు కోరుతూనే ఉంటారు. § తింటే అయాసం – తినకుంటే నీరసం.
తార్కిక శక్తిని ఉపయోగించి హేతువాదంతో ఆవేశాన్ని అదుపు చేయాలి. § తింటే గారెలు తినాలి – వింటే భారతం వినాలి.
తాళ్లపాక వారి కవిత్వం కొంత – నా పైత్యం కొంత. § తింటే కదలలేను – తినకపోతే మెదలలేను.
తింటేగానీ రుచి తెలీదు – దిగితేగానీ లోతు తెలీదు. § తిండి కొద్దీ పసరం. § తిండికి ఏనుగు – పనికి పీనుగు.
తిండికి చేటు – మందికి బరువు. § తిండికి తిమ్మరాజు – పనికి పోతరాజు. § తిట్టబోతే అక్కబిడ్డ – కొట్టబోతే బాలింత.
తిండికి ముందు – పనికి వెనుక. § తిండికి మెండు – పనికి దొంగ. § తిండికి వచ్చినట్టా – తీర్థానికి వచ్చినట్టా?
తిండెక్కువైతే తీపరం పెరుగుతుంది. § తిక్కల వాడు తిరునాళ్లకు పోతే ఎక్కా, దిగా సరిపోయిందిట.
తిక్కోడి పెళ్లిలో తిన్నవాడిదే లాభం. § తిట్టితే గాలికి పోతాయి. § తిట్టితే చచ్చేవాడూ – దీవించితే బ్రతికేవాడూ లేడు.
తిట్టిన వాడికి తిట్టున్నర. § తిట్టుకు సింగారం లేదు. § తిట్టే నోరు, తినే నోరు, తిరిగే కాలూ వూరుకోవు.
తినగ తినగ వేము తియ్యనుండు. § తినగల అమ్మ తిండి తీర్థాలలో బయటపడుతుంది. § తినగా తినగా గారెలు చేదు.
తినడానికి తిండి, కట్టుకోవడానికి దుస్తులు, ఉండటానికి ఇల్లు లేకపోవడం, మననెవరూ పట్టించుకోక పోవడమే పేదరికం.
తిననేర్చినమ్మ పెట్ట నేరుస్తుంది. § తినబోతూ రుచులడిగినట్లు. § తినమరిగిన కుక్క ఆవులమరిగిందట.
తినమరిగిన కోడి యిల్లెక్కి కూసింది. § తినమరిగిన ప్రాణం అల్లాడిపోతుంది. § తిని కక్కరాదు – కని పోగొట్టుకోరాదు.
తిని వుండలేక, తాగి బొందలో పడినట్లు. § తినే తినే కూడులో మన్ను పోసుకున్నట్లు. § తిరిగి రైతు – తిరక్క బైరాగి చెడతారు.

తినేది గొడ్డు మాంసం పైగా విభూతి రేఖలు. § తిన్న యింటి వాసాలు లెక్కపెట్టినట్లు. § తిన్నదాని కంటే అరిగిందే బలం.
తిమ్మన్నా! తిమ్మన్నా! నమస్కారం అంటే నా పేరు నీకెలా తెలిసిందన్నది.
తిమ్మిని బ్రహ్మి, బ్రహ్మిని తిమ్మి చేసినట్లు. § తియ్యని ముద్దులకు మురవాలో, అదిరే దెబ్బలకు అరవాలో తెలియటం లేదన్నదట.
తియ్యని రోగాలు – కమ్మని మందులు. § తీవ్రమైన ఆలోచన బుద్ధివికాసానికి తోడ్పడుతుంది.
తిరిగే కాలూ, తిట్టే నోరు వూరుకోవు. § తిరుపతి క్షవరంలాగా. § తిలా పాపం తలా కొంచెం. § తీగ కదిలిస్తే డొంకా కదుల్తుంది.
తీగకు కాయ బరువా? § తీట గలవానికి తోట గలవానికి తీరికుండదు. § తీట పుట్టినవాడే గోక్కుంటాడు.
తీట సిగ్గెరగదు. § తీతువ పిట్టలాగా. § తీపి ఏదంటే ప్రాణం అన్నట్లు. § తీయగా తీయగా రాగం – మూలగ్గా మూలగ్గా రోగం.
తీరు తీరు గుడ్డలు కట్టుకొని తీర్థానికి పోతే, ఊరికొక గుడ్డ వూడిపోయిందట. § తీర్చే వారుంటే ఎన్ని బెట్టులైనా పోవచ్చు.
తీర్థము, స్వార్థము కలిసి వచ్చినట్లు. § తీవ్ర వాదానికి మూలకారణాలను పూర్తిగా నిర్మూలించే మార్గాలు అన్వేషించాలి.
తీసినవాడూ బాగానే వుంటాడు – చూచినవాడూ బాగానే వుంటాడు, ఎదుటివాని మీద పడుతుంది నింద.
తుచ్ఛ విషయాలలో సుఖం లేదు. ప్రశాంత జీవితం చాలా ముఖ్యం. § తుప్పరల పసే గానీ మంత్రాల పస లేదు.
తుచ్ఛమైన కోరికలను తుంచుకోండి. మంచి భావాలు పెంచుకోండి. § తుమ్మితే వూడిపోయే ముక్కు ఎన్నాళ్ళుంటుంది.
తుట్టె పురుగుకు రెక్కలొచ్చినా, ముసలాడికి ప్రాయం వచ్చినా పట్టపగ్గా లుండవు. § తుమ్ము తమ్ముడై చెపుతుంది.
తుమ్మ తోపుల్లో కొత్త కోలాటం. § తుమ్మ దుడ్డు వలె – కాపు కదురు వలె. § తుమ్మల్లో ప్రొద్దుకూకినట్లు. § దుక్కిటెద్దు రంకె.
తుమ్ముకు తమ్ముడు లేడు గానీ ఆవలింతకు అన్న వున్నాడు. § తుమ్మెదలాడితే వాన తప్పదు.
తురక లేని వూళ్లో దూదేకుల సాయిబే ముల్లా. § తులము నాలుకకు తొంభై రుచులు. § తృప్తి గలవాడే ధనవంతుడు.
తులలో వానకు ధరణి పండును. § తులువ నోటికి ఉలవపప్పు. § తులసి కోటలో దురదగొండి మొలచినట్లు.
తులసివనంలో గంజాయి మొక్కలాగా. § తూనీగలాడితే తూమెడు వర్షం. § తూర్పున ఇంద్రధనుస్సుకు దుక్కిటెద్దు రంకె వేస్తుంది.

తృప్తి, బ్రహ్మానందం చేయిచేయి పట్టుకొని నడుస్తాయి. § తృప్తిని మించిన సంపద, ఓర్మికి మించిన మంచి గుణాలు లేవు.
తృప్తిలోని మంచి గుణాన్ని విశ్వమంతటా వ్యాపింపజేయటానికి వీలుగా ధనికులు కూడబెట్టే విధానానికి స్వస్తి పలకాలి.
తృష్ణ రాహిత్యం వల్లనే దుఃఖరాహిత్యం కలుగుతుంది § తెంపుల నీళ్లు – చిల్లుల కడవ. § తెగువ దేవేంద్ర పదవి.
తెగించి దానం చేస్తా తేరా పిడికెడు రాళ్లు అన్నాడట. § తెగించినవాడికి తెడ్డే లింగం. § తెగిన వేలుమీద ఉచ్చకూడ పోయడు.
తెగేదాకా లాగరాదు. § తెడ్డుండగా చెయ్యి కాల్చుకున్నట్లు. § తెడ్డుకేమి తెలుసు వంట రుచి? § తెగితే లింగడు రాయి.
తెలఘాణ్యపు టెక్కు – నియోగపు నిక్కు. § తెలియక పొరపాట్లు చేయటం కంటే ప్రశ్నించి తెలుసుకోవటం మేలుకదా.
తెలియని దానిని తెలిసినట్లు నటించకు. § తెలివి ఒకరి సొత్తా! § తెలివి తక్కువ – ఆకలెక్కువ.
తెలియని వస్తువు విషయమై కలిగే భయమే మతానికి మూలం. § తెలియని దయ్యంకన్నా తెల్సిన దయ్యం మేలు.
తెలియని వస్తువు విషయమై కలిగే భయమే మతానికి మూలము. § తెలివైనవాడికి చిటికెల సంకేతం చాలు.
తెలియనిది అడిగితే బయటపడే అజ్ఞానం కొద్ది సేపే. అడగక పోతే జీవితాంతం అజ్ఞానమే.
తెలివికి తల లేకపోయినా, భోజనానికి పొట్ట వుంది. § తేరగా వచ్చింది తెగ తిన్నట్లు. § తేరగా వచ్చింది వూరికే పోతుంది.
తెలివైన వాడు ముందుగా తన కష్టాలనుంచి బయటపడటానికి, తరువాతనే విజయం కోసం ప్రయత్నిస్తాడు.
తెలివైనవాడు ఇతరుల తప్పులను చూసి తనవల్ల తప్పులు జరగకుండా జాగ్రత్త పడతాడు.
తెలిసిన జ్ఞానం నుండి తెలియని జ్ఞానాన్ని తెలుసుకోడానికి కృషి చేస్తుంది జీవితం. § తేర గుర్రం – తంగేడు బరిక.
తెలిసే వరకే బ్రహ్మవిద్య – తెలిసిన తర్వాత కూసు విద్య. § తెలుగు నాట భక్తిరసం తెప్పలుగా పారుతుంది.
తెల్లనివన్నీ పాలు –నల్లనివన్నీ నీళ్లు అనుకున్నట్లు. § తెల్లవారితే ఎల్లవారల బ్రతుకులూ ఒక్కటే.
తెల్లవారితే చూడు ఎల్లయ్య బతుకు. § తేనె పోసి పెంచినా వేపకు చేదు పోదు. § తేనెటీగల పని తీరుబడి లేని పని.
తేలు కుట్టిన దొంగలాగా. § తేలు తేలండీ! అని అరిస్తే మొగాళ్లను పిలవ్వే అన్నాట్ట. § తొలి ఏకాదశికి తొలి తాటిపండు.

తేలు మాదిరి కుట్టటం – బల్లి మాదిరి అణగటం. § తేలుకు పెత్తనం ఇస్తే తెల్లవార్లూ తెగ కుట్టిందట.
తేలువలె కుట్టినట్లు. § తేలేనయ్యకు తిండి మెండు. వండలేనమ్మకు వగలు మెండు. § తొలకరి వాన మొలకలకు తల్లి.
తొండ ముదిరితే ఊసరవెల్లి. § తొందరకు ఆలస్యం తోడు. § తొందరగా రమ్మంటే, తాలింపు వేసి వస్తానన్నట్లు.
తొందరపాటు, ఆవేశం ఎన్నో అనర్థాలకు దారి తీస్తాయి. § తొత్తు కింద బడి తొత్తులాగా. § తొత్తులా పనిచేసి దొరలా అనుభవించాలి.
తొలకరి జల్లులు – ఆశల మొలకలు. § తొలకరిలో చెరువు నిండినా – తొలిచూలు కొడుకు పుట్టినా లాభం.
తొలి విజయం సాధించాక నిర్లక్ష్యం పనికిరాదు. రెండవసారి అపజయం ఎదురైతే, మొదటివిజయం బూటకం అంటారు.
తోక తెగిన నక్కలాగా. § తోక ముడుచుకొన్నట్లు. § తోకతో నారాయణా అన్నట్లు. § తోడేలును గొర్రెలకు కాపుంచినట్లు.
తోచీ తోచనమ్మ తోడికోడలు పుట్టింటి కెళితే – అదీ తోచనమ్మ అత్తారి పుట్టింటికి పోయిందట.
తోట మీద వారికి, పీట మీద వారికి మొగమాట ముండదు. § తోటకూర నాడైనా చెప్పవైతివే అమ్మా!
తోటి ప్రాణులపై జాలి, అభిమానాలు చూపలేకపోతే రోజూ చేసే దైవప్రార్థన దండగ. § తోరణం కట్టగానే పెళ్లయినట్టా?
తోటివారి సంక్షేమం కోసం మనిషి ఎంతగా పాటు పడతాడో సరిగ్గా ఆ మేరకే అతడు గొప్పవాడు అవుతాడు.
తోటివారు తనపై విసిరిన ఇటుకలతో గట్టి పునాదిని నిర్మించుకునే వాడే సృజనాత్మకత గల మనిషి.
తోడులేక రాచపీనుగ వెళ్లదు. § తోరణం కట్టినింట్లో తగవు పనికిరాదు. § తోలు కొరికే వాడు పోతే ఎముక కొరికే వాడు వస్తాడు.
తోలు తీయకుండానే తొనలు మ్రింగినట్లు. § త్యాగం అన్నది శాసనంతో రాదు. స్వార్థం శాసనంతో పోదు.
త్యాగం కొరకు త్యాగం చేయడం కష్టమే, కానీ సేవ కొరకు త్యాగం చేయడం సులభం. § దగ్గరకు వస్తే ఎగ్గు లెంచినట్లు.
త్యాగమూర్తులకు ఆదర్శాలుంటాయి. ఇతరులకు కోరికలంటాయి. § దంపుళ్ల పాటకు దరిద్రం లేదు.
త్రికరణశుద్ధి అంటే మంచిమనసు, మంచిఆలోచన, మంచిపని. § త్రికరణశుద్ధిలేని సాధన బూడిదలో పోసిన పన్నీరులా వ్యర్థం.
దంచలేనమ్మ ఊదూది చూచిందట. § దంచేదొకరైతే ప్రక్కలెగరేసే వాడింకొకడు. § దంపినమ్మకు బొక్కిందే దక్కుదు.

దండించేదాత లేకుంటే, తమ్ముడు చండప్రచండుడు. § దండుగలో దండుగ. § దంపినందుకు బొక్కిందే కూలి.
దండన విధించకపోతే బలవంతులు బలహీనులను మింగి వేస్తారు. అదే చిన్నచేపను పెద్ద చేప మింగే న్యాయం.
దక్కిన అవకాశాన్ని మనం ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టకూడదు. § దగ్గర వాళ్లకే నిక్కు లెక్కువ. § దగ్గరకు పిలిచి నీ కన్ను గుడ్డి.
దగ్గూ, గజ్జీ దాచినా దాగవు. § దత్తత మీద ప్రేమా? దాయాది మీద ప్రేమా? § దప్పిక కొన్నప్పుడు బావి తవ్వినట్లు.
దమ్మిడీ ఆదాయం లేదు క్షణం తీరికలేదు. § దమ్మిడీ పెళ్లికి ఏగానీ బోగం మేళం. § దయ్యం పట్టినప్పుడే చెప్పుతో కొట్టాలి.
దయ, మర్యాదలు సాధారణవ్యక్తిని ఉన్నతునిగా చేస్తాయి. అవి లేకపోతే ఉన్నతుడు సాధారణవ్యక్తి అవుతాడు.
దయగల అంతఃకరణం కనులకు కనిపించే స్వర్గం § దయగల హృదయమే భగవన్నిలయం. § దయ్యాలతో చెలిమి చేసినట్లు.
దయతో కూడిన మాటలు విమానాలలో కుర్చీలు. అవి లేకపోయినా గమ్యాన్ని చేరవచ్చు, ఉంటే ప్రయాణం సుఖమయం.
దయలేని అత్తకు దణ్ణం పెట్టినా తప్పే – లేకున్నా తప్పే. § దయాగుణం అధికంగా వున్న వారికి దేవతలు సైతం నమస్కరిస్తారు.
దయాశీలత, ఓపిక కల్గిన కరుణకు కేంద్రం. కరుణ అన్ని హృదయకవాటాలను తెరిచే మంత్రభరిత తాళపు చెవి.
దరిద్రానికి మాటలు హెచ్చు – తద్దినానికి కూరలు హెచ్చు. § దరిద్రానికి మించిన బాధ లేదు.
దరిద్రుడి చేనుకు వడగండ్ల వాన. § దరిద్రుడికి అంటనప్పుడు ఆముదం రాచినా అంటదు. § దరిలేని బావి – వితరణలేని ఈవి.
దరిద్రుడికి ఏరేవు కెళ్లినా ముళ్లపరిగే. § దరిద్రుడికి పిల్లలెక్కువ. § దరిద్రుడు తలగడుగబోతే వడగండ్ల వాన కురిసిందట.
దరిద్రుడు, రోగి, మూర్ఖుడు, దేశాంతర వాసి, నిత్యసేవకుడు– వీరు బ్రతికివున్నా మరణించినట్టే.
దరిద్రునికి దైవమే తోడు. § దరిద్రునికి లోకమంతా శూన్యమే. § దాగబోయిన చోట దయ్యాలు పట్టుకున్నట్లు.
దర్జీవానిని చూస్తే సాలెవానికి కోపం. § దళారులకు డబ్బు ఇవ్వవద్దు. ఖర్చులు తగ్గించుకో. § దశ వస్తే దిశ కుదురుతుంది.
దశకొద్దీ దొరికాడు దిసిమొల మొగుడు. § దశకొద్దీ పురుషుడు – దానం కొద్దీ బిడ్డలు. § దశ దానాలకూ తోటకూర కట్టే.
దశపుణ్య కర్మలు:1 దానం. 2 శీలం. 3రూపం. 4 గౌరవం. 5 సేవ. 6 పుణ్యదానం. 7 పరుల పుణ్యంతో నేర్చుకోవటం.

దాంపత్యంలో ఇచ్చి పుచ్చుకునే సుఖాన్ని మించిన రుచి ప్రపంచంలో మరొకటి వుండదు. § దాగబోయి తలారి యింట్లో దూరినట్లు.
దాచిపెట్టిన జ్ఞానం నిరుపయోగం కావడమే గాక ప్రజలను పీడించడానికి సాధనమౌతుంది.
దానం చేయడం ద్వారా హృదయ విశాలాన్ని పెంచుకో. § దిక్కు లేని వారికి దేవుడే దిక్కు. § దిగంబర సన్యాసికి చాకలెందుకు?
దానం చేయడానికి నీకు అవకాశమిచ్చిన బీదవానికి నీవు కృతజ్ఞుడనై యుండు. § దీని వల్ల నాకు ఏమి లాభం అని ప్రశ్నించుకో.
దానం చేయని చెయ్యి – కాయలు కాయని చెట్టూ ఒక్కటే. § దానం చేయాలంటే, ధనమొక్కటే కాదు. దానగుణం కూడా వుండాలి.
దానం చేస్తున్నాననే అహాన్ని విడిచి దానం చేయడం నేర్చుకోవాలి. § దారం లేని సూదిని దయ్యం మెత్తుకుపోతుంది.
దానంతో మిత్రుని సంతృప్తిపరచాలి.యుద్ధంలో శత్రువును, అన్నపానీయాలతో భార్యను జయించిన వారి జీవితం సఫలమైనట్లే.
దానాలలోకెల్లా విద్యాదానం శ్రేష్ఠం. § దానాలు అన్నిటిలో వేదజ్ఞాన దానం ఎక్కువ శ్రేష్టమైనది. § దాయాది వుంటే నిప్పెందుకు?
దారిద్రమే బలహీనత. § దారిద్ర్యం, రోగం, దుఃఖం వంటివి పూర్వజన్మలో మనం చేసిన వాటికి ప్రతిఫలాలే.
దారిద్ర్యం మనిషిని స్థంభింపజేస్తుంది. అది మృత్యువుతో సమానం. § దారిద్ర్యరేఖకు దిగువనగల పేద ప్రజలకు మేలు చేయాలి.
దారిన దొరికింది ధర్మానికి పోయింది. § దారినపోయే తద్దినాన్ని పిలిచి నెత్తి కెక్కించుకున్నట్లు. § దింపుడు కళ్లం ఆశ.
దారినిపోయే శనీశ్వరాన్ని పిలిచి పీట వేసినట్లు. § దాలి గుంటలో కుక్క మాదిరి. § దిగితే గానీ లోతు తెలియదు.
దావాలపై వ్యామోహం వల్ల ధనం దండగ అవుతుంది. § దాసరిపాట్లు దైవాని కెరుక. § దాసుని తప్పు దండంతో సరి.
దిగులు వల్ల రూపము, బలము, జ్ఞానము నాశనమవుతాయి. § దిన దిన గండం నూరేళ్లాయుష్షు. § దీపావళికి దీపమంత చలి.
దినబత్తెం దివిటీ వెలుగు. § దినమూ చచ్చేవాడికి ఏడ్చే దెవరు? § దివిటీ ముందు దీపం పెట్టినట్లు. § దీపం ముడ్డి కిందనే చీకటి.
దీనులను ఆదుకోటానికి మహాత్ముడే రావాలా? మానవుడయితే చాలు. దీనిని గూర్చి ఎవరిని అడగగలను?
దీపం ఆరిన తర్వాత దినుసంతా ఒక్కటే. § దీపం ఉండగానే యిల్లు చక్కబెట్టుకోవాలి. § దీపం పేరు చెబితే చీకటి పోతుందా?
దీపావళికి వర్షాలు ద్వీపాంతరాలు దాటుతాయి. § దుంగ దించి బండ నెత్తుకొన్నట్లు. § దుఃఖాలకు ప్రధాన కారణం భయమే.

దుఃఖం అంతా ఇతరుల ఆధీనంలో సుఖమంతా తన అధీనంలో ఉంటుంది. § దురాశ దుఃఖానికి దారి తీయును.
దుఃఖానికి మూలం అజ్ఞానమని మనకు వేదాంతాలు చెపుతున్నాయి. § దున్నకుండా చల్లితే కొయ్యకుండా పండినట్లు.
దుక్కి చాలని చేనుకు ఎరువు ఎంత పెట్టినా వట్టిదే. § దుక్కి దున్నితేనే భూమికి శాంతం. § దున్నగలిగేవాడికే ధరణి దీవెన.
దుక్కి వుంటే దిక్కు వుంటుంది. § దుక్కికాని చేను తాలింపులేని కూర. § దుక్కికొద్దీ పంట – బుద్ధి కొద్దీ సుఖం.
దుక్కిటెద్దు చావు పక్కలో పెళ్ళాం చావు వంటిది. § దుత్తకు పాల రుచి తెలుసా? § దున్న గలిగితేనే మన్ను ముట్టుకోవాలి.
దున్నకుండా ఉంచితే బంగారుభూమిలోనైనా త్వరలోనే కలుపు మొక్కలు పెరిగిపోతాయి.
దున్నటం ఎవడైనా దున్నుతాడు – పంట పండించేవాడే కావాలి నాకు అంటుంది భూమాత.
దున్నపోతు ఈనిందంటే దూడను కట్టేయమన్నట్లు. § దున్నపోతు మీద వాన కురిసినట్లు. § దుష్టునికి దూరంగా వుండు.
దున్నబోతే దూడల్లో మేయబోతే ఎడ్లలో. § దున్నుతూ వుంటే నాగళ్లు – పారుతూ వుంటే నీళ్లు. § దున్నే ఎద్దునే పొడిచేది.
దున్నేవాడు లెక్కలేసుకుంటే నాగలికూడా మిగలదు. § దున్నేవానికి దడవనా తొక్కేవానికి వెరవనా అన్నదట.
దుబారా ఖర్చు చేసే మనిషికి దారిద్ర్యం తప్పదు. § దుర్గుణాలలో అప్పులపాలవడం మొదటిది. అబద్దాలాడటం రెండవది
దుబారా తిండికి తూమెడు. § దూరంగా వున్నప్పుడు భయపడడం, దగ్గరగా వస్తే ధైర్యంగా ఉండడం గొప్పవారి లక్షణం.
దుర్జనుడు తాచుపాముకంటి వాడు. అతనికి దూరంగా వుండాలి. § దుర్బలశరీరం బుద్ధిని బలహీనపరుస్తుంది.
దుర్మార్గానికి తండ్రి బద్ధకం. § దుర్మార్గునికి పరుల హితోపదేశము చేదుగా వుంటుంది. § దుష్టులతో స్నేహం తగదు.
దుష్ట సంకల్పములచేత వ్యక్తి దుఃఖితుడగును. § దుష్టుడ్ని కూడా క్షమించి ప్రేమించడమే సత్యాగ్రహం.
దుష్టుణ్ణి మనం క్షమించవచ్చు. కాని దుష్టగుణాన్ని ధిక్కరించడంలో ఏ మాత్రం మినహాయింపు పనికిరాదు.
దుష్టుల చరిత్రలను వినగోరువాడే నిజమైన దుష్టుడు. § దూకు దూకుమనే వాళ్ళేగానీ, దూకే వాడు ఒక్కడూ లేడు.
దుష్టుల చేతికి నీతిశాస్త్రం అనే ఆయుధం చిక్కిందంటే ఇక వారు పిశాచాలయినట్లే. § దుస్తులు మనిషిని తీర్చి దిద్దుతాయి.

దుస్తుల విషయంలో సాదాగా, ఆహారం విషయంలో మితంగా ఉండాలి. § దేవర చిత్తం – దాసుడి భాగ్యం.
దూరదృష్టి వున్న వాడే సరైన భవిష్యత్తును ఎంచుకుంటాడు. § దూరదృష్టి వున్నవారు అనుకున్నది సాధిస్తారు.
దూరపు కొండలు నునుపు. § దూరాన ఉన్న మిత్రులు అక్షాంశాలు, రేఖాంశాలు. వాళ్లు ప్రపంచాన్ని విశాలంగా చూపుతారు.
దూషించడం వల్ల ఏ పనీ జరగదు. § దూస్తే దోసెడు – ఊదితే హుళక్కి. § దేవర తలిస్తే దెబ్బలకు కొదువా?
దృఢమైన జాతికి మూడు లక్షణాలు— తమ విజయాల పట్ల సామూహిక ఆనందం, ఐకమత్యం, పనిని సామూహికంగా చేయడం.
దెబ్బకి దెయ్యం వదులుతుంది. § దెబ్బకొడితే దేవేంద్రలోకం కనబడాలి. § దేవుడు వరమిచ్చినా, పూజారి వరమీయదన్నట్లు.
దెయ్యం కూడా తన స్వార్థ ప్రయోజనం కోసం నీతి ప్రవచనాలను పేర్కొనవచ్చు. § దేవుడు ఇచ్చన కమ్మని బంధం అమ్మ.
దేనికీ చలించకుండా, బాధపడకుండా ఉండడమే స్వతంత్రం. § దేవాంతకుడికైనా పాండవ వనవాసం తప్పకపోవచ్చు.
దేనిచేత ఈ భూమి ధరింపబడుచున్నదో అదియే ధర్మము. § దేనినీ ఆశించకు § దేవతలకు దుమ్ము – రాక్షసులకు మన్ను.
దేవతాకారంలో ఉన్న రాయినయినా పూజించాలి, ఎలాంటి మనిషినైనా అవమానించకుండా ఉండాలి.
దేవాదిదేవుడైన భగవంతుడు జ్ఞాన, బల, ఐశ్వర్య, కీర్తి, సౌందర్య, వైరాగ్యాల నిధానం. § దేశంలో జ్ఞానదీపాన్ని వెలిగించాలి.
దేవుడని మ్రొక్కితే దయ్యమై పట్టినట్లు. § దేవుడనే భావం మనుషులు సృష్టించిందే. అందరు దేవుళ్లు అలా సృష్టించబడ్డవాళ్ళే.
దేవుడి పెండ్లి కందరూ పెద్దలే. § దేవుడు ప్రాథమిక మానవుని బుర్రలో రేకెత్తిన భావమే. § దేవునికి చూపులు – మనకి మేపులు.
దేవుడు గురువు రూపంలో వస్తాడు § దేవుడు తలిస్తే సంపదలకు కొదవా? § దేవుడు మీకు గొప్ప హృదయం నిచ్చినాడు.
దేవుడు వరాలూ,శాపాలూ ఇవ్వడు, అవకాశాలే ఇస్తాడు. వాటిని మార్చుకోవటం నీ చేతుల్లోనే ఉంది.
దేవుడు, గురువు, ధర్మం లేవు అనే వాడిని నమ్మకూడదు. § దేవుడొక్కడే అని చాటి చెప్పండి. § దేవునికి ముడుపు – దయ్యానికి దెబ్బ.
దేవుణ్ణి దర్శించాలంటే మానవసేవ చెయ్యి, దేవుణ్ణి చేరాలంటే దారిద్ర్యాన్ని అనుభవించే దరిద్రనారాయణులకు సేవ చెయ్యి.

దేశ శాంతిభద్రతలను నాశనం చేసేందుకు శత్రుదేశాలు ప్రయోగించే ఉన్మాదులే ఉగ్రవాదులు(టెర్రరిస్టులు)
దేశం ఏరంగంలో ప్రగతి సాధించినా దాని ఫలితాలు అందరికీ సమానంగా దక్కాలి. అప్పుడే ప్రగతిని గుర్తిస్తాం.
దేశం కోసం పనిచేస్తూ మరణించాలనేదే నా కోర్కె § దేశం చక్కగా ఉంటే ప్రపంచం శాంతియుతమై తులతూగుతుంది.
దేశం నాకేమిచ్చింది అని బాధపడకుండా, దేశానికి నేనేమి చేయగలనని ఆలోచించే వాడే నిజమైన దేశభక్తుడు.
దేశంలో చేనేత వస్త్రాలకంటె అందమైన వాటిని చూడలేము. ఉన్నత హస్తకళా కౌశలాన్ని యివి ప్రదర్శిస్తాయి.
దేశంలో శీఘ్రంగా పారిశ్రామికీకరణ జరగాలి. అప్పుడే ప్రజల జీవన ప్రమాణం తగినంత పెరిగి దారిద్ర్యం రూపుమాస్తుంది.
దేశంలో స్త్రీలు ఆరుబయట, అర్ధరాత్రి కూడా నిర్భయంగా తిరగగల్గినప్పుడే మనకు సంపూర్ణ స్వాతంత్ర్యం లభించినట్లు అనుకోవాలి.
దేశఅభివృద్ధి అంటే అద్దాల మేడలు, రంగుల గోడలు నిర్మించడం కాదు. పౌరుని నైతికాభివృద్దే నిజమైన దేశాభివృద్ధి.
దేశప్రజలకు ముందు సమకూర్చవలసినవి అన్నవస్త్రాలు. § దేశసంపదకూ, సంస్కృతికి మూలస్థంభం రైతే.
దేశభక్తి అంటే దేశాన్ని ప్రేమించడం కాదు. దేశంలోని అన్నార్తులను ఆదుకోవడమే.
దేశసేవయే దైవసేవ. § దేశానికి కళంకం తెచ్చేపనులు చేసేవారు జీవించడానికి కూడా అర్హులు కారు.
దేశానికి స్వాతంత్ర్యం వస్తే వ్యక్తులందరికి స్వాతంత్ర్యం వచ్చినట్లే. § దేశాన్ని అభిమానించేవాళ్లు మాత్రమే దేశాన్ని అభివృద్ధి చేయగలరు.
దేశాన్ని ఉన్నత స్థితికి తీసుకొని వెళ్లగలిగేది ఆ దేశ ప్రజలే. § దైవాజ్ఞను పాటించినప్పుడే దైవానుగ్రహమునకు పాత్రులవుతారు.
దేహాభిమానం కంటె ఆత్మాభిమానం పెంచుకొనుట మంచిది. § దేహి అంటే నాస్తి అనరాదు. § దొంగకు దొంగబుద్ధి – దొరకు దొరబుద్ధి.
దైవ మార్గంలో పయనించేందుకు మూడు వదులుకోవాలి 1 సిగ్గు 2 భయం 3 ద్వేషం. § దైవాన్ని నమ్మి చెడినవాడు లేడు.
దైవం నీకు దూరంగా లేడు. అతను లేని చోటంటూ ఏదీ లేదు. నీ ఆత్మనేత్రం తెరుచుకోనందున చూడలేక పోతున్నావు.
దైవం యిచ్చినది తరగదు. మానవుడు యిచ్చునది నిలువదు. § దైవత్వంలేని మానవుడు సంపూర్ణుడు కాదు.

దైవత్వాన్ని గుర్తించే వాడు మొట్ట మొదట తన మానవత్వాన్ని గుర్తించాలి. దైవబలం మహాబలం. § దొంగకు దొరికిందే చాలు.
దైవశక్తి కంటె పాతివ్రత్య మహిమ గొప్పది. § ద్వేషంతో ద్వేషాన్ని జయించలేము § ద్వేషమే మరణం
దైవాన్ని నమ్మి ధర్మాన్ని ఆచరించండి. § దైవాన్ని విశ్వసించండి. పూజించండి. కష్టాలకు భయపడకండి.
దొంగ చేతికి తాళ మిచ్చినట్లు. § దొంగండీ అంటే ముక్కు కరుస్తాడేమో జాగ్రత్త అన్నాడట. § దొంగకు తేలు కుట్టినట్లు.
దొంగకు తోడు – దొరకు సాక్షి. § దొంగకు తోడు దొంగ. § దొంగకు దొంగ సహవాసం. § దొరల చిత్తం – చెట్టు నీడ నిలకడ లేనివి.
దొంగగడ్డి మేసే గొడ్డయినా కట్టుకొయ్య వద్దకు రాక తప్పదు. § దొంగతనానికి పోతూ డోలు చంకన పెట్టుకుని పోయినట్లు.
దొంగను దోస్తే దాదూ లేదు – ఫిర్యాదూ లేదు. § దొంగపోటు కంటే లింగ పోటెక్కువయిందిట. § దొరబిడ్డ అయినా ఒకనికి పెండ్లామే.
దొంగల సొమ్ము దొరలపాలు. § దొంగల సొమ్ము పరులపాలు. § దొంగలందరూ దుష్టులు కారు – దుష్టులందరూ దొంగలే.
దొంగలు పడ్డ ఆరునెలలకు కుక్కలు మొరిగినట్లు. § దొంగలూ దొంగలూ కలిసి వూళ్లు పంచుకున్నట్లు.
దొంగవాడి దృష్టి మూటమీదనే. § దొంగవాని తల్లికి ఏడుపు భయం. § దొంగాడి పెళ్ళాం ఏనాటికైనా ముండమోపే.
దొంగిలించపోతే మంగలం దొరికిందట. § దొందూ దొందే. § దొడ్డివాకిట దయ్యాన్ని తరిమితే, తలవాకిట వచ్చి నిల్చింది.
దొడ్డెడు గొడ్లను దొంగలు తోలుకుపోతే గొడ్డు గేదే శ్రీమహాలక్ష్మి. § దొరకని పూలు దేవునికర్పణం.
దొరికితే దొంగ – దొరకకపోతే దొర. § దొరికిన దానితో తృప్తిపడువాడు భాగ్యవంతుడు.
దోచుకుపోయినవాడు దొర – దొరికినవాడు దొంగ. § దోసకాయ తిన్న కడుపూ, దొంగలు దోచిన యిల్లూ ఒక్కటే.
దోసెడు కాంతులు – వెన్నెల వూసులు. § దౌర్భాగ్యపు దామోదరుడు. § దౌష్ట్యాన్ని ద్వేషించాలి గానీ, దుష్టుణ్ణి కాదు.
ధన మూలం ఇదమ్ జగత్ కంటె ధర్మం మూలం ఇదమ్ జగత్ అని తెలుసుకో. § ధరణికి గిరి భారమా?
ధన, కనక, వస్తు, వాహనాదులు కావాలని అభిలషించడమే దుఃఖానికి హేతువు. § ధనియాల జాతి వాళ్లలాగా.
ధనం కొరకు ఏడ్చుట కంటె దైవం కొరకు విచారించు. § ధనం పుచ్చుకొనేటప్పుడు ఉన్న ఆనందం యిచ్చేటప్పుడు కూడా వుండాలి.

ధనం మనుషుల్ని సృష్టించదు. మనుషులే ధనాన్ని సృష్టించారు. § ధనం ముఖ్యం కాదు. గుణం ముఖ్యం. ధనంకంటె శీలం గొప్పది.
ధనం విలువ తెలియాలంటే అప్పు తీసుకోండి, తెలుస్తుంది. § ధనమెచ్చిన మదమెచ్చును. మదమెచ్చిన దుర్గుణంబుల్ హెచ్చును.
ధనం, అధికారం, ఆడంబరాల పట్ల గురుత్వం చూపటం మొదలైతే నీ పతనం ప్రారంభమవుతుంది.
ధనం, ఆహారం, కాలం వృధా చేయకండి. § ధనంకంటె శీలం గొప్పది. § ధనమొస్తే దాచుకోవాలి – రోగమొస్తే అమ్ముకోవాలి.
ధనంపోతే తిరిగి సంపాదించవచ్చు, కాని మనిషి పోతే తిరిగి సంపాదించలేము. § ధర తక్కువ బంగారానికి వన్నెలెక్కువ.
ధనము వాడితే తరిగిపోతుంది. విద్య, విజ్ఞానము వాడితే వృద్ధి పొందుతాయి. § ధరించే ఎరువున్నా భరించే పొరుగులేదు.
ధనవంతుడివి కావటానికి రెండు మార్గాలు ఉన్నాయి. నువ్వు కోరుకున్నవన్నీ పొందటం, ఉన్నవాటితో తృప్తి చెందటం.
ధనవంతునికి పరాయివారైనా బంధువులే, దరిద్రునకు తనవారైనా శత్రువులే. § ధనాగారానికి తాళపు చెవి లాంటిది ప్రార్థన.
ధనానికి రెండే ప్రయోజనాలున్నాయి. అవి – ఒకటి ఇతరులకు దానం చెయ్యడం, రెండు తాను అనుభవించడం.
ధనాన్ని – దైవ సంబంధ కార్యాలకు, సాధు సత్పురుషుల సేవల నిమిత్తం, దానాలకు సద్వినియోగం చేయండి.
ధనాన్ని చూసి దరిచేరే బంధువులు, అందాన్ని చూసి కలిగే ప్రేమ, అవసరం కోసం కలుపుకునే స్నేహం, శాశ్వతం కావు.
ధనాన్ని తిండి, గుడ్డ, ఇల్లు, దైవసేవ, సాధుసేవ, బీదలసేవలకు వినియోగించాలి. § ధరణికంటె ఎక్కువ భారాన్ని మోసేది అమ్మ.
ధనాన్ని దైవంగా కొలిచే వారిని అదే దెయ్యమై పీడిస్తుంది. § ధర్మం మానవ జీవితపరమార్థం. మతం లక్ష్య సిద్ధికి మార్గం.
ధనాన్ని సంపాదించడంలో, సంపాదించిన దానిని రక్షించడంలో, ఖర్చుచేసేటప్పుడు దుఃఖమే. § ధరకు దొర ఎవడు?
ధనికుడిగా ఉన్నప్పటికీ గర్వం లేకుండా ఉండటం సులభమే. కాని పేదవానిగా ఉండి సణుగుకోకుండా ఉండటం కష్టం.
ధర్మం ఆది,అంత్యములు లేనిది. మతం ఆది అంత్యములు కలది. § ధర్మం తనకు తానే వారసురాలు, అధికారి. దానికున్నదే సమ్మతి.
ధర్మం తప్పితే జగత్ ప్రళయం తప్పదు. ఈ విశ్వమంతా దేన్ని అనుసరించి నడుస్తుందో అదే ధర్మం.
ధర్మం దైవదత్తమైన విజ్ఞానం. మతం మానవ నిర్మితం. § ధర్మం లేని రాజనీతి ఉరితాడని గ్రహించాలి. అది ఆత్మనాశనం చేస్తుంది.

ధర్మపీఠంపై కూర్చుని సత్యం పలకని వాడిని తక్షణమే వదిలి వేయాలి. § ధైర్యం నశించినప్పుడు సర్వమూ నశిస్తుంది.
ధర్మబుద్ధి కలవాడు పరస్త్రీలను తల్లివలె, పరధనాన్ని మట్టి పెళ్లవలె, సర్వజీవాలను తన వలె చూస్తారు.
ధర్మము మానవుని మాధవునిగా చేస్తుంది. మతం మానవుని మహాత్మునిగా చేస్తుంది. § ధూపం వేస్తే పాపం పోతుందా?
ధర్మశాస్త్రాలు, స్మృతులు వేదాలలోని విషయాలనే సంగ్రహంగా బోదిస్తాయి కాబట్టి అవి కూడా వేదాలకు సమానమైనవే.
ధర్మానికి చీర యిస్తే, యింటికి వెనక్కి వెళ్లి మూర వేసిందట. § ధైర్యం లేని రాజు – తెలివి లేని మంత్రి.
ధర్మానికి లోపం కలిగితే మాధవుడు మానవుడవుతాడు. ధర్మం ఆచరిస్తే మానవుడు మాధవుడవుతాడు.
ధర్మానికిపోతే కర్మ చుట్టుకొన్నట్లు. § ధర్మో రక్షతి రక్షితః. § దాక్షీకపు ముష్టి. § దాక్షీకానికి ధర్మం లేదు.
ధర్మోపదేశాలు. 9 ధర్మాన్ని వినడం. 10 దుష్టులను సరిదిద్దుట § ధీరుడైనా కావాలి దీనుడైనా కావాలి. § ధైర్యే సాహసే లక్ష్మీ.
ధైర్యం అంటే భయం లేకపోవటం కాదు, భయం కంటే ముఖ్యమైనది మరేదో చాలా ముఖ్యమని గ్రహించటం.
ధైర్యం ఎదుట భయంకర సంకటం కూడా మబ్బులా విడిపోతుంది. § ధైర్యము అన్ని జబ్బులకు దివ్యమైన ఔషదం
ధైర్యం ఎప్పుడూ గర్జిస్తూ ఉండదు. కొన్నిసార్లు మౌనంగా రోజు చివరన 'రేపు మరల ప్రయత్నిస్తాను' అంటుంది.
ధైర్యం లేనివాడు స్వాతంత్ర్యాన్ని సంపాదించుకోలేడు. ఒక వేళ అది లభించినా దాన్ని నిలుపుకోలేడు.
ధైర్యాన్ని, విశ్వాసాన్ని ఉంచుకో, నిరాశకెన్నడూ మనసులో తావీయకు. § నంగిమాటల వాడినీ – దొంగ చూపుల వాడినీ నమ్మరాదు.
ధ్యానాన్ని ఆటంకపరిచేవి – కోరిక, దుస్సంకల్పం, మగత, ఆందోళన, అనుమానం. § నందనవనంలో నాగుపామున్నట్లు.
ధ్యేయం పవిత్రమయినది కావడంతో పాటు, ఆ ధ్యేయాన్ని సాధించడానికి అవలంబించే మార్గాలు కూడా పవిత్రమైనవి కావాలి.
ధ్యేయంలో నువ్వు నెగ్గాలంటే ఏకాగ్రతతో కూడిన అంకితభావం ఉండాలి. § నంగనాచి తుంగబుర్ర. § నక్కను తొక్కి వచ్చినట్లు.
నందిని చేయబోయి పందిని చేసినట్లు. § నందిని పంది – పందిని నంది చేయగలిగినవాడు. § § నక్క వినయం – కొంగ జపం.

నక్క ఎక్కడ నాగలోక మెక్కడ? § నక్క జిత్తులన్నీ నాదగ్గరుండగా తప్పించుకుపోయెరా తాబేటిబుర్ర.
నక్క జిత్తులవాడు. § నక్క పోయిన తర్వాత బొక్క కొట్టుకున్నట్లు. § నక్కను చూచిన వేటగాడిలాగా.
నక్కపుట్టి నాలుగు వారాలు కాలేదు – నేనింత ఉప్పెన ఎన్నడూ చూడలే దన్నదట. § నక్కలు బొక్కలు వెదుకుతాయి.
నగలు, ఆటవస్తువులు ధరను బట్టి ఆనందాన్ని ఇవ్వవు. దాన్ని పొందటానికి చేసిన ప్రయత్నాన్ని బట్టి ఇస్తాయి.
నగుబాట్ల పెళ్లికి పెళ్లినాడే నాగవల్లి. § నడమంత్రపు సిరి. § నడమంత్రపు సిరికి నెత్తిమీద కళ్లు. § నడచినవాడే పడేది.
నగ్నసత్యాలు తెలియడానికి సమయం పడుతుంది. అంతా బుద్ధత్వం ప్రాప్తించుకోగల శక్తివున్నవారే' అనుకోవడమే గొప్ప సత్యం.
నటులు మొహానికి రంగుపూసుకుని అవసరమున్నప్పుడే నటిస్తారు. కాని రాజకీయనాయకులు ఎల్లవేళలా నటిస్తారు.
నట్టేట చేయి విడిచినట్లు. § నట్టేట పడ్డ సొమ్ము నట్టింటికి నడిచి వచ్చినట్లు. § నట్టేట పుట్టి ముంచినట్లు.
నడమంత్రపు సిరి వస్తే అర్థరాత్రి గొడుగు పట్టమన్నాడట. § నదిని అనుసరించపో, సముద్రాన్ని చేరుకుంటావు.
నడమంత్రపు సిరి వస్తే నడుము లిరుగ పడ్డట్లు. § నడమంత్రపు సిరి, నరంమీద పుండూ రెండూ ఒక్కటే.
నడవడిని బట్టి మనిషి నీచుడవుతాడు. కులమతాలను బట్టి ఏ మనిషీ నీచుడు కాదు. § నమ్మకానికి రాయబారమెందుకు?
నడిచే దారిలో గడ్డి మొలుస్తుందా? § నడుం మునిగేదాకా చలి, నలుగురూ వినేదాకా సిగ్గు. § నడువగా నడువగా పైగుడ్డా బరువు.
నత్తగుల్లలన్నీ ఒకచోట – ముత్యపు చిప్పలన్నీ ఒకచోట. § నది నిరంతరమూ విరామం, విశ్రాంతి లేక పరిణామం పొందుతుంది.
నదిని వినియోగించుకోలేకపోతే దోషం నదిది కాదు.సమాజం సరిగా వినియోగించుకోకపోతే దోషం మేధావిది కాదు.
నదులు, వంశములు, మహర్షులు, మహాత్ములు, స్త్రీలు — వీరి నడవడికను పరీక్ష చేయరాదు. § నమ్మించి గొంతు కోసినట్లు.
నన్ను ఎరిగినవాడు లేకపోతే నా బడాయి చూడమన్నట్లు. § నమిలేవాడికన్నా మింగినవాడే ఘనుడు.
నన్ను, నా ఇంటిని , నా పరిసరాలను, నా చుట్టూ వున్న వాతావరణాన్ని ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తాను.
నమ్మకం ఉన్నవారికి మరో సంజాయిషీ అవసరం లేదు, లేనివానికి ఏ సంజాయిషీ వీలుకాదు.

నమ్మకం లేని వాడు, నిజంగా దేవుణ్ణి చూసినా కూడా నమ్మలేడు. § నమ్మి నిర్భయంగా ఇంటికి వచ్చిన శత్రువునైనా చంపరాదు.
నమ్మదగని వాడిని నమ్మరాదు, నమ్మిన వాడిపై కూడా పూర్తి విశ్వాసం ఉంచరాదు. § నమ్మిన ఆదర్శాల కోసం చేసేదే అసలైన పోరాటం.
నమ్మిన వ్యక్తుల వల్లనే ఒక్కొక్క మారు కష్టనష్టాలు ఏర్పడుతాయి. § నమ్మినవారిని మోసం చేయకూడదు. § నల్లేరు మీద బండిలాగా
నయంకాని వ్యాధికన్నా మరణం, దుష్టులతో స్నేహం కన్నా ఒంటరితనం, లేని పొగడ్తకన్నా నింద మేలైనవి.
నయము నష్టకారి – భయము భాగ్యకారి. § నయాన కాని పని భయాన అవుతుంది. § నలుగురూ నడిచే దారిలోనే నడవాలి.
నరకానికి నవ ద్వారాలు – స్వర్గానికి ఒక్కటే. § నరములేని నాలుక ఎటైనా తిరుగుతుంది. § నలుగురూ వినేదాకానే సిగ్గు.
నరుని ఆలోచనా శక్తి నిరంతరం పురోగమిస్తూనే ఉంటుంది. అది విశాల విశ్వసమస్యల అవగాహనకు ప్రయత్నిస్తుంటుంది.
నరుని హృదయంలోని ఆలోచన లోతు నీళ్ల వంటిది, వివేకం గలవాడు దానిని పైకి చేదుకొనును.
నరునికి నాలుగు దశలు. § నరేంద్రుడు. వివేకానందుడు జన్మతః సిద్ధుడు. § నల భీమ పాకములు.
నలిగి వున్నప్పుడు తొలగి వుండమన్నారు. § నలుగురి తర్వాత ఆడపిల్ల పుడితే నట్టింట బంగారం.
నలుగురితో చావు పెళ్లిలాంటిది. § నలుగురితో పాటు నారాయణా! § నలుగురు నడిచే దారిలో గడ్డి మొలుస్తుందా?
నలుగురూ నడిచిందే బాట – పలికిందే మాట. § నల్ల బంగారం యిస్తా సాన పెట్టావా అందిట..
నలుపు నారాయణ స్వరూపం. § నలుపో తెలుపో నలుగురు పిల్లలు – ముతకో సన్నమో నాలుగు చీరలు.
నవరత్నాలున్నా నారీరత్నం వుండాలి. § నవాబు పొట్టకూ, తమలపాకు కట్టకూ ఎప్పుడూ తడుపు కావాలి.
నవ్వకుండా గడిపిన రోజు వృథా అయినట్లే. § నవ్వటం, ఏడవటం తెలిసిన ఏకైక జంతువు మనిషే.
నవ్వలేని వారిని నమ్మరాదు. § నవ్వించడం భోగం, నవ్వడం యోగం, నవ్వకపోవడం రోగం. § నష్టపడ్డా భ్రష్టు కారాదు.
నవ్విన నాపచేనే పండుతుంది. § నవ్వు అంతరాత్మకి మంచి ఔషధం. ప్రపంచానికి ఈ ఔషధం ఇంకా ఎక్కువ అవసరం.
నవ్వు కల్గించే శక్తి వున్న చోటనే, ఏడ్పు కల్గించే శక్తి కూడా వుంటుంది. § నవ్వు నాలుగిందాల చేటు.

నవ్వును దగ్గర ఉంచుకుంటే నీ పరిస్థితి ఎంత బాధాకరంగా ఉన్నప్పటికీ దానినుంచి బయట పడతావు.
నశించే శరీరం కంటే వేరుగా నిత్యమైన ఆత్మ మరణానంతరం లేకపోతే పండితులు చేసే సత్కర్మానుష్టానం అంతా వ్యర్థమే కదా.
నష్టం, మరణం, గతించిన విషయం గురించి పండితుడు ఆలోచించడు. § నా నోట్లో నీ వేలు పెట్టు – నీ కంట్లో నా వేలు పెడతా.
నా అధికారబలంతో పనులు చేయించను. నా సహచరులు తమ పనులు చేసేలా ఒప్పించటం మేలనుకోవాలి.
నా ఆకలి ఇప్పుడు తీర్చకుండా, పరలోకంలో పరమాన్నం పెట్టే భగవంతుడు నాకొద్దు. § నానాటికీ తీసికట్టు నాగంభొట్లు.
నా కన్నా బాగావున్న వాళ్లను చూసి అసూయపడను. § నా కన్నా వయస్సు వున్న పెద్దలను గౌరవిస్తాను.
నా కోడీ, కుంపటీ లేకుంటే ఎలా తెల్లారుతుందో, నిప్పెట్లా దొరుకుతుందో చూస్తానందట అవ్వ.
నా చేతి మాత్ర వైకుంఠ యాత్ర అన్నాడట. § నా చేను నీకు రాసిస్తా దున్నుకుని పంట పండిస్తావా?
నా దెబ్బకు గోలకొండ కూడా అబ్బా అంటుంది. § నా నవ్వు ఎప్పుడూ ఒకరి బాధకు కారణం కాకూడదు.
నా పని నేను శ్రద్ధగా చేస్తాను. నిజాయితీగా చేస్తాను. పని చేసేటప్పుడు అనవసరంగా మాట్లాడను.
నా బలహీనతలను పూర్తిగా ఎరిగి ఉండటమే నా బలం § నా లక్ష్యాలు. సంఘర్షణ నివారణ, శాంతిస్థాపన.
నా వల్ల అయిన చిన్న సహాయమైనా ఈ రోజు చేస్తాను. § నా వేలితో నా కన్నే పొడిచినట్లు. § నాగలోకానికి నక్కకు పోలికా?
నా సమస్యలు ఏమిటో నా పెదవులకు తెలియవు. అవి ఎప్పుడూ నవ్వుతూనే ఉంటాయి. § నాటిన పైరుకు నష్టం లేదు.
నా సింగారం చూడరా నా బంగారు మగడా!. § నా హృదయాన్ని నా కళ్ల ద్వారా నవ్వనివ్వండి.
నాకన్నా బాగావున్న వాళ్లను చూసి అసూయపడను. § నాకన్నా వయస్సులో వున్న పెద్దలను గౌరవిస్తాను.
నాకు లేక ఆకులు నాకుతుంటే నీకెక్కడ పెట్టేది? § నాగరికత లేని మాట నాలుక తీట. § నాది కాదు – నా అత్త సొమ్ము.
నాజూకు నయగారాలు – వలపు వయ్యారాలు. § నాడా దొరికింది – యిక గుర్రం కొందామన్నట్లు.
నాణ్యత చూపించు, ఆత్మవిశ్వాసం కలిగి ఉండు, శీలాన్ని ప్రదర్శించు. గెలుపు దానంతట అదే వస్తుంది.

నాణ్యమైన పనివారికే ఉపాధి అవకాశాలెక్కువ. § నాణ్యమైన పనులవల్ల సాంఘికాభివృద్ధి పెరుగుతుంది.
నాతి బలం నాలుకే. § నాతోనే అంతా వున్నది. § నామాలవారే గానీ, నియమాలవారే లేరు. § నాశనము – నల్ల బొగ్గులు.
నాయకత్వం అంటే గొప్పతనాన్ని కలిగి ఉండటం కాదు, ఇతరులలోని గొప్పతనాన్ని వెలికి తీయగలగటం.
నాయకత్వం వ్యక్తిగత బాధ్యత, అంకిత భావాల మధ్య సంభాషణ. § నావల్ల అయిన చిన్న సహాయమైనా ఈ రోజు చేస్తాను.
నాయకుడిగా వుండాలంటే ముందు సేవకుడిగా ఉండు § నాయకుడు నిస్వార్థంగా ఉండాలి.
నాయకులు అన్ని స్థాయిల్లోనూ రూపొందుతారు. § నారి తెగినా కష్టమే, నారి తిరిగినా కష్టమే. § నారు పోసినవాడే నీరూ పోస్తాడు.
నాలిముచ్చు వెధవను, నీళ్లు నమిలేవాణ్ని నమ్మరాదు. § నాలుక కటువు – ఎద మెత్తన.
నాలుక దాటితే నరకము. § నాలుక మీద తేనె – మనసులో విషం. § నాలుక వుంటే అన్ని దిక్కులూ తిరుగగలడు.
నాలుకా! నాలుకా! వీపుకు దెబ్బలు తేకే. § నాలుగు అపాయాలు: నరకం, జంతు రాజ్యం, ప్రేతలోకం, భూతలోకం.
నాశనము ఎవరైనా చేయగలడు. కానీ నాశనమైన దానిని తిరిగి నిర్మించగల వారెంతమంది?
నాస్తి జ్ఞానాత్పరం సుఖం. జ్ఞానము వలె సుఖకరమైనది వేరేలేదు. § నిండిన కడుపుకు నిక్కెక్కువ. § నిండు కుండ తొణకదు.
నాస్తికత్వం మానవుని స్వేచ్ఛాప్రవృత్తి వికాసం. జ్ఞానసంపాదనకు, ఆదరణకు మానవుడే కేంద్రం,
నిండా మునిగిన వానికి చలేమిటి? § నిండిన కడుపు నీతి వినదు. § నిండిన కడుపుకు అన్నం – బట్టతలకు నూనె అన్నట్లు.
నిండుకుండ శబ్దము చేయదు. అలాగే అజ్ఞానులే అనవసర మాటలతో విర్రవీగుతారు. § నిండుటేరు నిలిచి పారుతుంది.
నింద లేనిదే బొంది పోదు. § నింద వస్తుంది గానీ అవమానం రాదు. § నిగర్వికి మించిన గొప్పవాడు లేడు.
నిచ్చెనమెట్టు నిలిచి విశ్రాంతి తీసుకోవటానికి కాదు, రెండో కాలుపైన పెట్టేవరకు ఉంచేది మాత్రమే.
నిజం కురచ – బొంకు పొడవు. § నిజం నిలకడ మీద తెలుస్తుంది. § నిజంగా రుచిని తెలియజేసేది మనసే , నాలుక కాదు.

నిజం మాట్లాడవలసిన సమయంలో మౌనం వహించే వాడే మూగవాడు § నిజం మాట్లాడితే ఉన్న ఊరు అచ్చిరాదు.
నిజం మాట్లాడితే నిష్ఠూరం. § నిజం వల్ల ఒక లాభం ఉంది, నువ్వు ఏమి చెప్పావో గుర్తుంచుకునే అవసరం లేదు.
నిజంగా విలువైన పని చేయాలంటే హేతువును మాత్రమే సంతృప్తి పరిస్తే చాలదు, హృదయాన్ని కూడా కదిలించాలి.
నిజంగానే కొన్ని సార్లు కష్టాలు వస్తాయి. కాని చాలావరకు వాటిని లోకజ్ఞానం, నిజాయితీ కూడిన ఉద్దేశాలతో దాటిపోవచ్చు.
నిజమైన నాగరికత జనాభా, నగరాల సంఖ్య పెరుగుదల కావు. జాతి రూపొందించే వ్యక్తులే నాగరికతకు గీటురాళ్లు.
నిజమైన నాగరికత యింకా ప్రారంభం కావలసి యున్నది. § నిజమైన భక్తునిలో మమతకన్నా సమతే ఎక్కువగా ఉంటుంది.
నిజమైన నాయకుడు ప్రజలకు ముందు నడవడు, వారి మధ్య లోనే వుంటాడు. § నిన్న ఉన్నవాడు నేడు లేడు.
నిజమైన ప్రేమకు అవరోధం ఉండదు. అది నిరంతరం ప్రవహిస్తూనే ఉంటుంది. § నిజమైన బంగారం నిప్పుకు భయపడదు.
నిజమైన మిత్రులు ఎప్పుడూ వాళ్లు నీ మిత్రులమని ప్రచారం చేసుకోరు. § నిత్య దరిద్రుడు నిశ్చింత పురుషుడు.
నిజమైన మిత్రులు ముగ్గురు. వృద్ధ పత్ని, పెంపుడు కుక్క, చేతిలో డబ్బు. § నిత్య కళ్యాణం పచ్చతోరణం.
నిజమైన స్నేహితుడు ఎప్పుడూ నీ దారికి అడ్డురాడు. నువ్వు వెనకబడి ఉంటే మాత్రం ఎదురు వస్తాడు.
నిజమైన స్నేహితుడు నక్షత్రంలాంటి వాడు, మాయమైనట్టు కనిపించినా ఎప్పుడూ అక్కడే ఉంటాడు.
నిజానిజాలు నిలకడ మీద తెలుస్తాయి. § నిజాయితీ గల సేవలో నుంచే అధికారం కలుగుతుంది.
నిజాయితీకి ప్రతి రూపమై జీవిస్తాను § నిజాయితీగా వ్యాపారం చేయడం కష్టం కావచ్చు కానీ, అసాధ్యం కాదు.
నిజాలను నిర్లక్ష్యం చేస్తే ఎప్పుడైనా వెంటాడుతాయి. § నిటారుగా నిలబడి జీవించడమే స్వాతంత్ర్యం.
నిత్య కర్మలంటే బ్రహ్మయజ్ఞ, దేవయజ్ఞ, పితృయజ్ఞ, అతిథి యజ్ఞ, భూత యజ్ఞాల ఆచరణే.
నిత్యము భయం కలిగి ప్రవర్తించువాడు ధన్యుడు, హృదయమును కఠిన పరచుకొనువాడు కీడులో పడును.
నిదానమే ప్రధానం. § నిద్ర, మృత్యువు కవల పిల్లలు. § నిద్రపోతున్నవాడిని లేపగలంగానీ, మేలుకొని నిద్ర నటిస్తున్నవాడిని లేపగలమా?

నిన్నటి తప్పుల గురించి, రేపటి కష్టాల గురించి దిగులు పడటమే అతి పెద్ద తప్పు. § నిన్ను దేవుడు సదా పరీక్షిస్తున్నాడని గుర్తు పెట్టుకో.
నిన్నటి రోజు రద్దు అయిన చెక్కు. రేపు ఒక వాగ్దాన పత్రం. నేడే అసలైన నగదు. దాన్ని తెలివిగా వాడుకో.
నిన్ను కాపాడగల ఆత్మ ఒక్కటే. ఆ ఆడమనిషే అమ్మ. § నిన్ను తిట్టే వారికి కూడా మంచి జరగాలని కోరుకో
నిన్ను ద్వేషించే వారి వద్దకు వెళ్లు , వాళ్లు నిన్ను తిట్టినా బాధపడని స్థితికి నువ్వు చేరితే అహంకారాన్ని నువ్వు తొలగించుకొన్నట్లే.
నిన్ను నీవు జయించటమే అతి కష్టమైనది. అదే సాధించిన నాడు నువ్వు సర్వాన్ని జయించినట్టే. § నిమ్మకు నీరెత్తినట్లు.
నిన్ను నీవు జయిస్తే ప్రపంచ విజేతవు నీవే. § నిన్ను నువ్వు ఉద్ధరించుకో, కానీ ఇతరులకు కీడు చేయకు.
నిన్ను నువ్వు పొగుడుకోవద్దు. § నిన్ను యితరులతో పోల్చుకోకు, ఇతరులను అనుసరించకు. § నిప్పులో ఉప్పు వేసినట్లు.
నిన్ను వేరెవరూ నమ్మకపోయినా తాను నమ్మింది. § నిన్ను సృష్టించినవాడు గొప్పవాడు. § నిప్పు లేనిదే పొగరాదు.
నిప్పు తొక్కిన కోతిలాగా. § నిప్పు ముట్టనిదే చేయి కాలదు. § నిప్పుకు చెదలంటుతుందా? § నిప్పుకూ నీటికీ ఉన్నంత స్నేహం.
నియమం కోసం నామం పెడితే, నామం నా కొంపముంచింది. § నిరక్షరాస్యత, అజ్ఞానమే మూఢవిశ్వాసానికి మూలాలు.
నియమబద్ధ జీవితానికి కోర్కెలను జయించడం మొదటి మెట్టు అవుతుంది. § నిరంతర వికాసం మానవ స్వభావం.
నియమబద్ధంగా చేసేపని నిరర్థకం కానేరదు. § నిరంతర వికాసం మానవ స్వభావం. § నిరాడంబరతే మనిషికి వెలలేని ఆభరణము.
నియోగి ముష్టికి బనారసు సంచి. § నిరంతర కఠోరశ్రమ, అచంచల సంకల్పశక్తితో ఎవరైనా ఉన్నత స్థానం చేరవచ్చు.
నిరంతర కృషి వల్లనే దేశాభ్యుదయం సాధ్యపడుతుంది. కాని, నిష్క్రియాపరత్వం వల్ల కాదు.
నిరంతర శ్రమయే సత్యానికి మూలాధారం. మన కర్తవ్యాలు అమూల్యమైనవి. ప్రయత్నిస్తే హక్కులు ఎంతో దూరంలో లేవు.
నిరంతరం మార్పులు చెందుతున్న ప్రపంచంలో ఒక విషయం మరొకదాని ఫలితమని చెప్పడానికి వీలులేదు.
నిరంతరం వెలుగునిచ్చే సూర్యుణ్ణి చూసి చీకటీ, నిరంతర కష్టజీవిని చూసి ఓటమి భయపడతాయి.

నిరాశావాదం అసమర్థతకు చిహ్నం. § నిరాశావాది మృతునితో సమానం. అట్టి వ్యక్తి దేనిని సాధించలేడు.
నిరాశావాది తనకు వచ్చిన అవకాశంలో కష్టాన్ని చుస్తే, ఆశావాది కష్టంలో అవకాశం కోసం వెతుకుతాడు.
నిరాశావాది మేఘాల్లో నీడలు చూస్తాడు. తత్వవేత్త రెండు వైపులా చూసి భుజాలు ఎగరవేస్తాడు. ఆశావాది మేఘాలపై నడుస్తాడు.
నిరాశ్రయులైన వృద్ధస్త్రీల సేవ కూడా భగవంతుని సేవయే. § నిర్మల హృదయంలోనే భగవంతుడు నివాసం ఉంటాడు.
నిర్గుణ, నిరాకార, నిరుపమాన పరమాత్మవేరు. సగుణ, సాకార, సమానమైన దేవతలు వేరు. § నిష్కామ సేవే జీవిత రహస్యం.
నిర్ణయాలను సరిదిద్దగలిగింది, వాస్తవాలను నిర్ధారించగలిగింది కాలం మాత్రమే. § నివురు కప్పిన నిప్పువలె.
నిర్దిష్టలక్ష్యం లేని వారి విజ్ఞానం నిరుపయోగమే. § నిర్దిష్టలక్ష్యానికి చేర్చలేని విజ్ఞానంతో నిండిన బుర్ర పరమ నిరుపయోగమే.
నిర్భాగ్యపు దామోదరుడికి అభాగ్యపుటల్లుడు. § నిర్భీతిగా జగత్తు రహస్యాలను బేధించగల దృఢ సంకల్పం మనకు కావాలి.
నిర్మాణాత్మక కృషి మానసిక బలహీనతలు తగ్గించడానికి తోడ్పడుతుంది. § నిష్ఠ నీళ్లపాలు – మంత్రం మురికి పాలు.
నిర్మించడానికి శక్యం కాని జీవితాన్ని నిర్మూలించటానికి మనకు అధికారం లేదు. § నిస్వార్థంగా చేసే పని నీతి.
నిర్లక్ష్యంగా వుండే మనిషే మోసపోతాడు. § నిలకడ లేని మాట నీళ్ల మూట. § నిలుచోటానికి చోటిస్తే పడగ్గది ఎక్కడన్నాడట.
నిలువ నీరు చెడిపోయినట్లే నాలుగు గోడల మధ్య నివసించే మనిషి అభిప్రాయాలు కూడా చెడిపోతాయి.
నివసించే ప్రదేశం పరిశుభ్రంగా, పవిత్రంగా ఉండాలి, సోదరత్వం పెంపొందాలి. అప్పుడే ఇల్లు స్వర్గసీమ అవుతుంది.
నిశ్చల నీటిలోనే వస్తువులు, నీడలు స్పష్టంగా కనిపిస్తాయి. ప్రశాంత మనోస్థితిలోనే ప్రపంచం తగినంతగా గోచరం అవుతుంది.
నిష్కామం: ప్రాపంచిక సుఖాలను వదులు కోవడం. తృష్ణ లేకపోవడం § నిష్కామకర్మ శ్రేష్ఠమైనదే, కానీ కష్టతరం.
నిస్సందేహాలతో ప్రారంభిస్తే సందేహాలతో ముగిస్తారు, సందేహాలతో ప్రారంభిస్తే నిస్సందేహాలతో ముగిస్తారు.
నీ అంతరాత్మ లోనే దైవముండగా ఎందుకు అలా గట్టిగా దైవం కోసం అరుస్తావ్?
నీ అంతరాత్మే నీకు మంచి మిత్రుడు. తరచు అతను చెప్పేదానిని విను. § నీ ఆత్మలో కొనలేని అనంత, అమూల్య సంపదలు ఉన్నాయి.

నీ అనుభవాలను తెలివిగా ఉపయోగించుకోగలిగితే సమయం వృధా కాదు. § నీ ఆలోచనల ఫలితమే నువ్వు.
నీ అభిప్రాయం సరైనదనే విశ్వాసం నీకుంటే చాలదు. వాస్తవాలు. ఆధారంగా యితరులను ఒప్పించగలవిగా వుండాలి.
నీ అభిమానాన్ని వ్యక్తం చేయటానికి భయపడకు. సేవలకంటే సానుభూతి వల్లనే మానవులకు బాగా సహాయపడవచ్చు.
నీ ఆటలుసాగినా, సాగకపోయినా కుట్రలూ, కుతంత్రాలు పనికిరావు. § నీ ఆలోచనలే నీ జీవనవిధానాన్ని తీర్చిదిద్దుతాయి.
నీ ఆప్యాయత ఇతరుల మనసుపై ప్రభావం చూపుతుంది. § నీకు ఎక్కడ సంశయమో, నాకూ అక్కడే సందేహం.
నీ ఆలోచనల ఫలితమే ఈ ప్రపంచం అంతా. § నీ ఆలోచనలు, అంచనాల వల్లే సంతృప్తి / అసంతృప్తి కలుగుతాయి.
నీ ఆశయం స్వశ్చమైనది, మార్గం సరైనది అయితే ఆశించిన ఫలితం వస్తుందో, లేదోనని దిగులు పడకూడదు.
నీ ఆశావాదాన్ని వాస్తవం చేసుకో. § నీ ఎడమ చెయ్యి తియ్యి, నా పురచెయ్యి పెడతాను.
నీ కర్తవ్యం నెరవేర్చుటకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండు. § నీ కోటు ఎవరైనా తీసుకొంటే దానితోపాటు చొక్కా కూడా ఇచ్చి వేయాలి.
నీ కలలను సజీవంగా ఉంచు. దేనిని సాధించాలన్నా ఆత్మ విశ్వాసం, దూరదృష్టి, కఠిన శ్రమ,అంకితభావం అవసరం.
నీ కష్టసుఖాలకు పరులను నిందించి లాభంలేదు. నీ స్వయంకృతాపరాధాలే అందుకు కారణాలు.
నీ కాలం పరిమితం. దానిని ఇతరుల ఇష్టప్రకారం వాడి వృధా చేసుకోవద్దు. § నీ కాళ్లపై నువ్వు నిలబడాలి.
నీ ఖాతాదారులకు కావలసింది వాళ్లకు అందిస్తేనే నీకు కావలసినవి నీకు అందుతాయి.
నీ గతాన్ని అర్ధం చేసుకొని, భవిష్యత్తుపై నమ్మకం ఉంచి, ఉన్నది ఉన్నట్లు నిన్ను ఆమోదించేవాడు నీ మిత్రుడు.
నీ చిరునవ్వు తెలిసిన మిత్రుని కన్నా నీ కన్నీళ్ల విలువ తెలిసిన మిత్రుడు మిన్న.నీ చుట్టూ ప్రేమనీ, ఆనందాన్ని ప్రవహింప చెయ్యి.
నీ చుట్టూ ఉన్న దీనులు, దరిద్రులు, అజ్ఞానులు, నిరక్షరాస్యులను తోడబుట్టిన వారిగా భావించు.
నీ జీవితం ముగుస్తుందేమోనని భయపడకు, దానికొక ప్రారంభం లేదని భయపడు.

నీ జీవితానికి రూపశిల్పివి, నిర్మాతవు, అదృష్టానివి, గమ్యానివి నీవే. § నీ పెండ్లి ఎట్లాగో పాడయింది, నా పెండ్లికి రా అన్నాడట.
నీ జీవితాన్ని పాడుచేసేవి నాలుగు. నేను, నాది, నువ్వు , నీది. కనుక వాటిని మరచిపో.
నీ జీవితాశయం జీవితాన్ని గడిపేయడం కాకూడదు. దానిని వృద్ధి చేయటమై ఉండాలి.
నీ తప్పును వేలెత్తి చూపువాడే నిజమైన స్నేహితుడు. § నీ దృష్టిని ప్రయాణం పైన కేంద్రీకరించు, గమ్యం పైన కాదు.
నీ ధ్యేయంలో నువ్వు నెగ్గాలంటే. ఏకాగ్రతతో కూడిన అంకిత భావం ఉండాలి.
నీ పప్పు నా పొట్టు కలిపి ఊదుకు తిందాం రా! § నీ పొరుగువాడు నీ వద్ద నిర్భయంగా నివసిస్తుంటే వానికి అపకారం కల్పించవద్దు.
నీ ప్రణాళికలకు, చేసిన పనులకు భిన్నంగా నీ జీవితం ఉండదు. § నీ ముఖం చూడగానే తెలిసిందని అన్నాడట.
నీ ప్రతిభను నిర్లక్ష్యం చేయవద్దు. నీ సామర్థ్యానికి సానబెట్టటం మానవద్దు.
నీ ప్రాణప్రదాయిని ఎవరో గుర్తు వచ్చిందా? ఆమె అమ్మ. § నీ మంచితనమే నిన్ను కాపాడుతుంది.
నీ బాధలను మరచిపోవడానికి మార్గం యితరుల బాధల నివృత్తికి కృషిచేయడమే. § నీ మీదే నువ్వు ఆధారపడు.
నీ బాధ్యతలను నీవు సరిగ్గా గ్రహించినపుడు, నీ ఆశయాలను పూర్తిచేసుకోవాలనే పట్టుదల నీలో కనిపిస్తుంది.
నీ మనసు లోని మాటలను వినగలిగి, నీవు చెప్పలేని మాటలను చెప్పగలిగేవాడే నీ స్నేహితుడు.
నీ మనసుకు ఏది సరయినది అనిపిస్తే దానిని చేయి. ఎలాగూ విమర్శ తప్పదు. చేసినా, చేయకపోయినా విమర్శలు వస్తాయి.
నీ మనసును మించిన మహా శత్రువు లేడు. మనసును జయిస్తే ప్రపంచాన్ని జయించవచ్చు.
నీ మీద నీకే నమ్మకం లేని సమయంలో కుడా నిన్ను నమ్మేవాడే నీ స్నేహితుడు. § నీరు పల్ల మెరుగు నిజము దేవుడెరుగు.
నీ లోపం తప్ప బయట ఎక్కడా ఓటమి లేదు, నిజానికి దాటలేని అవరోధం ఏదీ లేదు, లక్ష్యం పట్ల నీ బలహీనత తప్ప.
నీ లోపాలు, జీవిత దోషాలూ అన్నీ తెలిసి నిన్ను నిన్నుగా ఇష్టపడేవాడే– నిజమైన స్నేహితుడు.
నీ వాదన సరయినదైతే కోపాన్ని అదుపులో ఉంచుకోవాలి. కాకపోతే నిగ్రహాన్ని కోల్పోగూడదు.

నీ విశ్వాసం నిన్ను నిలబెడుతుంది. నిరంతర సాధన విజయానికి సోపానం అవుతుంది.
నీ వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకో, కలహం వద్దు, సహకారం ముద్దు. § నీ సొమ్ము ఆదివారం – నా సొమ్ము సోమవారం.
నీ శత్రువును మిత్రుడిగా మార్చేందుకు వేయి అవకాశాలు ఇవ్వు. నీ స్నేహితుడు శత్రువుగా మారే అవకాశం ఇవ్వకు.
నీ సంకల్పము సిద్ధించటానికి ఆత్మనిగ్రహం, మౌనం అలవర్చుకో. § నీ సరి వేల్పులు – నా సరి దాసులు లేరు.
నీ సమయం సమర్ధవంతంగా వాడుకోవటానికి చాలా శక్తి కావాలి కనుక కొత్త ఊహలను చిగురింపజేసి వనరులు సమకూర్చుకో.
నీ స్నేహితుల్ని ఆకట్టుకోవాలి అనుకుంటే, వారిని అప్పు అడక్కు, నీ స్నేహితుల్ని పోగొట్టుకోవచ్చు.
నీ స్వభావం సౌమ్యంగా, ప్రేమించదగినదిగా చేసుకో. అపుడు అందరి ప్రేమను పొందుతావు.
నీకు ఏ పద్దతిలో భక్తి కుదరుతుందో అవకాశము కల్గుతుందో, ఆ పద్దతిలోనే ప్రయత్నించు.
నీకు ఏదైనా కావాలంటే ముందు కొంత –డబ్బు/సహాయం/పరిచయం/సమయం/చిరునవ్వు, ఏదైనా– ఇవ్వాలి.
నీకు ఏదైనా చెడు జరిగితే నీకు జరగని చెడుల గురించి ఆలోచించు. § నీకు తెలియని విషయాలు అందరికి తెలియవనుకోరాదు.
నీకు ఒకరివెంట నడవటం తెలిస్తేనే నువ్వు ముందు నడిచి మరికొందరిని నీ వెంట నడిపించగలవు.
నీకు కాలక్షేపాన్ని ఇచ్చేవాడే కాదు, నీ కష్టాలను కుడా పంచుకునే వాడు నిజమైన స్నేహితుడు.
నీకు కావలసిన దాని కోసం శ్రమించకుండా, పోగొట్టుకున్న దాని గురించి ఏడవటం మూర్ఖత్వం అవుతుంది.
నీకు జీవితం అందించే అతి పెద్ద దెబ్బలను కొన్నిటిని హాస్యం ద్వారా మృదువుగా మార్చుకోవచ్చు.
నీకు తెలుసా, నువ్వు ఊహించగలవా, అమ్మ ఏమి చేయగలదో, ఎంతగా సహించ గలదో!" అడిగాడు దేవదూతను భగవంతుడు.
నీకు నీ ఆత్మ యెడల గొప్ప గౌరవం ఉండాలి. § నీకు నువ్వు ఎంతదూరంలో ఉంటే భగవంతుడు నీకు అంత దూరంలో వుంటాడు.
నీకు నువ్వు ఒంటరిగా నిర్ణయాలు తీసుకోవటం వల్ల ఎంచుకోవటానికి నీకున్న స్వేశ్చను గుర్తిస్తావు.
నీకు పరిష్కరించవలసిన సమస్య ఏదైనా ఉందా, ఉంటే అది సమస్య కాదు, అవకాశం.

నీకు లేని దానిని కోరుకుంటూ ఉన్నదానిని పాడుచేసుకోకు. ఒకనాడు నీకు ఉంటే బాగుండుననుకున్నవే ఇవాళ నీకు ఉన్నాయి కదా!
నీకు విజయం కావాలంటే దానిని లక్ష్యంగా చూడకు, నువ్వు నమ్మే దానిని, ఇష్టపడేదానిని చేయి, చాలు, విజయం దానికదే వస్తుంది.
నీకు సహాయం చేసిన వారిని మరవకు. § నీకు స్నేహితుడని చెబుతూ నీ పనులకు అడ్డు తగిలే వాడు నీ స్నేహితుడు కాడు
నీకున్న ఆస్తులలోకెల్లా వాస్తవమైనది నీ బుద్ధి. § నీకున్న సిసలైన బంధువు భగవంతుడొక్కడే. §నీరు వుంటేనే పల్లె – నారి వుంటేనే యిల్లు.
నీకో దణ్ణం – నీ పెద్దకొక దణ్ణం. § నీ గురించి అన్నీ తెలిసిన వ్యక్తి, అయినా నిన్ను ఇష్టపడే వ్యక్తి, నీ స్నేహితుడు ఒక్కడే.
నీచులకు సహాయం చేయడం నీటిలో కరిగిపోయిన ఉప్పులాంటిది. § నీటి మూటలు – గాలి మాటలు.
నీటికి కలువ – మాటకు చలువ. § నీటికి నాచు తెగులు – మాటకు మాట తెగులు. § నీటికి నాచు తెగులు, రాతికి పాచి తెగులు.
నీటిలా మృదువుగా, గట్టిగా ఉండాలి. భూమిపై సహజంగా పారాలి, భూమి నుంచి పెల్లుబికి రావాలి, అదే ప్రపంచ పునర్నిర్మాణం.
నీటిలో జాడలు వెతికినట్లు. § నీడలకు నోళ్ళుంటాయి. § నీతలలో జేజమ్మ. § నీతి తప్పిన తర్వాత అంతేమిటి? ఇంతేమిటి?
నీతి నిజాయితీ లేని బ్రతుకు నీచమైన బ్రతుకు. § నీతి నిజాయితీపరుడై పాపభీతి, దైవప్రీతి గలిగి వుండాలి.
నీతి లేని మాట రాతి వేటు. § నీతి లేనివాడు కోతికంటే పాడు. § నీతి, న్యాయం, ధర్మం అనుసరించేవారు నిర్భయంగా జీవిస్తారు.
నీతిగా గడించి నియమంగా జీవించడం ఉత్తముల లక్ష్యం. § నీతిమంతులయిన తల్లిదండ్రులను మించిన అధ్యాపకులు లేరు.
నీతిబద్ధత, హృదయ నైర్మల్యం వల్ల, వ్యక్తిత్వం అందంగా రూపు దిద్దుకుంటుందని తెలుసుకొన్నాను.
నీతిలేని వాణిజ్యం, సిద్ధాంతం లేని రాజకీయం, మానవత్వం లేని పరిజ్ఞానం, శీలం లేని విద్య నిరర్ధకాలు, అనర్ధదాయకాలు.
నీతో కాపురం ఒంటికి కంపరం. § నీరు పల్లానికి ప్రవహించినట్లే, దుర్గుణము మానవుణ్ణి అధోగతిపాలు చేస్తుంది.
నీలోని నీతిని చూపేది వేదాంతం. § నీ లోపాలు, దోషాలూ అన్నీ తెలిసి నిన్ను నిన్నుగా ఇష్టపడేవాడే నిజమైన స్నేహితుడు.
నీలోని సర్వోత్తమ తత్త్వాన్ని వెలికి తెచ్చేది నిజమైన విద్య. § నిన్ను చూసి చప్పట్లు కొట్టే పదివేళ్లకన్నా కన్నీరు తుడిచే ఒక్కవేలు మిన్న.
నీళ్ల మూట – వంచకుడి మాట ఒక్కటే. § నీళ్లు లేని పైరు – నూనె లేని జుట్టు. § నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష.

నీవు ఎప్పుడూ పొందనిది నీకు కావాలంటే నీవు ఎప్పుడూ చేయని కృషి చేయాలి.

నీవు ఏదైనా రాయి. భయంతో మాత్రం రాయవద్దు. § నీవు ఒకందుకుపోస్తే, నేను ఒకందుకు తాగుతున్నా.

నీవు కష్టములో ఉన్నప్పుడు తల్లియున్నదని మర్చిపోవద్దు. § నీవు చేపట్టే పని నీకంటే గొప్పదని భావించి చేస్తే విజయవంతమవుతుంది.

నీవు చేయదలచుకున్న పని చిన్నదైనా , పెద్దదైనా ప్రముఖమైనా, కాకున్నా శ్రద్ధతో, జాగ్రత్తతో చేయటం ముఖ్యం.

నీవు పాడిందానికీ, నేను విన్నదానికి సరి. తలవూపిన దానికి తంబూర పెట్టిపో! § సుయ్యి తియ్యబోతే భూతం బయటపడ్డట్లు.

నీవు ప్రతిరోజూ ఒకటికన్నా మెరుగ్గా ఉండటానికి ప్రయత్నించు, అది ఎవరోకాదు నిన్నటి నువ్వే.

నీవు సంతోషంగా ఉండు, దాన్ని నలుగురితో పంచుకో, అదే అసలైన సంతోష రహస్యం. § నుదుట వ్రాయనిదే నోటరాదు.

నువ్వు అజ్ఞానిగా వున్నంత కాలం అల్పుడవే. § నువ్వు అజ్ఞానివి అని గ్రహించడం విజ్ఞానానికి స్వర్గసోపానం.

నువ్వు అడవిలో దారితప్పిపోతే నిన్ను వెదికి పట్టుకొని ఇంటికి చేరుస్తాడు" § నువ్వు ఎప్పుడూ పోగొట్టుకోరానిది ధైర్యం.

నువ్వు అమ్మవు కావాలి. అమ్మ ప్రేమకు సాటివచ్చే ప్రేమ ఈ భూలోకం మీద మరేదీ లేదు.

నువ్వు ఆమెను ప్రేమించకపోయినా నిన్ను ఆమె ప్రేమించింది. § నువ్వు ఎవరితోనో పోటీ పడుతున్నట్లు అనుకోవద్దు.

నువ్వు ఎంత కష్టపడి పనిచేస్తున్నావో చెప్పొద్దు, ఎంత పని అయిందో చెప్పు.

నువ్వు ఎక్కడి నుంచి వచ్చావు అనే దానికి ప్రాముఖ్యత లేదు, నువ్వు ఎక్కడకు వెళుతున్నావనేది ముఖ్యం.

నువ్వు ఎలాంటి వాడివో నీ మిత్రుడు నిమిషంలో చెపుతాడు, కాని తరువాత అతను మంచి మిత్రునిలా కనపడడు.

నువ్వు ఏదైనా రాయి. భయంతో మాత్రం రాయవద్దు. § నువ్వు ఏమి చేయాలనుకునేది నీ ఇష్టం పైన ఆధారపడి ఉంటుంది.

నువ్వు ఏమి చేయాలి, ఎలా చేయాలి అనేవి సులభమైన విషయాలు. నువ్వు అందుకు అంగీకరిస్తావో లేదో మరో విషయం.

నువ్వు ఒక ప్రణాళిక వేసుకొని అందులోవి అన్నీ సాధించావంటే నీ ప్రణాళిక తగినంతగా లేనట్లే.

నువ్వు ఒకే కోణంలో ఎక్కువ కాలం పనిచేస్తే అక్కడే ఆగిపోతావు. § నువ్వు కలుసుకునే ప్రతి వ్యక్తి నీ అద్దంలో బింబం.
నువ్వు కృషి ఎంత ఎక్కువగా చేస్తే నీప్రయత్నాల ఫలితాలు అంత ఎక్కువగా ఉంటాయి.
నువ్వు కొంత చేస్తే ప్రకృతి మరి కొంత ఇస్తుంది. కొంత శ్రమిస్తే తృప్తి యెంతో లభిస్తుంది.
నువ్వు కోరుకుంటున్న ప్రతి వస్తువూ నువ్వు తీసుకుంటావని ఎదురు చూస్తుంటుంది. నువ్వు వెళ్లి ప్రయత్నించి తీసుకోవాలి.
నువ్వు గాలిలో మేడలు కట్టు నీ పని వృధా , వాటిని అక్కడే ఉంచు. ఇపుడు వాటి అడుగున పునాది వేయి.
నువ్వు చేయగలిగింది సామర్ధ్యం, చేసేది ఉద్దీపన. పని ఎంత బాగా చేస్తావనేది నీ వైఖరి నిర్ణయిస్తుంది.
నువ్వు చేయగలిగిన అత్యంత విలువైన అంశం పొరపాటు. పొరపాటు చేయకపోతే నువ్వు ఏమీ నేర్చుకోలేవు.
నువ్వు చేయదలచుకున్నదీ, చేయగలిగిందీ నీ కలల పరిధికి పరిమితమై ఉంటుంది.
నువ్వు చేయవలసింది ఒక్కటే. నువ్వు ఎక్కడకు వెళుతున్నావో తెలుసుకోవటం.
నువ్వు చేయవలసింది చేయగలవు. కొన్నిసార్లు నువ్వు అనుకున్న దానికంటే అధికంగా కూడా చేయగలవు.
నువ్వు చేసింది సరయినది అయితే నీ తరపున పోరాడటానికి వెనకాడకు.
నువ్వు చేసిన మేలు గుర్తుంచుకోకు. నువ్వు పొందిన మేలు ఎప్పుడూ మరచిపోకు.
నువ్వు చేసే ప్రతి పనీ నిస్వార్ధంగా, నిష్కల్మష హృదయంతో, సేవాతత్పరతతో చేయి. భగవంతుడు నీకు తోడుగా వుంటాడు.
నువ్వు తప్పటడుగు వేస్తుంటే పడతావేమోనని చేయి అందిస్తుంది అమ్మ. § నువ్వు నిజంగా, గాఢంగా నమ్మింది ఎప్పుడూ జరుగుతుంది.
నువ్వు తీసుకునే ఆహారాన్నిబట్టే నీ మనసు, ఆలోచనలు, ఆరోగ్యం ఉంటాయి. § నువ్వు దంచుతూ వుండు – నేను పక్కలెగరేస్తాను.
నువ్వు దేని కోసం వెతుకుతున్నావో ముందుగా తెలుసుకో. ఆ తరువాత వెతుకు.
నువ్వు నమ్మేదానిని తెలుసుకోవటం, దానికి కట్టుబడి ఉండటం బలానికి సంకేతం, బలహీనతకు కాదు.
నువ్వు నలుగురిలో ఉన్నా నీలో నువ్వు లేకుండా చేస్తుంది ప్రేమ, నీలో నువ్వు లేకున్నా మేం నలుగురం నీకున్నాం అని చెప్పేది స్నేహం.

నువ్వు నిజంగా జీవించాలనుకుంటే ప్రతిరోజూ ధన్యవాదాలు చెప్పవలసిన అంశం ఒకదానిని కనుక్కోవటానికి ప్రయత్నించు.
నువ్వు పరిపూర్ణం కాకపోయినా, చికాకుగా ఉన్నా, పొరపాటు చేసినా, అన్నీ సహజమే అనుకునే వాడే నిజమైన మిత్రుడు.
నువ్వు పాపివి, దీనుడివి కావు. అసాధారణ శక్తిమంతుడవు. § నువ్వు బాగున్నాననుకో, అంతా బాగుందనుకో. దేవతలు తథాస్తు.
నువ్వు పుట్టగానే ఏడ్చావు, లోకం సంతోషపడింది. నువ్వు చనిపోతే నువ్వు ఆనందించేలా, లోకం బాధ పడేలాగా జీవించు.
నువ్వు ప్రయాణం చేసిన దూరం గమనించాలంటే నీ పరిసరాలను గమనించాలి. § నూటికి పెట్టి కోటికి గొరిగినట్లు.
నువ్వు మర్చిపోతే తప్ప, నీ నుండి జ్ఞానాన్ని ఎవరూ దొంగిలించలేరు. § నూరు ఇచ్చి అయినా సరే వివాదం మానుకోవాలి.
నువ్వు లేకుంటే నేను లేను అనేది ప్రేమ. నువ్వుండాలి, నీతో పాటు నేనుండాలి అని ధైర్యాన్నిచ్చేది స్నేహం.
నువ్వు సంతోషంగా ఉండు, దాన్ని నలుగురితో పంచుకో, అదే అసలైన సంతోష రహస్యం.
నువ్వు సాధించిన దానిపై నీ పూర్తి శక్తినంతా కేంద్రీకరించటమే గెలుపు. § నూరు కీళ్లు ఓరిస్తేగానీ ఒక మేలు దక్కదు.
నువ్వు సాధించేది ఎక్కువయేకొలది నీ స్నేహితులు, పొరుగువాళ్లు నిజంగా ఆశ్చర్యపడతారు. § నూటికీ కోటికీ ఒకడు.
నువ్వు సూటిగా, నిజాయితీగా వ్యవహరించినా ప్రజలు నిన్ను మోసగించవచ్చు. అయినా నువ్వు సూటిగా, నిజాయితీగా ఉండు.
నువ్వే పని చేసిన అది నేరుగా నీ హృదయం నుంచి రావాలి. § నూరు మాటలు ఒక వ్రాతకు సరికావు.
నూట నలభై కోట్ల పైగా జనాభాగల మన దేశం ముడిసరుకుల్ని, చౌకగా కూలీలను అమ్ముకునే దేశం కాకూడదు.
నూతన మిత్రులు నూతన ఉత్సాహాన్ని హృదయానికి నూతన శక్తిని తీసుకువస్తారు.
నూతి కప్పకు సముద్రపు సంగతేం తెలుస్తుంది? § నూనె దీపాన్ని వెలిగిస్తుంది. భగవంతునిపై ప్రేమ జీవితాన్ని వెలిగిస్తుంది.
నూనె శరీరానికి మలినం, మనసుకు అజ్ఞానం మలినం. § నూరు అబద్ధాలాడి అయినా ఒక యిల్లు నిలుపమన్నారు.
నూరు కొరడా దెబ్బలైనా ఒక బొబ్బట్టుకు సరిరావు. § నూరు గొడ్లను తిన్న రాబందు ఒక్క గాలివానకు చస్తుంది.
నూరేళ్లు వచ్చినా నుదుటి రాతే గతి. § నెత్తి కాలనిదే జోలె నిండదు. § నెత్తిన నోరుంటే పెత్తనం సాగుతుంది.

నెత్తీబోడి తిత్తీబోడి, తిరుపతికెందుకు? § నెమలి కంటినీరు వేటగానికి ముద్దా? § నెమలిని చూచి నక్క నాట్యమాడినట్లు.
నెమళ్లకు పింఛము లాగా సర్వవేద శాస్త్రాలకు గణితశాస్త్రం మకుటాయమానం. § నేత్రాలు దేహానికి దీపాలు.
నెయ్యానికి, వియ్యానికి, కయ్యానికి సమానంగా వుండాలి. § నెరవేర్చలేని వాగ్దానాలు చేయగూడదు.
నెరసిన తల వయస్సును సూచిస్తుంది కాని తెలివిని కాదు. § నేటి అనుభవం నిన్నటి ఫలితం, రేపటి అనుభవం ఇవాళ చేసే పని.
నెల బాలుడికి నూలు పోగన్నట్లు. § నే నెవరు అన్న ఆలోచన మనలను భగవంతుని చేరుస్తుంది
నేటి తెలివైన నిర్ణయమే రేపటి భవిష్యత్తుకు పునాది. § నేటి మానవుడు పుణ్యఫలం కావాలని ఆశిస్తూ పాపకర్మలు మానటం లేదు.
నేడు చస్తే రేపటికి రెండు. § నేడు ధనమే దైవం అయింది, దర్పమే మతమయింది. స్వార్థమే బుద్ధికి స్థానమయింది.
నేతికుండ నేలమీద, ఉత్తకుండ ఉట్టిమీద. § నేతి బీరకాయలాగా. § అంతం కావడమే చావు. దైనందిన జీవితంలో అది సాధ్యం.
నేను అది చేయలేను– అనే మాట ఏమీ సాధించలేదు. 'నేను ప్రయత్నిస్తాను' అనే మాట అద్భుతాలను సృష్టిస్తుంది.
నేను అదృష్టాన్ని నమ్ముతాను. నేనెంత కష్టపడితే అది నన్నంతగా వరిస్తుంది. అదృష్టం నుదుటన ఉండదు,కృషిలో ఉంటుంది.
నేను అనే భావన ఎక్కడ ప్రారంభమవుతుందో గమనించి, దానిపైన మనసు కేంద్రీకరించి లీనం చేయడమే తపస్సు.
నేను అమ్మను, తల్లికి బిడ్డలకు సేవ చేయుట, అశుద్ధం కూడా చేతులతో కడిగే హక్కుంది.
నేను అవసరమైన జ్ఞానమంతా సంపాదిస్తాను. § నేను ఇతరుల కష్టం మీద బ్రతకాలను కోను
నేను ఇది కొనలేను, చేయలేను అనవద్దు. ఎలా కొనగలను? ఎలా చేయగలను? అని ఆలోచించు.
నేను ఎంచుకున్న దారి విభిన్నంగా ఉండవచ్చు దాని అర్థం నేను తప్పిపోయానని కాదు.
నేను క్షమిస్తాను, దాని అర్థం ఇతరుల ప్రవర్తనని అంగీకరించానని కాదు, నా జీవితాన్ని ముందుకు తీసుకెళ్తున్నానని.
నేను దేవుని ప్రేమిస్తున్నానని చెప్పి, తన సహోదరుని ద్వేషించినచో అతడు అబద్ధాలు చెప్పినవాడగును.
నేను నివారించలేని ఆపద ఎదురైనప్పుడల్లా ఉపవాసం, ప్రార్థన చేయడమే నా మతం. § నోటి తీట పొట్టకు చేటు.

నేను పుట్టకపోతే నువ్వెవరిని పెళ్లి చేసుకునేవాడివని అడిగితే, నీతల్లిని పెళ్లాడేవాడిని అన్నాడట. § నోటికి, చేతికి చీకటి లేదు.
నేను భారతీయుణ్ణి ప్రతి భారతీయుడు నాకు సోదరుడే. § నేను వెళితే లేదు. కాని నా పేర చీటీ పంపితే పని జరుగుతుందా?
నేను వాతావరణంలో ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ఆగక నడుస్తూనే ఉంటాను. అందుకే నేనెప్పుడూ ఓడిపోను
నేను వాస్తవాల్ని యథాతథంగా చెబుతాను, అందులో అతిశయోక్తుల్ని చేర్చను. § నేర్చిన బుద్ధి ఏడ్చినా పోదు.
నేను విజయం సాధిస్తానో, లేదో చెప్పలేను. కాని మాటకు కట్టుబడి ఉంటానని వాగ్దానం చెయ్యగలను.
నేను వెలుతురులో ఒంటరిగా నడవటం కంటే చీకట్లో స్నేహితుడితో నడవటానికి ఇష్టపడతాను. § నేలరాయి నెత్తికెత్తుకున్నట్లు.
నేను సుఖంగా ఉందును గాక ! నా బంధువర్గమంతా సుఖంగా ఉందురు గాక! సకల జీవజాలం సుఖంగా ఉండును గాక!
నేను, నా పిల్లి రాత్రంతా మేల్కొనే ఉంటాము, ఎలుకలకోసం వేటలో మునిగి పిల్లి, మాటల వేటలో నేను.
నేను, నాది అనేది అజ్ఞానం నువ్వు, నీదని అనేది జ్ఞానం. § నేర్చినమ్మ ఏడ్చినా బాగానే వుంటుంది.
నేనేదీ దాచుకోలేదు, నాకంటూ ఏమీ నిర్మించుకోలేదు. నాకంటూ వ్యక్తిగతంగా కుటుంబం కూడా లేదు.
నేరం ఒక వ్యాధి వంటిది, కనుక దానికి అలాగే చికిత్స చేయాలి. § నేర్చి చెప్పిన మాట నెరవాది మాట.
నేర్చుకునే వాడు ఎప్పుడూ యువకుడే. మనసును యువవయసులో ఉంచుకోవటమే జీవితంలో అత్యంత గొప్పవిషయం.
నేల విడిచి సాము – నీరు విడిచి ఈత. § నేలచూపు పోతే వాలుచూపు సై అంటుంది. § నేలది తీసి నెత్తికి రాసుకున్నట్లు.
నైతికంగా బుద్ధుని ముందు కాలం అంధకారం, మతాచార కర్మ కాండయే అప్పటి నీతి.
నొప్పింపక, తానొవ్వక తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ. § నొసట నామాలు – నోట్లో బూతులు.
నొసట పళ్లు – నోట్లో కళ్లు లేవు. § నొసట వ్రాసిన వ్రాతని చెరిపే దెవరు? § నోటితో మాట్లాడుతూ, నొసటితో వెక్కిరించినట్లు.
నోటితో లేదనేది చేతితో లేదంటే సరి. § నోట్లో నువ్వుగింజ దాగదు. § నోట్లో ముద్ద గూట్లో దీపం.
నోటినుంచే వచ్చే మాటల ప్రభావం(అనుకూలంగా/ప్రతికూలంగా) మనసుమీద తప్పక ఉంటుంది.

నోట్లో వేలు పెట్టినా కరవలేని నంగనాచి. § నోరు అప్పాల పిండి – చెయ్యి బలుసు ముల్లు.
నోరు చేసే అఘాయిత్యాన్ని పొట్ట భరించలేదు. § నోరు నవ్వటం – నొసలు వెక్కిరించటం.
నోరు మంచిదయితే ఊరు మంచిది. § నోరు మాట్లాడుతుంటే నొసలు వెక్కిరించినట్లు.
నోరు మూస్తే మూగ – నోరు తెరిస్తే గయ్యాళి. § నోరుంటే ఊరుంటుంది. § నోరు తలను కాపాడును.
నోరున్నవాడిదే రాజ్యం. § న్యాయం, ధర్మం ఆలోచించి పనిచేయువాడు పొరపాట్లు చేయలేడు.
న్యాయదేవత కళ్లు విప్పనంతవరకే అన్యాయం ఆగడాలు. § న్యాయదేవత వింటుందేగానీ చూడలేదు.
న్యాయమైన క్రియలు చేయుట నీతిమంతులకు సంతోషకరం. పాపం చేయువానికి అది భయంకరం.
న్యాయానికి కూడు లేదు. § న్యాయానికి రోజులు లేవు. § న్యాయాన్ని ఆలస్యంగా గుర్తించడం అన్యాయంతో సమానం.
న్యాయాన్ని నిర్ణయించేది భగవంతుడే. § న్యాయాన్ని రక్షిస్తే, అది నిన్ను రక్షిస్తుంది.
పంచదార పలుకులు – విషపు చూపులు. § పంచాంగం పటపట – విస్తరాకు లొటలొట. § పండిత పుత్రుడు పరమ శుంఠ.
పంచపాండవులంటే నాకు తెలీదా? మంచపుకోళ్లు లా ముగ్గురంటూ రెండువేళ్లు చూపాడట. § పండు వలిచి చేతిలో పెట్టినట్లు.
పంచాగ్ని మధ్య ఉన్నట్లు. § పంచిపెట్టే కొద్దీ పెరిగేది మంచితనం ఒక్కటే. § పంటకు పెంట – వంటకు మంట.
పండని ఏడు పాటు ఎక్కువ. § పండాకు రాలుతుంటే పసరాకు నల్లబడుతుంది. § పండాకును చూచి పసరాకు నవ్వినట్లు.
పండితుడు గర్వితులు, మూర్ఖులు, కోపిష్టులు, ధర్మం విడిచిన వారితో స్నేహం చేయకూడదు.
పండిన రోజే పండుగ. § పండినా ఎండినా పని తప్పదు. § పంచాంగం పోగానే తిథీ వారాలూ పోతాయా?
పండుగ – పైన దండుగ. § పండుగనాడూ పాత పెళ్లామేనా/పాత మొగుడేనా? § పండే పంట పైరులోనే తెలుస్తుంది.
పండ్లు గల చెట్టు వంగియుండునట్లు, విద్య గలవాడు వినయంగా ఉండాలి. § పంది ఎంత బలిసినా నంది కాదు.
పంది పన్నీరు మెచ్చునా? § పంది బురద మెచ్చును పన్నీరు మెచ్చునా? § పందిని పొడిచే వాడే బంటు.

పందుం తిన్నా పరకడుపే. § పక్కలో బల్లెంలాగా. § పక్కింటి పోరు పండగంత వేడుక. § పగ బట్టిన తాచులాగ.
పంపకాలు మాకు – లొట్టలు మీకు. § పకపకా నవ్వేవారూ, గబగబా అరిచేవారూ కపటమెరుగరు.
పక్కన నుంచొని ఫిర్యాదులు చేస్తుంటే ప్రగతి రాదు, ఆలోచనలను ఆచరణలుగా మారిస్తే వస్తుంది.
పక్కవారు కూడా సుఖపడాలని కోరటం, యధాశక్తి దాన, ధర్మాలు చేయడం ధర్మప్రాప్తికి ఉపాయాలు.
పగ గలిగి బ్రతకటం – పాముున్న యింట్లో బ్రతకటం ఒక్కటే. § పట్టణాలు నేడు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్య ఇరుకుదనం
పగ సాధించడానికన్నా, క్షమించడానికే ఎక్కువ మనోబలం కావాలి. § పచ్చి వెలగకాయ గొంతుకడ్డం పడ్డట్లు.
పగ సాధింపు చర్యలు ఆపితే, నిన్నటి శత్రువులు రేపటి స్నేహితులు కాగలరు. § పగటి నిద్ర పనికి చేటు.
పగలు చూస్తే రాత్రి కలలోకి వస్తుంది. § పగలు చెయ్యి లాగితే రానిది, రాత్రి కన్నుగీటితే వస్తుందా?
పగలూ, వగలూ నిప్పులాంటివి. § పగలెల్లా బారెడు నేశాను – దీపం తేరా దిగనేస్తాను అన్నాడట నేతన్న.
పగవాడిని పంచాంగం అడిగితే మధ్యాహ్నమే మరణం అన్నాడట. § పట్టినదంతా బంగారం – ముట్టినవల్లా ముత్యాలు.
పగిలిన మనసును అతకవచ్చు, కానీ ఓటిచప్పుడు వినిపిస్తూనే ఉంటుంది. § పచ్చగా వుంటే పదిమంది చుట్టాలు.
పట్టణాల్లో సౌకర్యాలు ఎక్కువగా లభిస్తూండడం వల్ల అక్కడికి పల్లెప్రజలు వలస పోతున్నారు.
పట్టు పట్టరాదు, పట్టి విడువరాదు. § పట్టుకొన్నవాడు 'మట్టగుడిశ' అంటే పైనున్నవాడు 'జెల్ల' చేప అన్నాడట.
పట్టుకొమ్మను నరుక్కున్నట్లు. § పట్టుచీర ఎరువిచ్చి, పీట పట్టుకుని వెంట తిరిగినట్లు.
పట్టుదల గలవారు శ్రమను లెక్క చేయరు, శ్రమించేవారు ఆటంకాలున్నా పురోగమించగలరు
పట్టుదల, సాహసం వున్నవారికే విజయం. § పట్టుబట్టి సాధించుకోవలసింది కీర్తి. పదిలంగా సంరక్షించుకోవలసింది గౌరవం.
పట్టుమని పదిమంది ఉంటే దేశానికి పట్టిన అరిష్టాలను తొలగించవచ్చు. § పట్టెడు పెడితే పుట్టెడు పుడుతుంది.
పట్టెడు బొట్టుంటే పది లక్షలు స్త్రీకి. § పడతి పరువాలు పంచదార గుళికలు. § పడే జాగాకే కాళ్లు ఈడ్చుకుపోతాయి.

పడమట కొఱ్రువేస్తే పందిళ్లమీద రాజనాలు పండుతాయి. § పడమట కొఱ్రువేస్తే పాడి ఆవు రంకె వేస్తుంది.
పడమట పిసరంత మబ్బు నడిస్తే పాతాళందాకా వాన. § పడమట మెరిసిన పది ఘడియలకు వాన.
పడమట మెరిస్తే పంది కూడా నీళ్లలో దిగదు. § పడిసెం పదిరోగాల పెట్టు. § పడుగూ పేకలాగా.
పడుచుపిల్ల కనుగీటు యువహృదయపు తడబాటు. § పడుచుల కాపురం – చితుకుల మంట. § పడ్డవారు చెడ్డవారు కారు.
పడుచులతో సయ్యాట – పాములతో చెలగాటం ఒకటే. § పడ్డ గోడలు పడ్డట్టుండవు – చెడిన కాపురం చెడినట్లుండదు.
పత్రి దేవుని మీద – భక్తి చెప్పులమీద. § పదవులు మావి – బాధలు మీవి. § పదిమందిలో బిగ్గరగా మాట్లాడకూడదు.
పదార్థము, శక్తులు కలిసి ఒక్కటి Matter Energy' అవుతుంది. అవి రెండు కాదు, ఒక్కటే.
పది రాళ్లు వేస్తే ఒక రాయైనా తగులుతుంది. § పది వూళ్ల పాపరాజులాగా. § పదుగురాడుమాట పాటియై ధర చెల్లు.
పదిమంది కళ్ల పడ్డ పాము చావక బ్రతుకుతుందా? § పదిమంది చేరితే పనిపాడు. § పదిమంది నడిచిందే బాట.
పదునెనిమిది పురాణాల సారం పిండగా పిండగా చివరకు తెలిందేమంటే పరోపకారమే పుణ్యము, పరపీడనే పాపం.
పద్మాసనం వేసుకుని కూర్చుంటే పరమాన్నం వడ్డిస్తారా? § పని ఉన్న ప్రతి చోట సమస్యలుంటాయి.
పని చిన్నదైనా, పెద్దదైనా, ప్రముఖమైనదైనా, కాకున్నా శ్రద్ధతో, జాగ్రత్తతో చేయటం ముఖ్యం.
పని చేయటం వలన ప్రయోజనం ఉంటుంది. వట్టి మాటలవల్ల ఏమీ ప్రయోజనం ఉండదు.
పని చేయనివాడే సోమరిపోతు కాదు, పని బాగాచేయనివాడు కూడ సోమరిపోతే § పని చేసేవారే నేర్చుకోగలరు.
పని తక్కువ – పాకులాట ఎక్కువ. § పని ముద్దా? పాటు ముద్దా? § పని లేని పాపరాజులాగా.
పని మోతాదు పెంచి ఆలోచనా మోతాదు తగ్గించాలి. § పని సమర్థవంతంగా చేసి చూపించగలిగిన వారు ధనికులౌతారు
పని సమయంలో ఆడుకొనడం వినోదం కాదు. అది ఖూనీ చేయడంతో సమానం.
పనికంటే నువ్వు గొప్పవాడినని అనుకొంటే ఆ పని విఫలమౌతుంది. § పనిని పూర్తి చేయాలంటే కావలసిన సాధనం విజ్ఞానం.

పనికి పంగనామం పెట్టి గంపజాతర నెత్తికెత్తుకున్నట్లు. § పనికి పరాకు – తిండికి హుషారు.
పనికి పాతిక నష్టం – పరక లాభం. § పనికి పీనుగ – తిండికి ఏనుగు. § పనికి వచ్చి సరదా తీర్చమన్నట్లు.
పనిగలవాడు పందిరేస్తే పిచ్చుకలు వాలగానే పడిపోయిందట. § పనిచేయకుండా తిండి తినేవాడు దొంగతో సమానం.
పనిచేయనివాడు ఇంటికి చేటు. § పనిచేసే చేతులు సుందరమైనవి. § పనిచేసే రంగంలో మన సేవ జీవితానికి సార్థకత ఇస్తుంది.
పనిచేసిన రంగంలో మనం చేసిన సేవ జీవితానికి సార్థకత చేకూరుస్తుంది. § పరకాంత పొందు తాచుపాము పడగ.
పనిచేస్తుంటే మానవుని విచారం మాసిపోతుంది. § పనిని పూర్తి చేయాలంటే మనకు కావలసిన సాధనం విజ్ఞానం.
పనిని మధ్యలో వదిలి వేయటం సులభం. ఎవరైనా చేయగలరు. కానీ పనికి వేలబడి, అతుక్కొని ఉండగలగటమే అసలైన బలం.
పనిముందా? తిండి ముందా? § పనిలేని మంగలి పిల్లితల గొరిగినట్లు. § పనిలో ఏ మాత్రం లోపం వచ్చినా అది మనిషిని తినేస్తుంది.
పనిలో జీవించే వాడే ఎక్కడైనా నిలబడతాడు. దిక్కులు చూసేవాడు బికారి అవుతాడు. § పనీలేదు – పాటూలేదు.
పనులు ఎలా చేయాలో ఎప్పుడూ చెప్పకు, ఏమి చేయాలో చెప్పు, చాలు. వాళ్లు తమ సృజనాత్మకతతో ఆశ్చర్యపరుస్తారు.
పన్నెండామడల మధ్య బ్రాహ్మణుడు లేకపోతే యజ్ఞం చేయిస్తానన్నాడట. § పప్పుకూటికి ముందు – చాకిరికి వెనుక వుండాలి.
పప్పులో ఉప్పు వేసేటప్పుడు ***‘చెప్పెయ్యవే కోడలా’*** అంటే, పప్పులో చెప్పువేసి, అత్త ‘కంచం అంచు’న పెట్టిందట.
పరగడున వేడినీళ్లు తాగటం, మలబద్ధకాన్ని పారదోలటం. § పప్పులేని పెళ్లి – ఉప్పులేని కూర.
పరధనాలను, పరస్త్రీలను మనస్ఫూర్తిగా కోరుకోనివాడు దేవుడే. § పరనింద గృహక్షయం – యతినింద కులక్షయం.
పరమహంస స్థితికి చేరినవాడు పసిబిడ్డతో సమానము. అట్టి వారికి స్త్రీ, పురుష విచక్షణ తెలియదు.
పరమాత్మకు కామం లేదు. కేళీ విలాసాలు లేవు. ఉన్నవని చెప్పే సాహిత్యాలను, పాటలనూ పాదధూళివలె విడవాలి.
పరమాత్మను సేవించగలిగితే ముక్తి లభిస్తుంది. దేవుళ్లను సేవిస్తే ఉత్తమజన్మ లభిస్తుంది.
పరమాత్మపై చూపే వల్లమాలిన ప్రేమనే భక్తి అంటారు. § పరమానందయ్యగారి శిష్యులలాగా.

పరవిద్యలో ఒక అంశం మాత్రమే మనం నేర్చుకునే పరిజ్ఞానం. § పరిశ్రమలతో సంబంధంలేని శాస్త్రీయ పరిశోధనకు విలువలేదు.
పరహింసా ప్రయత్నంలో లక్షలాది వ్యక్తుల బలిదానం కంటే ఒక్క నిష్కపట వ్యక్తి ఆత్మార్పణం లక్షరెట్లు గొప్ప.
పరాజయం అంటే నీవు చేసే పనిని వదలిపారిపొమ్మని కాదు. పనిని మరింత శ్రద్ధగా, పట్టుదలగా చేయమని అర్థం.
పరాజయాల నుండి గుణపాఠం నేర్చుకోవాలి, విజయాల నుంచి వినయం నేర్చుకోవాలి.
పరాజితులు వాళ్లు చేసిన వాగ్దానాలకు తరచు భంగం కలిగిస్తుంటారు. విజేతలు అన్నమాటకు కట్టుబడి ఉంటారు.
పరికిణీ, పావడాలు పరువాల ఆవడలు. § పరిపూర్ణత ఊహాత్మక స్థితి. § పరులసొమ్ము పాపిష్టిది.
పరిపూర్ణత్వ దిశా పయనమే జీవితసారం § పరిమళం లేని పుష్పం వ్యర్థం.పనికిరాని మాటలు వినసొంపైనా నిష్ప్రయోజనం.
పరిమిత సంతానం ఆనందానికి సోపానం. § పరిశుద్ధ హృదయం నుండి వెలువడినమాట ఎప్పటికీ నిష్ఫలం కాదు.
పరిశుద్ధమైన మనసు గలవాడు దేనికి భయపడనవసరం లేదు. § పరుగెత్తడం చాలా సులభం. నిశ్చలంగా వుండటం చాలా కష్టం.
పరిశ్రమించే కృషీవలునికి పని బరువంటూ ఉంటుందా? ఇన్ని కొమ్మలు ఎలా మోయగలనని ఏ చెట్టయినా అంటుందా?
పరిస్థితులు అనుకూలించనప్పుడు తొందరపాటు పనికిరాదు. § పలువురి కోసం ఆలోచించి, కృషి జరుపు, ఆనందించు.
పరుగెత్తి పాలు తాగేకన్నా, నిలబడి నీళ్లు తాగటం మేలు. § పరుగెత్తే మనసును అదుపులో వుంచాలంటే ధ్యానం ముఖ్యం.
పరుల దయ కోరటం తన స్వాతంత్ర్యాన్ని అమ్ముకోవడమే. § పరుల సొమ్ము పామువంటిది.
పరుల సొమ్ము పేలపిండి. § పరుల హితం కోసం తన సుఖాన్ని కూడా త్యాగం చెయ్యటం నిజమైన సేవ.
పరులకు ఆనందం కలిగిస్తూ తన పనులు చేసుకోవడమే చాతుర్యం § పరులను తనవైపుకు ఆకర్షించే అయస్కాంతం ప్రేమ.
పరులను పడగొట్టే ప్రయత్నంలో నువ్వే పడిపోగలవు. § పరులను ప్రేమించని వ్యక్తి పరమాత్మను ప్రేమించలేడు.
పరులయందు ఉపకార బుద్ధి కలిగి వుండాలి. § పరులహితం కోసం తన సుఖాన్ని కూడా త్యాగం చెయ్యటం నిజమైన సేవ.
పరువాల పొందుకు పరదాలు అడ్డెందుకు? § పరువాల పోరు మధువుల పుంత. § పరువిచ్చి పరువు తెచ్చుకో.

పరువు లేని బ్రతుకు పరమ రోత. § పరువుకీ, కరువుకీ డబ్బు. § పరుషంగా మాటలాడటం బాణం దెబ్బ కన్నా బలమైనది.
పరుషపు ఎంతమాత్రం మాట్లాడగూడదు. § మితాహారం ఎన్నో ఆరోగ్య సమస్యలను దూరం చేస్తుంది.
పరోపకారం ఇదం శరీరం. § పవిత్ర మనస్కులే పరమేశ్వర సాక్షాత్కారం పొందగలరు. § పాచిన కూరలు బాపనికన్నట్లు.
పరోపకారః పుణ్యాయ పాపాయ పరపీడనం. పరులకు ఉపకారం చెయ్యడమే పుణ్యం, పరులకు బాధ కలిగించడమే పాపం.
పలువురి కోసం ఆలోచించు, కృషి జరిపి ఆనందించు. § పళ్ళూడకొట్టుకోవటానికి ఏ రాయైనా ఒక్కటే.
పవిత్ర ఆలోచనలతో మాట్లాడిన, పనిచేసిన వ్యక్తిని విడువని నీడలాగా ఆనందం వెంట వుంటుంది.
పవిత్ర మానవజన్మ యెత్తి మృగంవలె, పశువువలె జీవించడం మానవత్వానికే అవమానం. § పశువుల పాలు మేపును బట్టి.
పవిత్ర శీలం, ధర్మమార్గం, ఉత్తమ జీవనం. ఈ మూడింటినీ ఆచరించడం ద్వారా దుఃఖాన్ని దూరం చేసుకోవచ్చు.
పవిత్రతా, అపవిత్రతా అంతా మనసు లోనే ఉన్నాయి. § పశువుల విరివి – పంటకు తేట. § పసిపిల్లలు దేవుడితో సమానం.
పవిత్రమైన మానవజన్మ యెత్తి మృగంవలె, పశువువలె జీవించడం మానవత్వానికే అవమానం.
పశుగ్రాసం, గానుగపిండి ఆవుకు ప్రీతికరమైనట్లు, భగవంతుడికి పేదల, దీనుల భక్తి బాగా యిష్టం.
పసిపిల్లలు, తాగుబోతులు నిజం చెబుతారు. § పసుపు, కుంకుమల కోసం పది మైళ్లయినా వెళ్లాలి.
పాంచ భౌతికం, దుర్బలమైన ఈ కాయం ఎప్పుడు విడుచునో తెలియదు.
పాండవుల సంపాదన దుర్యోధనుల వారి పిండాకూళ్లకు సరి. § పొగడ్తలకు పొంగి పోవద్దు. విమర్శలకు కుంగిపోవద్దు.
పాండిత్యం వుండి కూడా చెడు పనులు చేయడంలో ఆసక్తి కలవాడు గుడ్డివాడు.
పాండిత్యాన్ని పెంపొందించేదానికంటే, శీలాన్ని తీర్చిదిద్దగలిగిందే నిజమైన చదువు.
పాకీ పని పాలకుని కృషికి ఏ మాత్రం తీసిపోదు. శ్రామికుడు, కూలీ, కార్మికుడు, కృషీవలుడూ అందరూ పూజనీయులే.

పాచిపండ్లవాడు కూడబెడితే, బంగారు పండ్లవాడు అనుభవించాడట. § పాటకు పది ఫణుతులు.
పాటిమీద గంగానమ్మకు కూటిమీదే ధ్యాస. § పాటు చేతకానివాడు మాటల మోసగాడు. § పాటు పడితేనే భాగ్యం.
పాటుకలిగితే కూటికి కొదువా? § పాటులెల్ల పొట్టకూటికే. § పాడి గుట్టు – పంట రట్టు.
పాడి పసరము, పసిబిడ్డ ఒకటే. § పాడిందే పాడరా పాచిపండ్ల దాసరీ!. § పాడికి పంట తమ్ముడు.
పాడికుండలు పగులకొట్టినట్లు. § పాడిని దాచాలి – పంటను పొగడాలి. § పాడువూరికి నక్క తలారి.
పాడే నోటికి పాట పండుగ. § పాత రోత – కొత్త రుచి. § పాత చుట్టం – పాత చింతకాయపచ్చడి.
పాత గ్రంథాలలో ఉన్నంత మాత్రాన ఆ విషయాలను పవిత్రంగా, సత్యంగా భావించనవసరం లేదు.
పాత చింతకాయ పచ్చడి. పాతది పనికి రాదు – కొత్తది కొరగాదు. § పాతమిత్రుడు కొత్త అద్దం వంటి వాడు.
పాత దారులు కొత్త తలుపుల్ని తెరవలేవు. మార్పును స్వీకరించినప్పుడే కొత్త ప్రపంచాన్ని చూడగలుగుతాం.
పాతకట్టెలు మంటలకు, పాతసారా తాగటానికి, పాతమిత్రులు నమ్మటానికి, పాత రచయితలు చదవటానికి మంచివి.
పాత్ర యెరిగి దానం యివ్వాలి – వంశ మెరిగి బిడ్డను తెచ్చుకోవాలి. § పానకంలో పుడకలాగా. § పాపీ చిరాయువు.
పాప భూయిష్టమైన సంపాదన నశించిపోక తప్పదు. § పాప కర్మలకు అంధకారం అవసరం.
పాపం దాగి వుండదు. అది మనిషి ముఖం మీద తాండవిస్తుంది. § పాపిట వంకరయితే బ్రతుకంత వంకరే.
పాపకార్యాలు, అధర్మ కార్యాలను త్యజించండి. వీటన్నింటినీ అసహ్యించుకుంటాడు దేవుడు. § పాపాల భైరవుడు.
పాపభీతి, దైవప్రీతి కలిగి ధర్మయుక్తంగా ప్రవర్తించి తరించండి. § పాపమని పాలు పోస్తే, ఒద్దని ఒలకపోశాడట.
పాపము ఒక్కటే. అది ఇతరులను బాధపెట్టడం. పుణ్యం కూడా ఒక్కటే. అది ఇతరులను సంతోషపెట్టడం.
పాపి సముద్రానికి పోతే అరికాలు తేమ కాలేదుట. § పాపిసొమ్ము పరులపాలు – ద్రోహిసొమ్ము దొంగలపాలు.
పాము చావరాదు – బడిత విరగరాదు. § పాము చుట్టము – పడగ పగ. § పాము పడగ నీడన కప్ప చందాన.

పాముకాళ్లు పాముకే ఎరుక. § పాముకు పళ్లలో విషం – జ్ఞాతికి కండ్లలో విషం. § పాముకు పాలు పోసినట్లు.
పారిశ్రామిక నాగరకతలో మంచీ, చెడూ వున్నాయి. మంచినంతా శ్రీమంతులు, చెడునంతా బీదలు అనుభవిస్తున్నారు.
పారిశ్రామికాభివృద్ధి, సమాజాభివృద్ధి జరిగేలా విద్యారంగం వుండాలి. § పారే ఏటికి నీరు పండుగ.
పాల పొంగు – పడుచు పొంగు. § పాలకొండ లోయల్లో బంతులాట అన్నట్లు. § పాలకోసం పొదుగు కోసినట్లు.
పాలు తాగి రొమ్ము గుద్దినట్లు. § పాలు పొంగటం పొయ్యిపాలుకే. § పాలు మా వాళ్లకి పోస్తావా? మీవాళ్లకి పోస్తావా?
పాషాణపు చుక్క పాలను విషం చేసినట్లు అస్పృశ్యత హిందూ మతాన్ని కలుషితం చేస్తున్నది. § పిరికివాని బింకంలాగా.
పిండార బోసినట్లు వెన్నెల. § పిండి బొమ్మ చేసి ఆడబిడ్డంటే, ఆడబిడ్డ తనాన అదిరదిరి పడిందిట.
పిండికొద్దీ రొట్టె – తిండికొద్దీ పసరం. § పిండేవాడు పిండితే పిటుకురాయైనా పాలిస్తుంది. § పిత్తిన ముత్తయిదువ వలె.
పిచ్చి కుదిరింది, రోకలి తలకు చుట్టమన్నాడట. § పిచ్చి కుదిరితే గానీ పెళ్లికాదు – పెళ్లి అయితే గానీ పిచ్చి కుదరదు.
పిచ్చివాడికి లోకమంతా పిచ్చే. § పిచ్చివాని చేతిలో రాయిలాగా. § పిచ్చుకమీద బ్రహ్మాస్త్రం. § పిత్తి నేల గోకినట్లు.
పిట్టకు పట్టేదెంత? § పిట్టకొంచెము – కూత ఘనము. § పిట్టపోరూ పిట్టపోరూ పిల్లి తీర్చినట్లు. § పిరికివానికే పిడికెడంత మీసాలు.
పిడుగుకు గొడుగడ్డమా? § పిడుగుకూ, బియ్యానికి ఒకే మంత్రమా? § పితికే బర్రెను యిచ్చి పొడిచే దున్నను తెచ్చుకున్నట్లు.
పిత్త సత్తువ లేదు గానీ పాసనాలకు మందట. § పిరికివాడి తెలివి దూరదృష్టితో పనిచేయలేదు.
పిరికితనం, హింస, వీటిలో ఒకదానిని ఎన్నుకోవలసి వస్తే హింసవైపు మొగ్గటమే మంచిది.
పిరికివాడు పిరికితనంతోనే ఉండిపోతాడు, వీరుడు సాహసంతో ముందుకు సాగుతాడు.
పిరికివాళ్లు చనిపోయేముందు ఎన్నోసార్లు చనిపోతూ ఉంటారు. ధైర్యవంతుడు మరణాన్ని ఒక్కసారే చవి చూస్తాడు.
పిర్రలు చూసి పీట వేసినట్లు. § పిలక పెట్టుకున్న ప్రతి మనిషి హిందువు కాడు. § పిల్లలకి కిటికీలాంటి వాడు ఉపాధ్యాయుడు
పిలవని పేరంటమునకు పోదగదు. § పిలిచి పిల్లనిస్తానంటే వంక పెట్టినట్లు. § పిదప కాలానికి పిదప బుద్ధులు.

పిలిచేవారుంటే బిగిసేవారికి కొదువలేదు. § పిల్ల గలవాడు పిల్లకేడిస్తే, కాటివాడు కాసుకేడ్చినట్లు. § పిల్ల చచ్చినా పురుటి కంపు పోలేదు.
పిల్ల పిడికెడు, గూని గంపెడు. § పిల్ల ముద్దుగాని అల్లరి ముద్దా! § పిల్లకాకికేమి తెలుసు ఉండేలు దెబ్బ!
పిల్లకాయ – పిల్లకాకి. § పిల్లనిచ్చినవాడు ఈగ – పుచ్చుకున్నవాడు పులి. § పిల్లి ఎదురైతె తల్లి గూడా శత్రువవుతుంది.
పిల్లల జీవితాలలో ముందుగా వినయవిధేయతలు నేర్పండి, మిగిలిన చదువులు, బుద్ధులు అవే అలవడతాయి.
పిల్లలు అమ్మ హృదయాన్ని ముక్కలు చేయడానికి పుడతారు– అంటారు. § పిల్లికి కూడా భిక్షం పెట్టనట్లు.
పిల్లలు పేదవాడి సంపద. § పిల్లల్లో నిబిడీకృతమైన జ్ఞానాన్ని మేల్కొలపడమే ఉపాధ్యాయుడు చేయవలసిన పని.
పిల్లా అని పిలిస్తే పెళ్లి చేసుకుంటావా అని అడిగిందట. § పిల్లి పిల్లలను త్రిప్పినట్లు. § పిల్లికి ఎలుక సాక్షి.
పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగుతూ ఎవరూ చూడటం లేదనుకుంటుందట. § పుట్టమీద తేలుకుడితే నాగుపాము కరచినట్లే.
పిల్లికి చూపులేకపోతే ఎలుక తోక / ముడ్డి చూపిస్తుంది. § పిల్లికి చెలగాటం – ఎలుకకు ప్రాణసంకటం.
పిల్లికి రొయ్యల మొలతాడు కట్టినట్లు. § పిల్లిని చంకలో పెట్టుకుని పెళ్లికి వెళ్లినట్లు.
పిల్లిని చంపిన పాపం గుడి కట్టించినా పోదు. § పిల్లిమెడలో గంట కట్టేదెవరు? § పీట పగిలేటట్లు తిన్నట్లు.
పీటకు పిఱ్ఱకు వైరం. § పీడిత ప్రజల బాధ నుండి పుట్టిన అగ్ని అంతటిని దహిస్తుంది. § పుట్టి చచ్చినా కొడుకే మేలు.
పీనుగుమీద పిండాకూడు. § పుండు మానినా మచ్చమానదు. § పుండుకు పుల్ల మొగుడు. § పుట్టి మునిగినట్లు.
పుండున్నచోటే పుల్ల తగుల్తుంది. § పుండుమీద కారం చల్లినట్లు. § పుక్కిట పురాణం. § పుట్టెడు అప్పులు.
పుచ్చుకున్నప్పుడు కొడుకుపుట్టినంత సంతోషం, యిచ్చేటప్పుడు మనిషిపోయినంత బాధ.
పుట్టంగ పురుడు – పెరగంగ పెళ్లి. § పుట్టనివాడు, గిట్టినవాడు పుణ్యాత్ములు. § పుట్టమన్ను వేస్తే పుట్లకొద్దీ పంట.
పుట్టిన శరీరం గిట్టక తప్పదు. § పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు సాగే యాత్ర సంసారం.
పుట్టినప్పుడు భార్యాపిల్లలు తోడుగా రాలేదు. చనిపోయినప్పుడూ తోడు రారు. § పుట్టినవాడు గిట్టక మానడు.

పుట్టుక, పెంపు, వార్ధక్యం, నశింపు లేనివాడు పరమాత్మ. అన్నీ వున్నవాళ్ళే దేవుళ్లు. § పుట్టుకతో వచ్చిన బుద్ధి పుడకలతో గాని పోదు.
పుట్టుకతోనే ఎవరూ విజేతలుగా పుట్టరు, పనులను అలవాటుగా చేసేవారు విజేతలు అవుతారు. పరాజితులు అలా చేయరు.
పుట్టెడు నువ్వుల్లోపడి దొర్లినా అంటేగింజే అంటుతుందిగానీ అంటనిది అంటదు. § పుడుతూ పుత్రులు – పెరుగుతూ శత్రువులు.
పుణ్యం పుట్టెడు – పురుగులు తట్టెడు. § పుణ్యంకొద్దీ పురుషుడు – దానంకొద్దీ బిడ్డలు. § పుబ్బలో పుట్టి మఖలో మాడినట్లు.
పుణ్యంకొద్దీ పురుషుడు – విత్తంకొద్దీ వైభవం. § పుణ్యవతి, అన్నపూర్ణ లభించే దాకా భాగ్య చక్రము తిరిగే దాకా ఎదురుచూడాలి.
పుణ్యానికి పిలిచి కొలిస్తే పిచ్చికుంచమని పారపోశాడట. § పుణ్యానికి పోతే పాపం చుట్టుకున్నట్లు.
పుత్రుడైనా సరే అపరాధానికి తగ్గట్టుగా దండించాలి. § పుబ్బ ఉబ్బి కురిసినా చెట్టు కింద గడ్డ నానదు.
పుబ్బ రేగినా బూతురేగినా నిలువవు. § పుబ్బలో చల్లినా, బూడిదలో చల్లినా ఒక్కటే. § పురుషత్వం గల యోగి దేనికీ బానిస కాడు.
పుబ్బలో చల్లేదానికంటే దిబ్బలో చల్లేది మేలు. § పురుష ప్రయత్నం ఉన్నప్పుడే దైవానుగ్రహం ఉంటుంది.
పురాణాలు పిట్టకథలకు పుట్టినిల్లు. § పురిటిలోనే సంధి కొట్టినట్టు. § పురుగు బట్టను కొరికినట్లే ఈర్ష్య మనిషిని కొరుకుతుంది.
పురుషుడు చేసే అపరాధాలలో ముఖ్యమైనది తన అర్ధాంగిని చులకన చేసి మాట్లాడటం, లోకువగా చూడటం.
పురుషుని అపరాధాల్లో ముఖ్యమైనది: అర్ధాంగిని చులకన చేసి మాట్లాడటం, లోకువగా చూడటం.
పురుషులందు పుణ్య పురుషులు వేరయా! § పుర్రెకొక తెగులు. § పుట్టుకతోనే పిల్లల విద్యాభ్యాసం ప్రారంభమవుతుంది.
పుర్రెకొక బుద్ధి – జిహ్వకొక రుచి. § పులి కడుపున పిల్లులు పుడతాయా? § పులి మీసాలతో ఉయ్యాల ఊగినట్లు.
పులిని చూచి నక్క వాత పెట్టుకొన్నట్లు. § పులిమీద పుట్రలాగా. § పుల్లయ్య వేమవరం వెళ్లి వచ్చినట్లు.
పులుసు తింటుంటే పిల్లలకు ముక్కలు, అమ్మకు పులుసు దక్కుతాయి. అయినా అమ్మ కడుపు భరీగా నిండుతుంది.
పువ్వు ఎంత అందంగా వున్నా పరిమళం లేకుంటే వ్యర్థమే. క్రియాశూన్యమైన మాటలు వినసొంపుగా వున్నా నిష్ప్రయోజనం.
పువ్వులమ్మిన చోటే కట్టెలమ్మినట్లు. § పువ్వులా విచ్చుకుంటా తుమ్మెదలా దోచుకో అందట.

పువ్వుల్లా నవ్వాలి. పక్షుల్లా స్వేచ్ఛగా సాగాలి. § పుష్పాల సువాసన, మనిషి యోగ్యతా దాచినా దాగని వస్తువులు.
పుష్యమాసానికి పూసంత వేసంగి. § పుష్యమి కురిస్తే పిట్టకూడా తడవదు. § పుస్తక జ్ఞానం కంటే అనుభవ జ్ఞానం ముఖ్యం.
పుస్తక పఠనం అలవాటున్నవాడు ఎక్కడున్నా సుఖంగా జీవించగలడు. § పుష్యమాసంలో పూసలు గుచ్చే పొద్దుండదు.
పుస్తకం గొప్పతనం ఉన్న విషయం మీద ఆధారపడదు. అది మనకు అందించే ప్రేరణపై ఆధారపడి ఉంటుంది.
పుస్తకం, వనిత, విత్తం — పోతే తిరిగి రావు, వచ్చినా చిరిగిపోయి, భ్రష్టమై కొద్ది కొద్దిగా రావచ్చు.
పుస్తకాన్ని ఉచితంగా యిస్తే చదవటం నిర్లక్ష్యం చేస్తారు. కొంటే చదువుతారు. § పూట గడుస్తుందిగానీ మాట నిలచిపోతుంది.
పుస్తకాలను చదివి సరిపెట్టుకోకు. మనుషులను కూడా చదువు. ముఖ్యంగా నిన్ను నువ్వు చదువుకో.
పుస్తకాలను ప్రేమించనివాడు, వాటిని నమ్మనివాడు అపకీర్తితో కన్ను మూయడానికి అర్హుడు.
పూచింది పుడమంత, కాచింది గంపంత. § పూచిన పూలన్నీ కాయలైతే చెట్టు బతుకుతుందా?
పూజ కంటె నామస్మరణకే ప్రాధాన్యత, పవిత్రత వుంది. § పూజ కంటే సేవాభావం ముఖ్యం.
పూజకన్నా బుద్ధి – మాటకన్నా మనసు ప్రధానం. § పృథ్వీ ప్రయోగం మన శత్రుదేశాలకు భయం పుట్టించింది.
పూటకూళ్లమ్మకు పుణ్యంతో పని లేదు. § పూటకూళ్ళింటి తిండిలాగా. § పూనినకర్మ పొరుగూరు పోయినా తప్పదు.
పూబోడీ' అంటే, 'ఎవర్రా బోడీ? నీ అమ్మబోడి, నీ అక్కబోడి' అందట. § పూర్ణం లేని బూరె – వీరణంలేని పెళ్లి.
పూర్తిగా వినకుండా ఖండించడం మంచిది కాదు. ఆ మాత్రం సహనం కూడా లేని వ్యక్తితో చర్చించటమే తప్పు.
పూర్తిగా సంధి కుదిరినా శత్రువుతో కలిసిమెలసి ఉండరాదు. § పూవు పుట్టగానే తెలుస్తుంది కళ. § పూవు పుట్టగానే పరిమళిస్తుంది.
పూవులోని పరిమళంగా, అద్దంలోని ప్రతిబింబంలా దేవుడు నీలోనే వున్నాడు, ఆయన కోసం బయటకు ఎందుకు వెతుకుతావు.
పెంటకొద్దీ పంట. § పెట్టకపోయినా పెట్టే యిల్లు చూపమన్నారు. § పెట్టగతులు లేకున్న పుట్టగతులు వుండవు.
పెట్టనమ్మ పెట్టనే పెట్టదు పెట్టే ముండ కేమొచ్చింది రోగం అన్నాడట. § పెట్టి దెప్పితివో – పెద్దల తిడితివో.

పెట్టి పొయ్యనమ్మ కొట్టవచ్చిందిట. § పెట్టినదే తనది – కూడ బెట్టినది యితరులది. § పెదవుల రుచి పెదవులకే తెలుసు.
పెట్టినమ్మ పుణ్యాన – పెట్టనమ్మ పాపాన. § పెట్టు చుట్టం – తిట్టు పగ. § పెట్టుబడిలేని సేద్యం – చద్దిలేని పయనం.
పెడతానంటే ఆశ – కొడతానంటే భయం. § పెడితే తింటారుగానీ తిడితే పడతారా?
పెడితే పెళ్లి పెట్టకపోతే పెటాకులు. § పెత్తనానికి పోతే దుత్త చేతికొస్తుంది. § పెదవి దాటితే పృథ్వి దాటుతుంది.
పెదవుల పరిచయం ఎదలకు పరిణయం. § పెదవుల మధువులు, కౌగిలి విందులు మల్లెల జాతర అందట.
పెదాలమ్మ వేటలో అలుపుండదన్నట్లు. § పెద్ద యింటి గుట్టు, పెద్ద చెరువు కంపు తెలియవు.
పెద్ద యింటి గోత్రాలు దేవుడి కెరుక. § పెద్ద యింటి భాగోతం. § పెద్ద యింటి రంకు, పెద్ద చెరువు కంపు తెలియవు.
పెద్దల మంచినడవడి పిల్లల నడతకు ఒరవడి. § పెద్దలమాట చద్దిమూట. § పెద్దలు చెప్పే మాటలు వినని వాడే చెవిటి వాడు.
పెద్దలు లేని యిల్లు – సిద్ధులు లేని మఠము. § పెనము మీదనుంచి పొయ్యిలో పడ్డట్లు. § పెరుగుట విరుగుట కొరకే.
పెరటిచెట్టు మందుకు పనికిరాదు. § పెరిగే రోగాలన్ని, ఎదిరించే శత్రువునూ తొందరగా అడ్డుకోవాలి.
పెళ్లి కానుకలతో విచిత్ర కుటుంబం జ్వాలాద్వీప రహస్యం. అదే చివరకు మిగిలేది § పెళ్ళంటే నూరేళ్ల పంట.
పెళ్లికి పోతూ పిల్లిని చంకన పెట్టుకొని పోయినట్లు. § పెరుగుతూ పెరుగుతూ పెద్దబావ కోతి అయినట్లు.
పెళ్లికి బొట్టుపెట్టి పిలిస్తే వెళ్లక, పెంకుపట్టుకుని వెనుకదారిన పులుసు కోసం వెళ్ళిందట.
పెళ్లికి వచ్చిన వాళ్ళంతా పెళ్లికూతుళ్లేనా? § పెళ్లికి వచ్చేవారే చేస్తారు పెళ్లి పనులు, పెళ్లామా! నువ్వు ఒళ్లు అలిపించుకోకు.
పెళ్లికొడుకు కుడికాలు చూచి అత్త ఏడుస్తుంటే,. § పెళ్లికొడుకు మావాడేగానీ, చెవి పోగులు మాత్రం మావిగావు.
పెళ్లినాటి పప్పుకూడు రోజూ దొరుకుతుందా? § పెళ్లినాడే పరగడుపన్నట్లు. § పేదకు పెన్నిధి దొరికినట్లు.
పెళ్లిని చూస్తూ ఒకడుంటే, పెళ్లాన్ని చూస్తూ ఒకడున్నాడట. § పెళ్లిలో పుస్తె కట్టడం మరచిపోయినట్లు.
పెళ్ళాం పోతే పురుషుడు మళ్ళీ పెండ్లికొడుకు. § పెళ్లి అయిన యింటిలో ఆరునెలలు కరువు. § పెళ్ళీ – పెటాకులు.

పేదరికం ఎక్కడ వున్నా శాంతి సౌభాగ్యం కుంటుబడతాయి. § పేదతనం తరచు మనకు అనేక గుణపాఠాలు నేర్పుతుంది.
పేదరికం గారడీ చేస్తే పోయేది కాదు. దానిని గురించి కృషి చేయాలి. తీవ్రమైన కృషి చేయాలి.
పేదల కడుపు ధనవంతులు కొడితే ధనవంతుల కడుపు దైవం కొడతాడు. § పేరు పెండ్లివారిది – తిండి యింటివారిది.
పేదలకు చేరవలసిన తిండి మధ్యలోనివారు దోచుకోకుండా చూడాలి. § పేదలయందు కనికరం కలిగి ఉండు.
పేదవాడి పెళ్ళాం వాడకెల్లా వదిన. § పేదవాణ్ణి చూస్తే పేలాలు త్రుళ్లు తాయి. § పేదవాని కోపం పెదవికి చేటు.
పేదవానికి భగవంతుడు ఆహార రూపంలో గోచరిస్తాడు. § పేదవారికి ధన సహాయం చేస్తుండు.
పేదవారిలోకెల్ల పేదవారితో ఐక్యభావం అలవరుచుకొని వారికి సేవ చేయుట ద్వారా తప్ప ఆత్మజ్ఞానం సిద్ధించదు.
పేనుకు పెత్తనమిస్తే తలంతా తెగ గొరిగిందట. § పేరు ఒకరిది – నోరు ఒకరిది. § పేరు ఒకరిది – పెత్తనమొకరిది.
పేరు ఒకరిది – సౌఖ్యమొకరిది. § పేరు గొప్ప – ఊరు దిబ్బ. § పేరు పల్లకీ మీద – కాలు నేల మీద.
పేరు, ప్రతిష్టలకు ప్రాకులాడవద్దు. § పేరుకే పెద్దరికం – బానిస బ్రతుకు. § పేరులేని వ్యాధికి పెన్నేరు మందన్నట్లు.
పై మెరుగులంటే నాకు తగని ద్వేషం. మనం ఉన్న దున్నట్లుండటమే గొప్ప సంగతి. § పొంగినదంతా పొయ్యి పాలే.
పైకి ఎక్కటానికి నిచ్చెనకు ఉన్న కింది మెట్టు అతి కష్టమైనది.అక్కడ గుమిగూడి నెట్టుకుంటున్న గుంపును దాటటమే కష్టం.
పైకి ఎదిగిన వాడికే కింద పడతానని భయం, నేలపైన ఉన్నవాడికి ఆ భయం లేదు. § పైబడే వయసు సహనాన్ని నేర్పుతుంది.
పైకి చేరటం ఐచ్ఛికం, కిందికి రావటం తప్పనిసరి. చాలా మంది శిఖరంపై దృష్టి నిలిపి మిగతాది మరచిపోతారు.
పైన పటారం – లోన లొటారం. § పైనబడ్డా నేనే గెలిచానన్నట్లు. § పైపనీ, కింద పనీ నేను చూచుకుంటా సహకరించు అన్నాడట.
పైపై ఆడంబరాల ఆకర్షణ కొంతసేపే పనిచేస్తుంది. శాశ్వతంగా హృదయాలలో చెరగని ముద్రవేసిది సత్ప్రవర్తన.
పైరుకు ముదురు – పసరానికి లేత. § పైరుగాలి తగిలితే పంటకు ఏపు. § పైసాకూ, ప్రాణానికి లంకె.
పైసాలో పరమాత్ముడు. § పైసాలో పరమేశ్వరుని చూడడం, పరమేశ్వరుని విస్మరించడం వంటిదే.

పొంకణాల పోతురెడ్డికి ముప్పై మూడు దొడ్లు – మూడు ఎడ్లు. § పొదుగులేని ఆవు పాలిస్తే నాలుకలేని పిల్లి నాకి పోయిందట.
పొంగే పాలను వూదరాదు – వెలిగే దీపాన్ని ఆర్పరాదు. § పొట్టకిచ్చినా, బట్టకిచ్చినా భూమాతే యివ్వాలి.
పొగడ్త పన్నీరు వంటిది, వాసన చూసి వదిలేయాలి గాని తాగుతూ కూర్చోకూడదు.
పొగడ్త మంచిది కాదు. ఉన్న విషయాన్ని స్పష్టంగా చెప్పడం నేర్చుకోవాలి. § పొదుపు పాటించు — దారిద్ర్యాన్ని అధిగమించు.
పొగడ్తలకు పొంగి పోవద్దు. విమర్శలకు కుంగిపోవద్దు. § పొగిడేవారి వలలో చిక్కుకోకు. §
పొట్టకోస్తే అక్షరం ముక్క లేదన్నట్లు. § పొట్టి గట్టి. § పొట్టివానికి పుట్టెడు బుద్ధులు. § పొట్లచెట్టుకు పొరుగు గిట్టదు.
పొడుగు లొడుగు. § పొత్తుల మగడు పుచ్చిచస్తాడు. § పొదుగు కోసి పాలు తాగినట్లు.
పొదుపు చేయవలసిన చోట ఖర్చు చేయకు, ఖర్చు చేయవలసిన చోట పొదుపు చేయకు.
పొదుపు చేస్తూ ఉండటం మంచిపనే, సమయం వచ్చినప్పుడు అది ఎంతో సహాయపడుతుంది.
పొదుపుకు కూడా ఒక నియమం ఉంటుంది. నియమబద్ధం కానప్పుడు అదే లోభితనంగా మారిపోతుంది.
పొద్దు గడిచిపోతుంది మాట నిలిచిపోతుంది. § పొద్దు తిరుగుడు – డొంక తిరుగుడు. § పొరుగూరి వ్యవసాయం.
పొద్దున్నే వచ్చిన వాన – పొద్దుగూకి వచ్చిన చుట్టం పోరు. § పొమ్మన లేక పొగ పెట్టినట్లు.
పొయ్యి ఊదిందంటే బంధువుల రాక. § పొయ్యిలో పిల్లి లేవలేదు. § పొరపాట్లు ఎవరికైనా ఉంటాయి. సరిచేసుకోగలవారే విజ్ఞులు.
పొరుగమ్మ సరిపెట్టుకుంటే – ఇరుగమ్మ ఉరిపెట్టుకుంది. § పొరుగింట చూడరా నా పెద్ద చెయ్యి.
పొరుగింటి కలహం వినవేడుక. § పొరుగింటి జగడం చూడవేడుక. § పొరుగింటి పుల్లకూర రుచి.
పొరుగింటి పొయ్యి మండితే తన పొయ్యిలో నీళ్లు పోసుకున్నట్లు. § కోకముడి విప్పుతూ కోక వెల అడిగినట్లు.
పోచికోలు వాగుడు. § పోటీ పడడం, కొత్త పద్ధతులు పాటించడం పారిశ్రామికంగాభివృద్ధికి రెండు మూలస్తంభాలు.
పోటీ సమానంగా ఉన్నపుడు గెలుపుకు అవసరమైన ఔన్సు బలం గురించి తెలిసిన వాడే విజేత కాగలడు.

పోతే రానివి మూడు కాలం,యవ్వనం, పరువు § పోనున్నది పోకమానదు. § పోయిన క్షణం ఎన్ని రత్నాలు ఇచ్చినా తిరిగిరాదు.
పోయిన నీటికి కట్ట కట్టినట్లు. § పోయిన మగడు పోయినా పొన్నకాయలాంటి గుండు దొరికిందన్నదట.
పోయే కాలానికి కాని బుద్ధి. § పోరాటమే జీవిత లక్షణం § పోరాని చోట్లకు పోతే రారాని నిందలు వచ్చినట్లు.
పోరిన పొరుగు – దాచిన కుండలు మనవు. § పోరు నష్టం –పొందులాభం. § పోరుకు సిద్ధమయితే పోటుకు సిద్ధం అన్నాడట.
పోలీ! పోలీ! నీ భోగమెన్నాళ్ళే అంటే మాఅత్త పొలం నుండి వచ్చేదాకా అన్నదట.
పోసుకోలు కబుర్లు చెప్పే వారిని, మోసగాళ్లను, పుకార్లు పుట్టించే వారిని నమ్మరాదు.
పౌరహక్కులు అణచివేయబడితే, జాతి తన జీవశక్తిని అంతటినీ కోల్పోయి బలహీనంగా, శౌర్యహీనంగా తయారవుతుంది.
పౌరుడు జాతీయ ప్రయోజనాలను గౌరవిస్తూ వాటికి కట్టుబడి వుండాలి. § మెరుపు దీపం కాదు – మబ్బు గొడుగు కాదు.
ప్రకృతి నుండి తనను తాను కాపాడుకోవడానికి మానసికంగా తయారు గావడానికి ఏర్పడినదే మతం.
ప్రకృతిని పరిశీలించడం ద్వారా నిజమైన విద్య మనకు లభిస్తుంది. § ప్రకృతిని, తన ప్రకృతిని ఎరుగలేని అతి దుర్బలుడు మానవుడు.
ప్రకృతియే కళను నేర్పింది. § ప్రజల కోసం, ప్రజలు నెలకొల్పిన ప్రజా ప్రభుత్వం భూతలంపై శాశ్వతంగా నిలిచి వుంటుంది.
ప్రజల భాగస్వామ్యంతో దేనినైనా సాధించగలుగుతాము. § ప్రజల మాట ప్రభువుకు కోట.
ప్రజల మూఢవిశ్వాసాలను పోగొట్టటానికి ప్రకృతిశాస్త్రజ్ఞానం అవసరం. భౌతికశాస్త్రం ప్రశ్నోత్తర రూపంలో ఉండాలి.
ప్రజలందరికీ స్వేచ్ఛ, ఆత్మగౌరవం లోపించిన నాడు స్వరాజ్యం, స్వరాజ్యమే కాదు. § మెరిసేదంతా బంగారం కాదు.
ప్రజలకు లేనిది బలం కాదు, సంకల్పబలం. అది పాతఅలవాట్లను మానుకొని, కొత్తవి నేర్చుకోవటానికి దోహదపడుతుంది.
ప్రజలకు సాంకేతిక విద్య నేర్పంచడం ద్వారా వారికి జీవనోపాధిని చూపించినట్లవుతుంది.
ప్రజలను అలక్ష్యం చేయడం జాతీయ అపచారం. దేశ పతనానికి ప్రజలను నిర్లక్ష్యం చేయటం ముఖ్య కారణం.
ప్రజలు ఉప్పొంగినప్పుడల్లా మేధావులు కదులుతారు. § ప్రజలు చదవటం మానేస్తే క్రమంగా వక్రమార్గనపడి పెరగడం మానివేస్తారు.

ప్రజలు నిన్ను ఒంటరిగా వదలిపెడితే చాలు, జీవితం అద్భుతంగా ఉంటుంది. § ప్రజలే నా పూజ, ప్రజలే నా భగవంతుడు
ప్రజలే ప్రభువుకు అండ. § ప్రజలే వేళ్లు , ప్రభుత్వమే ఫలం. వేళ్లు తియ్యగా ఉంటేనే ఫలం తియ్యగా ఉంటుంది.
ప్రజానాయకులకు వచ్చే బహుమతులు వారివి కావు. వాటిని సమాజసేవకే వినియోగించాలి.
ప్రజాభిప్రాయంతో ముడిపడకుండా కర్తవ్య నిర్వహణ స్వతంత్రంగా సాగాలి. § ప్రజావాణి దివ్యవాణి.
ప్రజ్ఞ కలవారి నుండి ప్రజ్ఞనే తీసుకొనే వాడు పండితుడు, అతడు ప్రజ్ఞతో ధర్మార్థాలను సాధించి సుఖం పెంచుకుంటాడు.
ప్రజ్ఞలేనివాని ముఖ్యలక్షణం ప్రతి విజయాన్నీ ఖండించడం. § ప్రతి చోటా భయపడే వ్యక్తి ఎక్కడా సురక్షితంగా ఉండలేదు.
ప్రతి అడుగును లక్ష్యంగా మార్చటం వల్ల లక్షాన్ని అడుగుగా మార్చి విజయం సాధించవచ్చు.
ప్రతి ఒక్కరు పనుల్లో పాల్గొంటే మనదేశం ఇంతకన్నా వేగంగా ముందుకు వెళుతుంది.
ప్రతి గొప్ప ఆవిష్కరణ మొదట ఘోరవైఫల్యమే. నిరుత్సాహం ఆవరించినా దృష్టి మరల్చకుండా కొనసాగిస్తే మనుగడ లోకి వచ్చిందే.
ప్రతి జనావాసంలో అత్యవసర అంశాలు: మంచి నీరు సరఫరా,మురుగు పారుదల, చెత్త తొలగింపు.
ప్రతి జీవి మంచిగుణాలు కలిగియుండటానికి నిరంతరం శ్రమించాలి. § ప్రతి పనిలో మంచీ చెడూ కలసి వుంటాయి.
ప్రతి తీవ్ర సమస్యకు పరిష్కారమార్గం కూడా ఉంటుంది. దాన్ని కనుక్కోవాలంటే ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి.
ప్రతి పనినీ హేతుబద్ధంగా ఆలోచించి చేయాలి. § ప్రతి మతంలో సత్యం కొంత, అసత్యం మరికొంత వున్నాయి.
ప్రతి పౌరుడు జాతీయ ప్రయోజనాలను గౌరవిస్తూ వాటికి కట్టుబడి వుండాలి. వ్యక్తిగత ప్రయోజనాలను పక్కన పెట్టాలి.
ప్రతి పౌరుడూ హక్కులను మాత్రమే కోరుకుంటూ బాధ్యతలను విస్మరిస్తే అరాచకం తప్పదు.
ప్రతి మతాన్ని, ప్రతి వ్యక్తిని ప్రేమ దృష్టితో చూడాలి. మనలోని మంచితనానికి నిదర్శనం ఇదే.
ప్రతి మనిషి అవసరాలను తీర్చటానికి సరిపడనంతగా భూమి అందిస్తుంది. కానీ ప్రతివాని పేరాశను అది తీర్చలేదు.
ప్రతి మనిషి చెమటోడ్చి ఆహారాన్ని సంపాదించుకోవాలని భగవంతుడి ఆదేశం.

ప్రతి మనిషి జీవితంలో ఎప్పుడూ అవకాశాలు వస్తుంటాయి. వాటిని గుర్తిస్తేనే అభివృద్ధిని పొందగలుగుతాం.
ప్రతి మనిషికి స్వేచ్ఛగా ఓటు వేసే హక్కు వుండాలి. అలా లేనప్పుడు స్వరాజ్యమంటే అర్థమే వుండదు.
ప్రతి రోజూ భజనలు చేసినంత మాత్రాన హృదయానికి శాంతి లభించదు. త్రికరణ శుద్ధితో కూడిన భావాలుపెల్లుబికి రావాలి.
ప్రతి వస్తువు నాణ్యతను పరిశీలించండి. ధరను పోల్చుకొని కొనుగోలు చేయండి. § ప్రతిజీవి మంచిగుణాలు కలిగియుండాలి.
ప్రతి వస్తువూ మారుతుంది, మార్పు లేకుండా ఏదీ ఉండదు. § ప్రతి విషయాన్ని అతిగా ఆలోచించడమే దుఃఖానికి మూలం.
ప్రతి వారికీ మంచి నడవడిక ముఖ్యం § ప్రతి కోరికను అవసరమా, కాదా అని విచక్షణతో సూక్ష్మంగా పరిశీలించాలి.
ప్రతి విషయాన్ని చక్కగా పరిశీలించాలి. పరిశీలించి తెలుసుకోవాలి. తెలుసుకొని ఆనందించాలి.
ప్రతి వ్యక్తీ తన ఉన్నతితో సంతృప్తినొందక, అందరి ఉన్నతిలోనే తన ఉన్నతి కలదనుకోవాలి.
ప్రతికూల వాతావరణం నుంచే క్రమశిక్షణ నేర్చుకోవాలి. § ప్రతికూల ఆలోచనలే శత్రువు కన్నా ఎక్కువ కీడు చేస్తాయి.
ప్రతిక్షణం కోరికలు ఒత్తిడి చేస్తుంటాయి. కోరికలు అవసరాలు కావు. అవసరాలు భౌతికమైనవి.
ప్రతిగృహస్తుడు వేకువనే లేచి యిష్టదైవాన్ని ధ్యానించి, కాలకృత్యాలు, స్నానజపాదులు ముగించాలి.
ప్రతిచోటా భయపడే వ్యక్తి ఎక్కడా సురక్షితంగా ఉండలేడు. § ప్రతిరోజూ కావలసినవి, అవసరమైనవి ఎంచుకోవాలి.
ప్రతిఫలం ఆశించకుండా తన ఆస్తిని/వస్తువులను/రక్తాన్ని/అవయవాలను, అవసరం అయితే ప్రాణాన్ని సైతం ఇచ్చివేయడం దానం.
ప్రతిఫలం ఆశించి ఏ పనీ చేయకు, ప్రతిఫలాన్ని ఆశించి ప్రేమించకు. § ప్రతిభావంతుల ఆలోచనల్లో పోలికలు ఉంటాయి.
ప్రతిఫలం కోరుకుంటే ముందుగా పరిశ్రమ చేయాలి. పంట కోయాలంటే ముందుగా విత్తనాలు చల్లాలి.
ప్రతిఫలాన్ని కోరకుండా ప్రతి మంచిలో సహాయపడు వ్యక్తే గొప్పవాడు.
ప్రతిఫలాన్ని కోరకుండా ప్రతి మంచిలోనూ నీకు సహాయపడు వ్యక్తే గొప్పవాడు. § ప్రతిఫలాన్ని ఆశించి ప్రేమించకు
ప్రతిఫలాపేక్ష లేకుండా తన ఆస్తిని, వస్తువులు, రక్తాన్ని, అవయవాలను, అవసరమైతే ప్రాణాన్ని సైతం ఇవ్వడమే దానం.

ప్రతిమనిషి చెమటోడ్చి ఆహారాన్ని సంపాదించుకోవాలని భగవంతుడి ఆదేశం.
ప్రతివానిలో దేవుడున్నాడనేది భారతీయుల సిద్ధాంతం § ప్రతివారికీ తనలో పరమాత్మ వున్నాడని చెప్పండి
ప్రతివారు తమలో వున్న దుర్గుణములు, దురాలోచనలు పారద్రోలి, పెద్దల యందు వినయవిధేయతలు కలిగి వుండాలి.
ప్రతిసారీ నువ్వు కోరుకున్నదే దొరకదు, కాని ప్రయత్నిస్తే నీకు దొరికింది నీకు అవసరమయిందే అయిఉంటుంది.
ప్రత్యయం పుట్టేప్పుడు. పదార్థం పాతదానిలా కాక, అక్షరాలా కొత్తగా పుడుతుంది.
ప్రధానంగా ఆసక్తి ఈ ప్రపంచంలోనే, ఈ జీవితంలోనే ఉండాలి. మరో ప్రపంచం, మరో జీవితం ప్రసక్తి తగదు.
ప్రపంచ అడవులకు మనం ఏమి చేస్తున్నామో మనకు, ఇతరులకు అదే చేస్తున్నామని గ్రహించాలి.
ప్రపంచ నడక నవగ్రహాల పై ఆధారపడి లేదు. అది మన రాగద్వేషాలపై ఆధారపడి ఉంది.
ప్రపంచ పురాణాలన్నీ సమర్థించినా తప్పు తప్పే. § ప్రపంచం నుంచి విడిబడి దూరంగా వుండటం మరణంతో సమానమే.
ప్రపంచ మెంత దుర్మార్గంలో ప్రవర్తిస్తున్నా, తెలిసో తెలీకో సన్మార్గానికి దాసోహమంటుంది.
ప్రపంచ శాంతిని కోరే వారు మొదట తమ కుటుంబాన్ని ప్రేమించడం మొదలు పెట్టాలి.
ప్రపంచ స్థాయికి భారత్ ఎదగక పోతే... మనల్ని ఎవరూ గౌరవించరు. గౌరవం దక్కేది సామర్థ్యానికి.
ప్రపంచం ఒక ప్రదర్శన. దీనిలోనికి భిన్న భిన్న వస్తువులు వచ్చిపోతూ ఉంటాయి.
ప్రపంచం కలలోనైనా తెల్సుకోలేని విషయాలెన్నో ప్రార్థన చేత సాధ్యపడతాయి.
ప్రపంచంలో అతికష్టమైన విషయం తనతప్పును తాను అంగీకరించటమే. § ప్రపంచంలో పవిత్రవ్యక్తి ఒక్కడే, అతడే భగవంతుడు.
ప్రపంచంలో అనేకచోట్ల అశేష ప్రజానీకం పేదరికంతో అలమటిస్తున్నప్పుడు భద్రత, వాస్తవమైన శాంతి వుండబోదు.
ప్రపంచంలో అనేకమంది తమ అదృష్టంమీద ఆధారపడి చాలా అపకారం చేసుకొంటున్నారు.
ప్రపంచంలో ఏ గొప్ప వస్తువు కూడా మంచి స్నేహితుడితో సమానం కాదు.

ప్రపంచంలో తప్పుడు మార్గాలను అవలంబించే వాళ్లు నాయకులుగా ఉన్నంత కాలం ప్రపంచానికి అపాయం తప్పదు.
ప్రపంచంలో దివ్యశక్తి నిండివుంది. అది ప్రతిప్రాణిలో, మనిషిలో, పరమాణువులో వుండి, సర్వశక్తివంతమై అన్నిటినీ తిప్పుతుంది.
ప్రపంచంలో పాపం ఒక్కటే. అది ఇతరులను బాధపెట్టడం. పుణ్యమూ ఒక్కటే. అది ఇతరులను సంతోషపెట్టడం.
ప్రపంచంలో వర్ణవ్యవస్థలేని దేశమే లేదు. § ప్రపంచాన్ని మార్చడం ముఖ్యం కాదు. ముందు నువ్వు మారడం ముఖ్యం.
ప్రపంచంలోని ప్రతి మతాన్ని, ప్రతి వ్యక్తిని ప్రేమ దృష్టితో చూడాలి. మంచితనానికి నిదర్శనం ఇదే.
ప్రపంచమంతా తనకు చాలదనుకునే వాడికైనా చివరికి ఆరడుగుల సమాధి చాలు.
ప్రపంచమెంత దుర్మార్గంలో ప్రవర్తిస్తున్నా తెలిసో తెలియకో సన్మార్గానికి దాసోహమంటుంది.
ప్రపంచశ్రేయస్సు ఏది బలియ కారణం అనిపించే దానిని లక్ష్యంగా బ్రతికి ఇతరులకు సహాయం చేయి.
ప్రపంచాని కంతకూ అధిపతివైనను నీ ఆయుష్షుకు అధిపతిని కాలేవని తెలుసుకో.
ప్రభుత్వం మతాన్ని వ్యక్తిగత విషయంగా పాటించాలని కోరతాం. § ప్రపంచంలోని పురాణాలన్నీ సమర్థించినా తప్పు తప్పే.
ప్రమాదం ఉన్నచోటనే అదృష్టం, అదృష్టం ఉన్నచోటనే ప్రమాదం ఉంటాయి. అవి రెండూ వేరుచేయలేనివి.
ప్రమాదం జరగవచ్చని పనిచేయకుండా ఆగవద్దు. సవాళ్లను ఎదుర్కోకుండా ఎవరూ ఉన్నత స్థాయికి చేరలేరు.
ప్రమాదపు అంచున నడవటానికి సిద్ధమయితేనే విజేతవు కాగలుగుతావు. § ప్రయాణం అబద్ధం – ప్రసాదం నిబద్ధం.
ప్రమిదలో వత్తేసి కళ్లలో దీపాలు వెలిగించు. § ప్రయత్నించి ఏమీ చేయలేనప్పుడు పూజలు చేసినా ప్రయోజనం వుండదు.
ప్రయత్నం లేకపోతే ఓటమీ లేదు, గెలుపూ లేదు. § రుచీపచీలేని కూర కంచానికి చేటు.
ప్రయాణం పెద్దది కావచ్చు, చిన్నది కావచ్చు, అది ఆ క్షణంలో ఉన్న చోటి నుంచే ప్రారంభం కావాలి.
ప్రయోగాలు ప్రారంభించడం మంచిదే గాని వీటిని ఎలా కనుగొనగలిగారో ఊహించ గలగాలి.
ప్రయోజనం లేని దానం, త్యాగం వృధా. సమయానుకూల పరిజ్ఞానం ఎల్లప్పుడూ ఉపయుక్తం.

ప్రయోజనకర పనులు చేస్తున్నప్పుడు సంతోషాన్నీ, తృప్తినీ, ఆనందాన్నీ ప్రతిఫలంగా పొందవచ్చు.
ప్రవాహ వేగంతో వంతెన కొట్టుకుపోతుంది. లోభంతో, దురాశతో స్నేహం చెడిపోతుంది.
ప్రశంసలకు, విమర్శలకు ఒకే విధంగా ప్రతిస్పందించే వాడు యోగి. § ప్రాణం పోయినా సరైన పని చేయడమే సరైన మార్గం.
ప్రశాంత జీవితమే ముక్తికి పునాది. § ప్రశాంతమైన మనసున్న వారు అనుకున్నది సాధిస్తారు.
ప్రశ్న అడిగిన వాడు ఐదు నిమిషాల పాటు తెలివితక్కువవాడు. అడగని వాడు ఎప్పటికీ తెలివి తక్కువ వాడే మిగులు.
ప్రశ్న– ప్రస్తుతం నువ్వు కంటున్న కలలు ఫలిస్తే, తరువాత ఏమి చేస్తావు?– జవాబు – కొత్తవాటిని కనుక్కుంటాను.
ప్రశ్నలతోనే స్వేచ్ఛ ప్రారంభం అవుతుంది. § ప్రశ్నించటానికి వెనుకాడకు, భయపడకు. § ప్రాణం పోయినా మానం పోరాదు.
ప్రశ్నించడం ఎప్పుడూ మంచిపనే, పనికిమాలిన ప్రశ్న అనేది లేదు. § ప్రసూతి వైరాగ్యం పురిటి పచ్చి ఆరేదాకానే.
ప్రస్తుత తరుణంలో మనం సాంకేతికంగా బలపడాలి. § ప్రస్తుత యువతరం ప్రజాజీవితంలో పారదర్శకతకై ఉద్యమించాలి.
ప్రాణం పోయే స్థితిలో మరొక ప్రాణికి జన్మనిచ్చే దేవత అమ్మ. § ప్రాథమిక మానవుని బుర్రలో రేకెత్తిన భావమే భగవంతుడు.
ప్రాణం యిచ్చేందుకు శక్తిలేని మానవునకు ఏ జీవి ప్రాణాన్నీ తీసేందుకు హక్కులేదు.
ప్రాణం వున్నప్పుడే పంతాలు నెరవేరుతాయి. § ప్రాణముంటే భయంలేదు. § ప్రాణముంటే శివం – ప్రాణం పోతే శవం.
ప్రాణదానం కన్నా విద్యాదానం గొప్ప. ఎందుకంటే జ్ఞానమే మానవుని యదార్ధ జీవితం.
ప్రాణాలను లక్ష్యపెట్టకుండా, ప్రశ్నలేవీ అడగకుండా, పరులకు తోడ్పడటమే యోగం.
ప్రాణి గర్భంలో ఉండగానే ఆయువు, కర్మ, ధనం, విద్య, మరణం — నిశ్చయింపబడతాయి.
ప్రాణులు అన్నింటికీ హితమైనది, తనకు సుఖకరమైన దానినే దైవం యెడల చేయాలి. సర్వప్రయోజనాలకు అదే మూలం.
ప్రాపంచిక అవకాశాలను మెరుగుపర్చుకోవడానికి యితరులతో సున్నితంగా, సామరస్యంగా వ్యవహరించాలి.

ప్రాయాన పుట్టిన కొడుకు. § ప్రార్థన అంటే యాచించడం కాదు. అది ఆత్మ అందించే పిలుపు.
ప్రార్థన ఉదయం తలుపులు తీసే తాళం చెవి, సాయంత్రం తలుపులు మూసే గొళ్లెం. § ప్రేమ కులాన్ని ఏర్పరచండి.
ప్రార్థన ఏ మాత్రం వ్యర్థం కాదు. అది ఎప్పుడెలాంటి ఫలితాల నిస్తుందో మనకు అర్థం కాదు.
ప్రార్థనకు ముఖ్యం హృదయం, కంఠం కాదు. § ప్రార్థనలో హృదయం లేని మాటలకంటే మాటలు లేని హృదయం ఉండటం మేలు.
ప్రావీణ్యాన్ని నీవే స్వంతగా సంపాదించుకోవాలి. ఇంకొకరు సంపాదించి నీకు ఇవ్వలేరు. § ప్రాస కోసం పడ్డ తంటాలే అన్నాడు కవి.
ప్రియం మహాలక్ష్మి – చౌక శనేశ్వరం. § ప్రియంగా మాట్లాడేవాడు శత్రువులను, నెమలి పాములను చంపినట్లు చంపేస్తాడు.
ప్రీతితో పెట్టింది పట్టెడయినా చాలు. § ప్రేమ అనే పండు అన్ని నరుతువులలో పండుతుంది, అందరికీ అందుబాటులో ఉంటుంది.
ప్రేమ ఇస్తుందే కాని ఇమ్మని కోరదు. బాధలను సహిస్తుందే కాని ప్రతీకారం తలపెట్టదు.
ప్రేమ కళ్లతో చూడదు, మనసుతో చూస్తుంది. § ప్రేమకన్నా త్యాగం గొప్పది. అతిధులను ఆదరించుట ఉత్తముల లక్షణం.
ప్రేమ ద్వారా సానుభూతి ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చు. § ప్రేమ పరులను తనవైపుకు ఆకర్షించే ఆయస్కాంతం.
ప్రేమ పీఠం మీద అమరనామం వున్నవాడిని మృత్యువేం చేయగలదు?
ప్రేమతో కూడిన పని ఎంతటిదైనా తూలిక లాగ తేలికౌతుంది. § ప్రేమతో ద్వేషాన్ని , ప్రపంచాన్ని జయించవచ్చు.
ప్రేమలేని మాట పెదవి పైనే. § ప్రేమలో పడ్డవారు ఎంతకైనా తెగిస్తారు. § ప్రేమించడం కన్నా ప్రేమించబడటం గొప్పతనం.
ప్రేమించబడటం వల్ల బలం, ప్రేమించటం వల్ల ధైర్యం లభిస్తాయి. § ఫలాపేక్ష లేకుండా పనిచేయి, యితరులకు సహాయం చేయి.
ప్రేమించలేని హృదయం వృథా అందరినీ ప్రేమించ గలిగేదే విశ్వప్రేమ.
ప్రేమించే ప్రపంచంలో ప్రేమించే వ్యక్తి, ద్వేషించే ప్రపంచంలో ద్వేషించేవాడు నివసిస్తారు. § ప్రేమే జీవనం ద్వేషమే మరణం.
ఫలితం ఇవ్వని పనిని ఆపివేసి రెండోపనిని చేయాలి. § ఫలితం కాదు కృషి సంతృప్తినిస్తుంది. పరిపూర్ణ కృషియే పరిపూర్ణ విజయం.
ఫోటోలు తీయడం రక్తంలోకి చేరిందా అదొక జబ్బులా మారుతుంది.

బంగారం అన్ని చోట్లా ఉంటుంది. దానిని తెలుసుకునే శిక్షణ,నైపుణ్యం అందరికీ లేకపోవచ్చు.
బంగారంలో ప్రతి సన్నని తీగకు విలువ వున్నట్లే జీవితంలో ప్రతి క్షణానికి విలువ వుంది. § బంధనాల నుండి విముక్తి కావాలి.
బంగారపు పళ్లానికైనా గోడ అండ కావాలి. § బంగారానికి తావి అబ్బినట్లు. § బందరు లడ్డూలాగా.
బందిపోట్లు ఉంటారు జాగ్రత్తగా వెళ్లండి. నిలువు దోపిడి చేస్తారు. తిక్క శంకరయ్యలా దిక్కులు చూడవద్దు.
బంధువయితే మాత్రం బంధాలు తొలగిస్తాడా? § బంధువుతో అయినా పాలి వ్యవసాయం చేయరాదు.
బంధువులంతా ఒక దిక్కు – బావమరిది ఇంకొక దిక్కు. § బంధువులకు దూరం – బావికి దగ్గర.
బంధువులు, మిత్రులు, వస్తువులు, ధనములందు మమకారం పెంచుకొంటే బాధలు తప్పవు.
బక్క ప్రాణం – కుక్క చావు. § బక్క మానవుడు మినహా పుస్తకానికి మించిన మహత్తర వస్తువు లేదు.
బట్టతలకూ – మోకాళ్లకూ ముడి వేసినట్లు. § బట్టతలమ్మకు పాపిట తీయమన్నట్లు. § బడాయి బండెడు – బ్రతుకు తట్టెడు.
బతకడానికి పెద్ద ఖర్చు ఏమీ కాదు. కానీ, ఎదుటివారిలా బతకాలి అనుకున్నప్పుడే ఖర్చు మొదలవుతుంది.
బతకలేక బడిపంతులు. § బతకలేనమ్మ బావిలో పడి చచ్చిందట. § లోభం విడనాడి బతికినవాడి బతుకే బతుకు.
బతికి చెడినవాడి బాధలు చూడు – చెడి బతికిన వాడి చేష్టలు చూడు. § బయట తన్ని, యింట్లో కాళ్లు పట్టుకున్నట్లు.
బతికి చెడినవారితో వుండొచ్చుకానీ చెడి బతికిన వారితో వుండరాదు. § బతికి పట్నం – చచ్చి స్వర్గం చూడాలి.
బతికిన పామును చంపుతారు. రాతి పామును పూజిస్తారు. § బతుకంత భయం లేదు – చావంత కష్టం లేదు.
బతుకుదాం, బతకనిద్దాం. ప్రకృతి పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత. § బతుకులెన్నాళ్లు – భాగ్యాలెన్నాళ్లు ?
బద్ధకం, మందకొడితనం ఆరోగ్యాన్ని, ఆర్థిక పరిస్థితిని బలహీనపరుస్తాయి. § బద్ధకస్తుడికి పనెక్కువ – లోభికి ఖర్చెక్కువ.
బద్ధకానికి లోనైన వాడు ఏమీ సాధించలేడు. § § బర్రె, దూడ వుండగా గుంజకేలరా గురక రోగం? § బలవంతపు బ్రాహ్మణార్థం.

బయట పులి – ఇంట్లో పిల్లి. § బయటొక మాట – లోపల యింకో మాట. § బరితెగించిన వాడు బజారుకు పెద్ద.
బర్రె చస్తే పాడి బయటపడుతుంది. § బలం ఉడిగినా పంతం ఉడగదు. § బలం లేని చోట పౌరుషం ప్రదర్శించకుండుట మేలు.
బలంతో చంపడానికి సాధ్యంకాని శత్రువును మోసంతో చంపాలి. § బలపం పట్టి భామ ఒళ్లో ఓనమాలు దిద్దినట్లు.
బలప్రయోగం వలన లభించిన అధికారం సురక్షితం కాదు. ఎప్పుడో ఒకప్పుడు అది కూలిపోక తప్పదు.
బలమే, జీవనం, బలహీనతే మరణం § బలవంతులు తమ కృషిని నమ్ముకుంటారు. బలహీనులు అదృష్టాన్ని నమ్ముకుంటారు.
బలవంతుడికీ బలహీనుడికీ మధ్య ఘర్షణలో ప్రేక్షకపాత్ర – తటస్థంగా ఉన్నట్లు కాదు, బలవంతుడి పక్షం వహించినట్లు.
బలహీన మనస్కుడికి ఏ పని చేయడానికీ శక్తి వుండదు. § బాధకొక కాలం – భాగ్యానికొక కాలం. § ముష్టికి నష్టి ఏమిటి?
బలహీనత చెడ్డది గాదు, మూర్ఖత్వాన్ని కూడా భరించవచ్చు. కాని విశ్వాసఘాతకం అత్యంత నీచమైనది.
బలహీనుడు సంపద సృష్టిస్తాడు. బలవంతుడు సంపద మింగి దరిద్రం పంచుతాడు.
బలహీనులు ఎప్పటికీ ఇతరుల్ని క్షమించలేరు, ఎందుకంటే క్షమ బలవంతుల లక్షణం. § బాదరాయణ సంబంధం.
బలహీనులు సొంతకాళ్లపై నిలబడేలా సహాయం చేయాలి, నీమీద ఆధారపడటాన్ని తగ్గించాలి.
బసవదేవునికి బడితె పూజ. § బహిరంగ ఉపన్యాసం చేయాలంటే భయపడటం ఎందుకు? మనసులో మాట ధైర్యంగా చెప్పు.
బాగా తినటం ద్వారా మానవుడు బలిష్టుడైనట్లే బాగా చదవటం ద్వారా వివేకవంతుడవుతాడు.
బాగా నిశ్చయించుకొని పనికి పూనుకునే వాడు, మధ్యలో విడిచి పెట్టనివాడు, కాలాన్ని వృధా చేయని వాడు పండితుడు.
బాధలన్నీ ఒకటి, బీదలంతా ఒకటి, కులం, మతం బీదల్ని కలవనీయవు. § బాలవాక్కు బ్రహ్మ వాక్కు.
బాధ్యత తెలిసిన వ్యక్తికి పనే ప్రపంచం. బాధ్యతారహితులకు సోమరులే ఆదర్శం. § బాలుర దీవెనలు బ్రహ్మ దీవెనలు.
బాధ్యతలను గుర్తించి, వాటిని సంపూర్ణంగా నిర్వర్తించిన వారికే హక్కుల గురించి పోరాడే అధికారం ఉంటుంది.

బాధ్యతలు నెరవేరిస్తే హక్కులు వాటంతటవే సంక్రమిస్తాయి. § బానిస జాతికి పుట్టుకతో వచ్చేది అసూయ

బానిసత్వంలో భోగవిలాసాల జీవితం కన్న స్వాతంత్ర్యంలో ఆకలి మరణం మంచిది. § బాల జ్యోతిష్యం – వృద్ధ వైద్యం.

బానిసత్వము తప్పుకానప్పుడు ప్రపంచంలో ఏదీ తప్పుకాదు. § బానిసలు కావడం మానుకోండి.

బానిసభావం తొలగితే, సాంఘిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థల బానిసత్వాలను నిరాకరిస్తాడు మానవుడు.

బాల్య వివాహాలు ఒక దురాచారం, చిన్న వయస్సు పెళ్లిళ్లు నైతిక, శారీరక అనర్థాలకు దారి తీస్తాయి.

బావి లోతు తెలుస్తుంది గానీ మనసు లోతు తెలియదు. § బుద్ధి భూమి నేలుతుంటే రాత గాడిదలు కాస్తోంది.

బాహ్యశుద్ధి కంటె అంతఃశుద్ధి చాల ముఖ్యం. § బిందెడు ధనమిచ్చినా బావమరిది లేని సంబంధం వద్దు.

బిక్షగాడికి భార్య అయ్యేకంటే ధనవంతుడికి దాసి అగుట మేలు. § బిచ్చగాణ్ణి పొమ్మన్నా, ఉండమన్నా అత్తే చెప్పాలి.

బిచ్చానికి పోయినా బిగువు తగ్గలేదు, దుప్పటి పోయినా పల్లెవాటు తప్పలేదు. బిడ్డ వచ్చిన వేళ – గొడ్డు వచ్చిన వేళ.

బిడ్డ చచ్చినా పొత్తిళ్ల కంపు పోలేదు. § బిడ్డ చచ్చినా ఉయ్యాల మీద తీపి పోలేదు. § బిడ్డ చచ్చినా కంపు పోలేదు.

బిడ్డను కనాలంటే మహిళ కావాలి, బిడ్డను పోషించాలంటే మాతృమూర్తి కావాలి.పిల్లల్ని సక్రమంగా పెంచాలంటే అమ్మ కావాలి

బిడ్డను దించి లోతు చూచినట్లు. § బిడ్డలను కన్నమ్మా – భిక్షం వేసినమ్మా చెడరు. § బుద్ధుంటే బువ్వ తింటావు లేకుంటే గడ్డి తింటావు.

బీదవానికి దేవుడు ఆహారరూపంలో కనిపిస్తాడు. § బీదైన మాత్రాన బింకం పోతుందా? § బుట్టలో కాపురం బూడిద పాలైనట్లు.

బుట్టలో పేలాలు వేయించినట్లు. § బుడ్డను నమ్ముకొని ఏట్లో దిగినట్లు. § బుద్ధి హృదయానికి దాసిగా మెలగాలి.

బుధవారం పుట్టిన ఎద్దు భూమిని దున్నినా, తొక్కినా భూమి పొర్లి పొర్లి పండుతుంది. § బూతు లేనిదే నీతి లేదు.

బుధవారంనాడు పులికూడా వేటకు రాదు. § బురద గుంటలో పందిలాగా. § బులుపు తీరితే గానీ బుద్ధిరాదు.

బూడిదలో పోసిన పన్నీరు. § బెదిరించడం కూడా హింసయే. హింసవల్ల ఏ వ్యక్తినీ నిజాయితీపరుడుగా మార్చలేము.

బెదిరింపుల ద్వారా ఒకసారి పని జరుపుకోగలమే కాని ప్రతిసారి అది సాగదు.
బెల్లం ఉన్నంతసేపే ఈగలు – సిరి వున్నంతసేపే బలగం. § బెల్లం కొట్టిన గుండ్రాయిలాగా.
బెల్లం వండిన పొయ్యి – ఇంగువ కట్టిన గుడ్డ. § బెల్లపు పొయ్యికి ఈగలే నిదర్శనం. § బెల్లమున్నచోటే ఈగలు.
బొక్కలు పూడ్చి తూములు తెరిచినట్లు. § బొగ్గుల్లో మాణిక్యంలాగా. § బొమ్మ వెనుక బొరుసు వున్నట్లే హక్కు వెనుక బాధ్యత లుంటాయి.
బొమ్మకు మొక్కినా నమ్మకముండాలి. § బొల్లెద్దుకు ముఖమే సాక్షి. § బోడి గుండంత సుఖం లేదు – ఊరుకున్నంత ఉత్తమం లేదు.
బోడి పెత్తనం. § బోడిగుండుకు బొడ్డుమల్లెలు. § బోడినెత్తిన కొబ్బరికాయ కొట్టినట్లు. § బోనులో పడ్డ సింహంలాగా.
బోసి నోటికి పేలపిండి ప్రీతి. § బోసి నోటితో ఈ లోకానికి వస్తాం. బోసి నోటితోనే ఈ లోకం నుండి పోతాం. ఆదీ అంతం ఒక్కటే
బౌద్ధమతం గొప్పదే. అది హిందూ మతంలో పుట్టి దాని కెదురు తిరిగి విడువబడిన బిడ్డ
బ్రతకని బిడ్డ బారెడు. § రోగి బ్రతికితే వైద్యుడు బ్రతుకుతాడు – చస్తే బ్రాహ్మణుడు బ్రతుకుతాడు.
బ్రతికిన పామును చంపుతారు. రాతి పామును పూజిస్తారు. § బ్రతికిన బ్రతుకు చావులో తెలుస్తుంది.
బ్రతికిన బ్రతుకు చెప్పుకుందాం, బయట ఎవ్వరూ లేకుండా చూడమన్నాడట. § బ్రాహ్మణుడి ఆచారం నీటి కొద్దీ.
బ్రతికుంటే బలుసాకు తిని బ్రతకవచ్చు. § బ్రహ్మజ్ఞానం కలిగితే సంసారముపై ఆసక్తీ, స్త్రీ, డబ్బుబాధ, వ్యామోహం నశిస్తాయి.
బ్రహ్మ తలిస్తే ఆయుష్షుకు కొదవా? మొగుడు తలిస్తే దెబ్బలకు కొదవా? § బ్రహ్మ సత్య రూపం, జ్ఞాన రూపం, అనంతం. వేదం.
బ్రహ్మం అనగా వాయురూప విశ్వచేతన పదార్థం. § బ్రహ్మకైనా పుట్టు రిమ్మతెగులు. § భక్తి, ప్రేమల ద్వారా అన్నింటినీ సాధించవచ్చు.
బ్రహ్మచారి ముదిరినా బెండకాయ ముదిరినా పనికిరావు. § బ్రహ్మచారి, గృహస్థుడు, వానప్రస్థుడు, సన్యాసి — ఇవి ఆశ్రమ దశలు.
బ్రహ్మచారీ శతమర్కటః. బ్రహ్మచారి నూరు కోతులతో సమానం. § బ్రహ్మజ్ఞానులు వచ్చారు, పట్టుబట్టలు జాగ్రత్త.
బ్రాహ్మణుడి నోరు, ఏనుగు తొండం వూరుకోవు. § బ్రాహ్మణుడికి పప్పాశ – అల్లుడికి అత్తాశ.

భంగు తాగేవారికి హంగు గాచేవాళ్లు పదిమంది. § భక్తి అంటే కేవలం పూజలు చేయడం కాదు.సద్భావాలు, సత్ప్రవర్తన వుండాలి.
భక్తి భావంతో అంతరాత్మ పొందే తపనకు ప్రార్థన స్పష్టమైన ప్రతిబింబం కావాలి. § భక్తి లేని పూజ పత్రి చేటు.
భక్తి వచ్చినా, పగ వచ్చినా పట్టలేరు. § భక్తి, జ్ఞానం బోధించుటకే భగవంతుడు మానవ జన్మనెత్తును.
భక్తితో లభించేవి: వివేకం. వైరాగ్యం. సర్వభూత ప్రేమ. సాధుసేవ. సాధు సాంగత్యం. భగవన్నామ సంకీర్తనం. సత్యసంధత.
భక్తియోగం ననుసరించుట ద్వారా కుండలనీ శక్తి జాగృతమై త్వరగా భగవంతుని దర్శించవచ్చు.
భగవంతుడి పట్ల స్వచ్ఛమైన అహేతుకరమైన భక్తియే రాగభక్తి. § భగవంతుడిని కోరికలు కోరరాదు.
భగవంతుడు అవతరించినప్పుడు యోగమాయచే ప్రజలు వివశ్యులవుతారు.
భగవంతుడు ఉన్నాడో, లేడో, ఉంటే ఎక్కడున్నాడో ఎవరికీ తెలియదు. ప్రార్థనలూ, పూజలూ అనవసరం.
భగవంతుడు కోరికలు, కోపాలు, ఆనందాలకు అతీతుడు. § భగవంతుడు మన నుండి ఆశించేవి– ప్రేమ, సత్యనిష్ట, నిష్కాపట్యం.
భగవంతుడు తన సొంతవాడనే భావం కలిగినప్పుడు ఏ విధమైన విధినియమాలు పాటించనక్కరలేదు.
భగవంతుడు దూరం కంటే అతిదూరాన, సమీపంకంటె అతి సమీపాన ఉన్నాడని చెప్పవచ్చు.
భగవంతుడు నావాడు' అనే భావన కలిగి యుండు. § భగవంతుడు నిరాకారుడేగాదు, సాకారుడని తెలుసుకో.
భగవంతుడు భక్తుల నుండి ధనము ఆశించడు. జ్ఞాన, వైరాగ్య, భక్తి జ్ఞానములను కోరును.
భగవంతుడు భావ ప్రియుడు. సద్భావం లేకుండా ఎన్ని పూజలు చేసినా నిరర్థకం.
భగవంతుడు మానవ రూపం ధరించినప్పుడు మనిషి లాగానే జీవిస్తాడు. § భగవంతుడొక్కడే శాశ్వతం, మిగిలినదంతా అశాశ్వతం.
భగవంతుడు లేడని వాదించే వారితో ప్రతివాదనకు దిగకండి. § భగవంతుడు అంటే విశ్వమంతా వ్యాపించిన వివేకం, బుద్ధి.
భగవంతుడు శక్తి స్వరూపుడు, సర్వవ్యాపకుడు, సర్వజ్ఞుడు, నిరాకారుడు, నిర్గుణుడు. § భగవంతుని కోరికలు కోరరాదు.

భగవంతుడే లేడు. లేని భగవంతుని గురించి అతిగా ఆలోచించడం వృధా. § భగవంతుడొక్కడే నా వాడు, నా సర్వస్వం
భగవంతుణ్ణి పొందటానికి కావలసిన వస్తువులు – భావం, భక్తి, ప్రేమ, విశ్వాసాలు.
భగవంతుణ్ణి ప్రేమించటంపట్ల ఏ లౌకికవస్తువునూ కాంక్షించని భక్తి అహేతుక భక్తి.
భగవంతుణ్ని సేవించాలనుకునే వారు ముందుగా దిక్కులేని వారిని సేవించుకోవాలి.
భగవంతుని ఆదేశాలు పాటించుటే జీవిత పవిత్రతకు తార్కాణం. § భగవంతుని ఆశీస్సులు అన్ని ప్రాణుల మీద ఉంటాయి.
భగవంతుని ఆరాధనలో ఎప్పుడూ ఆరాధించేది మనలో దాగిన ఆత్మనే. § భగవంతుని స్మరించుట సన్యాసి ధర్మం
భగవంతుని దగ్గరకు మనం పోవడం కాదు. భగవంతుడినే మన దగ్గరకు రప్పించుకోవాలి.
భగవంతుని దర్శన లక్షణాలు – జ్యోతి దర్శనం/ఆనందం కలగడం, ఛాతీభాగం నుండి మహావాయువు ఉవ్వెత్తున ఎగరటం.
భగవంతుని దృష్టిలో అన్ని జీవులు సమానం. § భగవంతుని నిజస్వరూపాన్ని ఎవరూ వర్ణింపలేరు
భగవంతుని పటం లేని గృహం స్మశానం వంటిది. § భగవన్నామం పట్ల విశ్వాసం ఉన్న వారికి పుణ్యతీర్థ సేవనం అవసరం లేదు
భగవంతుని పూజిస్తాడు, కాని తన కోర్కె నెరవేరనప్పుడు దూషిస్తాడు. అది అతని బలహీనత.
భగవంతుని ప్రతినిధులు అంతటా వుంటారు. వారికి మహోత్తర శక్తులుంటాయి.
భగవంతునికి నీ సమస్యలు ఎంత పెద్దవో ఫిర్యాదు చేయకు. భగవంతుడు ఎంత గొప్పవాడో సమస్యలతో చెప్పు.
భగవంతునిపై ప్రేమ కలిగిన మానవుడు ఈ ప్రపంచాన్ని పూర్తిగా మరచిపోతాడు.
భగవంతునిలో విశ్వాసం వుంచడం, నిత్యప్రార్థనలు చేయడం అత్యంత స్వార్థపూరితం, దిగజారుడుతనం.
భగవత్ సాక్షాత్కారం ద్వారా చిత్తశుద్ధి, తద్వారా జ్ఞానోదయమవుతుంది.
భగవదర్శనం అయితే జ్ఞానజ్యోతి నీలో సదా వెలుగుతూనే ఉంటుంది.
భగవన్నామాన్ని చప్పట్లు కొడుతూ భజన చేస్తే పాపం అనే పక్షి ఎగిరిపోతుంది. § భగీరథ ప్రయత్నం.

భయం శూరుడు ఎవడో తెలుపుతుంది. కష్టాలలో ధీరుడు తెలుస్తాడు. మిత్రులు, శత్రువులు ఆపదల్లో బయట పడతారు.
భయం, ఆశ, ప్రతిఫలాపేక్ష అనే మూడింటిలో ఏదీ లేకుండా ఎవరు సాయం చేయరు.
భయపడేవారికి అభయం ఇవ్వడాన్ని మించిన దానం లేదు. § భరణి కురిస్తే ధరణి పండును.
భయమనే వరదను అరికట్టడానికి ధైర్యమనే ఆనకట్టను నిరంతరం నిర్మించుకోవాలి. § భయమే చావు. భయమే పాపం.
భయమైనా ఉండాలి – భక్తి అయినా ఉండాలి. § భయానికి దాసులమైనంత కాలం ప్రేమను సత్యాన్ని అనుసరించలేము.
భయాన్ని అదుపులో పెట్టుకోగలిగితే మనసు చెదిరి పోకుండా ఉంచుకోగలుగుతాం. § భరణిలో పుడితే ధరణిని ఏలు.
భయాల వల్ల పొందే ఆధిపత్యం కన్నా అభిమానంతో పొందే బానిసత్వం మిన్న.
భరణి ఎండలకు బండలు – రోహిణి ఎండలకు రోళ్లు పగులుతాయి. § భరణిలో చల్లితే కాయకు చిప్పెడు పంట.
భరతమాత బిడ్డలందరూ సోదరులు, ప్రపంచ పౌరులందరూ స్నేహితులు. § భర్తలోకం తనలోకం – కొడుకులోకం పరలోకం.
భలే మాష్టారు దగ్గర చదువుకొని మీ రాముడు పిడుగు రాముడు కావాలి. § భారతదేశ ఆర్థిక వ్యవస్థ ''ఆరోహణ'' దశలో వుంది.
భవిష్యత్తు మనకు ఎదురయ్యే కాలం కాదు, మనం సృష్టించుకున్న కాలం. § భాగ్యముంటే బంగారం తింటారా?
భవిష్యత్తులో ఇలాంటి తప్పులు మళ్ళీ చేయవద్దని ఎదురు దెబ్బలు మనకు గుణపాఠాన్ని నేర్పుతాయి.
భారతదేశ యదార్థ ఆత్మ, మనదేశ బాలబాలికల్లో వుంది. § భారతదేశం నీతినియమాలకు పుట్టినిల్లు, సత్యధర్మానికి మెట్టినిల్లు.
భారతదేశం ప్రపంచానికిచ్చే కానుక ఆధ్యాత్మికత. § భారతదేశ వైజ్ఞానిక అభివృద్ధికి ముందు గ్రామాలను అభివృద్ధి చేయాలి.
భారతదేశంలో అన్ని సమస్యలకు మూలం పేదరికం. § భారతదేశమంతటా ఉన్నది ఒకటే ''జాతి'', అదే ఆర్యజాతి.
భారతభూమి నా మహోన్నత స్వర్గం. భారత శ్రేయస్సే నా శ్రేయస్సు. § భారతీయ జీవనానికి పరమాదర్శం సన్యాసం.
భారతీయ పారిశ్రామిక సముదాయాలు తాము కూడా బహుళ జాతి సంస్థలుగా రూపొందాలి. § భాషలు వేరైనా భావమొక్కటే.
భారతీయులు తమలో తాము పోట్లాడుకోవడం మానుకున్నప్పుడే అసలైన స్వాతంత్ర్యం వచ్చినట్లు, నిజమైన స్వేచ్ఛకు అర్హత ఉన్నట్లు.

భారాన్ని బృందాలు కలసి భరిస్తాయి. అవి బాధలను కలసి పంచుకుంటాయి. § భార్య జీవన్ముక్తికి ఆధారం.
భార్య భర్తకు బానిసకాదు, అర్థాంగి. § భార్యను దేవీ రూపంగా భావించే భర్తకు భార్య పట్ల ప్రేమ పూర్వము కంటే పెరుగుతుంది.
భార్యా రూపవతీ శత్రుః. § భార్యాభర్తల అనుబంధం అన్ని అనుబంధాలకన్న సున్నితమైంది, కఠినమైంది.
భావప్రసారణ: ఇద్దరి మధ్య సమాచారాన్ని ఇవ్వడానికి/తీసుకోవడానికి జరిగే వ్యవహారం. § భూతాలకి చింత బరికెలు.
భావవ్యక్తీకరణలో ముఖ్య అంశం చెప్పని మాటను అర్థం తెలుసుకోగలగటం. § భూదేవంత ఓర్పుండాలి.
భావాలు ప్రజలను ఆకట్టుకున్నప్పుడు అవి భౌతికశక్తిగా మారతాయి. § భాషకు తగిన వేషం – ఈడుకు తగిన ఆచారం.
భిక్షాటన, రాజసేవ, వ్యవసాయం, వ్యవహారం, వ్యాపారం, విద్యార్జన అనే ఆరు ఉపాయాలతో డబ్బు లభిస్తుంది.
భూతకాలంతో సంబంధం నిలుపుకోవాలి. కాని, పురోభివృద్ధికి ఆటంకంగా వుండే సంప్రదాయాన్ని విచ్ఛిన్నం చేయాలి.
భూమిపై మానవుడిగా పుట్టడం కంటే అద్భుతమైనది ఏదీ లేదు. § భూమినీ రాజునీ కొలిచినవాడు చెడడు.
భూమిపైని ధాన్యం, బంగారం, పశుసంపద, స్త్రీ సంపద అన్నీ ఒక్కడికి చాలవు. ఇది తెలిసినవాడు మోహం చెందడు.
భూమిమీద అత్యంతశక్తివంతమైన వనరులు రగిలే గుండెలు. § భోగభాగ్యాల కోసం, వెర్రి పరుగులు పరుగెత్తకూడదు.
భోగాలకు ఖర్చు చేసి రోగాలు తెచ్చుకోవద్దు. మంచి పనులకు ఖర్చుచేసి పుణ్యాన్ని పంచుకో. ఆ పుణ్యమే నీ రాతను నిర్ణయిస్తుంది.
భోజనానికి పిలిస్తే రాకుండా దొడ్డిదారిన వచ్చి రోలు నాకినట్లు. § భోజనానికి ముందు – వేడినీళ్లకు వెనుక.
భోజనానికి వచ్చి పొయ్యి తవ్వినట్లు. § భోజనానికి వద్దంటే పట్టుచీర కట్టుకుని వస్తానన్నట్లు.
భోజునివంటి రాజుంటే కాళిదాసువంటి కవీ వుంటాడు. § భౌతిక ప్రపంచంలో నాకు వారసులు లేరు.
భౌతిక జీవితంలో కన్నీళ్లు అవసరమౌతాయి. అయితే ఈ రోదన సర్వాంతర్యామి సన్నిధిలోనే జరగాలి.
మంగలంలోని పేలాల్లాగా. § మంగలి దృష్టి అందరి జుట్టుమీదే. § మంగలి పనిలాగా.
మంగలిని చూచి ఎద్దు కాలు కుంటినట్లు. § మంగలివాని యింటివెనుక దిబ్బ తవ్వినకొద్దీ వచ్చేది బొచ్చే.

మంగళకర వాక్కుతో భాషించు. § మంచమెక్కిన మీదట మర్యాదలేల? § మంగమ్మ శపథంలా పట్టుదలలు వద్దు.
మంచి అనిపించుకోవాలని చెడును సమర్థించే కన్నా దాన్ని ఎదిరించి చెడ్డకావడమే మేలు. § మంచి ఆలోచన ఎప్పుడూ వృథా కాదు.
మంచి అనిపించుకోవాలని ప్రయత్నించకు. మంచిగా జీవించడానికి ప్రయత్నించు. § మంచి కొంచమైనా చాలు.
మంచి ఆలి కొక మాట – మంచి ఎద్దు కొక వాత. § మంచి గొడ్డుకొక దెబ్బ – మంచి మనిషికొక మాట.
మంచి ఆలోచనలు అందరికీ వస్తుంటాయి. వాటికి కార్యరూపం ఇచ్చే వాళ్లే అరుదు. § మంచి కన్నా చెడు త్వరగా వ్యాపిస్తుంది.
మంచి ఆలోచనలు కలిగియుండు. § మంచి ఎక్కడ వున్నా గ్రహించు, గ్రహించిన దాన్ని నీ పద్ధతికి అనుగుణంగా మలచుకో.
మంచి ఎప్పుడైనా నత్తనడక నడుస్తూ ఉంటుంది. ఇక చెడు రెక్కల గుర్రంగా పరుగులు పెడుతుంది.
మంచి చెడుల మధ్య నిరంతరం సాగే సంగ్రామానికి ప్రతీకలు రామరావణులు. § మంచి చెడ్డలు పడుగు పేకలు.
మంచి చెయ్యి. దుష్కృతానికి దూరంగా వుండు. పాపానికి పాల్పడకు. § మంచి స్వభావం, పొందికైన నడకా, సరిజోడి లాంటివి.
మంచి జీవితం, పౌష్టికాహారం, స్వచ్ఛమైన పర్యావరణం, వైద్య సౌకర్యాలు, విలువలతో కూడిన విద్య అందిస్తే దేశాభివృద్ధి సాధ్యం.
మంచి పని కోసం ప్రాణమైనా అర్పించడగానికి సిద్ధంగా ఉండాలి. § మంచి పనిచేసేవారికి సహాయం చేయండి.
మంచి పనిని మించిన పూజ లేదు, మానవత్వాన్ని మించిన సంపద లేదు. § మంచి మరణంలో తెలుస్తుంది.
మంచి పనుల నిమిత్తం ఇతరులతో శత్రుత్వం వహించటం మంచిదే. § మంచి పనులు చేసే వారి వెంటే ఆనందం వుంటుంది.
మంచి పనులకు ఫలితం ఆలస్యంగా లభిస్తుంది. మనిషి సంపాదించుకోగలిగినది అదే. అది అతని పేరును చిరస్థాయిగా ఉంచుతుంది.
మంచి పనులు చేయడం ద్వారా ఇతరులకు ఆదర్శంగా ఉండు. § మంచి పనులు చేయుటకు అచంచల పట్టుదల అవసరం.
మంచి పనులు చేయాలనుకుంటే వెంటనే చేయి, కాలం నీ కోసం వేచి వుండదు. § మంచి మాటకు మంది అంతా మనవాళ్లు.
మంచి పరిపాలన, ఉన్నతస్థాయి విద్యా ప్రమాణాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వజోక్యం తక్కువైతే ప్రగతి ఎక్కువ.
మంచి పుస్తకం విజ్ఞానాన్ని యిస్తుంది, మంచి ఆలోచనలను రేకెత్తిస్తుంది.

మంచి పుస్తకాలు మనిషి చెంత వుంటే మంచి మిత్రుడు దగ్గరలేని లోపం తీరుతుంది.
మంచి ప్రణాళికలు మంచి నిర్ణయాలకు రూపం ఇస్తాయి. అందువల్లనే అస్పష్ట కలలు వాస్తవ ఆకృతులను దాలుస్తాయి.
మంచి ప్రయత్నం, గట్టి ప్రయత్నం, ధర్మపద్ధతిలో సర్వశక్తులూ ధారపోస్తే కార్యాన్ని సాధించవచ్చు.
మంచి భావాలు ఉన్నవారికి మంచి జరుగుతుంది. § మంచి మనసుతో ఏ అడుగు వేసినా సరే, తప్పటడుగు వేయకుంటే చాలు.
మంచి మార్గం నుంచి వెనకకి మళ్ళించేదే వ్యసనం § మంచి మార్గంలో పయనించే వారికి ఆనందం వెన్నంటే ఉంటుంది.
మంచి వాడెప్పటికీ చెడిపోడు § మంచి వానికే కష్టాలు ఎక్కువగా వస్తాయి. ఎంతటి కష్టమైనా సహనంగా ఎదుర్కోవాలి.
మంచి వాళ్లకు లోకంలో పాపం కనిపించదు. దోషం వున్న వాడికే దోషాలు తెలుస్తుంటాయి.
మంచి వాళ్లకు లోకమంతా మంచే § మంచి సలహా కంటే రెట్టింపు విలువ గలది మంచి ఉదాహరణ.
మంచి స్నేహాన్ని కష్టమైనా నిలుపుకో. దుర్గుణం కలవాణ్ణి ఎంతటి వాడైనా వదులుకో. § మంచికి పోతే చెడు ఎదురైనట్లు.
మంచి హాస్య ప్రియత్వం సమాజంలో ఏ సందర్భంలోనైనా ధరించదగిన దుస్తుల వంటిది''
మంచికీ, చెడుకీ జరిగిన పోరాటంలో అంతిమ విజయం మంచిదే. § మంచిని పెంచు, చెడును తొలగించు ఇవి మానవ లక్షణాలు
మంచితనం నీ విరోధిలో వున్నా తీసుకో. దుర్గుణం నీలో వుంటే వదులుకో. § మంచిపనులకు ఫలితం ఆలస్యంగా లభిస్తుంది.
మంచితనం, గొప్పతనం అనేవి సంపదలో కాదు, నిరాడంబరతలోనే వున్నాయి.
మంచితనాన్ని మాటల వరకే పరిమితం చేయకు. దాన్ని మనసు వరకూ వ్యాపింప చేయడం మానకు.
మంచిని ఇతరులకు పంచు § మంచిని చేయగల శక్తులన్నింటినీ సమీకరించండి. § మంచిమార్గం నుంచి వెనకకి మళ్ళించేదే వ్యసనం.
మంచిని పెంచుకుంటూ, వంచనను మానుకుంటూవున్న మనిషి భువిలో ధన్యుడు. § మంచివాడెప్పటికీ చెడిపోడు.
మంచిని రక్షించవలసిన పరిస్థితులలో తప్పనిసరిగా హింసను అవలంభించండి. § మంచివాడికి మాటే దెబ్బ.
మంచిపని కోసం ప్రాణమైనా అర్పించడానికి సిద్ధంగా ఉండాలి. § మంచివాడు మంచివాడు అంటే యిల్లంతా నాశనం చేశాడట.

మంచిపుస్తకం, మంచి స్నేహితుడు మనలో దాగివున్న శక్తులను మేల్కొల్పడం జరుగుతుంది.
మంచిమిత్రులు తారసపడటమే కష్టం, వారిని వదలటం మరీ కష్టం, మరచిపోవటం ఇంకా కష్టం.
మంచివానికే కష్టాలు ఎక్కువగా వస్తాయి. ఎంతటి కష్టమైనా సహనంగా ఎదుర్కోవాలి. § మంది ఎక్కువయితే మజ్జిగ పలచన.
మంచివారికి ప్రతివారూ మంచిగానే ఉంటారు. చెడ్డవారికి గూడా మంచిగా ఉండే వ్యక్తి ఉత్తముడు.
మంచివారితో స్నేహం చేయి కాని చెప్పినదానికల్లా తల వూపకు. § మంచివాళ్లకు లోకమంతా మంచే.
మంచిస్నేహాన్ని కష్టమైనా నిలుపుకో. చెడ్డవాడి స్నేహం ఆకర్షణగా ఉన్నా వదులుకో.
మంచీ చెడులకు అతీతంగా, నిత్యానందుడై, పరిపూర్ణడగుట దేవ లక్షణాలు § మంచీ, చెడూ రెండూ పక్కపక్కనే వుంటాయి.
మంత్రం లేని తీర్థం మరి బక్కెడు. § మంత్రం లేని సంధ్యకు మరి చెంబుడు నీళ్లు. § మంత్రాలకు చింతకాయలు రాలవు.
మంత్రంలో పస లేకపోయినా తుంపర్లకు కొదవలేదు. § మంత్రసాని పనికి ఒప్పుకొన్నాక ఏది వచ్చినా పట్టాలి.
మంత్రి, పురోహితుడు, సేనాపతి చెప్పిన యుక్తి యుక్తమైన సలహాను పాటించే రాజుకు తిరుగుండదు.
మందికి నీతి చెప్పాను కానీ – నీకూ నాకూ కాదు అన్నాడట. మగని కొద్దీ వన్నెలు – సిరి కొద్దీ చిన్నెలు. §
మందిని ముంచి గుడి కట్టినట్లు. § మందిని మ్రింగే యిల్లుండాలి గానీ – ఇంటిని మ్రింగే మంది ఉండరాదు.
మందు ఆకు తెచ్చుకుంటే ఎప్పుడైనా తినవచ్చు. § ముందు కూడు, గుడ్డ, నీడ కల్పించు, పిమ్మటే పేదవాడికి దేవుడి గురించి చెప్పు.
మందుకు పథ్యం – మాటకు సత్యం. § మందుకు పోయినవాడు మాసికానికి వచ్చినట్లు. § మగువే మగవాడికి మధుర భావన.
మందూ, మాకూ లేదన్నట్లు. § మక్కాకు పోయినా టక్కరితనం మానలేదు. § మబ్బు విడిచిన ఎండ.
మగని చుట్టాలు చెప్పులు ముంగిట్లో విడిస్తే – ఆలి చుట్టాలు వంటింట్లో విడుస్తారు. § మెట్టెల చప్పుడే కానీ చేసే పనేమీ లేదు.
మగవాడు పనులు పూర్తిచేయడంలో గొప్పవాడైతే స్త్రీలు కష్టాలను ఓర్చుకోవడంలో గొప్పవారు
మఘ ఉరిమితే మదురు మీద కర్ర అయినా పండుతుంది. § మతం అనంతం, ఎవ్వరూ దీనిని దాటిపోజాలరు.

మతధర్మాలన్నింటికీ మూలమంత్రం త్యాగం. మత భావనలో భయానికి చోటులేదు. § మడి బీదకాదు, రైతే బీద.
మఘ, పుబ్బలు వరుసయితే క్షామం. § మఘలో మానెడు – పుబ్బలో పుట్టెడు. § మట్టిపనికైనా స్వంతవాడే కావాలి.
మట్టిలో మాణిక్యంలా అట్టడుగున ఉన్నతులుంటారు. § § మడికి గట్టు, యింటికి గుట్టు,మాటకు మంచి కావాలి.
మతం పేరిట కొందరు అంగళ్లు తెరిచారు, వారు వాటి ద్వారా ద్వేషాన్ని సరఫరా చేస్తున్నారు.
మతం పేరిట మనిషికి మనిషికి మధ్య గోడలు ఉండకూడదు. § మతభావనలో భయానికి చోటులేదు.
మతం వెన్నెముకను విరగగొడుతుంది. అంతేకాదు, స్వతఃసిద్ధ ఆలోచనాశక్తిని, మనసును గట్టిగా గుప్పిటతో నలిపి చంపుతుంది.
మతములన్నీ మాసిపోవును, జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును, అంత స్వర్గసుఖములన్నియు అవని విలసిల్లును.
మతవాదం కన్నా జాతీయవాదం గొప్పది. § మతాంతీకరణ ద్వారా సాంఘిక సమానత్వం సాధించలేము.
మతాన్ని కాదు మార్చవలసింది — మతిని మార్చుకోవాలి. § మతాన్ని మారడం ద్వారా సాంఘిక సమానత్వం సాధించలేం.
మతి ఎంతో గతి అంత. § మతినిబట్టి గతి, గతినిబట్టి స్థితి ప్రాప్తిస్తాయి. § మతిలేనమ్మకు గతి లేని మగడు.
మతిలేని మాటకు శృతిలేని పాట. § మతులు మంచివైతే మతాలు కూడా మంచిగా వుంటాయి.
మతోన్మాదం వల్ల కలిగే క్రౌర్యం అత్యంత ప్రమాదకరమైనది. § మదిలో ఒకటి – మాటలో ఒకటి.
మద్దెల పోయి రోలుతో మొర పెట్టుకున్నట్లు. § మద్యపానం, ధూమపానం, మాంసాహారం, జూదం త్యజించాలి.
మద్యం తాగేవాడు తన శరీరాన్ని కలుషితం చేసుకుంటున్నాడు. పొగతాగేవాడు మొత్తం వాతావరణాన్నే కలుషితం చేస్తున్నాడు.
మద్యం వ్యక్తికి ఆనందం, భార్యాబిడ్డలకు విషాదం, సమాజానికి ప్రమాదాన్ని అందిస్తుంది.
మధుర సంభాషణను అందరూ ప్రేమిస్తారు, దానివల్ల ఖర్చు, కష్టం లేవు. § మన మాటలను ముందుగా ఆచరిద్దాం.

మధురభాషణ అంటే మాటలే కాదు, మనసు కూడా తియ్యగా ఉండాలి. § మన పనులను బట్టే ఇతరులు మనను అంచనావేస్తారు.
మన అంతరాలకు అతుకులు పెట్టి ఒక జాతీయ వేదికను రూపొందించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.
మన అజ్ఞానం గురించి తెలుసుకోవడమే నిజమైన జ్ఞానము. § అదృష్టం మన చేతుల్లో, చేతల్లో వుంటుంది, ముఖాన రాసి వుండదు.
మన ఆటపాటల్లోనే కాదు, మన జీవితంలోని ఆటు పోట్లలో తోడుండే వారే నిజమైన స్నేహితులు.
మన ఆటలు సాగినా సాగకపోయినా కుట్రలూ, కుతంత్రాలు పనికిరావు. § మన కంటికి స్పష్టంగా కన్పించే ఆస్తి ''విజ్ఞానం''
మన ఆత్మీయులతో పంచుకుంటే సంతోషం రెట్టింపవుతుంది, విషాదం సగం అవుతుంది.
మన ఆలోచనా విధానం గంగా ప్రవాహం వలె నిర్మాలంగా పవిత్రంగా వుండాలి.
మన గతనిర్ణయాలకు హేతుబద్ధత ఏమైనా వుందేమో శోధించి భవిష్యత్తుకు అన్వయించుకోవాలి.
మన జాతి దుర్బలతకు ప్రధాన కారణం మేనరిక వివాహాలు, వాటివల్ల అనేక రోగాలు, అనర్థాలు చోటు చేసుకొంటున్నాయి.
మన తప్పును ఒప్పుకోవడమే ఆత్మశుద్ధికి ప్రధమ సోపానం. § మన బలహీనతలే మన గౌరవాన్ని , హోదాను దిగజారుస్తాయి.
మన తప్పులు శత్రువులకు, మనలోని ఒప్పులు మంచి మిత్రులకు సామెతలు అవుతాయి.
మన తప్పులు, బలహీనతలు ఇతరుల కంటే మనకే ఎక్కువ తెలుస్తాయి. § మన దుఃఖాలకు ప్రధాన కారణం భయమే
మన దుబారాఖర్చుల్లో అతి విలువైనది కాలహరణం. దానికి ఖరీదు కట్టడం, నష్టం అంచనా వేయడం మనవల్ల కాదు.
మన దేశం అభివృద్ధి చెందుతున్న దేశంగా ఉండరాదు. సర్వసుభిక్షంగా అభివృద్ధి చెందిన దేశంగా రూపొందాలి.
మన నూతన నిర్మాణాలే మన తీర్థ ప్రదేశాలు § మన పొలాలే మన స్వర్గం. § మన భావాన్ని బట్టి దైవకృప వుంటుంది.
మన బంగారం మంచిదయితే కంసాలిని వన్నె అడగడం దేనికి? § మన విద్యాసంస్థల్లో అసమానతలు ఎక్కువగా ఉన్నాయి.
మన బాధలను మరచిపోవడానికి మార్గం యితరుల బాధల నివృత్తికి కృషిచేయడమే. § మనం ఇతరులకు చేసేది సేవ, సహాయం గాదు
మన భావితరాలకు సంక్రమింపజేసేది సంపద కాదు, విజ్ఞానమే నిజమైన వారసత్వం. § మనం ఇచ్చినంత సేపు ధనవంతులం అవుతాం.

మన భావితరాలకు సంక్రమింపజేసే విజ్ఞానమే నిజమైన వారసత్వం, కాని డబ్బు కాదు.
మన మందరమూ రాబోయే యుగానికి ఒక కథలాంటి వాళ్లమే.
మన మార్గాన మనం పోవాలే కాని ఇతరులతో సమానంగా వున్నామా లేదా అని తూచి చూసుకోకూడదు.
మన ముందున్నదానికంటే వెనక ఉన్నదానికంటే మనలో ఉన్నది ముఖ్యమైనది.
మన లోపాలను **సుగుణాలు**గా చెప్పుకుంటే ***సందేహాలు*** మనల్ని కదలకుండా చేస్తాయి.
మన వస్తువుల విలువను పెంచడం. 'వాల్యూ అడిషన్' మీద దృష్టి పెట్టకపోవడమే మన పేదరికానికి ప్రధానకారణం.
మన వీరత్వాన్ని, బలహీనతను రెండింటినీ చూపించగల దర్పణమంటే యిష్టపడాలి.
మనం ఎక్కడ ఉన్నామనేది ముఖ్యం కాదు, ఏ దిశగా కదులుతున్నామనేది ముఖ్యం.
మనం ఎలా ఉండాలో ఏకాంతం, ఎలా వున్నామో సమాజం చెబుతుంది. § మనం చెప్పే మాటలను ముందుగా ఆచరిద్దాం.
మనం చేసే ప్రతి పొరపాటూ ఒక కొత్త మార్పుకీ, పెరుగుదలకీ మెరుగుదలకీ దారి తీస్తుంది.
మనం నివసించే ప్రదేశం పరిశుభ్రంగా, పవిత్రంగా ఉండాలి, సోదరత్వం పెంపొందాలి. అదే స్వర్గం.
మనం ప్రకృతి దయాధర్మాల కోసం వేచి ఉండ జాలం. వాటిని ప్రకృతి నుండి గుంజుకోవాలి.
మనం మరింత శక్తివంతులం కావాలి. ప్రకృతిని జయించాలి. ప్రకృతి మన ఇష్టప్రకారం నడుచుకోవాలి.
మనం విఫలమయ్యామని, విజయపు అంచు దాకా వెళ్లి ఆగిపోయామని తెలుస్తుంది.
మనం విభిన్న విశ్వాసాలకూ, భావజాలానికి చెందిన నూరుకోట్ల భారతీయులం. § మనం సాధించాల్సింది ఇంకా ఎంతో వుంది.
మనం సాధించే విజయాలు సమాజానికి ఉపయోగపడితే అవి నిజమైన విజయాలవుతాయి.
మనందరం రాబోయే యుగానికి ఒక కథలాంటి వాళ్లమే. § మనకంటె తక్కువ వాళ్లను అణచివేయటం వీరత్వమని అనిపించుకోదు.
మనఃస్ఫూర్తిగా పనిచెయ్యకుండా లభించే విజయం తన చుట్టూ వెగటుతనాన్ని మాత్రమే వెదజల్లుతుంది.

మనకంటె తక్కువ వాళ్లను అణచివేయటం వీరత్వమని అనిపించుకోదు.
మనకి అందుబాటులో వున్న ప్రాకృతిక వనరుల్ని, మానవ వనరుల్ని పూర్తిగా ఉపయోగించుకొని అభివృద్ధి సాధిద్దాం.
మనకి ఎవరు మంచి చేస్తారో, ఎవరు చెడు చేస్తారో గ్రహించి దాని కనుగుణంగా మసలుకోవడమే జీవితం.
మనకు ఎక్కువల కాలం నుంచి తెలిసిన వాళ్ల కంటే , కొద్ది పరిచయం గల వాళ్ల ప్రభావమే మనమీద ఉంటుంది.
మనకు మనమే కలిగించుకున్న తికమకలను సరిచూసుకోవాల్సిన బాధ్యత మన మీదే వుంది.
మనకున్న దాంతో సంతృప్తి చెందటం ఉత్తమమే, కానీ మనకున్న జ్ఞానం చాలనుకోవటం అజ్ఞానం.
మనకున్న దానితో అపారవనరుల్ని మనం సక్రమంగా వినియోగించుకోవాలి.
మనకై మనం ఆలోచించటమే స్వార్థం. కాని, అది పరిమితి మించితే జీవితం దుర్భరం అవుతుంది.
మనదేశ ప్రజలే మన ప్రధాన దేవతలు వారిని సేవించండి. § మనదేశపు గాజు ఇతర దేశాల వజ్రాలకన్నా విలువైనది.
మనదేశం అభివృద్ధిచెందుతున్న దేశంగా ఉండకూడదు. పటిష్టంగా, సర్వసుభిక్షంగా అభివృద్ధి చెందిన దేశంగా రూపొందాలి.
మనమంతా పరమేశ్వరుని అవయవాలం, తరంగాలం, అదే మనకు లభించిన నిజమైన అదృష్టం, పరమేశ్వరునిలో మనమంతా సమాహితులమై ఉన్నాం. ఈ సత్యం గ్రహించగలిగితే మన జీవననౌక ఆవలితీరం చేరినట్లే.
మనమంతా ప్రేమ భావంతో, సోదర భావంతో నివసిస్తే ప్రపంచ ఆకారాన్ని మార్చి, నూతన ప్రపంచంగా తీర్చిదిద్దవచ్చు.
మనలో విజ్ఞానం లేకుండా, శరీరానికి నేత్రాలు వున్నా ప్రయోజనం లేదు. § మనసులో విశ్వాసం ఉంటే విజయం లభిస్తుంది.
మనశ్శాంతి కావాలా నీకు? అయితే ఇతరుల దోషాలను చూడకు. నీ దోషాలను తొలగించుకో.
మనసు పవిత్రమైనది. స్వర్గాన్ని నరకంగా, నరకాన్ని స్వర్గంగా మార్చగలదు. § మనసు మంచిదిగా వుంటే ప్రతిరోజు మంచిదే.
మనసు శుద్ధిలేని వానికి భగవంతునిపై విశ్వాసముండదు § మనోస్థిరత్వాన్ని సాధిస్తే అన్నీ సాధించవచ్చు.
మనసు అదుపులో ఉన్నవాడిని గురువు, దుర్మార్గులను రాజు, రహస్యపాపాలు చేసేవాడిని దేవుడు శాసిస్తాడు.

మనసు ఒక స్థాయిలో ఆలోచించడం మొదలు పెట్టాక ఇక పాత పద్దతిలో ఆలోచించడం అసాధ్యం.
మనసు కవాటాలను తెరిచి వుంచుకున్న వారే జీవితపు పరుగులో మొదటివారుగా నెగ్గుతారు. § మనసు విరిగితే అతుక్కోదు.
మనసు కుదిరితే మల్లి – కుదరకుంటే ఎల్లి. § మనసు శుద్ధిలేని వానికి భగవంతునిపై విశ్వాసముండదు.
మనసు దొంగ. దానిని అదుపులో పెట్టుకో. § అదుపులో ఉన్న మనసే ఆనందాన్ని కలిగిస్తుంది. § మనసు లేని మనువులాగా.
మనసు నిండా కరుణను నింపుకోవడం, అతిచిన్న ప్రాణికి కూడా హాని కలుగకుండా జాగ్రత్తపడటం అహింసాపూజారి లక్షణాలు.
మనసు నిర్మలం కానిదే ఆత్మ సాక్షాత్కారం పొందలేరు. § మనసు పసిపిల్ల వంటిది చూసిందల్లా తనకు కావాలంటుంది.
మనసు మంచిదైతే ప్రతిరోజూ మంచిదే. § మనసు మంచిదే – గుణమే గుడిసేటిది. § మనసుకు మనసే సాక్షి.
మనసు మనువు కేడిస్తే – వీపు దెబ్బల కేడ్చిందట. § మనసు మహామేరువును దాటుతుంది – కాలు కందకం దాటలేదు.
మనసు లో ఎప్పుడూ మంచిపనుల యందే కోర్కెలు ఉండాలి. § మనసున నాటిన మాటలు చెరుపలేరు.
మనసు, ప్రాణం, అంతరాత్మలు మూడింటినీ భగవంతునికి అర్పించిన వాడే భక్తుడు. § మనసుంటే మార్గముంటుంది.
మనసు, ప్రాణము, అంతరాత్మ భగవంతునికి అర్పించిన వాడే భక్తుడు. § మనసులో చింతకు మందులేదు.
మనసును పరుగెత్తించటం చాలా సులభం. కాని దానిని నిశ్చలంగా వుంచటమే చాలా కష్టం.
మనసును రాగద్వేషాలకు అతీతంగా ఉంచుకోవడాన్నే ఉపేక్ష అంటారు. § మనసులో ఏముంటే సోదిలో అదే వస్తుంది.
మనసును స్థిరీకరించటానికి ప్రాణాయామం తోడ్పడుతుంది. § మనసులో ఎప్పుడూ మంచిపనులయందే కోర్కె ఉండాలి.
మనసులో కోరికలు ఎప్పుడూ మంచిపనుల యందే ఉండాలి. § § మనసైన అమ్మాయి నవ్వు మన్మథుని బాణమైన పువ్వు.
మనసులో చెడు ఉంచుకొని ఎన్ని తీర్థాలలో మునిగినా పుణ్యం రాదు. § మనసులో చెడువుంటే శాంతి లభించదు
మనసులో మంచి ఆలోచన, శక్తి వుంటే యేదీ అసంభవం కాదు. § మనసులోవున్న మలినం విషంకన్నా ప్రమాదం.
మనసులో మాలిన్యం ఉన్న వ్యక్తి ఏ నాటికీ పరిపూర్ణ ఆరోగ్యవంతుడు కాలేడు. § మనిషి చస్తే మాట మిగులుతుంది.

మనసులో వెలుగు ప్రకాశవంతం అవుతుంటే అది విశ్వవ్యాప్తంగా ప్రకాశిస్తుంది.
మనసే మనకు పెట్టని కోట. అది దెబ్బతింటే జీవిత సమరంలో ఓడిపోతాము. § మనిషి కాదు మారవలసింది, మనసు మారాలి.
మనసైన చినదాని చూపు కోటి కోర్కెల పిలుపు. § మనిషి అందంగా వుండటం వలన లాభం లేదు.
మనిషి ఎలాంటివాడో హృదయం ద్వారానే కాదు ముఖంలో కూడా తెలుస్తుంది. § మనిషి కాటుకు మందు లేదు.
మనిషి ఏ హోదాలో వున్నా, ఎంతటి బలవంతుడైనా, అవినీతి అతనిని బలహీన పరుస్తుంది.
మనిషి జన్మిస్తాడు, జన్మించిన ప్రతి మనిషి మరణిస్తాడు. అతని తరువాత అతని మంచి మాటలే గుర్తుగా మిగిలి ఉంటాయి.
మనిషి దేవుని సృష్టించాడే కాని, దేవుడు మనిషిని సృష్టించలేదు. § మనిషి పేదయితే మాటకు పేదా?
మనిషి వ్యక్తిత్వం అతని హోదాని బట్టి కాదు, ప్రవర్తనను బట్టి తెలుస్తుంది. § మనిషికొక తెగులు మహిలో వేమా.
మనిషి సంగతి మాటలు చెపుతాయి, ఇంటి సంగతి గోడలు చెపుతాయి. § మనిషికి ఉన్నది పుష్టి – గొడ్డుకు తిన్నది పుష్టి.
మనిషి సమాజంలో సూదిగా బతకాలి కానీ కత్తెరలా కాదు. సూది పని జోడిస్తూ పోవడమైతే కత్తెర పని ఎప్పుడూ విడదీయటమే. మనిషి అందరినీ కలుపుకుంటూ బతకాలి, విడదీస్తూ కాదు. § మనిషి సుగుణాలన్నిటిలో గొప్పది కుతూహలం.
మనిషికి ఆభరణం రూపం. రూపానికి ఆభరణం గుణం. గుణానికి ఆభరణం జ్ఞానం, జ్ఞానానికి ఆభరణం క్షమ.
మనిషికి ఆరోగ్యం, ప్రశాంతత ఎంత అవసరమో విజ్ఞానం కూడా అంతే అవసరం. § మనిషికి ఒక మాట – గొడ్డుకు ఒక దెబ్బ.
మనిషికి కాక మానులకు వస్తాయా కష్టాలు? § మనిషికి కావలసింది తెలివితేటలకంటే జాలి, దయ.
మనిషికి తన శక్తియుక్తులు తెలియవు. అతను సాధించిన వాటిని చూసి ఆశ్చర్య పడతాడు.
మనిషికి దారిచూపించే అసలైన నేత్రం విజ్ఞానం. § మనిషికి శాపాలు: పుట్టుక, ముసలితనం, అనారోగ్యం, మరణం
మనిషికి మాటే అలంకారం. § మనిషికి వెలుగునిచ్చే వాహిక మనసు. § మనిషిని గుడ్డివానిని చేసేది, తప్పుదారిని పట్టించేది గర్వం.
మనిషిని గొప్పవాడిగా చేసేది వినయం, అధికారం, హోదా, డబ్బు, ప్రజాదరణలు కావు.

మనిషిని వాస్తవమార్గాన నడిపిస్తూ అతనిని మరింత ఉన్నతుణ్ని చేసే కళను మనం గౌరవించాలి. § మబ్బులో పొద్దు.
మనిషిలో అంటరాని గుణాలు – 1. అసూయ 2. అజ్ఞానం 3. ద్వేషం. § మనువొక చోట – మనసొక చోట.
మనిషిలో ఉత్సాహం పగటి వెలుతురును ప్రసరింపజేసి, మనసును నిరంతరం పవిత్రతతో నింపుతుంది.
మనిషిలో ఒకదానితో మరొకటి పోట్లాడుకునే రెండుశక్తులు ఉన్నాయి. § మనుషులు పోయినా మాటలు వుంటాయి.
మనీ కి ముందు – పనికి వెనుక. § మనుగుడుపుల అల్లుడు – చెరకు తోటలో ఏనుగు. § మనోవ్యాధికి మందు లేదు.
మనుషుల మీద ప్రేమ పెంచుకుంటే దుఃఖం, భగవంతుని ప్రేమిస్తే సుఖం కలుగుతాయి. § మన్ను తిన్న పాములె
మనుషులను అంచనా వేసుకుంటూపోతే ప్రేమించడానికి సమయమే దొరకదు. § మనుష్యేతర శరీరంలో జీవాత్మ ప్రవేశించదు.
మనుషులు ఆలోచనలకు బందీలు. ఆలోచనలను మార్చుకోనిదే దేన్నీ మార్చలేం. § మన్ను పడితే బంగారం – బంగారం పడితే మన్ను.
మనుష్యులలో నలుపు, తెలుపు భేదాన్ని పాటించటమంటే మానవత్వాన్ని రెండు ముక్కలు చేసినట్లవుతుంది.
మనో మలినమును విసర్జించకుండా ఎంతకాలము పూజించినా భగవంతుడు కరుణించడు.
మనోకవాటాలను తెరిచి వుంచుకున్న వారే జీవితపు పరుగులో మొదటి వారుగా నెగ్గుతారు.
మనోమాలిన్యం సమాజానికి హానికరం. మనసును ఖాళీగా వుంచటం కంటే పనిలో లీనమై వుంచాలి.
మనోస్థిరత్వాన్ని సాధించడం ద్వారా అన్నీ సాధించవచ్చు. § మరణాన్ని జయించడానికి ధ్యానం ఒక్కటే ఉపాయం.
మరణానికి కాలాకాలాలు లేవు § మరణానికి సిద్ధమైన వ్యక్తి స్వేచ్ఛగా జీవిస్తాడు. § మరుని విందుకు పరదా లెందుకు?
మరణించిన వారిని జూచి కూడా తాము మరణించమని మనుష్యులు భావిస్తుంటారు. § మరులున్నవాడే మగడు.
మరణించిన వాళ్లకోసం ఏడ్వకూడదు, ఎన్ని కన్నీటి చుక్కలు రాలితే, అన్ని నిప్పులు వాళ్ల హృదయాలపై పడతాయి.
మరదలి సరసం మొగలి పువ్వుల వాసన వంటిది. § అందని మానిపండ్లకై ఆరాటం, పోరాటం దేనికి?

మరలా మరలా మనం ఏం చేస్తున్నామో, అదే మనం. § మరిగే నీళ్లు గుడ్డును గట్టి పరుస్తాయి. బంగాళాదుంపను మెత్తబరుస్తాయి.
మరొకరికి అప్పగించకుండా , ఏవో సంజాయిషీలతో తిరిగి రాకుండా పని పూర్తి చేసే వాడికే మంచి పని దొరుకుతుంది.
మరో ప్రపంచమంటే నాకంత ఆసక్తిలేదు. ఈ ప్రపంచంలో నేను చేయవలసిన పనిలోనే నా మనసంతా నిండివుంది.
మరో లోకానికి వెళ్లినా మారుటి తల్లి వద్దు. § మర్దనం గుణవర్ధనం. § మర్యాదకు పోతే మానం దక్కదు.
మర్యాద నువ్వు ఇతరులకు అందిస్తే, అది నీకు అందుతుంది. కనుక నువ్వే ముందుగా ఇవ్వటం నేర్వాలి.
మర్యాదలేని చోట గుర్రము – గాడిద అన్నీ సమానమే. గుర్రానికి గాడిదకు తేడా యేమీ ఉండదు.
మర్రిచెట్టుకింద మొక్కలు పెరగవు. § మలప బుద్ధులు – పిదప చేష్టలు. § మలప సన్యాసి వేషాలు వేసినట్లు.
మలినపాత్రలో పోసిన శుద్ధ జలం మలినమైనట్లు మలిన మనసులోని సద్భావాలు కూడా మలినమౌతాయి.
మలుగులు కుంగితే మాపటికి పశువు ఈనుతుంది. § మల్లెల జ్వరానికి అందాల గంధమే మందు.
మల్లెల వేళలో వయసు సొగసుల విందులన్నట్లు. § మసి పాత్రలో మాణిక్యంలాగా. § మసి పూసి మారేడు కాయ చేసినట్లు.
మసి మొగంగాడు, చమురు కాళ్లవాడు జత కలిసినట్లు. § మహాత్ముల ధీరత్వమే. ఆపత్సమయాలలో వజ్రకవచాన్ని సమకూరుస్తుంది.
మహత్తర మహదాశయం సాధన కోసం కృషి చేయటమే జీవితంలో చెప్పుకోదగ్గ ఆనందం.
మహత్తర లక్ష్యాన్ని సాధించడానికి మనిషి దగ్గర వున్న ఒకే మంత్రం ''కమ్యూనికేషన్'' భావవ్యక్తీకరణ.
మహత్తరమైనదిగా భావించిన మహదాశయ సాధన కోసం కృషి చేయగలగటమే జీవితంలో చెప్పుకోదగ్గ ఆనందం.
మహా రుషి, మహా పాపి, అతి ధనవంతుడు, నిరుపేద ఎవరైనా సరే. చివరకు చనిపోక తప్పదు
మహా వ్యసనాలుంటే గానీ మహాత్ములు కాలేదన్నట్లు. § మహాజనానికి మరదలు పిల్లన్నట్లు. § మహాభారతంలో ఆదిపర్వ మన్నట్లు.
మహాభారతంలో ఒక మంచి పాత్ర విదురుడు. విదురుడు లాంటి వ్యక్తి మన నాయకుల్లో కన్పించరు. § మాట లేకుంటే చోటే లేదు.
మహారాజని మనవి చేసుకుంటే, మరి రెండు తగిలించమన్నాడట. § మహాలక్ష్మి పండుగకు మాడెత్తు చలి.

మహోన్నత ఆశయాలను కలిగియుండండి. § మా ఇంటికొస్తే మాకేం తెస్తావ్? మీ ఇంటికొస్తే మాకేం పెడతావ్?
మా గేదె చస్తే చచ్చిందిగానీ ఎదురింటి గేదె పాలివ్వకపోతే చాలు. § మా తాతలు నేతులు తాగారు, మా మూతులు వాసన చూడండి.
మాంసం తింటున్నామని ఎముకలు మెళ్లో వేసుకుంటామా? § మాంసం తినేవాడు పోతే ఎముకలు కొరికే వాడు వస్తాడు.
మాకు జయం – మీకు రుణం. § మాఘమాసపు చలి మంటలో పడ్డా తీరదు. § మాఘమాసపు చలికి చెట్లుకూడా వణుకుతాయి.
మాఘమాసపు వాన మగడు లేని జాణ. § మాచకమ్మ సౌందర్యంలాగా. § మాట గొప్ప చెప్ప మాటలు చాలవు.
మాట చుట్టమా? పెట్టు చుట్టమా? § మాట పోయాక ప్రాణం వున్నా ఒకటే పోయినా ఒకటే. § మాట మీకు – మూట మాకు.
మాటకారి – నీటుగాడు. § మాటకు ప్రాణం సత్యం. చీటీకి ప్రాణం రాత. § మాటకు ప్రాణంగానీ మూటకు ప్రాణమా?
మాటకు మా ఇంటికి, కూటికి మీ ఇంటికి. § మాటకు మాట ప్రతీకారం కారాదు. మౌనమే దానికి సమాధానం.
మాటకు మాట తెగులు – నీటికి నాచు తెగులు. § మాటకు హరిశ్చంద్రుడి లాగా. § మాటల పసేగానీ చేతల పస లేదు.
మాటలకూ, చేతలకూ తేడావుంటే మన మాటలను ఎవరూ విశ్వసించరు. § మాట మంచి – చేత చెడ్డ.
మాటలతో మూటలూ, మాన్యాలు సంపాదించవచ్చు. § మాటలు కోటలు దాటుతాయ్ కాళ్లు గడప దాటవు.
మాటలు చెప్పే మొనగాళ్లేగానీ బత్తెమిచ్చే పుణ్యాత్ములు లేరు. § మాటల్లో మరులు – చేతల్లో స్వర్గాలు. § మాటల్లోపడి మగణ్ణి మరచినట్లు.
మాటలు తల్లి మాటలు – పెట్టు సవతి తల్లి పెట్టు. § మాటలు నేర్చినమ్మ ఏడ్చినా అందమే.
మాటలు, పాటలు మాయింట్లో, మాపటి భోజనం మీ యింట్లో. § మాటలే మంత్రాలు – మాకులే మందులు.
మాటిమాటికి ప్రమాణాలు చేయడం పక్కా ధూర్తుడని తెలుసుకోవడానికి చక్కని నిదర్శనం
మాట్లాడటం కన్నా వినటం ముఖ్యం. అందుకే ఒక నోరు, రెండు చెవులు ఉన్నాయి. వాదించటం కాదు, ప్రశ్నించాలి.
మాట్లాడితే మల్లెలు – కాట్లాడితే కందిరీగలు. § మాట్లాడే ముందు బాగా ఆలోచించు. § మానం పోయిన తర్వాత ప్రాణం ఎందుకు?
మాట్లేడేటప్పుడు, ఆలోచించేటప్పుడు, ఆచరించేటప్పుడు పదే పదే తరచి చూడాలి.

మాతృదేశ స్వరాజ్య సాధనకు సత్యాన్ని విడనాడటం తగని పని. § మానవ జన్మ ఎత్తడం మహా అదృష్టం. దాన్ని భగవంతునికే అర్పించు.
మాదిగవాని ఆలయినా మాడే కాలికి చెప్పుండదు. § మానం చూపి ప్రాణం తీసినట్లు. § మానంతో మనీ – మనీతో జల్సా.
మానవ జన్మ ఎత్తినందుకు ధర్మమార్గాన్ని అనుసరించండి. § మానవ జాతికి లభించిన అతి గొప్ప శక్తి అహింస.
మానవ జీవితాన్ని మహోన్నత స్థితికి చేర్చేది ధర్మం. § మానవ రూపం ధరించిన ఉత్తములలో అగ్రస్థానం బుద్ధ భగవానుడిది.
మానవ శరీరముతో మనసును ధరించినపుడు దేవుడు కూడా కష్టాలను భరించవలసినదే.
మానవ సేవే మాధవ సేవ. § మానవ హృదయంలో మంచి చెడులకు జరుగుతున్న ఘర్షణే కురుక్షేత్ర యుద్ధం
మానవజన్మ ఎత్తడం మహా అదృష్టం. దాన్ని భగవంతునికే అర్పించు.
మానవజన్మ ఎత్తినందుకు ధర్మమార్గాన్ని అనుసరించండి. § మానవజన్మ మళ్ళీమళ్ళీ రాదు. మానవత్వంతో మసలుకుందాం.
మానవజన్మకు సార్థకత తనకున్న వనరులను బాగా ఉపయోగించుకోగల్గటం, అవకాశాలను సద్వినియోగం చేసుకోవటమే.
మానవజాతికి లభించిన అతి గొప్ప శక్తి అహింస. § మానవజీవితం నీటి బుడగతో సమానం.
మానవజీవితంలో అన్నింటిలో మిన్నగా శాస్త్రీయ విజ్ఞానమే విప్లవాత్మకమార్పులు తెచ్చి, కొత్త ప్రపంచానికి ద్వారాలు తెరిచింది.
మానవునికి క్రమశిక్షణ వెన్నెముక వంటిది. § మానవత్వమునకు బుద్ధి వికాసం కంటె, హృదయ వికాసమే ప్రధానము.
మానవజీవితాన్ని మహోన్నత స్థితికి చేర్చేది ధర్మం. § నవత, సహిష్ణుత, సత్యాన్వేషణకు విశ్వవిద్యాలయాలు వెలిశాయి.
మానవతా దృక్పథం లేని మేధావి మూర్ఖునికంటే అధముడు. § మానవతా హృదయం కలవాడే మానవుడు.
మానవతావాదం ఎవరికి వారు మనుషులుగా ఆచరించడానికి ఏర్పరచుకున్న జీవన విధానం.
మానవతావిలువలను, మానవతాగుణాలను గుర్తించలేనప్పుడు మానవునిగా జన్మించుట వృథా.
మానవరూపం ధరించిన ఉత్తములలో అగ్రస్థానం బుద్ధ భగవానుడికివ్వాలి.
మానవలోకాన్ని మించిన పాఠ్యగ్రంథం మరెక్కడా లేదు. § మానవవత్వం వికసించే కారణాలు: ప్రేమ, కరుణ, అనురాగం.

మానవసేవ దైవాన్ని దర్శించాలి. భగవంతుడు స్వర్గంలో, పాతాళంలో లేడు. ఆయన ప్రాణులందరిలో ఉన్నాడు.
మానవాళి అందరికి ఒకే వాస్తు సత్యం. మనిషి కొక వాస్తు అనటం మూర్ఖమనస్తత్వం.
మానవాళి తనకున్నవాటిలోకెల్లా అత్యుత్తమమైన వాటిని బాలలకు యివ్వవలసి వున్నది.
మానవుడు అసత్యం పలకడం, అధముడిని సేవించడం, విదేశం వెళ్లడం – పొట్ట కూటి కోసమే.
మానవుడు ఎంత గొప్పవాడైతే, అంతకఠినమైన పరీక్షలను దాటవలసి ఉంటుంది.
మానవుడు ఎంతవరకు మలినమైన మనసుతో మాట్లాడునో, పనిచేయునో, అందాకా దుఃఖం అతని వెన్నంటి యుండును.
మానవుడు ఎందుకు జన్మిస్తున్నాడు? అని ఆలోచించాలి. అసాధ్యాలను సాధ్యం చేయడానికే అతడు జన్మిస్తున్నాడు.
మానవుడు దేవునికి పెట్టిన పేర్లన్నిటిలో మహోత్కృష్టమైనది సత్యం. సాక్షాత్కార ఫలమే సత్యం. దానిని ఆత్మలోనే అన్వేషించాలి.
మానవుడు బుద్ధితో చేసే పనులు శ్రేష్ఠాలు.బాహుబలంతో చేసేలి మధ్యమాలు.కండలబలంతో చేసేవి అధమాధమాలు.
మానవుణ్ణి దానవుడిగా మార్చేది కార్పణ్యం, మానవుణ్ణి మాధవుడిగా మార్చేది కరుణ.
మానవుణ్ణి వెలివేస్తే భగవంతుణ్ణి వెలివేసినట్లే. § మానవునకు మనోనిశ్చలత్వం కంటె మరొక మోక్షమార్గం లేదు.
మానవుని జబ్బులలో చికిత్సకు లొంగనిది అహంభావం. § మానవునిలో నిక్షిప్తమైవున్న పరిపూర్ణతను వ్యక్తపరిచేది విద్య.
మానవునికి మానవునికీ పరిసరాలు, శారీరక, వైజ్ఞానిక, నైతిక రంగాలలో నిరంతరం జరిగే సంఘర్షణే జీవితం.
మానవునిలో అణిగివున్న దివ్యత్వాన్ని బయటకు తీసేది మతం. § మానవునిలోగల మహా అద్భుతశక్తి ఆలోచనా శక్తి.
మానవుల అభివృద్ధికి ఆత్మవిశ్వాసంతో పాటు ఆత్మవిమర్శ కూడా చేసుకోవాలి.
మానవుల ఆధిక్యత బుద్ధిపరమైనది కాగా, జంతువుల ఆధిక్యత భౌతికపరమైనది.
మానవుల ఉనికిని నిశ్చయించేది వారి చైతన్యం కాదు. సమాజపు ఉనికియే వారి చైతన్యాన్ని నిశ్చయిస్తుంది.
మానవుల కళాభిరుచి వారి మనసులను ప్రతిబింబిస్తుంది. § మామ బంతిన కూర్చుని అత్త బంతిన లేచినట్లు.

మానసిక జగత్తు, బాహ్య జగత్తు శూన్యాలే! ఆలోచించగలిగితే అంతా సంపూర్ణమే! § మాపటికి మనసు – రేపటికి సొగసు.
మానసిక వాంఛల్ని జయించి అష్టాంగ మార్గాన్ని అనుసరించినవాడు మాత్రమే పరిశుద్ధుడు కాగలడు.
మానసికపరిణతి పొందని వారి కోసం వారి క్రమవికాసానికై ఏర్పడిన వ్యవస్థయే వర్ణం. § మానిన పుండును రేపినట్లు.
మామా ఒకింటి అల్లుడే. § మామిళ్లకు మంచు చెరుపు – కొబ్బరికి కుడితి చెరుపు. § మావి మాకిస్తే రాజ్యమిచ్చినట్లే.
మాయలో పుట్టి, మాయలో పెరిగి, మాయను యెరుగలేరు మందమతులు. § మానిందే మందు – బ్రతికిందే బ్రతుకు.
మార్పు అంటే కదలిక, కదలిక అంటే ఘర్షణ, ఘర్షణ అంటే వేడి. ఘర్షణ లేని చోటు అంతరిక్షం. అక్కడ ప్రాణవాయువు ఉండదు.
మార్పు చాలా అవసరం, అది కొత్త ఆశల్ని తీసికొని వస్తుంది. § మింగ మెతుకులేదు, మీసాలకు సంపంగి నూనె.
మార్పుకు స్వాగతం పలుకు, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మారటమే సమర్థత.
మింటికీ, మంటికీ ముడి వేసినట్లు. § మిన్ను విరిగి మీదపడ్డట్లు. § మితంగా, మంచిగా మాట్లాడం మనిషికి గౌరవం తెచ్చిపెడతాయి.
మితం తప్పితే హితం తప్పుతుంది. § మితంగా తిను, రుచుల కోసం తినకు. § మితిమించిన విశ్రాంతి అన్ని విధాలా అనర్థమే.
మితిమీరిన ధనం మతిని చెడగొడుతుంది. § మితిమీరిన ధనాశ తగదు. కూడ బెట్టిన సొమ్ము మన వెంటరాదు.
మిత్రమా గుర్తుంచుకో, స్నేహితులు ఉన్నవాడు ఎన్నడూ పరాజయం పాలుగాడు. § మిత్ర ద్రోహం మహాపాపం.
మిత్రుడు ఆనందంగా ఉన్నపుడు పిలిస్తే, దుఃఖంలో ఉన్నపుడు పిలవకపోయినా వెళ్ళేవాడే నిజమైన స్నేహితుడు.
మిత్రుడైనా ఒకసారి కీడు చేస్తే మరలా వాడితో స్నేహం చేయరాదు. § మితిమీరిన విశ్రాంతి అన్ని విధాల అనర్థమే
మిత్రులు పుస్తకాల లాగా కొద్దిసంఖ్యలో ఉంటే చాలు. కానీ ఆ కొద్దిమందిని జాగ్రత్తగా ఎంచుకోవాలి.
మిమ్మల్ని చూసి విశ్వమంతా ఆనందించినప్పటికీ దైవం ఆనందించకపోతే ప్రయోజనం లేదు.
మిమ్మల్ని మీరు బలహీనులుగా భావించుకోవద్దు. § మీ ఇంట్లో తినండి, మా యింట్లో చేయి కడగండి.
మిమ్మల్ని మీరు బలహీనులుగా భావించుకోవద్దు. § బల్ల కింద చేతులు. § బహిరంగంగా మెచ్చుకో కాని ఏకాంతంగా మందలించు.

మీ కాళ్ల మీద మీరు నిలబడండి, స్వతంత్రులై నడవండి. § మీ గురించి మీరు ఎక్కువగా ఊహించుకోవద్దు
మీ దగ్గర ఉన్నది కాదు, మీరు ఉన్న తీరే గొప్ప సంపద § మీ ప్రవర్తనతో, ఇతరులు మిమ్ములను అంగీకరించేలా చేయండి.
మీ బిడ్డలకు మొట్టమొదటి విధేయత నేర్పండి. తరువాతే మిగిలిన వన్నీ. § మీద మెరుగులు – లోన పురుగులు.
మీ వూరు మావూరి కెంత దూరమో, మా వూరూ మీ వూరి కంతే దూరం. § మీన,మేషాలు లెక్క పెట్టినట్లు.
మీ సంతోషాన్ని, ఆనందాన్ని, మానసిక ప్రశాంతతను వేరొకరి మాటలపై ఆధారపడనీయకండి.
మీరు చేయు కర్మఫలాలకు మీరే బాధ్యులు. భగవంతుడు కేవలం సాక్షీభూతుడు. § మీకు మాట నాకు మూట.
మీరు దేవుడినీ, ధనాన్నీ ఏకకాలంలో ఆరాధించలేరు. § భార్య: నువ్వు మగాడివి కాదా! భర్త: సమయానికి గుర్తు చేసావు కర్రతే.
మీరు యితరులతో పోల్చుకోకండి, ఇతరులను అనుసరించకండి.
మీరెలా ఆలోచిస్తే అలాగే తయారవుతారు. బలహీనులని భావిస్తే బలహీనులే అవుతారు. శక్తిని స్మరిస్తే శక్తివంతులే అవుతారు.
ముంజేతి కంకణానికి అద్దమేల? § ముందరికాళ్లకు బంధాలు వేసినట్లు. § ముందరున్నది ముసళ్ల పండుగ.
ముందు నుయ్యి – వెనుక గొయ్యి. § ముందు ముచ్చట్లు –వెనుక చప్పట్లు. § ముందు మురిసినమ్మకు పండుగ గుర్తుండదు. §
ముందు నువ్వు క్లిష్టం, తలకు మించినవి అనుకునే పనులను చిన్న వాటిగా విభజించుకో. ఒక్కొక్క దానిని చేసుకు పో.
ముందు మూడుముళ్ల ముచ్చట – తర్వాత సోయగాల జాతర అందట. § ముందుకు పోగల రహస్యం నడక ప్రారంభించటమే.
ముందు వచ్చిన చెవులకంటే వెనుక వచ్చిన కొమ్ములు వాడి. § ముందు వాళ్లకు మూకుళ్లు – వెనుక వాళ్లకు నాకుళ్లు.
ముందుకు సాగటం మంచిదే, కాని ఇతరులను పడదోసి కాదు. § ముక్కు ఉండేంత వరకే పడిశ ముంటుంది.
ముందుగా నువ్వు ఎవ్వరో తెలుసుకో. తరువాత భగవంతుని గురించి తెలుసుకో.
ముందుచూపుతో సమస్యలను పరిష్కరించే పథకాలు రచిస్తే చివరి క్షణంలో కంగారు పడే అవసరం వుండదు.

ముందున్న సహోదరుని ప్రేమించనివాడు ఎక్కడో ఉన్న దేవుని ప్రేమించలేడు. § ముఖంలో సుఖంలేదు – మోకాళ్లలో బిగువు లేదు.
ముక్కు ఏదంటే తల చుట్టూ తిప్పి చూపినట్లు. § ముక్కు కోసినా మొదటి మొగుడే మేలు. § ముడ్డి గిల్లి జోల పాట పాడినట్లు.
ముక్కు మూరెడు, సిగ బారెడు. § ముక్కు మూసుకుంటే మూడు ఘడియలు. § ముఖం అందం మానానికి చేటు.
ముక్కుమీద వాలిన ఈగను తోలుకోలేని మనిషి జీవితంలో ఏ పనీ చేయలేడు. § ముఖం చూచి బొట్టు పెట్టినట్లు.
ముక్కులో ఏ వేలు పెట్టినా సరిపోతుంది. § ముక్కులో చీమిడుందంటే, నీ చేత్తోనే తీయమన్నట్లు.
ముక్కూ మొహం తెలీనట్లు. § ముక్తి, కీర్తి, డబ్బు, ఆరోగ్యము, ఇవి నా కొద్దు ప్రభూ! నాకు కావలసింది నువ్వు.
ముఖం చూచి మాట్లాడటం మంచిది కాదు. ముఖం ప్రధానమైనది కాదు. హృదయం గొప్పది
ముఖం మీద చిరునవ్వులేని మనిషి పూర్తిగా బట్టలు వేసుకొని వారితో సమానం. § ముడ్డి మీద తంతే మూతిపళ్లు రాలినట్లు.
ముఖకవళికలు, కళ్ల వంటి అవయవాల కదలికలను,మనసులోని అభిప్రాయాలను ఊహించవచ్చు.
ముఖసౌందర్యం ప్రకృతి సిద్ధంగా వస్తుంది. హృదయసౌందర్యం ఏర్పరచుకుంటే వస్తుంది, హృదయ సౌందర్యమే గొప్పది.
ముఖారవిందం – భజగోవిందం. § ముగ్గురికి తెలిస్తే మూడు లోకాలకు పాకుతుంది. § ముట్టుకుంటే ముత్యం – పట్టుకుంటే బంగారం.
మతాతత్వము భ్రాతృభావాన్ని రూపుమాపివేస్తుంది. అనేకసార్లు దానిలో చిక్కుకునే మనిషి వ్యర్థుడై పోతున్నాడు.
ముడ్డికిందకు నీళ్లు వస్తే కానీ లేవరు. § ముత్యపు చిప్పల్లో వెండి, ఎండమావుల్లో నీరు వుండటం వట్టి అబద్ధం.
ముత్యపుచిప్పలన్నీ ఒక చోట – నత్తగుల్లలన్నీ ఒకచోట. § ముత్యమంత పదునుంటే మూల కార్తెలో చల్లినా ఉలవచేను పండుతుంది.
ముత్యాలు, పగడాలు, ముట్టుకుంటే జగడాలు. § ముదిమిన ముచ్చట్లు లావు. § ముద్ద ముద్దకీ బిస్మిల్లానా!
ముద్దంటే ఒకింత మత్తు – ఒద్దంటే మరింత కోపం. § ముప్పొద్దు తిన్నమ్మ మొగుడి ఆకలి ఎరుగదు.
ముద్దుగుమ్మ కౌగిలింత నిద్రరాని ఆవులింత. § ముద్దున పేరు, మురిపాన నడక చెడతాయి. § మునిగితే గుండు – తేలితే బెండు.
మునిగే వాడికి తెలుసు నీటి లోతు. § మునివేళ్ల మీద నిలబడి తొందరపడే మనిషి ఏ పనీ చేయలేడు.

మునివేళ్లమీద నిలబడి తొందరపడే మనిషి ఏ పనీ చేయలేడు. § పనీ పాటూలేదు పదం పాడతానన్నట్లు.
మురిపాలు, ముచ్చట్లు అంటే ముసుగు పెడతాడన్నట్లు. § మురిపెం తిరిపెం చేటు – ముసలి మొగుడు మంచానికి చేటు.
ముల్లు అరిటాకు మీద పడ్డా, అరిటాకు ముల్లు మీద పడ్డా అరిటాకుకే నష్టం. § ముల్లు తీయాలంటే ముల్లే కావాలి.
ముష్టికి నష్టి వీరముష్టి. § ముసలి కాలానికి ముప్పుతిప్పలు. § ముసలితనంలో సుఖపడాలంటే వయసులో పరిశ్రమించాలి.
ముసలితనం అందాన్ని, ఆశ ధైర్యాన్ని, మృత్యువు ప్రాణాలను, అసూయ ధర్మాచరణాన్ని, అభిమానం అన్నింటినీ హరించి వేస్తాయి.
ముసలితనం ఆలోచిస్తుంది. యవ్వనం సాహసం చేయగలుగుతుంది. § ముసలివాళ్ల మాట ముళ్లు లేని బాట. § ముసుగులో గుద్దులాట.
మూగవాని ముందు ముక్కు గోక్కున్నట్లు. § మూట పోతే పోయింది మాట పోరాదు. § మూడు రోజులుంటే మురికి చుట్టం.
మూడు కొప్పులు ఏకమైతే ముల్లోకాలూ ఏకమౌతాయి. § మూడు కొప్పులు కూడితే పట్టపగలే చుక్కలు పొడుస్తాయి.
మూడు నెలలు సాముచేసి మూలనున్న ముసలిదాన్ని కొట్టినట్లు. § మూడు మాటలు – ఆరు తప్పులు.
మూడు విషయాలకై పరితపిస్తుంటాం. ఆనందం, స్వేచ్ఛ, మనఃశాంతి. ఇవన్నీ ఇంకొకరికి ఇవ్వటం ద్వారా మనకు లభిస్తాయి.
మూడునాళ్ల ముచ్చట/ మూడుముళ్ల ముచ్చట. § మూఢ నమ్మకాలు నమ్మినవారు బలహీనులౌతారు
మూఢ విశ్వాసాలను వదిలేయండి. § మూఢనమ్మకం మానసిక అంటువ్యాధి. § మూర్తి చిన్నదైనా కీర్తి దొడ్డది.
మూఢనమ్మకాలను అనుసరించడం ద్వారా మానవుడు అన్వేషణా శక్తిని కోల్పోతాడు. § మూల వాన ముంచక మానదు.
మూతి ముద్దుల కేడిస్తే వీపు గుద్దుల కేడుస్తుంది. § మూరెడు పొంగటం ఎందుకు? బారెడు కుంగటం ఎందుకు?
మూర్ఖావేశం వల్ల మనో పతనం తప్పదు § మూర్ఖాచారాలతో వెర్రివాళ్లుగా జీవించడం కంటే నాస్తికులుగా వుండటం మేలు.
మూల(కార్తె) కురిస్తే ముంగారు పారు. § మూలవిరాట్లు ముష్టెత్తుకుంటూంటే ఉత్సవవిగ్రహాలకు ఊరేగింపట.
మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు. § మూలుగులు మునుపటిలాగే – భోజనాలు ఎప్పటిలాగే.
మూసి పెడితే పాచిపోయిందట. § మూసిన ముత్యం – పాసిన పగడం. § మృత్యువులేని వరం కోరడం ప్రకృతి విరుద్ధం.

మూసివాయనం ముత్తయిదువులాగా. § మృగశిర కార్తెలో ముంగిళ్లు చల్లబడతాయి.
మృగశిర కురిస్తే మఖ గర్జిస్తుంది. § మృగశిర కురిస్తే ముసలి ఎద్దు రంకె వేస్తుంది.
మృగశిరలో ముల్లోకాలు చల్లబడతాయి. § మృతినెరుంగని దేవతల కన్న నలుగురికి మేలు చేసెడి నరుడు మిన్న.
మృత్యువు సమీపిస్తున్నా ధైర్యాన్ని విడనాడకు § మృత్యువును ఎప్పుడూ జ్ఞాపకం ఉంచుకో, మరణించాక ఉండేదేమీ లేదు.
మృత్యువును తృణప్రాయంగా చూచునట్లు ఉపదేశించగల మహాగ్రంథం భగవద్గీత. § మేత కరణంగాని కూత కరణం కాదు.
మృత్యువులో జీవితాన్ని, జీవితంలో మృత్యువును చూడగలిగిన వాడే నిజమైన కవి/ద్రష్ట. § మేక వన్నె పులి.
మృదువైన మాట కోపాన్ని చల్లార్చుతుంది. నొప్పించే మాట క్రోధాన్ని రేపుతుంది. § మేకకు తెలిసిందంతా మేత సంగతే.
మెచ్చి మేకతోలు కప్పినట్లు. § మెడబట్టి నెడితే చూరుపట్టుకుని వేలాడినట్లు. § మెడలో రుద్రాక్షలు – మదిలో విశాలాక్షులు.
మెతుకయితే బ్రతుకవుతుంది. § మెత్తగా వుంటే మొత్తబుద్ధి వేస్తుంది. § మెత్తనివాళ్లను చూస్తే మొత్తబుద్ధి వేసినట్లు.
మెదడుకు శరీరంతో సంబంధం వున్నట్లే, మేధావులకు ప్రజలతో సంబంధం వుంటుంది. § మేకపోతు గాంభీర్యంలాగా.
మేతకేగాని చేతకు కొరగాడు. § మేధస్సు మనల్ని అంతర్ముఖుల్ని చేయగలుగుతుంది.
మేధస్సు మనల్ని అంతర్ముఖుల్ని చేయగలుగుతుంది. § మన యిష్టాయిష్టాలను బట్టి నిజానిజాలు మారవు.
మేధావులను కదిలించేది వారికి ప్రేరణ యిచ్చేవి కొత్త కొత్త ఆలోచనలు కావు, ఒక్క ఆలోచన కోసమే పరితపించటం.
మేనత్త పోలిక – మేనమామ చాలిక. § మేయబోతే ఎద్దుల్లోకి దున్నపోతే దూడల్లోకి.
మేలు కోరేవాడు పరుడైనా చుట్టమే. కీడు కోరేవాడు చుట్టమైనా విరోధే.
మేలు చేయుట నీ చేతనైనప్పుడు దానిని పొందదగిన వారికి అందించకుండ వెనుకడగు వేయకు.
మేలు మరువరాదు – కీడు పలుకరాదు. § మేలుకో, నీ లోని దివ్యత్వాన్ని వ్యక్తపరచు
మేసేగాడిద వచ్చి కూసేగాడిదను చెడగొట్టినట్లు. § మైత్రి గాని, వివాహం గాని సమానమైన వాళ్లతోనే చేయాలి.

మొండి గురువు – బండ శిష్యుడు. § మొగుడి కౌగిలి మొగలి పరిమళం. § మొండికి సిగ్గులేదు – మగడికి మతి లేదు.
మొండికి, బండకూ నూరేళ్లాయుష్షు. § మొండిచేతి వానికి నువ్వులు తినటం నేర్పినట్లు.
మొండిచేత్తో మూర వేసినట్లు. § మొండివాడు రాజుకంటే బలవంతుడు. § మొక్కబోయిన దేవర ఎదురైనట్లు.
మొక్కగా వంగనిది మాను అయితే వంగుతుందా? § మగబుద్ధి మొరటు బుద్ధి – ఆడబుద్ధి అపర బుద్ధి.
మొక్కను ఎంత పెంచితే అది మనిషికి అంత సహాయం చేస్తుంది. § మనిషి యితరులకు మంచి చేయడం కోసమే జీవించాలి.
మొగుడితో పెళ్లికి, పిల్లలతో తీర్థానికి వెళితే ఇబ్బందులే. § మొగుడిని కొట్టి మొగసాల కెక్కినట్లు.
మొగుడు కొట్టినందుకు కాదు గానీ తోడికోడలు/పక్కవాళ్లు నవ్వినందు కేడ్చిందట.
మొత్తం బాధ్యతనంతా నీపైనే వేసుకో! అప్పుడే నీలో ఉన్న అద్భుత సామర్థ్యాలను వినియోగించుకోగలిగే సంసిద్ధత లభిస్తుంది.
మొదటి సైంటిస్టు శిశువే. § మొదటిసారి మోసపోతే అది చేసినోడి తప్పు, మరలా వంచన పాలైతే మనదే తప్పు.
మొదటే కోతి, పైగా కల్లు తాగింది, ఆపై నిప్పులు తొక్కింది. § మొద్దు ముఖానికి అలంకరణ గూడానా?
మొరిగే కుక్క కరవదు. § మొలది విప్పి తలకి చుట్టుకొన్నట్లు. § మౌనం గొప్ప ప్రార్థన § మౌనం అర్ధాంగీకారం.
మోక్షం ఎక్కడో ఆకాశం పైననో,పాతాళం లోపలో ఉండేది కాదు, ఆశలన్నింటిని వదలి లయమైన మనసే మోక్షనిలయం.
మోక్షానికి కావలసింది ధనం, పదవి, పాండిత్యం కావు, పరిశుద్ధ హృదయం. § మోహం లేకపోతే మోదం లేదు.
మోచేతి దెబ్బ – మొగుడి కాపురం ఒకటి. § మోటువాడికి మొగలిపువ్విస్తే మడిచి ముడ్డిలో పెట్టుకున్నాడట.
మోసం చేసే వ్యక్తి ఎన్నడూ సుఖంగా నిద్రపోలేడు § మోసేవాడికి తెలుస్తుంది బరువు.
మౌనం మనసుకు విశ్రాంతిని ఇస్తుంది, అంటే శరీరానికి కూడా. కనుకనే కొన్నిసార్లు కావలసిన మందు మౌనమే.
మౌనం వెనుక మాటను, కోపం వెనుక ప్రేమను, నవ్వు వెనక బాధను అర్థం చేసుకునే వాడే స్నేహితుడు.
మౌనంగా ఉండటం మనం ఇంకో మార్గం ద్వారా వాదనను కొనసాగించడమే. § మౌనంలో మనిషికి గొప్ప ప్రేరణలు లభిస్తుంటాయి.

మౌనవ్రతం పాటించడం మంచిది. మౌనం ఆధ్యాత్మిక శక్తిని పెంచుతుంది. మనసును శాంతిమయం చేస్తుంది.
మౌనేన కలహం నాస్తి. § యంత్రం ప్రపంచాన్ని దగ్గరకు తెచ్చింది, దేశాలను దూరం చేసింది.

యంత్రం విశ్వాసపాత్రుడైన సేవకుని వంటిది, కాని అది క్రూరయజమానిగా కూడా మారగలదు.

యతిమతం మొగుడికి ఎత్తుబారపు పెళ్ళాం. § యథా పతీ తథా సతీ. § యదార్థ విభేదాలు తరచుగా సక్రమ అభివృద్ధికి చిహ్నాలు.
యదార్థవాదీ లోక విరోధీ. § యదార్థాన్ని మాట్లాడటానికి సంకోచం ఎందుకు? అది పిరికితనం.యదార్థవాది దేనికీ భయపడడు.
యాచించడం నేర్పకూడదు. జీవించడం నేర్పాలి. పరులపై ఆధారపడడం నేర్పవద్దు. స్వంత కాళ్లపై నిలబడటం నేర్పాలి.
యాదవకులంలో ముసలం పుట్టినట్లు. § యితరులకు మంచి చేయడం కోసమే జీవించాలి. యౌవనంలో జ్ఞానం, వృద్ధాప్యంలో విజ్ఞానం.
యుగాలు మారే కొద్దీ ఆచారాలు మారుతుంటాయి. § యువతే ఈ దేశాన్ని పూర్తిగా బాగుచేయగలదు.
యుద్ధాలు మానవుల మస్తిష్కాలలో పుడతాయి కాబట్టి శాంతి సందేశాలు, ప్రణాళికలు కూడా అక్కడనుంచే ప్రారంభం కావాలి.
యువతరం కదిలితే ఈ దేశాన్నే మార్చి వేయగలదు. § యువతరం ప్రజాజీవితంలో పారదర్శకత కోసం ఉద్యమించాలి.
యోగి అధీనంలో మనసు వుంటుంది. మనసు అధీనంలో యోగి ఉండదు. § యోగి భద్రంగా ఉంటాడు. విజ్ఞానపథంలో నడుస్తాడు.
యోగికీ, రోగికీ, భోగికీ నిద్ర వుండదు. శరీరారోగ్యాలు సరిగా వుండాలంటే క్రమశిక్షణ గల నిరాడంబర జీవితం ముఖ్యావసరం.

రక్తదానం చెయ్యడం ఓ వ్యక్తికి జీవనదానం చేయడమే. § రక్షించినవాడినే భక్షించినట్లు.

రచించడం కష్టం, విమర్శించడం సులభమే. § రచించడం వల్లనే నువ్వు రచన నేర్చుకుంటావు.

రచ్చకెక్కిన తర్వాత రాయబారమెందుకు? § రత్నాన్ని బంగారంలో పొదిగితేనే రాణింపు.

రత్నాలన్నీ ఒకచోట, రాళ్లన్నీ మరొకచోట. § వడ్లగింజలోనిది బియ్యపుగింజ. § రాక రాక వస్తే రాజబంధువు. రోజూ వస్తే రోతబంధువు.
రాకెట్లు తయారు చేయడంలో వుండే ఒత్తిడి కన్నా అనుబంధాల ఒత్తిడిని తట్టుకోవడం కష్టం. § రాగి రావాలని కోరుతుంది.

రాగం తీయనివాడు, రోగం రానివాడు లేడు. § రాచపగ – పాము పగ. § రాచపీనుగు తోడు లేకుండా పోదు.
రాజకీయ కలుషితం వలన ప్రజలలో ఐక్యత లేదు, అందువల్ల శత్రుత్వం పెరిగింది. § రాగల శని రామేశ్వరం వెళ్లినా తప్పదు.
రాజకీయం తీరెరుగదు – పూటకూళ్లమ్మ పుణ్యమెరుగదు. § రాజకీయకాలుష్యం వల్ల ప్రజలలో ఐక్యత లేదు, శత్రుత్వం పెరిగింది.
రాజకీయాలు మధ్యతరగతి ప్రాబల్యంలో వున్నంత వరకు మతతత్వం నుంచి మనం పూర్తిగా బయటపడలేము.
రాజసన్నిధిలో అడగకుండా సలహాలను ఇచ్చేవాడు అవమానాన్ని పొందుతాడు. § రాజీ జీవితంలో అయినవాడు సుఖపడతాడు.
రాజీ కుదరకపోతే సమ్మెలు అవసరం కావచ్చు. హక్కుల సాధనకు ఇతర మార్గాలు విఫలమైనప్పుడే సమ్మెను ప్రయత్నించాలి.
రాజు కొడుకైనా కావాలి – సానిదాని తమ్ముడైనా కావాలి. § రాజు గుర్రం గాడిదైనట్లు. § రాజుల హృదయం రాతితో సమం.
రాజు చెడు సలహాలతో, సన్యాసి విషయసంగంతో, పుత్రుడు అతిప్రేమతో నశిస్తారు. § రాజుల సొమ్ము రాళ్లపాలు.
రాజు తలిస్తే దెబ్బలకు కొదువా! § రాజు తలిస్తే రాయికూడా పగులుతుంది. § రాజు మెచ్చింది మాట.
రాజుగారి పెద్ద భార్య పతివ్రత. § రాజే తన ప్రజలకు బంధువు, తండ్రి, తల్లి, స్నేహితుడు, ఆప్తుడు.
రాజ్యం వీరభోజ్యం. § రాజ్యాలు పోయినా రాజసాలు పోలేదన్నట్లు. § రానున్నది రాక మానదు – పోనున్నది పోకమానదు.
రాతిగుండును పగలగొట్ట వచ్చు కాని కఠిన మనసును కరిగించలేము. § రాతిలో కప్ప రాతిలోనే బ్రతుకుతుంది.
రాత్రి పూట సుఖపడటం కోసం పగటి పూటనే ప్రయత్నించాలి. వర్షాకాలంలో సుఖపడటం కోసం మిగిలిన ఎనిమిది నెలలూ కష్టించాలి.
రానప్పుడు బ్రహ్మ విద్య – వచ్చినప్పుడు కూసు విద్య. § రాని అప్పు రాతితో సమానం. § రాని వానిని పిలువ వేడుక.
రాపిడి లేకుండా రత్నం ప్రకాశించదు. కష్టాలకు తట్టుకోలేని మనిషి విజయాన్ని సాధించలేడు.
రాబోయే తరాల వారి కోసం సహజ వనరులను సంరక్షించుకుందాం. § రామ రామ అంటే రోమ రోమానికీ ఎక్కిందట.

రామాయణం అంతా విని రాముడికి సీత ఏమవుతుంది? అన్నట్లు. § రామాయణంలో పిడకల వేట, ప్రేమాయణంలో పడతుల వేట.
రామాయణంలో బాలకాండ, ఉత్తరకాండ ప్రక్షిప్తాలు. § రామునివంటి రాజుంటే హనుమంతునివంటి బంటూ వుంటాడు.
రామేశ్వరం పోయినా శనేశ్వరం తప్పలేదు. § రాళ్లు తిని రాళ్లు అరిగించుకొన్నట్లు. § రుణము – వ్రణము ఒక్కటే.
రావణాసురుడి కాష్టంలాగా. § రావాలంటే దారే లేదా, కావాలంటే కరుణే రాదా! § రాసలీల వేళలో రాయబారమన్నట్లు.
రాసి కంటే వాసియే నాణ్యం మంచి ప్రమాణం. § రాసిన లేఖయే సాక్షియై నిలుస్తుంది. § ధైర్యం ఉన్న వారికే విజయాలు లభిస్తాయి.
రాసుకుంటే రంగూకాదు – పూసుకుంటే పుణ్యం రాదు. § రుణ శేషము, వ్రణశేషము, శత్రుశేషమూ వుండరాదు.
రుషులు, నదులు, వంశాలు, మహాత్ములు, స్త్రీల దుశ్చరితలు — వీరి పుట్టుకలు ఎవరికి తెలియవు. § రెండావుల దూడ.
రూక లేనివాడు పోకచేయలేడు. § రూపం కంటె గుణానికి, కులం కంటె శీలానికి, చదువుకంటె సంస్కారానికి ప్రాముఖ్యత యివ్వాలి.
రూపాన గర్విష్టి – గుణాన పాపిష్టి. § రెంటికీ చెడ్డ రేవడిలాగా. § రెండు అనంతాల మధ్య కాసేపు వెలిగే కాలం కాంతి కిరణమే జీవితం.
రెండు చెవుల మధ్య రహస్యం రహస్యంగానే నిలుస్తుంది. § రెండు చేతులు కలిస్తేనే చప్పుడు.
రెండు నాలుకలవాడిలాగా. § రెండు పడవల పైన కాళ్లు పెట్టినట్లు. § రెండు పడవలపై నిలుచోవడం అపాయకరం.
రెక్కలు విరిగిన పక్షిలాగా. § రెక్కాడితేగానీ డొక్కాడదు. § రెడ్డొచ్చె మొదలాడమన్నట్లు. § రెప్పలార్పేవాళ్లు కొంపలార్పుతారు.
రేపటి నెమలికంటే నేటి కాకి మేలు. § రొట్టె విరిగి నేతిలో పడినట్లు. § రొట్టెకు రేపు లేదు.
రేపటి రోజుకోసం మనం భయపడుతూంటాం. వర్తమానాన్ని వృథా చేసుకుంటాం. కాబట్టే మనకు భయం.
రేపల్లెవాడలో పాలమ్మినట్లు. § రేపు ఉదయాన్నే పక్షులు పాటలు పాడతాయి. ధైర్యంగా ఉండు, జీవితాన్ని ఎదుర్కో.
రేయంతా సొగసులాట – పగలంతా పరధ్యానం. § రేవతి వర్షం రమణీయం. § రైతు దున్నితేనే రాజులకు అన్నం.
రైతు లెక్కచూస్తే నాగలి కూడా మిగలదు. § రైతుకు మేలు కలిగినప్పుడే దేశానికి మేలు కలుగుతుంది.

రొట్టెముక్క యిస్తే పండుగ అన్నట్లు. § రొట్టెలవాడి పనికంటే ముక్కలవాడి పనిమేలు. § రోజూ చచ్చేవాడికి ఏడ్చేవాడెవడు?
రొయ్యకు లేదా మూరెడు మీసం? § రోగ చికిత్స శరీరానికే కాదు, మనసుకి కూడా జరగాలి.
రోగ మొకటి – మందొకటి. § రోగం లేనివాడు వైద్యుడి గురించి ఆలోచించడు. § రోగికి కోపమెక్కువ. § రోగిష్టి వాడికి సేవ చేయి.
రోగానికి మందుందిగానీ మనోవ్యాధికి మందుందా? § రోగాలు మనుషులకు కాక మానులకు వస్తాయా?
రోగి కోరుకుందీ పాలే వైద్యుడు చెప్పిందీ పాలే. § రోగి, దుఃఖితుడు, విచారగ్రస్తుడు, కామపీడితుడు, పిచ్చివాడు, వీరి కలలు ఫలించవు.
రోగులు మనకు కృతజ్ఞతగా ఉండనవసరం లేదు. సేవకు అవకాశమిచ్చినందుకు మనమే వారికి కృతజ్ఞులుగా ఉండాలి.
రోజులు మారినా, మనుషులు మారినా, శరీరాలు మారినా, మారిపోని వాడు స్నేహితుడు మాత్రమే. § రౌతుకొద్దీ గుర్రం.
రోజులో ప్రతిగంటనూ గణించకు, రోజులో ప్రతిగంటనూ గణనీయం చేసుకో. § రోటిలో తలదూర్చి రోకటి పోటుకు వెరచినట్లు.
రోజూ వ్యాయామం చేస్తే మెదడు బలం పెరుగుతుంది.నేను చేయలేను, కొనలేను అనుకునేవాళ్లు ఆలోచించటానికి బద్ధకస్తులు.
రోడ్డు మధ్యలో నిలబడటం చాలా ప్రమాదకరం. ఇరువైపులనుంచి వాహనాలు నిన్ను ఢీ కొట్టవచ్చు.కనుక తటస్తత తగదు.
రోదసిపై ఏ దేశానికి సార్వభౌమాధికారం లేదు. § రోమ్ నగరం ఒక్క రోజున నిర్మింపబడలేదు. § రోహిణిలో విత్తుట రోటిలో విత్తినట్లే.
రోలుపోయి మద్దెలతో మొర పెట్టుకున్నట్లు. § రోషం లేని మూతికి మీసమెందుకు? § రోహిణిలో విత్తటం రోళ్లు నిండని పంట.
రోషానికి రోలు మెడకు కట్టుకున్నట్లు. § రోహిణి ఎండలకు రాళ్లు పగులుతాయి. § లంక మేతకు – ఏటి ఈతకు సరి.
రోహిణిలో రోకళ్లు చిగుర్చనన్నా చిగురిస్తాయి, రోళ్లు పగలనన్నా పగుల్తాయి. § రౌతు మెత్తనయితే గుర్రం మూడు కాళ్లతో నడుస్తుంది.
లంకలో పుట్టినవాళ్ళందరూ రాక్షసులే. § లంఖణం పరమౌషధం. § లంఖణానికి పెడితేగానీ పథ్యానికి రాదు.
లంచం లేనిదే మంచ మెక్కనన్నట్లు. § లక్కవంటి తల్లి – రాయివంటి బిడ్డ. § లక్షాధికారయినా కావాలి – భిక్షాధికారయినా కావాలి

లక్ష ఆలోచించినా ఉపయోగం లేదు. వేయి చెప్పినా ఫలితం రాదు. మంచి పనిచేసి ప్రయోజనం పొందటమే అన్నిటికన్నా మిన్న. నూరు లక్ష్యం లేకుండా ఎన్ని పనులు చేసినా ఫలితం ఉండదు. శాస్త్రీయ ఆలోచనలతో ఒక పనిని ఆచరిస్తే చాలు.
లక్షమంది కొత్తవారి కంటే అనుభవం గల ఒక్క మనిషి మేలు. § లక్ష్య సాధన కోసం నేను చెమటోడ్చి పని చేస్తాను.
లక్షలు, కోట్లు వున్నాయని మురిసిపోవద్దు. అవి నీ వెంట రావని, మృత్యువు నుండి తప్పించలేవని తెలుసుకో.
లక్షాధికారి అయిన లవణమన్నమె కాని మెరుగు బంగారం మింగబోడు. § లగ్నంలో తుమ్మినట్లు. § లాభం గూబల్లోకి వచ్చింది.
లక్ష్మీదేవిని సోమరిగా ఉంచగూడదు. ఇంట్లో నిద్ర చేయనివ్వగూడదు. ఆమెను ఉత్పాదనకు ఉపయోగించు.
లక్ష్యం కనుచూపు దూరంలో ఉన్నపుడు నీ శారీరక బాధలు కనపడవు, నీ మానసిక నిశ్చయమే మిగతా దారి చూపుతుంది.
లక్ష్యాన్ని చేరుకోవాలన్న తపన మన లోపాన్ని బలహీనతల్ని అధిగమించేలా చేస్తుంది. § లేనిపోని పీకులాట ఎందుకట!
లక్ష్యాలు చేరటం కష్టం అని నిర్ధారణ అయినప్పుడు లక్ష్యాన్ని సవరించవద్దు. నీ అడుగులను వేగాన్ని సవరించు, పెంచు.
లక్ష్యాలు లేకపోతే ప్రణాళికలు నీరుగారి పోతాయి. ఏ రేవుకు చేరాలో తెలియని నావికునికి ఏ గాలీ సరయినది కాదు.
లాభంలేని శెట్టి వరదకు పోడు. § లెక్క చూస్తే బొక్క పగులుతుంది. § లేడికి లేచిందే ప్రయాణం. § లేడిని చూచినవాళ్ళంతా వేటగాళ్ళే.
లేని గొప్పతనం ఉందని చెబితే, ఉన్న గొప్పతనం కాస్త ఊడిపోతుంది. § లేనివాడి తెగింపు కంటే ఉన్నవాడి పిరికితనం మేలు.
లేని గొప్పతనాన్ని ప్రదర్శిస్తే గొప్పతనం మరుగున పడుతుంది. § లేని త్యాగి కంటే ఉన్న లోభి మేలు.
లేని దాత కన్నా ఉన్న లోభి నయం. § ముక్తి కాంక్షతో మూగజీవులనూ, ప్రాణులనూ బలి ఇవ్వడం చాలా తప్పు.
లేనిదాని కోసం పోతే ఉన్నది కాస్తా ఊడిపోయిందట. § లేనిదానికి ఆశపడకు, ఉన్నదానితో తృప్తిపడు.
లేనివాడు తిండికి ఏడిస్తే ఉన్నవాడు అరగక ఏడ్చాడట. § లోకాన్ని మూయటానికి మూకుడున్నదా?
లేమికంటే లేదన్న దుగ్ధ ఎక్కువ బాధాకరం. § కలిమికంటే దాని ప్రదర్శనే కొందరికి ఎక్కువ ఆనందమిస్తుంది.

లేవలేని అత్తకు వంగలేని కోడలు. § లొసుగుల బేరం కాసుల చేటు. § లోకములను ధరించేది, జనులను పట్టివుంచేది ధర్మం.
లోకంలో ఎవ్వరికీ పుట్టుకతో గొప్పతనం రాదు, ప్రయత్నపరంపర తోనే వస్తుంది. § లోగుట్టు పెరుమాళ్ల కెరుక.
లోకంలో డబ్బుతో సాధించలేనిది ఏదీ లేదు. అందువల్ల బుద్ధిమంతుడు డబ్బును తప్పక సంపాదించాలి. § లోభికి నాలుగందాల నష్టం.
లోకంలో ధర్మం, సహనం చాలా తక్కువగా వున్నాయి. § లోకమంతా మంచిగానో, చెడుగానో ఉండటం అసాధ్యం.
లోకమందే కార్యసాధనకైనా కావలసింది ఆరోగ్యం. § లోపల ఒకటి బయటికి ఒకటిగా కన్పించే వ్యక్తి అంటరానివాడు.
లోకులు పలుకాకులు. § లోతుగా కలలు గను, ప్రతి కల తరువాత లక్ష్యం ఉంటుంది.
లోభి తన ధనాన్ని తాను అనుభవించడు. తేనెటీగ తన తేనెను తాను తాగదు. § లోభి సొమ్ము దొంగపాలు.
లోభికి ఖర్చెక్కువ –సోమరికి పనెక్కువ. § లోభికి ధర్మచింతన మెండు.
వంకరో టింకరో వయసే చక్కన. § వంకలేనమ్మ డొంక పట్టుకు తిరిగిందట. § వంట నేర్చిన మగవాడికి సూకరాలెక్కువ.
వంచకుడు/ బాలుడు పెత్తనం చెలాయించే యిల్లు క్షీణిస్తుంది. § వంద మాటలు చెప్పొచ్చు – ఒక్కనికి పెట్టేదే కష్టం.
వంచకుడై ధనం సంపాదించువాని కంటె, యదార్థంగా ప్రవర్తించు దరిద్రుడు మేటి. § వంచన చేయకు.
వంటింటి కుందేలు ఎక్కడికి పోతుంది? § వంటిల్లు కుందేలు చొచ్చినట్లు. § వండని అన్నం – వడకని బట్ట.
వండలేనమ్మకు వగపులు మెండు – తేలేనమ్మకు తిండి మెండు. § వండాలేదు, వార్చాలేదు – ముక్కున మసెక్కడిది.
వండుకున్నమ్మకు ఒకటే కూర – అడుక్కునే అమ్మకు ఆరు కూరలు. § వచ్చింది కొంత – పఠించింది కొంత.
వంతెన కింద నీరులా కష్టాలు కొంతసేపు పిమ్మట తొలగిపోతాయి. § వంద చెప్పటం కంటె ఒకటి చేయటం మంచిది.
వంద సూత్రాలు వల్లించడం కంటే అరడజను సూత్రాలను అమలు పరచడం ఎంతో ఉత్కృష్ట మహాకార్యం.
వందమంది డాక్టర్లు నీ వెంటవున్నా నీ పరలోక ప్రయాణం ఆపలేరని తెలుసుకో. § వగలెందుకంటే పొగాకు కోసం.

వందల మందికి నీవు సహాయపడక పోవచ్చు. కానీ ఒక్కరి కైనా సాయం చేయి. § వచ్చీరాని మాట ఊరీ ఊరని ఊరగాయ రుచి.
వందసూత్రాలు వల్లించడం కంటే ఒక్క సూత్రాన్ని అమలుపరచడం ఎంతో ఉత్కృష్టకార్యం. § వజ్రాన్ని వజ్రంతోనే కోయాలి.
వందేళ్లు గొర్రెలాగా బ్రతకటం కంటే ఒక్క రోజు సింహం లాగా ఉండటం మేలు. § వంపున్న చోటకే వాగులు.
వంపుసొంపులే ఫలపుష్పాలు – లేత పెదిమలే తమలపాకులు. § వంపూసొంపుల సేవలు వలపు పాన్పు మీదే అన్నట్లు.
వంశమెరిగి వనితను – వన్నెనెరిగి పశువును తెచ్చుకోవాలి. § వగలమారి వంకాయ సెగలేక ఉడికిందట.
వచ్చింది పాత చుట్టమే – పాత చేట గొడుగు పట్టండి. § వచ్చిన అవకాశాన్ని ఎట్టి పరిస్థితులలో విడిచిపెట్టకూడదు.
వచ్చిన పేరు చచ్చినా పోదు. § వచ్చిననాడు వరహా చుట్టం – మరునాడు మాడ చుట్టం – మూడవనాడు మురికి చుట్టం.
వచ్చినవారికి వరాలు – రానివారికి శాపాలు. § వచ్చిపోతూ వుంటే బాంధవ్యం – ఇచ్చి పుచ్చుకుంటూంటే వ్యాపారం. §
వచ్చీరాని మాట వరహాల మూట. § వచ్చే కీడు వాక్కే చెపుతుంది. § వచ్చేకాలం కన్నా వచ్చిన కాలం మిన్న.
వచ్చేగండం చచ్చినా తప్పదు. § వచ్చేటప్పుడు వెంట తీసుకురారు – పోయేటప్పుడు వెంట తీసుకుపోరు.
వజ్రానికి సాన – బుద్ధికి చదువు. § వనితకూ వయసుకూ తోడు కావాలి. § వనితగానీ, కవితగానీ వలచిరావాలి.
వట్టి గొడ్డుకు అరుపు లెక్కువ. § వట్టి చేతులతో మూర వేసినట్లు. § వట్టి నిందలు వేస్తే గట్టి నిందలు వస్తాయి.
వట్టి మాటలు కూటికి చేటు. § వడ్డించినదంతా మేం తింటాం ఆకులు మీరు నాకండి. § వయసుకు వర్జ్యం లేదన్నట్లు.
వడ్డించేవాడు మనవాడయితే ఎక్కడ కూర్చున్నా ఫర్వాలేదు. § వడ్లగాదిలో పందికొక్కులాగా.
వడ్లగింజలో బియ్యపు గింజ. § వడ్లతో గూడా తట్ట ఎండినట్లు. § వడ్లల్లో, రెడ్లల్లో ఎన్నో రకాలన్నట్లు.
వడ్లూ గొడ్లూ ఉన్నవానిదే వ్యవసాయం. § వదంతులు వినవద్దు, ఒకవేళ వినవలసి వస్తే వాటిని నమ్మవద్దు.
వయసు ఇరవై యేళ్లు అయినా, 80 ఏళ్లయినా నేర్చుకోవటం మానినవాడు వృద్ధుడు. § వయసు తప్పినా వయ్యారం పోలేదు.
వయసు మళ్లితే ముఖం ముడతలు పడుతుంది, చొరవ, ఉత్సాహం వదిలివేస్తే మనసు ముడుచుకుపోతుంది.

వయసు మళ్లినా విజ్ఞానసముపార్జనకు సమయం మించిపోయిందని భావించరాదు. § వయసు ముసలెద్దు – మనసు కోడెదూడ.
వయస్సు పెరిగినంత మాత్రాన పెద్దరికం రాదు, ముసలి తనం వస్తుంది. § వాగ్వివాదాలు, పిడివాదం మైత్రిని చెడగొడతాయి.
వయస్సు పెరిగే కొద్దీ, అవయవాలలో పటుత్వం తగ్గిపోతుంది. కాని ఆశ మాత్రం అధికమవుతుంది నీతి సుధ
వరహాకన్నా వడ్డీ ముద్దు – కొడుకుకన్నా మనమడు ముద్దు. § వరాలిచ్చాం, తన్నుకు చావండి.
వర్ణ వ్యవస్థలో మార్పులు తేవాలి తప్ప మొత్తం వర్ణ వ్యవస్థను నిర్మూలించడం తప్పు. § వస్త్రహీనం – విస్తరి హీనం పనికిరావు.
వర్తమానం గురించి మనం ఆలోచిస్తే చాలు, భవిష్యత్తును గూర్చి భగవంతుడే చూసుకుంటాడు.
వర్తమానాన్ని ఉపయోగించుకోలేకపోతే నష్టపోయేది మనమే. ఇతరులను నిందించడం వల్ల ప్రయోజనం ఉండదు.
వలచివస్తే మేనమామ కూతురు వరుస కాదన్నట్లు. § వలపులు మనసుల్ని తడితే కోరికలు తనువుల్ని తడతాయట.
వసుదేవుడంతటివాడే గాడిదకాళ్లు పట్టుకున్నాడు. § వస్తుతత్త్వమును చక్కగా తెలుసుకోవటమే జ్ఞానము.
వస్తూ ఏమి తెస్తావు? పోతూ ఏమిస్తావు? § వస్తే వదిలి పోనివి మూడు. కీర్తి, జ్ఞానం, విద్య. పోయేవి పేదరికం, వ్యాధి, డబ్బు.
వస్త్రధారణ మనసును తెలిపేదిగా ఉండాలి. వస్త్రాలను బట్టి మనసు శుభ్రతను అర్థం చేసుకోగలగాలి.
వాక్ స్వాతంత్ర్యం అంటే మన హక్కు పాలకులకు నొప్పించినప్పటికి, అది ప్రభుత్వ దాడికి గురికాకూడదు.
వాగాడంబరం – అధిక ప్రసంగం. § వాగ్దానం చేయడానికి సంశయించే వ్యక్తి, చేసిన వాగ్దానాన్ని తప్పక అమలు పరుస్తాడు.
వాచినమ్మకు పాచిన అన్నం పెడితే పరమాన్నం పెట్టారని ఇరుగుపొరుగులకు చెప్పుకొన్నదట.
వాడిపోయి, రాలిపోయే పుష్పాలకంటే నీ హృదయంలోని సద్గుణాలే భగవంతుని సంతృప్తి పరుస్తాయి.
వాతలు మానుతాయి – వాదులు పోవు. § వాతావరణం సౌమ్యంగా ఉన్నప్పుడు సామ్య మనస్కులైన వ్యక్తులను సృష్టిస్తుంది.
వాదులేక ప్రాణం – దాదిలేక రాణి పోరు. § వాన వెలసినా చూరునీళ్లు పడుతున్నట్లు.
వానకంటే ముందు వరద వచ్చినట్లు. § వానరాకడ, ప్రాణం పోకడ తెలియదు. § వానలకు మఖాకార్తె – కుక్కలకు చిత్తకార్తె.

వానవుంటే కరువులేదు – మగడు వుంటే దరిద్రం లేదు. § వాపు బలుపు కాదు – వాత అందం కాదు.
వాపును చూచి బలుపు అనుకున్నట్లు. § వాములు తినే స్వాములవారికి పచ్చగడ్డి ఫలహారం అన్నట్లు.
వాయిదాలు వేసే అలవాటు అభివృద్ధికి అవరోధం అవుతుంది. § వికాసమే జీవనం సంకోచమే మరణం.
వారం రోజులు పని చేసిన దానికంటే ఒక్కరోజు దిగులు వల్ల ఎక్కువ అలసట కలుగుతుంది.
వారానికి ఒకసారి మౌనం పాటించుట మంచిది. § వార్త వినగానే నమ్మకూడదు. దాన్ని ధృవపరచుకోవాలి.
వాసి తరిగితే వన్నె తరుగుతుంది. § వాస్తవం కోసం పోరాడటమే వీరత్వం, అట్టి సమయాల్లో మౌనం వహించి కూర్చోకూడదు.
వాస్తవమార్గాన నడిపిస్తూ అతనిని మరింత ఉన్నతుణ్ని చేసే కళను మనం గౌరవించాలి. § విందు మర్నాడు మందు.
వాస్తవాన్ని వదలి ఊహాలోకంలో విహరించేవారు అనేక భ్రమలకు లోనవుతారు. § విగ్రహపుష్టి – నైవేద్య నష్టి.
వాస్తవాలను తెలుసుకోవటం విజ్ఞానం. నీకు తెలిసిన విజ్ఞానఅంశాలతో ఏమి చేయాలో తెలుసుకోవటం జ్ఞానం.
వింటానికి అప్రియంగా ఉన్ననూ సజ్జనుడు మేలు చేసేదానినే చెపుతాడు. § విఘ్నాలకు భయపడే వ్యక్తి ప్రపంచంలో ఏమీ సాధించలేడు.
విందు అయినా మూన్నాళ్లు – మందు అయినా మూన్నాళ్లు. § వికాసం పొందటం ద్వారానే సజీవులుగా ఉండగలం.
విఘ్నేశ్వరుడి పెళ్లికి వెయ్యి విఘ్నాలన్నట్లు. § విచక్షణారహితంగా పనులు చేసేవాడు పశువుగా పరిగణింపబడతాడు.
విచ్చలవిడిగా జీవించడం, అన్నింటినీ త్యజించి శరీరాన్ని కృశింపజేసుకోవడం రెండూ తప్పే. మధ్యే మార్గాన్ని అవలంభించండి.
విజయం కష్టజీవనానికీ, పట్టుదలకు కలిగిన బిడ్డ. § విజయం నిం ఓటమిల్ని వేరు చేసేది సమస్యలే.
విజయం పొందటానికి అవసరమైన బలం, శక్తి నీలోనే వున్నాయి. నీ భవిష్యత్తును నీవే తీర్చిదిద్దుకోవాలి.
విజయం పొందాలంటే, నువ్వు పట్టుకొని ఉండటానికి, నీకు ఉద్దీపన, ప్రేరణలు కలిగించటానికి ఏదో ఒకటి కావాలి.
విజయము కష్టజీవనానికి పట్టుదలకు కలిగిన బిడ్డ. § విజయానికి ఆత్మవిశ్వాసం ఒక మార్గం, ఆత్మవిశ్వాసానికి ముఖ్యం సన్నద్ధత.
విజయానికి నాలుగు మెట్లు. ప్రయోజనకర ప్రణాళిక, ప్రార్ధనతో కూడిన సన్నద్ధత, సకారాత్మక ముందడుగు,విడవని పట్టుదల.

విజయానికి మార్గం ఒక్కటే కాని పరాజయానికి మార్గాలు పలురకాలు. § విజయాన్ని, ఓటములను వేరు చేసేది సమస్యలే.
విజయానికైనా, అపజయానికైనా, మన ఆలోచనలు, పనులే కారణాలు.
విజయాన్ని సాధించటంలో అన్నిటికంటే నీ స్వీయసంకల్పమే గొప్ప పాత్ర పోషిస్తుంది.
విజేత ఎప్పుడూ విజయాలతో నిర్మింపబడడు. తన విశ్వాసాన్ని నిరంతరం నిలబెట్టుకోవటం ద్వారా తయారవుతాడు.
విజేత తన లోటుపాట్లను అంగీకరిస్తాడు. ఆ ముక్కలన్నిటినీ ఏరుకుంటూ తన ఆశయసాధనకు ముందుకు పోతుంటాడు.
విజేతలందరిలో ఒక సామాన్య అంశం ఉంటుంది. రోజుకు ఇరవై నాలుగు గంటలే వాడుకునే విధానానంలో తేడా ఉంటుంది.
విజేతలకు ఒక లక్ష్యం ఉంటుంది. ఎక్కడకు వెళ్లాలో, ఏమి చేయాలో తెలియని వారు ఏమీ సాధించలేరు.
విజేతలతో చేతులు కలపడానికి అందరూ ఉవ్విళ్ళూరతారు. § విజేతలు తమ పనులను చూసుకొని ఆనందిస్తారు.
విజేతలు ఎంచుకున్న మార్గం, అతి సంక్లిష్టమైనది కావచ్చు, వాళ్లు ఎక్కడికి వెళుతున్నారో మిగతా వాళ్లకు తెలియకపోవచ్చు.
విజేతలు ఎప్పుడూ 'ఆకాంక్షిస్తాను, ప్రయత్నిస్తాను, చేసితీరాలి' అనకుండా 'చేస్తాను' అంటారు.
విజేతలు ముందుకు కదలి పోతూనే ఉంటారు, వాళ్లు పొరపాట్లు చేస్తారు. కానీ వెనుదిరగరు.
విజేతలు సకారాత్మక ఆలోచనాపరులు, అన్నిట్లో మంచిని చూస్తారు, సాధారణాలను అసాధారణంగా మలుచుకుంటారు.
విజేతలు సమస్యలో పరిష్కారాన్ని చూస్తే, పరాజితులు పరిష్కారంలో సమస్యలను చూస్తారు.
విజేతలూ పడతారు, కాని కిందనే ఉండి పోరు. పైకి ఎగబాకటానికి ఆటంకం కల్గించిన పతనాన్ని మొండిగా తిరస్కరిస్తారు.
విజ్ఞాన విషయంలో తాజాగా ఉంటే స్వతంత్రంగా జీవించగలం. విజ్ఞానమే పవిత్ర క్షేత్రం. § విజ్ఞానమే భగవంతుడు.
విజ్ఞాన విషయంలో మనమెంత తాజాగా ఉండగలమో అంత స్వతంత్రంగా జీవించగలము. § విజ్ఞానమే అంతిమ శ్రేయస్సు.
విజ్ఞాన సముపార్జనకు విద్య తోడ్పడుతుంది. కళ జీవితాన్ని సౌందర్యమయం చేస్తుంది. విద్య, కళల తేడా ఇదే.

విజ్ఞానం నరసంచారంలేని ఎడారిలో అగుపించే ఆప్తమిత్రుని వంటిది. § విజ్ఞానం కూడా ఒక అధికారం వంటిదే.
విజ్ఞానం మనకు ఎన్నో సదుపాయాలు సమకూర్చింది. కాని విజ్ఞానవికాసం వల్లనే యుద్ధభీభత్సం కూడా అనేక రెట్లు పెరిగింది.
విజ్ఞానం వేదన – సంజ్ఞా – సంస్కార – రూప స్కందాల కలయిక. § విజ్ఞాన సముపార్జన ప్రతి స్త్రీ, పురుషుని విద్యుక్తధర్మం.
విజ్ఞానంతో వికసించిన ప్రజలు ఒక నూతన సమాజాన్ని సృష్టిస్తారు. § విజ్ఞానము దృష్టివంటిది, మిక్కిలి శక్తివంతమైనది.
విజ్ఞానము తెలివిని వికసింపజేసి, అజ్ఞానమను చీకటిని ఆవలికి నెట్టివేస్తుంది. § విజ్ఞుడనని విర్రవీగేవాడు నిజమైన వెర్రివాడు.
విజ్ఞానమూ, విశ్వాసమూ ఒకే బుర్రలో యిమడవు. వాటి సంయోగం వల్ల జన్మించిన సంకర సంతానమే జ్యోతిషం.
విజ్ఞానవిషయంలో మనమెంత తాజాగా ఉండగలమో అంత స్వతంత్రంగా జీవించగలం.
విజ్ఞానశాస్త్రానికి రాచబాట లేదు. దానిని నిటారు మార్గాల్లో ఎక్కగల వాళ్లే దాని శిఖరాలను చేరగలరు.
విజ్ఞానసముపార్జన తెలిసిన విషయము ద్వారా తెలియని విషయానికి ఒక ప్రయాణం. § విత్తు ముందా? చెట్టు ముందా?
విజ్ఞానాన్ని, గుణపాఠాన్ని నేర్చుకోవడమే విద్యకు గల ప్రయోజనం. § విత్తు ఒకటయితే చెట్టు ఒకటౌతుందా?
విడవమంటే పాముకు కోపం – పట్టమంటే కప్పకు కోపం. § విత్తమార్జన చేసి విర్రవీగుటే, కూడబెట్టిన సొమ్ము తోడురాదు.
విడిచినమ్మలు వియ్యమందబోతే అంతకంటే అడ్డాలమ్మ వచ్చి హారతిపట్టిందట. § విడిచేసిన వాడు వీధికి పెద్ద.
విడిపోతే తెలుస్తుంది మనిషి విలువ, గడిస్తే తెలుస్తుంది కాలం విలువ, స్నేహం చేస్తే మాత్రమే తెలుస్తుంది, స్నేహితుడి విలువ.
విడిపోయిన వారిని కలపడంలో మంత్రుల ప్రతిభ, రోగం తగ్గించడంలో వైద్యుని ప్రతిభ తెలుస్తుంది.
వితండవాదం అజ్ఞానానికి నిలువుటద్దం. § విత్తం కొద్దీ వైభవము. § విత్తటానికి శుక్రవారం – కోయటానికి గురువారం.
విత్తనాన్ని ఏ చెయ్యినాటినా మొలకెత్తుతుంది. నిజాన్ని ఏ వ్యక్తి దాచినా బయటపడుతుంది. § విత్తుకొద్దీ పంట.
విదియనాడు రాని చంద్రుడు తదియ నాడు తనకు తానై కనబడతాడు. § విధిని తప్పించుకోవడం ఎవరితరం?
విదేశీ సంస్కృతిని వదిలి దేశ సంస్కృతిని అలవరచుకో § విద్య మనిషి నుంచి వేరు చేయలేని సంపద.

విద్య కొద్దీ వినయము. § విద్య మహావృక్షం. దాని మూలాలు చేదు, కాని దాని ఫలాలు తీయగా ఉంటాయి.
విద్య నీవు నేర్చుకునేది. సంస్కృతి, సంస్కారం నీవు ప్రవర్తించే విధానం. § విధ్వంసాన్ని బోధించే శాస్త్రమే యుద్ధం.
విద్య సమాజాభివృద్ధికి అమూల్య వనరు. § విద్యయే ప్రధానధనం, ఎవరూ హరించలేరు, ఎక్కడికైనా నీతోనే వస్తుంది.
విద్యతో వినయం, వినయంతో వ్యక్తిత్వం, వ్యక్తిత్వంతో ధనం, ధనంతో ధర్మం, ధర్మం వల్ల సుఖం వస్తాయి.
విద్యలేని పురుషుడు, బిడ్డలేని సంసారం, తిండిలేని ఇల్లు, రాజులేని రాజ్యం: ఇవి శోకింపదగినవి. § విద్వాంసులకు శీలమే ధనం.
విద్యలేని వాడు వింతపశువు. § విద్రోహి పొట్ట చాలా పెద్దది. అతడు దేశాన్నంతా కబళించగలడు. § విధం చెడ్డా ఫలం దక్కాలి.
విద్యార్థి చదివే నిజమైన పాఠ్యపుస్తకం అతని ఉపాధ్యాయుడే. § విధి నిర్వహణకు మించిన దేశసేవ లేదు.
విద్యార్థుల ఆలోచనలు, ఆచరణలు, క్రమ శిక్షణాసహితంగా లేకపోతే వారి చదువంతా వృధా.
విద్యాసౌకర్యాలు, కడుపు నిండా తిండిపెట్టటానికి కృషి చేయని రాజకీయాలు నిష్ప్రయోజనం.
విధి యాదృచ్ఛికంగా వచ్చేది కాదు, ఆగిచూసి అందుకునేది కాదు, అది ఎంపిక చేసుకొని సాధించుకునే అంశం.
విధి వస్తే పొదలు అడ్డమా? § విధేయత, సంసిద్ధత, ఉద్యమం పట్ల శ్రద్ధాభక్తులు మీలో వుంటే మిమ్మల్ని ఏదీ అడ్డుకోలేదు.
వినటం అంటే ఇతరులు చెప్పేది ఊరకే వినటం కాక, శ్రద్ధగా వినటం. § విముక్తి ప్రభుత్వాలకు కాదు, ప్రజలకు రావాలి.
వినటం సోమరిగా చేసే పని. శ్రద్ధగా వినటం ఒక మనోకృత్యం. మాటల అర్థం గ్రహించటం.
వినయం గలవారు తమనుతాము పొగుడుకోరు. § వినయంలేని మనుషులు తమ విద్యను సదుపయోగం చేసుకోలేరు
వినయం, భక్తి, వైరాగ్యం వున్నవారే నిజమైన జ్ఞానులు. § వినయం, చిత్తశుద్ధి, ఆత్మపరిశోధనకు సహాయపడే సాధనమే ప్రార్థన.
వినాయకుడి మీద భక్తా? ఉండ్రాళ్ల మీద భక్తా? § విని రమ్మంటే తిని వచ్చినట్లు. § వినేవాటికీ – కనేవాటికీ బెత్తెడే దూరం.
వినేవాడు వెర్రోడు అయితే చెప్పేవాడు వేదాంతి అవుతాడు. § విన్న మాట కంటే చెప్పుడు మాట చేటు.
విన్న విషయాలను నమ్మకూడదు, మన కళ్లతో చూచిన దానినే విశ్వసించాలి. § విరిగిన వేలు మీద ఉచ్చ పోయనన్నట్లు.

విన్నమ్మ వీపు కాలింది – కన్నమ్మ కడుపు కాలింది. § విప్లవకారులంతా సంస్కర్తలౌతారు. సంస్కర్తలంతా విప్లవకారులౌతారు.
విమర్శ ప్రేమపూర్వకంగా వుండాలి. మెచ్చుకోలు సహృదయంతో వుండాలి.విమర్శ, సత్యాసత్య వివేచన మానవుని జన్మహక్కులు.
విమర్శల కన్నా పొగడ్తలయితేనే ఇష్టంగా స్వీకరిస్తాం. అయితే అవి మంచి విషయాలను అంతగా బోధించలేవు.
విమర్శలన్నింటిలో ఉత్తమమైనది ఆత్మ విమర్శ. § విరిగి పోవడానికైనా సిద్ధపడు, ఒరిగిపోకు.
వియ్యానికయినా కయ్యానికయినా సమవుజ్జీ వుండాలి. § వియ్యానికి కయ్యం తోబుట్టువు. § విశాఖలో వర్షం – వ్యాధులకు హర్షం.
వియ్యాలందితే కయ్యాలందుతాయి. § విశాఖలో వరదలు – సంక్రాంతికి మబ్బులు.
విరిగిన గాజు ముక్కను అతికించడం ఎంత కష్టమో, విరిగిన మనసు ను అతికించడము అంతే కష్టం.
విరుచుకుని విరుచుకుని వియ్యాలవారింటికి పోతే పలుగురాళ్లతో నలుగు పెట్టారట.
విలువల మీద ఆధారపడ్డ పౌరులు లేనప్పుడు ఎన్ని వనరులున్నా దేశం అభివృద్ధి చెందదు.
విలువలు గల స్త్రీని పెండ్లి చేసుకోవడంలో కులప్రసక్తి అవసరం లేదు. § విశాఖ ఒక కార్తె పేరు.
విలువైన ఆలోచనలు వున్నవారు జీవితంలో ఎన్నటికీ ఒంటరివారు కారు. § విశ్వశ్రేయః కావ్యం, లోకకళ్యాణమే కావ్య లక్షణం.
విల్లంబులు కలవారికి చల్లకుండలవారు తోడా? § వివాహంలో, స్నేహంలో బంధాలను పటిష్టపరచేది సంభాషణే.
వివిధకులాల మధ్య కుమ్ములాటలు వద్దు. § వివేకం పాలించే చోట, శాంతి పుష్కలంగా లభిస్తుంది.
విశాఖ కురిస్తే విషము పెట్టినట్లే. § విశాఖ చూచి విడువర కొంప. § విశాఖ పట్టితే పిశాచి పట్టినట్లే.
విశాలలోకాలను వెదికినా — మనకి — మనకన్నా ప్రేమాస్పదులు, కరుణార్ధ్ర హృదయులు కన్పించక పోవచ్చు.
విశ్రాంతిని తక్కువగా అంచనా వేయవద్దు, విశ్రాంతి వల్ల సృజనాత్మకత, దానివల్ల ఉత్పాదకతలు పెరుగుతాయి.
విశ్వవిద్యాలయాలు, వైజ్ఞానిక ప్రయోగశాలలూ, సాంకేతిక నిపుణులు కలిసి పనిచేస్తే అసాధ్యం ఏదీ ఉండదు.
విశ్వాసం అదృష్టం కంటే గొప్పది, పట్టుదలగల మనిషి అదృష్టం కోసం ఎదురు చూడడు.

విశ్వాసం లేనివాడు సంశయాలకు గురి అవుతాడు. § విశ్వాసం, విధేయతతో పాటు అంకితభావంతో పనిచేయాలి.
విశ్వాసం, సౌశీల్యం గల కొద్దిమంది వ్యక్తుల చరిత్రే ప్రపంచ చరిత్ర. § వీపున కొట్టవచ్చుగాని, కడుపుమీద కొట్టరాదు.
విశ్వాసాన్ని నమ్మినవారికి అందులో చాలినంత కాంతి, నమ్మని వారికి చిమ్మచీకటి కనిపిస్తాయి.
విషం తన ప్రభావాన్ని ఒకసారే చూపుతుంది. కాని చెడ్డ పుస్తకం చాలా కాలం దాకా మనసులను విషమయం చేస్తుంటుంది.
విషం లేని పాము కూడా పడగవిప్పుతుంది. విషయం లేనివారు కూడా భయపెడతారు.
విషయ వాసనలపై మక్కువ చూపితే దైవంపై భక్తి ఉండదు. § విషానికి విషమే విరుగుడు.
విస్తరి కొదవా, సంసారపు కొదవా తీర్చేవారు లేరు. § విస్తరి చిన్నది – చెయ్యి పెద్దది. § విస్సన్న చెప్పింది వేదం.
వీటిని విడిచి పెట్టండి: అత్యాశ, అక్రోశం, అజ్ఞానం § వీధిలో చెప్పుతో కొట్టి, ఇంట్లో కాళ్లు పట్టుకున్నట్లు.
వీరులు అపజయాలను చూసి కుంగిపోతారు, విజయం సాధించే వరకు పోరాటం చేస్తారు.
వీలెరిగి మాట – కీలెరిగి వాత. § వీసం యిచ్చి గంపెడు అడిగినట్లు. § వీసంలో మానెడు తీసినట్లు. వృద్ధవైద్యం – బాలజోస్యం.
వెంకి పెండ్లి సుబ్బి చావుకొచ్చింది. § వెంట పోయైనా చూడాలి – వెంట వుండయినా చూడాలి.
వెంట వచ్చేవి మూడు : పాపం, పుణ్యం, నీడ § వెంటపోయినా వెనుక పోరాదు. § వెంపలి చెట్టుకు నిచ్చెన వేసినట్లు.
వెక్కిరించబోయి వెల్లికిలా పడ్డట్లు. § వెదకబోయిన తీగ కాలికి తగిలినట్లు. § వెదకబోయిన తీర్థం ఎదురయినట్లు.
వెనుక, ముందు ఆలోచించి పనిచేయటం వలన మంచినే పొందుతాం. § వృష్టికి ప్రమాణాలు:ఉత్తర, హస్త కార్తెలు.
వెన్న అరచేతిలో పెట్టుకుంటే అడక్కుండానే కరుగుతుంది. § వెన్న తిన్నవాడు వెళ్లిపోతే చల్లతాగిన వాడ్ని కొట్టినట్లు.
వెన్న పెడితే తినలేడు – వేలు పెడితే కొరకలేడు. § వెన్ను ముదిరినట్లు. § వెన్నెల వేళే విరహాలన్నట్లు.
వెయ్యి అబద్ధాలు చెప్పయినా ఒక పెళ్లి చేయాలి. § వెయ్యి గుళ్ల పూజారి. § వెర్రివాని చేతి రాయిలాగా.
వెర్రి కుదిరింది – తలకు రోకలి చుట్టమన్నాడట. § వెర్రి వేయి విధాలన్నట్లు. § వెర్రివాడా వెర్రివాడా అంటే వెక్కెక్కి ఏడ్చాడట.

వెల తక్కువ – ఫల మెక్కువ. § వెలుగు ఎక్కడ వుంటుందో, నీడ కూడా అక్కడే వుంటుంది.
వెలుగును చూసి చీకటి పారిపోతుంది. నిర్విరామంగా శ్రమించే వ్యక్తిని చూసి ఓటమి భయపడుతుంది.
వెలుతురుంటే చీకటి, జననముంటే మరణం తప్పవు. ఈ ద్వంద్వాలనుండి విడివడుటే అనాసక్తి.
వేకువనే మేల్కొను వానికి వివేకం మేలు చేస్తుంది. § వేడుకకు వెల లేదు. § వేలం వెర్రి – గొర్రెవాటు.
వేటాడే జంతువు లన్నిటిలోకి శక్తివంతమైనదీ, తన జాతినే ఒక పద్ధతిలో వేటాడే జంతువు నరుడొక్కడే.
వేటిని పట్టించుకోవాలో, వేటిని పట్టించుకోనవసరం లేదో తెలిసిన వాడే నిపుణుడు. § వేటుకు వేటు – మాటకు మాట.
వేడినీళ్లకు చన్నీళ్లు తోడయినట్లు. § వేడిగా వున్నప్పుడే ఇనుమును సాగదియ్యాలి. నగిషీలు తర్వాత దిద్దుకోవచ్చు.
వేడినీళ్లకు ముందు, పంక్తి భోజనానికి వెనుక పోగూడదు. § వేషాల కోసం దేశాల పాలయినట్లు.
వేదమనగా జ్ఞానం. జ్ఞానులగు రుషులు సేకరించిన జ్ఞానములో వేదములు నిండివున్నాయి.
వేదాలను ప్రమాణంగా భావించని వాడిని హిందువుగా పరిగణించవద్దు. వేలుకు వేలు ఎడమా?
వేయి మంది మిత్రులున్నా అది తక్కువే, ఒక్క మిత్రుని పోలిన శత్రువున్నా అది ఎక్కువే. § వేసిందే ఒక గంతు – విరిగిందే ఒక కాలు.
వేయి మందికి 999 మంది నేటికీ పశువులుగానే జీవిస్తున్నారు. § వేలు చూసి అవలక్షణ మనిపించుకొన్నట్లు.
వేరుపురుగు చేరి వృక్షము చెరచును. కుత్సితుడు చేరి గుణవంతుని చెరచును. § వేలు చూపితే హస్తం మింగుతాడన్నట్లు.
వేలు పెట్టేందుకు చోటిస్తే తల దూర్చినట్లు. § వేలు మీద గోరు మొలిచింది వేరుపోదాం రారా మగడా! అన్నదట.
వేలు వంక పెడితేగానీ వెన్న రాదు. § వేలు వాచి రోలంతయితే, రోలు వాస్తే మరెంత కావాలి?
వేళ్లు వంగనివారికి ఊరు అచ్చిరాదు. § ఒళ్ళెరుగని శివము – మనసెరుగని కల్ల వుంటుందా?
వేషాలమారికి వేవిళ్ళొస్తే, ఉన్నచోటు విడవను అన్నదట. § వేషాలెన్ని వేసినా కూటి కోసమే. § వేసిందే ఒక గంతు – దిగిందే ఒక బుడ్డ.
వేసిన వత్తికి – పోసిన చమురుకు సరి. § వేసినట్టే వేస్తే వెర్రివాడైనా గెలుస్తాడు. § వైద్యం నేర్వనివాడు, వానకి తడవనివాడు లేదు.

వేసేది విషముష్టి విత్తనాలు – ఆశించేవి మధుర ఫలాలు. § వైజ్ఞానిక పరిశోధనా ఫలితాలు ప్రజలకు జేరవలసినంత జేరలేదు.
వైద్యుని పేరు చెపితే రోగాలు పారిపోతాయా? § వైద్యో నారాయణో హరిః. వైద్యుడు దైవస్వరూపుడు.
వైఫల్యం అంటే మరోసారి తెలివిగా, ప్రారంభించటానికి అవకాశం. § వ్యక్తి ఔన్నత్యానికి కొలబద్ద మేధస్సు కాదు, హృదయం.
వైఫల్యంలో రెండు లాభాలు ఉంటాయి. ఏ విధానం పనిచేయదో తెలుస్తుంది, కొత్త విధానాన్ని ప్రయత్నించే అవకాశం వస్తుంది.
వైఫల్యాల మధ్య విజయాలూ వుంటాయి. § వైరాగ్యం ముదిరితే వారవనిత కూడా తల్లితో సమానం.
వైరాగ్యమంటే అసత్యాన్ని వదలి సత్యాన్ని చేపట్టడం. వేదాంత మతబోధకు వైరాగ్యమే ముఖ్యం.
వైరాగ్యాన్ని అలవర్చుకోండి. మన బాధలకు మనమే కారకులం. § వైషమ్యాలను వదలి పెట్టండి.
వ్యక్తి కన్నా సంస్థ, సంస్థకన్నా సమాజం, సమాజం కన్నా దేశానికి ప్రాధాన్యత యివ్వండి.
వ్యక్తి పరిణామం అతనితో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధమున్న ఇతరుల పరిణామాన్ని బట్టి వుంటుంది.
వ్యక్తి బృందంగా మారితే సంఘటిత కృషివల్ల ఆత్మవిశ్వాసం, అద్భుతాలు వాస్తవరూపు దాలుస్తాయి.
వ్యక్తి శ్రమకు లభించే అతి పెద్ద ప్రతిఫలం వాళ్లు పొందేది కాదు, దాని ద్వారా వాళ్లు తయారవటం.
వ్యక్తి సామర్థ్యం పరీక్షించి చూడాలంటే అతను బాధ్యతలు నిర్వహించేటప్పుడు చూడాలి.
వ్యక్తికి సంస్కారాన్ని కలిగించి, అతని శక్తిని మెరుగు పరచటానికి ఉద్దేశింపబడినది విద్య.
వ్యక్తిగత ఆస్తులపై ఆసక్తి లేకపోతే ప్రశాంతత లభిస్తుంది. § వ్యక్తి ఔన్నత్యం మేధస్సులో గాక హృదయంలో ఉంటుంది.
వ్యక్తిగతమైన లాభము, పోటీయే పెట్టుబడిదారీ వ్యవస్థకు మూలకందము. ఇది ఇతరులకు ఎప్పుడూ అనర్థదాయకమే.
వ్యక్తిగా ప్రతివారిని గౌరవించు కాని పూజింపకు. § వ్యక్తులను చూడకు, వారు చేసిన పనులను పరిగణనలోకి తీసుకో.
వ్యక్తిగా, జాతిగా నిరంతర ఆత్మపరిశీలనతో మాత్రమే మనిషి సరైన మార్గంలో నడవగలడు.

వ్యక్తిత్వం మనిషి హోదాని బట్టి కాదు, ప్రవర్తనను బట్టి తెలుస్తుంది. § వ్యక్తిత్వం లేని మానవుడు పశువుతో సమానం.
వ్యక్తుల గొప్పతనం తమకంటే తక్కువ వారితో వ్యవహరించే తీరును బట్టి తెలుస్తుంది.
వ్యక్తులవలనే జాతులు పుడతాయి, గిడతాయి కానీ, నాగరికత మృతి చెందదు. § వ్యవసాయం గుడ్డివాని చేతిలో రాయి.
వ్యవసాయ రంగంలో రావలసిన మార్పులు: వ్యవసాయ ఉత్పత్తుల విలువ పెంచడం, ఉత్పత్తుల నాణ్యత పెంచడం.
వ్యవస్థలోని నిర్లిప్తత మనలో చేరకుండా ఉండాలంటే దానితో తప్పక పోరాడాలి. § వ్రతం చెడ్డా ఫలం దక్కాలి.
వ్యసనం ఎప్పుడూ చీకటిలో విజృంభిస్తుంది. వెలుగు చూడగానే పారిపోతుంది. § వ్యసనం ఏడూళ్ల ప్రయాణం.
వ్యాధికి మందు కాని విధికి మందా? § వ్యాధికి రట్టు, సంసారానికి గుట్టు కావాలి. § వ్రాత బలికోరును.
వ్యాపారం జోరుగా సాగుతోంది, రెండో బర్రెను అమ్మి డబ్బు పంపమన్నాడట. § వ్యాస ప్రోక్తమా? పరాశర ప్రోక్తమా?
వ్యాపారం బాగున్నపుడు, బాగా లేనపుడు కూడా ప్రకటనలు అవసరమే. § వ్యామోహం లేనివాడు జీవితాన్ని తృప్తిగా గడపగలడు.
వ్యామోహం త్వరగా పెరిగి త్వరగా మాసిపోతుంది. సాన్నిహిత్యం నిదానంగా, అంకితభావం ఇంకా నిదానంగా వర్ధిల్లుతాయి.
వ్యాయామం ప్రతినిత్యం అవసరం. ప్రాణాయామంతో ఆరోగ్యాన్ని కాపాడుకుందాం. § శంఖులో పోస్తేగానీ తీర్థం కాదు.
వ్రతం మనిషి ఆచరించవలసిన ఉత్తమ వ్రతం. ఎవరికీ ద్రోహం చేయకుండా ఉండటం, పాత్రత.
వ్రతం, విద్య, వయస్సు కలవారి పట్ల అణిగి మణిగి ప్రవర్తించడం వినయం. § వ్రాసిన లేఖ సాక్షియై నిలుస్తుంది.
వ్రాత కరణమా? మేత కరణమా? § వ్రాయగా వ్రాయగా కరణం – దగ్గగా దగ్గగా మరణం.
శక్తి భౌతిక సామర్థ్యం నుంచి రాదు. దృఢదీక్ష నుంచి అజేయశక్తి జనిస్తుంది.
శక్తి సామర్థ్యాలు సంకల్ప శుద్ధితో సంక్రమిస్తాయి. § శతకోటి దరిద్రాలకు అనంత కోటి ఉపాయాలు.
శతకోటి లింగాల్లో నా బోడి లింగ మెక్కడ. § శతమర్కటం పితలాటకం అన్నట్లు.
శతాపరాధములకు సహస్ర దండనలు. § శనేశ్వరునికి నిద్రెక్కువ – దరిద్రానికి ఆకలెక్కువ. §

శత్రువు కలుగజేసే గాయాలకంటె స్వయంకృతగాయాలు కుదురుటకు ఎక్కువ కాలం పడుతుంది.
శత్రువు పట్ల మిత్ర భావమే ప్రేమ. § శత్రువు బలవంతుడు కాకముందే చంపివేయాలి. § శనిపీనుగు ఒంటరిగా పోదు.
శత్రువు బలవంతుడైతే బుద్ధిమంతుడు తన సర్వస్వం అర్పించి అయినా ప్రాణాలను రక్షించుకోవాలి.
శత్రువు మీద గెలుపు సాధించడం కన్నా శత్రుత్వాన్ని నిర్మూలించడమే గొప్ప. § శని విరగడయితే చాలు.
శత్రువుని జయించిన వాడు కాదు, శత్రుత్వాన్ని జయించిన వాడే నిజమైన విజేత. § శత్రువుపట్ల మిత్రభావమే ప్రేమ.
శత్రువులు పంపిన శాసనాన్ని, బహుమానాలను తన వారి చేత పరీక్ష చేయించకుండా తీసికొనరాదు.
శత్రువులు పరిచే ముళ్ల వల్లనే మన పుష్పాలకు గౌరవం కలుగుతుంది. § శనగలుతిని చేయి కడుగుకొన్నట్లు.
శరీరం ఆత్మ నివసించే స్థానం కనుక, అది పుణ్యక్షేత్రంలా పవిత్రమైనదే. § శనిపడితే ఏడేళ్లు – నేను పడితే పధ్నాలుగేళ్లు.
శరీరం ఎంత దృఢంగా, అందంగా ఉన్నప్పటికీ చివరకు మిగిలేది మూడు చేటల బూడిదే.
శరీరం పడే జాగాకే కాళ్లు ఈడ్చుకుపోతాయి. § శరీరం మట్టిలో, ఊపిరి గాలిలో కలిసిపోయేవే గాని స్థిరంగా వుండవు.
శరీరం బుద్ధి బలానికి వశమై వుండాలి. § శరీర ధర్మాలు అన్నీ కలిస్తేనే ఆత్మ. ఆత్మ వేరేలేదు, ఉండదు.
శరీరం మమకారానికి, అహంకారానికి నిలయం అని గుర్తించాలి. § శల్య సారథ్యం లాగా. § శల్యపరీక్ష చేసినట్లు.
శరీరం సింహానిది, హృదయం నక్కది అయినప్పుడు అలాంటి సింహాన్ని పిల్లికూడా తరిమివేయ గలుగుతుంది.
శరీరంలో తల పైభాగంలో వున్నందువల్లన ఎక్కువా కాదు, పాదాలు నేలకు తాకుతూ వుండడం వల్ల తక్కువా కాదు.
శరీరమే సజీవదేవాలయం. § సామర్థ్యాన్ని వెలికి తీయాలంటే కావలసింది బలం, తెలివి కావు, నిరంతర కృషి.
శరీరానికి ఆహారం వంటిది ఆత్మకు ప్రార్థన. ఉదయ ప్రార్థన ఒక ధనాగారానికి తాళపుచెవి వంటిది. § శవానికి చేసిన అలంకారం వలె.
శరీరాన్ని ఎండగట్టుకోవడం తపస్సు గాదు, ఆత్మహత్య. § శాస్త్రవేత్తలు ఉద్రేక స్వభావులు కావచ్చు అని గ్రహించాలి.

శాంతంగా, నిర్భయంగా ఉండటమే నిజమైన శక్తికి నిదర్శనం. § శాస్త్రులవారింట పుట్టాను, సోమయాజుల వారింట మెట్టాను.
శాంతము కలిగియుండుట, గర్వము లేకుండుట జ్ఞాని లక్షణాలు. § శారీరకశ్రమే ఆరోగ్యానికి అసలు రహస్యం.
శాంతినివాసం లేనిచోట, ఎన్ని సద్గుణాలున్నా వ్యర్థమే. § శాపాలకు చచ్చినవాడు దీవెనలకు బ్రతికినవాడు లేడు.
శారీరక సౌష్టవం, పుష్టి కలిగి ఉండటం ప్రతివారి విధ్యుక్త ధర్మం. § శాశ్వత, అశాశ్వతలను గుర్తింపగలిగిన జ్ఞానమే ధర్మతత్వం.
శారీరకంగా ఎట్టికష్టం లేకపోవడం వలన మనసు అనేక పోకడలు పోతుంది. § శిక్షణ పొందకపోతే యంత్రాన్ని నడపవద్దు.
శారీరకంగా దృఢంగా, మానసికంగా సున్నితమనసు గలవారే నిజమైన బలవంతులు.

శాస్త్రము, రాజకీయాలలో ఏదో ఒక దాన్ని ఎంచుకోవలసివస్తే సైన్సునే ఎంచుకోవాలి, ఎలాంటి సందేహం వద్దు.
శాస్త్రము ఆధ్యాత్మిక ఉన్నతికి, ఆత్మ సాక్షాత్కారానికి మార్గంగా ఉంటుంది. § సొంతానికి ఏనుగు – ఉమ్మడికి పీనుగు.
శాస్త్రవేత్త తన పథకం విఫలమైనప్పుడు పొందే వ్యధ బయట ప్రపంచానికి అంత సులభంగా అవగాహన కాదు.
శాస్త్రాలు ఎక్కువగా చదివితే, మేలుకన్నా చెడు ఎక్కువ కలుగును. ప్రారంభదశలో పవిత్ర గ్రంథాలు చదవాలి.
శాస్త్రీయ దృక్పదం కలిగించని చదువు అసంపూర్ణమైనది. § శాస్త్రీయ దృష్టిలేని చదువు చవిటినేలలో నాటిన విత్తనం వంటిది.
శిక్ష వల్ల తప్పు ఒప్పు కాదు. కానీ మరెన్నో తప్పులు జరగకుండా అది సహాయపడగలదు. § శివరాత్రికి చింతాకంత చెమట.
శివరాత్రికి శివ లింగాలంత మామిడికాయలు. § శివరాత్రితో చలి శివ శివా అంటుంది. § శుభస్య శీఘ్రం.
శివుడి ఆజ్ఞ లేనిదే చీమయినా కుట్టదు. § శిష్యుడి మనసులో జరిగే దానిని కనిపెట్టగలవాడే నిజమైన గురువు.
శిష్యుడిగా ఉండవలసిన వాడు చక్కని శీలవంతుడై వుండాలి. § శిష్యునికెక్కడ సందేహమో గురువుకీ అక్కడే అనుమానం.

శీల పవిత్రత లేనంత వరకూ దుఃఖం తప్పదు § శీల రహితమైన విజ్ఞానం అపకారం కలిగించే శక్తి మాత్రమే.
శీల సంపదను పెంపొందించలేని విద్య పరిమళం లేని పువ్వు వంటిది. ఆ విద్య నిర్థంకం, అనర్థకం.

శీలం, స్వతంత్ర జీవనం కలిగించే విద్య మనకు కావాలి. § శీలరహిత విజ్ఞానం అపకారం కలిగించే శక్తి మాత్రమే.
శీలసంపదను పెంచలేని విద్య పరిమళం లేని పువ్వు వంటిది. ఆ విద్య నిరర్ధకం, అనర్థకం.
శుచీ, శుభ్రతా ఇంటికీ, ఒంటికీ , ఊరికీ ముఖ్యం. § శుభం పలకరా పెళ్లికొడకా అంటే పెళ్లికూతురు ముండెక్కడన్నాడట.
శుభ్రప్రవర్తన నుండి సంపద పుడుతుంది. సంపద నేర్పుతో పెరిగి, సామర్ధ్యం వల్ల వేళ్ళూని, సంయమనంతో స్థిరపడుతుంది.
శుభ్రమైన గాలి, స్వచ్ఛమైన నీరు, సాత్త్విక భోజనం, పరిశుద్ధ భావన మానవునికి అవసరమైన ముఖ్య నియమాలు.
శుష్క ప్రియాలు – శూన్య హస్తాలు. § శూద్ర సంతర్పణ – బ్రాహ్మణ సేద్యం. § శూద్రులను హింసించకండి.
శోకాన్ని జయించినవారే లోకాన్ని జయించగలరు. § శౌర్యం, పట్టుదల, త్వరగా పనులు చేయడం, పనిలో నేర్పు ఉత్సాహానికి లక్షణాలు.
శ్మశాన వైరాగ్యం – ప్రసూతి వైరాగ్యం. § శ్రద్ధ ఎవరి సలహా కోసం ఎదురు చూడదు. § శ్రద్ధ కలిగి వుంటే అన్నీ జరుగుతాయి
శ్రమ నిరంతరం కొనసాగించేవాడే అందరికంటే గొప్పవాడు. § శ్రమ, బాధ్యతల ఫలం హక్కు.
శ్రాద్ధానికి అంటులేదు – యజ్ఞానికి ఎంగిలిలేదు. § శ్రామికుడిని గౌరవించు, శ్రమతో అభివృద్ధిని సాధించు.
శ్రావణంలో శనగల జోరు – భాద్రపదంలో బాధల పోరు. § శ్రీరంగనీతులు చెపుతాం ఆచరించండి అన్నట్లు.
శ్రీరామరక్ష – సర్వ జగద్రక్ష. § శ్రీరామరక్ష నూరేళ్లాయుష్షు.శ్రుతిమించి రాగాన పడినట్లు.
శ్రీరాముడు తన భార్యను అపహరించిన విరోధి రావణాసురునిలో కల మంచి గుణములను గుర్తించి గౌరవించాడు.
శ్రేష్టమైన విద్యనందించడమే విద్యా సంస్థల లక్ష్యం కావాలి. § శ్వాస వుండే వరకూ ఆశ ఉంటుంది.
శ్రేష్ఠమగు మానవజన్మ లభించినందుకు మనిషికొన్నయినా మంచి పనులు చేయాలి.

షరతులు లేకుండా నీతో ఉండేవాడు, ఏమీ ఆశించకుండా నీ మంచిని కోరేవాడు, నీ స్నేహితుడు.

సంకటకాలే వేంకటరమణ అన్నట్లు. § సంకుచితమైనదంతా మృగప్రాయమైనది. § సంకోచమే మరణం.

సంక్రాంతి పండుగకు సంకెళ్లలోనివారూ బయటకు వస్తారు. § సంక్రాంతి సాలు కొకసారే. § సంఘ భయం – పాప భయం.
సంక్రాంతికి చంకలెత్తలేనంత చలి. § సంక్షోభాల మధ్యలో ఆశయముంటుంది. § సంఖ్యల ద్వారా దేనినైనా నిరూపించవచ్చు.
సంఘ సంబంధాలలో సమానత్వాన్ని ఆచరణలో చూపించకపోతే అహింస గురించి మాట్లాడటం అర్థరహితం.
సంఘంలోని చెడును మార్చదల్చుకుంటే నీతోనే ప్రారంభించాలి, ముందు నువ్వు మారాలి. § సంఘర్షణలేని జీవితం నిరర్థకం.
సంఘజీవిగా, వ్యక్తిగా మానవుణ్ణి తీర్చిదిద్ది క్రమవికాసాన్ని కలిగించేది విద్య. § సంఘదోషము వలన బుద్ధిదోషము కలుగుతుంది.
సంఘసంస్కరణ సభలవల్లా, ఆర్భాటాల వల్లా కాదు, భావ విప్లవం వల్లనే సాధ్యం. § సంఘసేవ ప్రతివాడు చేయవచ్చు.
సంఘానికి మూలం చట్టం కాదు. నీతి, పవిత్రతలు సంఘానికి పునాదులుగా ఉండాలి. § సంఘాన్ని పాడుచేసేవి చెడు గుణాలు
సంచిలాభం చిల్లు కూడదీసింది. § సంజయ రాయబారంలా. § సంతకు వెళ్ళొచ్చిన ముఖంలా. § సంతలో కొడితే సాక్షులెవరు?
సంతృప్తికి మించిన సంపద మరొకటి లేదు. § సంతృప్తిలేని జీవితానికి శాంతిలేదు. అసంతృప్తిలేని జీవితానికి వృద్ధి లేదు.
సంతోషం రెట్టింపు కావాలన్నా, విషాదం సగం కావాలన్నా ఆత్మీయులతో పంచుకో. § సంతోషానికి సాకు – ఆలోచనకు ఆకృతి లేదు.
సందడిలో సందడి – పనిలో పని. § సందడిలో సడేమియా. § సందు దొరికితే చాలు మూడంకె వేస్తాడన్నట్లు.
సందర్భంలేని నవ్వు నాలుగు అందాల చేటు. § సందేహాలన్నీ దేహాలతో తీర్చుకున్నట్లు. § సంపద కాదు ముఖ్యం. శీలం ముఖ్యం.
సంపద పోతే పోయేదేమీ లేదు, ఆరోగ్యం పోతే కొంత పోయినట్లు. కాని శీలం పోతే అంతా పోయినట్లే.
సంపద వెనుకే సంపద వస్తుంది, ఆపద వెనకే ఆపద వస్తుంది. § సంపద స్నేహాన్ని పెంచుతుంది. ఆపద మనిషిని పరీక్షిస్తుంది.
సంపద, దరిద్రం రెండూ నిలకడగా వుండవు. § సంపదలో మరుపులు, ఆపదలో మొక్కులు.
సంపదలు వివేకశాలికి సేవచేస్తాయి కానీ తెలివితక్కువ వాడిని ఆజ్ఞాపించి చెప్పుచేతల్లో వుంచుకుంటాయి.
సంపాదన ఒకరిది – అనుభవం ఇంకొకరిది. § సంపాదించిన జ్ఞానం ఎప్పటికైనా పనికివస్తుంది.
సంపాదనలో కొంత పేదవాళ్లకు పంచండి. వాళ్లు మీకు ఆనందం పంచుతారు.

సంపాదించిన దానిని దాచుకోవద్దు. సత్కర్మలకే వినియోగించు. § చెప్పేవి సకల శాస్త్రాలు – చేసేవి నిలబడి మూత్రాలు.
సంపూర్ణ ఆరోగ్యం, సౌభాగ్యం, అధిక ఉత్పాదన, సహజీవనం బలమైన రక్షణ, ప్రతిదేశానికీ ప్రధాన అంశాలు.
సంపూర్ణ సత్యమయుడైన వ్యక్తికి నిరాశ ఉండుదు. § సంపెంగల సంతలో ఒయ్యారాల విందులన్నట్లు.
సంప్రదాయం మనిషిని మత జంతువుగా మారుస్తుంది. § సంసారం గుట్టు – జబ్బు రట్టు.
సంసారం జానెడు – ఖర్చు బారెడు. § సంసారం బాగాలేదని సన్యాసం పుచ్చుకుంటే బూడిద, బుర్రకాయ గాడిద బరువైనాయట.
సంసారంలో భగవంతుడి కోసం సాధన చేసే నిమిత్తం నీకు మానవ జన్మ లభించింది. § సకల శాస్త్ర సారమే భగవద్గీత
సంసారి తిరిగీ, సన్యాసి తిరగక చెడతారు. § సంస్కరణ నీతోనే ఆరంభించు. § సకల గుణాభిరాముడు.
సంస్కారం లేని జీవితం మృతప్రాయమైన జీవితంతో సమానం. § సంస్కారంలేని చదువు కాయగాయని చెట్టు.
సంస్కారాలన్నీ ఉత్పన్న పదార్థాలు క్షణికాలే. పదార్థాన్ని ఎవ్వడూ ఉత్పత్తి చేయడు. స్వయంగా వాటికవి ఉత్పన్నమూ కావు.
సకారణంగా ద్వేషించేవాడు అకారణంగా ద్వేషించడు. § సగం సగం చేసే పని కాలీకాలని రొట్టె లాంటిది. §
సగం సాలె నేత, సగం మాలనేత. § సచ్ఛీలం కలవాడు లోకాన్నంతా జయించినట్లే. § సచ్ఛీలానికి దోహదం చేయని విద్య నిరర్థకం.
సజీవులు, నిర్జీవులకంటే ఎంత అధికులో, విద్యావంతులు నిరక్షరాస్యుల కంటే అంత అధికులు.
సజ్జనుడు ధనం, కీర్తి సిద్ధాంతాలలో చిక్కుకోడు. మైత్రికి, పవిత్రతకు కృషి చేస్తాడు.
సత్ సంకల్పాలే మిత్రులు. దుష్ట సంకల్పాలే శత్రువులు. § సత్కార్యాలు చేసి చూపెట్టు, చేస్తాననే ప్రచారంతో మురిసిపోకు.
సత్ప్రవర్తన లేని విద్యాజ్ఞానాలు వ్యర్థం. § సత్యం అంటే నిజం, ఎవరూ ఎప్పుడూ అబద్ధం చెప్పకూడదు, నిజమే చెప్పాలి.
సత్యం ఒక మహావృక్షం. దానిని ఎంతగా పోషిస్తే అంతగా ఫలాలను ఇస్తుంది.
సత్యం కోసం దేనినైనా వదులుకోవచ్చు, సత్యాన్ని దేనికోసమూ వదులుకోరాదు.

సత్యం గోప్యాన్ని అసహ్యించుకుంటుంది. § సత్యం చెప్పుల్లో కాళ్లు పెడుతూంటే, అసత్యం ప్రపంచమంతా చుట్టి వస్తుంది.
సత్యం జీవితానికి ఊపిరివంటిది. § సత్యం నావద్ద దండిగా వుంది, చెప్పులు తేరా మగడా! నిప్పులో దూకుతా అందట.
సత్యం భగవంతుని కన్నా గొప్పది. § సత్యం భౌతికవిజ్ఞానం ద్వారా ఎప్పటికీ లభించదు. § సత్యం మాత్రమే శాశ్వతం
సత్యం, అహింసలను విడదీయటం సాధ్యం కాదు. అవి ఒకే నాణానికి బొమ్మ బొరుసు వంటివి. § సత్యమే దైవం
సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసలను పాటించి త్రికరణశుద్ధి కల్గినవాడే సహృదయుడు.
సత్యం, పవిత్రత, నిస్వార్థత ప్రవర్ధిల్లేవ్యక్తికి సృష్టిలోని ఏ శక్తీ హాని చేయలేదు. § సత్యము అన్నిటికన్న గొప్ప బిరుదు
సత్యం, శాంతి, ప్రేమ, ధర్మము హృదయాలుగా వున్నప్పుడు దైవం కాపాడును.
సత్యంతో ఏ వస్తువును పోల్చి చూచినా సత్యమే సదా బరువుగా వుంటుంది. § సత్యమునే మాట్లాడిన వాడు దేవుని ఒడిలో నిద్రించును.
సత్యంలో నమ్మకం వుంటే సరి, దేవునిలో నమ్మకం లేని వ్యక్తి కూడా హిందూవుగా ఉండవచ్చు.
సత్యపథం, శాంతి పథమే మానవుడు అనుసరించదగిన వాస్తవదారులు. § సత్యమును మాట్లాడే వారు శాశ్వతులు.
సత్యభాషణుడు, జ్ఞాని, ధర్మవర్తనుడు, బలవంతుడు శత్రువుతో సంధికి యోగ్యుడు.
సత్యమార్గంలో నడిచే వారికి అబద్ధం చెప్పాల్సిన అవసరం రాదు. § సత్యానికి నిజమైన స్వేచ్ఛనిస్తే అది నీకు స్వేచ్ఛను కలిగిస్తుంది.
సత్యమార్గంలో రెండు, పొరపాట్లు చేయవచ్చు. చివరిదాకా వెళ్లకపోవటం, అసలు బయలుదేరక పోవటం.
సత్యమే జ్ఞానం, ఈశ్వరుడు, ధర్మం, న్యాయం, సర్వం. సత్యంపై చరాచర ప్రపంచమంతా నిలచి వుంది.
సత్యాగ్రహం అధికారాన్ని పొందటానికి కాదు, అధికారాన్ని శుద్ధి చేయటానికి, సద్వినియోగం చేయటానికి మాత్రమే.
సత్యాన్ని అనుసరించడానికి కావలసింది సాహసం ఒక్కటే. § సత్యాన్ని దర్శించిన తర్వాత సమస్త కర్మలు నశిస్తాయి.
సత్యాన్ని నమ్ముకునే వారు కోపాన్ని ఆశ్రయించరు. § సత్యాన్ని, ధర్మాన్ని కోల్పోని మనిషి నాస్తికుడైనా పర్వాలేదు.
సత్యాన్వేషణ చేయడం ప్రతి ఒక్కరి కర్తవ్యం. దానిని యితరులకు తెలియజేయటం అంత కన్నా ముఖ్యం.

సత్రం కూటికి అయ్యగారి ఆజ్ఞా! § సత్రం భోజనం – మఠం నిద్ర. § సత్ప్రవర్తనే మోక్షసాధనం.
సత్వ, రజో, తమోగుణాలున్నంత వరకు మానవుడు మాయ నుండి బయట పడలేడు. § సన్యాసి ఏదీ దాచుకోరాదు.
సత్వగుణము ద్వారా భగవంతుని పొందు § సద్గుణాలు, సదాచారాలు మానవత్వానికి దీపికలు.
సనాతన మూఢాచారాలు నశించడం ఎంతో ముఖ్యం. అలాంటివే మళ్లీ పుట్టకుండా చూసుకోవడం ఇంకా ముఖ్యం.
సన్నమో ముతకో సంతలో తేలిపోతుంది. § సన్నసన్నగా కాపుతనం వచ్చింది – సన్న బియ్యం వండవే పెళ్లామా అన్నాట్ట.
సన్నెకల్లు దాస్తే పెళ్లాగుతుందా? § సన్మార్గం, కొందరికి కాదు, అందరికీ సంతోషకారకం. § సన్యాసికి దొంగల భయమెందుకు?
సన్యాసం పుచ్చుకున్నా కావడి బరువు తప్పలేదు. § సన్యాసి ఏదీ కూడబెట్టరాదు. డబ్బును ముట్టుకోకూడదు
సన్యాసి కనీసం కొయ్య స్త్రీ బొమ్మను కూడా చూడరాదు, తాకరాదు. § దిక్కు లేని యిల్లు దయ్యాల నిలయం.
సన్యాసి ధరించిన కాషాయాంబరాలు అతణ్ణి చెడు నుండి రక్షిస్తాయి. § సమయం తప్పితే కాళ్లు – సమయం వస్తే రాళ్లు.
సన్యాసీ సన్యాసీ రాసుకుంటే బూడిద రాలుతుంది. § సన్యాసుల మధ్య కల్లుముంతలు మాయమైనట్లు.
సభా పిరికిదానా! ఇంటిలో లేడని చెప్పవే అని అన్నాడట. § సమ సమాజాన్ని బోధించి, మూఢ నమ్మకాలను తగ్గించవచ్చు.
సమగ్ర సమాచారం లేకుండా మిడిమిడి జ్ఞానంతో తీసుకునే నిర్ణయాల వల్లనే ప్రపంచంలో సగం దిగులు కలుగుతుంది.
సమయం ప్రతిసారి మన తలుపులు తట్టివెళ్లిపోతుంది. మనం విన్నా వినకపోయినా అది మన కోసం నిరీక్షించదు.
సమయం, సందర్భంలేని నవ్వు నాలుగు అందాల చేటు. § సమయానికి రానిది చంక నాకనా?
సమయాన్ని బట్టి ఆచారాలు ఏర్పడతాయి, మారతాయి. అంతమాత్రాన పాత ఆచారాలనే పాటించటం మూర్ఖత్వం.
సమయాన్ని వృథా చేయడమంటే మనల్ని మనం దోపిడి చేసుకోవడమే.
సమర్థులైన వారు ఎప్పుడూ నాయకత్వం వహించి మార్గదర్శకులవుతారు, మిగిలిన వారు అనుసరిస్తూ వుంటారు.
సమస్త భూతములందు ప్రేమకలిగి త్రికరణశుద్ధితో సత్యధర్మాలను పాటించాలి.

సమస్త విశ్వస్థితిని తెలిపే విద్య విద్యాంసులకు కామధేనువు § సమస్య ఎదుట మనం ఓడిపోకూడదు. మనమే సమస్యల్ని జయించాలి.
సమస్యకు ఏ పరిష్కారం లేకపోతే అది సమస్యే కాదు. § సమస్యను ఎదుర్కోవటంలోనే మన ప్రతిభ తెలుస్తుంది.
సమస్యల గురించి సతమతం కావద్దు, అవి నువ్వు ఉత్తీర్ణత పొందవలసిన పరీక్షలు అనుకో. § సరసము విరసము కొరకే.
సమస్యల మధ్యనే వాగ్దానం వుంది § సమాజ సంస్కరణకు సాహిత్యం సహాయపడుతుంది. § సరసానికైనా సమయం వుండాలి.
సమస్యా పరిష్కారానికి ముందుగా మూడు ప్రశ్నలు వేసుకోవాలి. నేను ఏమి చేయగలను?ఏమి చదవగలను?
సమాజ వినాశనానికి కారణం చెడ్డవాళ్లు చెలరేగి పోవడం కాదు, మంచి వాళ్లు ఉదాసీనంగా ఉండటం.
సమాజంలో కోటానుకోట్ల ప్రజలు పడే నికృష్టబాధలను, శాంతిని ఉపేక్షించే మతం మృతప్రాయమైనది.
సమాజాన్ని మనం అర్థం చేసుకోకపోతే సమాజం మనలను అర్థం చేసుకోదు. § సమాన భావం ఉన్న స్నేహమే నిలబడుతుంది.
సముద్రం మధ్యన వున్నా మంచినీళ్లు కరువే. § సముద్రంలో కాకి రెట్టలాగా. § సముద్రంలో నీటి బొట్టులాగా.
సముద్రంలో వానపడినట్లు. § సముద్రమైనా ఈదవచ్చు గానీ సంసారం ఈదలేరు. § సముద్రానికి ఏతాము వేసినట్లు.
సరిదిద్దకుండా వదిలివేసిన తప్పును మించిన ఆపద యింకోటి ఉండబోదు. § సరిపడనివారు చనిపోయిన వారితో సమానం.
సరిపోయినంత జ్ఞానసంపద కలిగిన వ్యక్తి ఎవడూ లేడు. § అవగాహనకు క్రోధం, అసహనం జంట శత్రువులు.
సరైన జీవన విధానాన్ని ఎంచుకోవడంలో ఇతరులకు ఆదర్శప్రాయంగా ఉండాలి. § సరైన ప్రశ్నలో సగం జవాబు కలిసే ఉంటుంది.
సరైన మానసిక వైఖరి కలవాడిని గమ్యం చేరకుండా ఏ శక్తీ ఆపలేదు, సరికాని వైఖరితో ఏ శక్తీ గమ్యానికి చేర్చలేదు.
సరైన వ్యక్తిత్వం వల్ల ఇంట్లో సామరస్యత ఏర్పడుతుంది. § సర్కారుకు చాటుగా, షావుకారుకు ఎదురుగా వుండాలి.
సర్వ కార్యాలకు మూలం మనసు § సర్వజీవులను సమానంగా ప్రేమించడం దయ § సహనం కంటే సముద్రం చిన్నది.
సర్వమత సమ్మేళనాలు జరగాలి § సర్వేంద్రియాణాం నయనం ప్రధానం, సర్వావయనాం శిరః ప్రధానం – పరిపూర్ణ సత్యం.
సర్వేజనా స్సుఖినో భవన్తు. § సవతులున్న ఇల్లు నరక సమానం. § సవాళ్లు మనకు అవకాశాన్ని చూపిస్తాయి.

సవాళ్లు జీవితాన్ని ఆసక్తికరం చేస్తాయి. వాటిని అధిగమించగలిగితే జీవితం అర్ధవంతం అవుతుంది.

సహనం కలవాడికి ఎదురే లేదు. § సహనం గొప్ప ప్రార్ధన § సహనం ముందు లోకం గుప్పెడే.

సహనం చేదైన అనుభవమే కాని దాని ఫలితాలు మాత్రం తియ్యగా వుంటాయి. § సవాశేరులో బోడి పరాచకమా?

సహనం శారీరకమైనది కాదని, ఆత్మకు సంబంధించినదని గ్రహిస్తే విజయం సాధిస్తాం.

సహనం, పట్టుదలలు మంత్రదండాలు. వాటివల్ల కష్టాలు కనుమరుగు అవుతాయి. అవాంతరాలు అంతర్ధానం అవుతాయి.

సహనం, శాంతం ఈ రెండూ మానవులకు కలికతురాయి లాంటివి. § సహనంతో నిరీక్షించిన వారికే కోరికలు తీరుతాయి.

సహనంతో పనిచేయటం, ఎదురుచూడటం వల్లనే గొప్ప పనులు సాధించబడతాయి.

సహనము లేనివాడే పరమదరిద్రుడు. § సహనముంటే పశ్చాత్తాపానికి చోటేలేదు. § సాంఘిక విషయాలలో మతజోక్యం కూడదు.

సహనమును మించిన సంపద ఈ సృష్టిలో మరొకటి లేదు. § సహాయం చెయ్యడానికి వుండాల్సింది డబ్బు కాదు, మంచి మనసు.

సహనమే సంస్కృతి. § సహనశక్తిని పూర్తిగా కోల్పోయినవాడు సమాజములో పరమ దరిద్రుడు.

సాంకేతికంగా ఉన్నతస్థాయిలో ఉన్నదేశాలు మాత్రమే స్వాతంత్యాన్ని,సార్వభౌమత్వాన్ని అనుభవిస్తాయి.

సాంకేతికంగా స్వయంశక్తి ఆర్జించినప్పుడే దేశ స్వాతంత్ర్యం తెచ్చిన పూర్వీకులు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టగలం.

సాకులు వెదకటం, ఫిర్యాదులు చెయ్యడంలో చూపే నేర్పూ, ఓర్పూ, పనిలో చూపితే ఎంతైనా సాధించవచ్చు.

సాక్షి కాళ్లు పట్టుకోవడంకన్నా వాదికాళ్లు పట్టుకోవడం మేలు. § సాగితే సాగించుకోమన్నారు.

సాటి ప్రాణుల్ని హింసించి యజ్ఞయాగాదుల పేరుతో స్వర్గాన్ని చేరుకోవాలనుకోవడం అమానుషం.

సాత్విక ఆహారాన్ని భుజించాలి, మితంగా తినాలి. § సాధన చేస్తే మెరుగయ్యేవి సహనం, సమయపాలన, నిజాయితీ, ఏకాంతం.

సాధనమున పనులు సమకూరు ధరలోన. § సాధారణ పనులే చేయండి, కానీ అపరిమితమైన ప్రేమతో చేయండి.

సాధారణ విషయాల కోసం తగదాలాడటం వ్యర్ధమే గాక వెర్రితనం కూడా.

సాధారణ సంపదలు దోచుకోబడవచ్చు. అసాధారణ సంపదల్లో అలాకాదు.
సాధించబడిన ఘనకార్యాలు అలసి సొలసి, నిరుత్సాహంగా ఉండికూడా ప్రయత్నించిన వారి ద్వారానే సాధ్యం అయ్యాయి.
సాధించింది బాగానే ఉంది, సాధించాల్సింది ఇంకా ఎంతో వుంది. § సాధించిన దానితో సంతృప్తి చెందవద్దు.
సాధించిన విజయాలు సమాజానికి ఉపయోగపడితేనే నిజమైన విజయాలవుతాయి. § సాధు జీవనం గడపండి.
సాధ్యం, అసాధ్యం మధ్య తేడా వ్యక్తుల నిశ్చయంపైననే ఆధారపడి ఉంటుంది.
సాధ్యతకు హద్దులు కనుక్కునేందుకు మార్గం ఒకటే. వాటిని దాటి అసాధ్యాలలోకి ప్రవేశించటమే.
సానుకూల ఆలోచనలు ఉన్నవారికి ఆనందం నీడలా వెంటే ఉంటుంది. § సామెతల మూట – విందు వినోదాల బాట.
సామ, దాన, భేద, దండోపాయాలలో దండనీతి అధమమైనది. § సామాన్య ప్రజలు ప్రార్థించరు, వారు కేవలం అర్థిస్తారు.
సామర్థ్యం ఎక్కడినుంచో రాదు. అది ప్రతి వ్యక్తిలో ఎంతో కొంత లేక పోలేదు. § సాము నేర్చినవానికే చావు గండం.
సామాజిక ప్రగతిని గూర్చి మాట్లాడే వారంతా సంఘసేవకులు కారు. ఈ రంగంలో కూడా తాంత్రికులు కోకొల్లలు.
సామాన్య జనంలోకి ఎంతగా చదువు సంధ్యలు జొచ్చుకొని పోతాయో అంతగా ఆ దేశం అభివృద్ధి చెందుతుంది.
సామాన్య ప్రజలకు పట్టెడు అన్నం పెట్టలేని గొప్ప రాజకీయాలు ఎందుకూ పనికిరావు.
సామాన్య మానవుడి అవసరాలను తీర్చగలిగే స్థాయిలో శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు కృషి చేయాలి.
సామాన్యంగా రాజులు, స్త్రీలు, తీగలు తమకు దగ్గరలో ఉన్నవారినే హత్తుకుంటారు. § సామెతలేని మాట – ఆమెత లేని ఇల్లు.
సామెతల పుస్తకం చదవటం సామాన్యులకూ మంచిదే. § కొట్టా వద్దు తిట్టా వద్దు వాడి చావు వాడే చస్తాడన్నట్లు.
సాయం కోసం వచ్చిన ప్రతి మనిషికీ అంతో ఇంతో సాయం చేసి పంపండి. § సామెతలు మాటలలో దీపాలవంటివి.
సాయిబు గడ్డంకాలి ఏడుస్తుంటే చుట్ట అంటించుకోను నిప్పు అడిగినట్లు. § సాయిబుగారి సంపాదన బూబు కుట్టుకూలికే సరి.
సాలెవాని ఎంగిలి ముప్పై కోట్ల దేవతలు మెచ్చారు. § సాహిత్య సంగీత కళావిహీనుడగు వాడు కొమ్ములు, తోకలేని పశువు వంటి వాడు.

సాహిత్యమందిరంలో ఐశ్వర్యాన్ని ప్రేమించే వాటికి స్థానం లేదు. § సిగ్గులేని ముఖానికి చిరునవ్వే అలంకారం.
సింగారం చూడరా నా బంగారు మగడా. § సింహం తోలు కప్పకొన్నంత మాత్రాన గాడిద సింహం కాదు
సింహాన్ని ఎవరూ ఆహ్వానించి అడవికి రాజును చెయ్యలేదు. దాని శక్తి సామర్థ్యాలే దాన్ని రాజును చేశాయి. మనిషైనా అంతే.
సిగ్గు చాటెడు – చెప్పులు మూటెడు. § సిగ్గు చెడ్డా ఫలితం దక్కాలి. § సిగ్గు మొగ్గ వేస్తే శృంగారం – మొగ్గ సిగ్గు విడిస్తే మందారం.
సిగ్గు విడిస్తే చింతెందుకు? § సిగ్గు విడిస్తే శ్రీరంగం అన్నట్లు. § సిగ్గు సుకుమారమైంది.
సిగ్గు, ద్వేషం, భయం ఉన్నవారు భగవంతుడిని పొందలేరు § సిగ్గుపడే జంతువు మానవుడొక్కడే. § సిగ్గే స్త్రీకి అలంకారం.
సిరి వస్తుంటే మోకాలడ్డు పెట్టే వారుంటారా? § సిరికొద్దీ చిన్నెలు – మగనికొద్దీ వన్నెలు.
సిరిపోయినా చిన్నెలు పోలేదు. § సిరిమల్లె పూలెట్టి గదిలో కొస్తే సిగ్గెంతో కొలవాల్సిందే అన్నాడట.
సిరిరా మోకాలొడ్డు వారుంటారా? § సీత పుట్టుక లంకకు చేటు.
సీతాకోకచిలుకలా ఉండి మకరందాన్ని మాత్రమే స్వీకరించటం అలవరచుకో. § సీతాపతీ! నీకు చాపేగతి.
సుందరాంగి చూపుకన్నా సోకు లేదన్నట్లు. § సుఖ దుఃఖాలు ఒకదాని వెంట ఒకటి వస్తూంటాయి.
సుఖం జీవితానికి కావాలి, అయితే సుఖమొక్కటే జీవితానికి సరిపోదు. § సుఖం మరిగిన దాసరి పదం మరిచాడట.
సుఖం మరిగినమ్మకు మొగుడి కష్టమేం తెలుస్తుంది? § సుఖంలోనే దుఃఖం ఉంది
సుఖశాంతులు ఒకరికి నీవు ఇచ్చే వాటిపై ఆధారపడి ఉంటాయి, వారినుండి నీవు పుచ్చుకునే వాటిపై కాదు.
సుగుణాలు లేని సౌందర్యం సువాసనలేని పుష్పము లాంటిది. § సుతులు లేనివారికి గతులు లేవు. §
సుదీర్ఘ ఆలోచనలో ఒకమార్గం ఏర్పడగా, అవిశ్రాంత పరిశ్రమతో విజయవంతం అవుతుంది.
సున్నం కొడితేగానీ శుద్ధిగాదు. § సున్నకి సున్న – హళ్లికి హళ్లి. § సుపుత్రా కొంప పీకరా!.
సుబ్బలక్ష్మి మొగుడు సుందరాంగుడు – అమ్మణ్ణి మొగుడు అనాకారుడు. § సూదిలా వచ్చి పలుగులా తయారైనట్లు.

సురాపానం చేసేవాడు తన శరీరాన్ని ,ధూమపానప్రియుడు మొత్తం వాతావరణాన్నీ కలుషితం చేస్తారు.
సులభమైనవి చేస్తే భద్రత ఉంటుంది. కాని జీవితం విసుగు పుట్టిస్తుంది. కష్టపడే పనులు చేస్తే తృప్తిగల జీవితాన్ని పొందుతారు.
సూక్తులు వివేకం, హాస్యం, చమత్కారం, భావవ్యక్తీకరణకు ఎంతో ఉపయోగం. § సెగ లేనిదే పొగరాదు.
సూక్ష్మంలో మోక్షం. § సూడిద బూడిదపాలు – ఇల్లాలు యితరుల పాలు. § సూది గొంతు – బాన కడుపు.
సూర్యుడు ఉదయించటం మరచినా, సముద్రం అలలను మరిచినా, సాయం చేయటం మరువనిది నిజమైన స్నేహం.
సూర్యుని మీద ఉమ్మేస్తే నీ ముఖానే పడుతుంది. § సూర్యుని ముందు దివిటీలాగా. § సృష్టిలోని తీయని పదం అమ్మ.
సృజన శక్తి ఎన్నో అద్భుతాలు సృష్టించడానికి దోహద పడుతుంది. అది ప్రేమ రూపం కావచ్చు.
సృజనాత్మ కత నిండుగా ఉన్న వ్యక్తి తాను అనుకున్నది సాధించాలనుకుంటాడు. తప్ప ఇతరులను ఓడించాలనుకోడు.
సృష్టి, స్థితి, లయ కారకులైన పరమాత్మవేరు, ఇహలోక సౌఖ్యాలను ప్రసాదించి సుఖశాంతులతో జీవింపజేసే దేవుళ్లు వేరు.
సేవయే జీవితంలో ప్రధానమైనదిగా భావించే భక్తులే అవసరం. § సోమరి తనం కనిపించని పెద్ద అంటురోగం.
సేవలు పూజ్యం – మాటలు బహుళం. § శాస్త్రజ్ఞులతో మరింత పని చేయించడానికే దేవుడు ఇంజనీర్లను సృష్టించివుంటాడు.
సైంధవుడిలాగా అడ్డుపడినట్లు. § సైన్సు పుట్టేది, బ్రతికేది ప్రశ్నల నుంచే. § సృష్టిలో ప్రేమకు మించిన పవిత్రమైనది ఏదీ లేదు.
సొంత మేలుకే పాటుబడే వ్యక్తి ప్రఖ్యాత శాస్త్రవేత్త/ఋషి/కవి కావచ్చు.
సొమ్ము పోయేటప్పుడు, దెబ్బ తగిలినప్పుడూ మతి ఉండదు. § సొమ్ము సొమ్ముగా వుండాలి — బిడ్డలు బాగా వుండాలి.
సొమ్ము సాక్ష్యం – మనిషి పావనం? § సొమ్మొక చోట – అనుమాన మొకచోట. § సొమ్మొకడిది – సోకొకడిది.
సోమరి సమాజానికి బరువు. § సోమరికి షోకులెక్కువ. § సోమరితనం ఆకలికి తల్లి, దొంగతానికి అన్న.
సోమరితనం చెదలు లాంటిది. § సోమరితనం పేదరికానికి మూల కారణం.
సోమరితనం, బలహీనత, అతిమోహం దేశానికి శని దేవతలు § సోమరితనం, బానిసత్వం దేశానికి మిక్కిలి హానికరాలు.

సోమరితనము ఆకలికి తల్లి, దొంగతానికి అన్న. § సోమరితనము చెదలు లాంటిది. § సోమరులు సమాజంలో దొంగలతో సమానం.
సోమరితనాన్ని మించిన సన్నిహిత శత్రువు లేదు. § సోమరిని, నిద్రపోతును సంపదలు వదలి వెళ్లిపోతాయి.
సౌందర్య ఛాయాచిత్రం ఒక ఆలోచనా విధానం, సౌందర్య ఆరాధన, ఒక ప్రత్యేక శైలి
సౌందర్యం నశ్వరం – సౌశీల్యం శాశ్వతం. § సౌఖ్యం, సంతోషం, క్షణికానందం, నిమిషమాత్ర పరవశత అనంత దుఃఖం.
సౌభాగ్యంతోనే సంఘర్షణలు నివారించబడతాయి. § సౌమ్యమనస్కులున్న చోటనే సృజనా శక్తి ఉంటుంది.
సౌశీల్యాన్ని నిర్మించేది, మానసిక బలాన్ని పెంపొందించేదీ, బుద్ధిని వికసింపచేసేదీ, వ్యక్తిని తన కాళ్లపై నిలిపేది విద్య.
స్త్రీ చిత్తం – పురుషుడి భాగ్యం. § స్త్రీ జన్మకు పెండ్లి పిలుపు ముఖ్యం. మూగనోములు తగవు.
స్త్రీ రూపంలో ఉన్నదంతా జగన్మాత, పురుషరూపంలో నున్నది పరమేశ్వరుడే.
స్త్రీ సుఖం కోసం అతి నీచ ప్రాణి మొదలు చక్రవర్తి వరకు తంటాలు పడతారు.
స్త్రీలను గౌరవించు, వారిని సమాన అవకాశాలకోసం ప్రోత్సహించు.
స్త్రీలు ఎంత అభివృద్ధి చెందితే, ఆ దేశం అంత అభివృద్ధి చెందుతుంది.
స్త్రీలు దుర్జనులకు లొంగుతారు, ధనం లోభికి లొంగుతుంది. § స్థాన బలిమి కాని తన బలిమి కాదు.
స్నానానికి ముందు, సంభావనకు వెనక ఉండకూడదు. § స్నేహం అనే మాటకు అర్థం తెలియని వాడికి ఏమీ తెలియనట్లే.
స్నేహం చెడగొట్టుకొవాలనుకొంటే అప్పు ఇవ్వండి. § స్నేహం యాదృశ్చికంగా జరిగేది కాదు. § స్వగృహే పూర్ణమాచారం.
స్నేహం చేయటానికి పదిసార్లు ఆలోచిస్తే, దాన్ని వదులుకోవడానికి వంద సార్లు ఆలోచించు.
స్నేహం పొందటానికి మోసం చేస్తే తప్పులేదు, కానీ మోసం చేయటానికి స్నేహాన్ని కోరటం క్షమించరాని తప్పు.
స్నేహం సున్నితమైన గాజు వంటిది, ఒకసారి పగిలితే అతకించవచ్చు, కాని పగులు కనిపిస్తూనే ఉంటుంది.

స్నేహమంటే భుజంపై చెయ్యేసి మాట్లాడటమే కాదు, కష్ట సమయాలలో భుజం తట్టి నేనున్నాని చెప్పటం.
స్నేహము చెరకుగడ లాంటిది. కొరికినా, నరికినా, నమిలినా తియ్యగానే ఉంటుంది తప్ప చేదుగా మారదు.
స్నేహానికి కీడు చేసేవి: అసూయ, స్వార్థం. § స్నేహితుడనని చెబుతూ పనులకు అడ్డు తగిలేవాడు స్నేహితుడు కాడు.
స్నేహితుడిని సంపాదించుకోవాలంటే నువ్వు ముందుగా స్నేహితుడవు కావాలి.
స్నేహితుల కొరకు ప్రాణము పెట్టువాని కంటె ఎక్కువైన ప్రేమగల వాడెవరూ లేడు. § స్నేహితులను జాగ్రత్తగా ఎంచుకో.
స్నేహితులు, శ్రేయోభిలాషులు, 'ఈ పని నీవల్ల కాదు, ఇంతవరకూ ఎవరూ చేయలేదు' అని హెచ్చరికలు చేస్తారు.
స్నేహితులుగా ఉండాలని ఆశించటం సులభం, కాని స్నేహం నిదానంగా పక్వానికి వచ్చే పండు వంటిది.
స్వంత గొప్పతనం లేని వారు పెద్దల ఘనత చెప్పుకొని గర్విస్తారు. § స్వతంత్ర్యం మనకు అందిన ఒక అపురూప కానుక.
స్వంత వూరి వాడికి కాటి భయం. పొరుగూరు వాడికి నీటి భయం. § స్వకార్య ధురంధరుడు – స్వామికార్య వంచకుడు.
స్వతంత్ర్యం లోని గొప్పతనాన్ని, మాధుర్యాన్ని అనుభూతి చెందాలి, అనుభవించాలి.
స్వతంత్ర భారతదేశం అనే ఉత్తమ సౌధాన్ని క్షణక్షణానికి కుంగిపోయే మతపు ఇసుక పునాదులపై నిర్మించలేము.
స్వధర్మ ఆచరణలో ఎన్ని ఆటంకాలు వచ్చినా, వెనుకంజ వేయక మతధర్మాన్ని పాటించే ఉత్తముల వల్లనే ఈ జగతి నిలిచి వుంది.
స్వప్న ఫలితాలను, జ్యోతిష్యాన్ని నమ్మకు § తమకు తాము ప్రేరణ పొందలేని వారు మధ్యరకపు ఫలితాలతోనే సంతృప్తి పడతారు.
స్వయంరాజా – స్వయం మంత్రీ. § స్వర్గం ఎక్కడైనా ఉంటుంది, చూడటం నీ వంతు.
స్వర్గం నుండి మలిన రహితంగా భూమికి విసిరివేయబడిన ముత్యాలే పసిపాపలు.
స్వర్గమంటే ఏమిటో మాకు బాగా తెలుసు. మనసును సమాధాన పెట్టుకోవటానికి ఈ కల్పన బాగా వుంటుంది.
స్వర్గము, నరకం యీ రెండూ యిక్కడే ఉన్నాయి. § స్వర్గానికి పోయినా సవతి పోరు తప్పలేదన్నట్లు.
స్వర్గారోహణపర్వం చదువుతున్నట్లు. § స్వలాభం మరచి ఇతరులకు సహాయం చేసే వారే మహానీయులు.

స్వల్ప విభేదాలను, వివాదాలను జాతిక్షేమం కోసం విడిచి పెడదాం. § స్వార్థ త్యాగమే భగవంతుని స్వరూపం.
స్వస్థానంలో ఉండేవాడు ఒక్కడైనా వందమందిని ఎదిరింప గలుగుతాడు. § స్వార్థాన్ని విడనాడాలి.
స్వాతంత్ర్యం ఒక దేశానికి మరొక దేశం కానుకగా ఇచ్చే వస్తువు కాదు. § స్వాతి కురిస్తే చట్రాయికూడా పండుతుంది.
స్వాతి కురిస్తే భీతి. § స్వాతి కురిస్తే మూడు కార్తెలు కురుస్తాయి. § స్వాతివాన ముత్యపువాన.
స్వాతివానకు సముద్రాలు నిండుతాయి. § స్వాతీ నేను జరుపుకు వస్తాను, విశాఖా నీవు విసురుకురా!
స్వామికార్యం, స్వకార్యం కలిసి వచ్చినట్లు. § స్వార్థ పరుడెప్పుడూ ఒంటరి వాడే. § స్వార్థం వలన శోకం, లోభం వస్తాయి.
స్వార్థపరుడే ప్రతి విషయంలో వ్యాపారదృష్టితో వ్యవహరిస్తాడు. § స్వార్థంతో కూడిన పని అవినీతి
స్వార్థపరునకు దూరంగా ఉండు. కాని శతృత్వం రాకుండా చూసుకో. § స్వార్థము, ధనాపేక్ష నైతికవిలువల సోపానాలు.
స్వార్థపరుల పట్ల ఏ మాత్రం దయతలచినా మహాపరాధమే అవుతుంది. § స్వార్థపూరితం అవినీతి, నిస్వార్థం నీతి.
స్వార్థపరుల ప్రశంసలకన్నా మేలుకోరు వారి మందలింపులు మిన్న. § స్వార్థరహితంగా ఉండే వ్యక్తులే నీతిమంతులుగా ఉంటారు.
స్వార్థాన్ని అదుపులో వుంచే మార్గం ఒకటే, వ్యక్తి పనిచేయడానికి, జీవించడానికి, మరణించడానికి, ఆదర్శం కావాలి.
స్వేచ్ఛ పొందినపుడు ఆనందం ఆనందంగా పొందగలం. అదే శాశ్వతానంద స్థితి, ప్రశాంతస్థితి.
స్వేచ్ఛకు హద్దులు లేకపోవచ్చు. కాని ఆంక్షలు మాత్రం ఉంటాయి. § స్వేచ్ఛగా ఆలోచించ లేకపోవడమే అంధకారం.
స్వేచ్ఛానువర్తియై వేగంగా చలించే మనసును అదుపు చేయడం కష్టం. అదుపులో వున్న మనసే ఆనందాన్నిస్తుంది.
హంగామాల పెళ్ళాం – ఆర్భాటాల మొగుడు. § హంస నడకలు రాకపోయే – ఉన్న నడకలు మరిచిపోయే.
హక్కుల నిజమైన మూలాధారం బాధ్యతలోనే ఉంది. § హక్కులను హరించే చట్టాలను రూపుమాపటం అవసరం
హద్దు మీరిన ఆశ వద్దు. § హద్దుల్లో వుంటే గుర్రం, హద్దులు దాటితే గాడిద. § హద్దుల్లో వుంటేనే ముద్దూ ముచ్చటా.

హనుమంతుని ముందు కుప్పిగంతులా? § హరిదాసుకందరూ తనవారే. § హరిశ్చంద్రుని నోట అబద్ధం, వాని నోట నిజం రాదు.
హరిశ్చంద్రునికి వారసుడన్నట్లు. § హస్త ఆదివారం వస్తే చచ్చేటంత వాన. § హస్త, చిత్తలు వరుపయితే అందరి సేద్యం ఒక్కటే.
హస్తకు ఆదిపంట – చిత్తకు చివరి పంట. § హస్తలో అడ్డెడు చల్లేకంటే చిత్తలో చిటికెడు చల్లటం మేలు.
హాస్యగానికి తేలు కుట్టినట్లు. § హిందువులకు ప్రాణుల ఏకత్వంలోనే కాదు, అన్ని జీవుల ఏకత్వంలో విశ్వాసముంది.
హిందూ సంస్కృతికి గాయత్రీ మంత్రం వరప్రసాదం. మానవ జాతికి మహర్షులు అనుగ్రహించిన మంత్రము.
హింసా మార్గం ఆటవిక మార్గం. అహింస పదమే అత్యున్నత మార్గం. § హింసించే ప్రాణులను సైతం హింసించక పోవడమే దయ.

హృదయం పవిత్రంగా ఉంటే అన్నీ పవిత్రంగా కనబడతాయి.

హృదయంలోని దేవుణ్ణి తెలుసుకొనక దేవాలయానికి వెళ్లినా ప్రయోజనం లేదు.

హృదయపూర్వకంగా చేసిన తప్పు అంగీకరించిన మనిషి భవిష్యత్తులో మంచివాడు కాగలడు.

హృదయాన్ని పరిపక్వం చేసేవి మూడు: సదాద్వైవ చింతన, మంచి వారితో స్నేహం, దేవుడి గురించి తపన.

హోదాకు, వయస్సుకు, అంతస్తుకు అతీతంగా వ్యవహరించిన వారే అందరికీ ఆదర్శప్రాయులు.